ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
తాడేపల్లిగూడెం fb.com/vaartha
PUBLISHED FROM TADEPALLIGUDEM, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, SRIKAKULAM
5-6-2023 సోమవారం సంపుటి : 29 సంచిక : 125, పేజీలు : 10+4 వెల : 6.50

మణిపూర్ అల్లర్లపై త్రిసభ్య కమిటీ విచారణ 5లో

సింగపూర్‌లో 49 దేశాల నిఘా అధిపతుల సమావేశం



## కోరమాండల్ దుర్ఘటనపై
# సిబిఐ విచారణ

### మానవ తప్పిదమా! మరో కారణమా? అంశంపై దర్యాప్తు
### సిగ్నలింగ్ పాయింట్ టాంపరింగ్ వల్లే ప్రమాదం
### పాయింట్‌ను కొందరు కావాలని మార్చినట్లు గుర్తింపు
### మృతులు 275 దాటలేదన్న అధికారులు

**హైదరాబాద్, జూన్ 4, ప్రభాతవార్త:** దేశ వ్యాప్తంగా సంచలనం రేపిన ఒడిషాలోని బహనాగా రైల్వే దుర్ఘటనపై సిబిఐ విచారణకు కేంద్రం ఆదేశించింది. ఈ మేరకు రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ ఆదివారం నాడు బహనాగాలో మీడియాకు వెల్లడించారు. ఈ దుర్ఘటనకు బహనాగా స్టేషన్‌లో గల సిగ్నలింగ్ పాయింట్ టాంపరింగ్ కారణమని రైల్వే భద్రత విభాగం అధికారుల విచారణలో తేలినట్లు, ఇందుకు కారకులైన వారిని గుర్తించామని, వీరిపై కఠిన చర్యలు తీసుకుంటామని రైల్వే శాఖ మంత్రి వెల్లడించారు. మరోవైపు ఈ దుర్ఘటనలో కోరమండల్ ఎక్స్‌ప్రెస్ రైలు డ్రైవర్‌కు రైల్వే శాఖ క్లీన్ చిట్ ఇచ్చింది. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డ ఆయన ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు.

దేశంలో అతిపెద్ద రైల్వే దుర్ఘటనలో ఒకటిగా నిలిచిన ఒడిషాలోని బాలాసోర్ జిల్లా బహనాగా ప్రమాదం వెనుక కుట్ర కోణం వుందని రైల్వే శాఖ బలంగా విశ్వసిస్తోంది. 275 మంది ప్రయాణీకుల దుర్మరణానికి దారితీసిన బహనాగా రైలు దుర్ఘటన కేవలం ప్రమాదవశాత్తూ జరిగిందని మొదట అనుకున్నా ఆ తరువాత వెల్లడైన వివరాల ఆధారంగా ఇందులో కుట్ర వుందని రైల్వే శాఖ అధికారులు తేల్చారు. బహనాగా రైల్వే స్టేషన్ సిగ్నలింగ్ పాయింట్‌లో ట్యాంపరింగ్ జరిగిందని రైల్వే సేఫ్టీ అధికారుల ప్రాథమిక విచారణలో తేలింది. శుక్రవారం రాత్రి ఏడు గంటల సమయంలో హౌరా నుంచి చెన్నై వస్తున్న ≫2

### కోరమాండల్ ఎక్స్‌ప్రెస్ డ్రైవర్‌కు క్లీన్ చిట్

బహనాగా దుర్ఘటనలో కోరమండల్ ఎక్స్‌ప్రెస్ రైలు డ్రైవర్‌కు రైల్వే సేఫ్టీ విభాగం క్లీన్ చిట్ ఇచ్చింది. ఈ ప్రమాదంలో డ్రైవర్ తప్పిదం లేదని అధికారులు తేల్చారు. అతను తనకు కేటాయించిన మార్గంలోనే రైలును తీసుకు వెళుతున్నాడని, రైలు వేగం 130 కిలోమీటర్ల వరకు వుండాల్సి వుండగా ప్రమాదం జరిగిన సమయంలో కోరమండల్ ఎక్స్‌ప్రెస్ 128 కిలోమీటర్ల వేగంతోనే వెళుతుందని రైల్వే సేఫ్టీ విభాగం తేల్చింది. తీవ్రంగా గాయపడ్డ కోరమాండల్‌ఎక్స్‌ప్రెస్ డ్రైవర్ బహనాగాలోని ఓ ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా ఆయనను రైల్వేసేఫ్టీ విభాగం అధికారులు శనివారం విచారించి వాంగ్మూలం తీసుకున్నారు.



రైల్వే మంత్రి అశ్విన్ వైష్ణవ్ మరో కేంద్రమంత్రి ధర్మేంద్రప్రధాన్‌తో కలిసి కోరమాండల్ ప్రమాద ఘటనా స్థలంలో ఆదివారం సిగ్నలింగ్ వ్యవస్థను పరిశీలిస్తున్న దృశ్యం

### ఇంటర్ లాకింగ్ వ్యవస్థ ఎలా పనిచేస్తుంది?

బహనాగా రైలు దుర్ఘటన వెనుక సిగ్నలింగ్ పాయింట్ ట్యాంపరింగ్ జరిగిందని తేలడంతో రైల్వే శాఖలో అత్యంత కీలకమైన ఇంటర్ లాకింగ్ వ్యవస్థ పనితీరు గురించి మరోసారి చర్చకు దారితీసింది. ఒకే మార్గంలోని పట్టాలపై ఏకకాలంలో రెండు రైళ్లు అతి దగ్గరగా లేదా ఎదురెదురుగా వుండకుండా చూసేందుకు ఏర్పాటైన వ్యవస్థ ఇది. రైలు ప్రయాణం సురక్షితంగా జరిగేలా చూడడం, సిగ్నలింగ్ వ్యవస్థలో ఎక్కడా తేడాలు, మార్పులు రాకుండా చూడడం ఇంటర్ లాకింగ్ వ్యవస్థలో కీలక మైనదిగా చెప్పాలి. ఒక్కమాటలో చెప్పాలంటే ఒక రైలుప్రయాణించే మార్గం పూర్తిగా సురక్షితంగా ≫2

## ఫోన్ సమాచారంలేని ప్రయాణీకులను
# గుర్తించండి



కోరమాండల్ ఘటనలో మృతి చెందిన శ్రీకాకుళానికి చెందిన గురుమూర్తి కుటుంబానికి రూ.10లక్షలు ఎక్స్‌గ్రేషియా
క్షతగాత్రుల కుటుంబాలకు రూ.5లక్షలు, స్వల్పంగా గాయపడిన వారికి రూ.లక్ష: సిఎం జగన్
ఘటనలో ఇంకా లభ్యంకాని 28మంది ఆచూకీ

**విజయవాడ,జూన్4,ప్రభాతవార్తప్రతినిధి:** ఒడిశాలో ఘోరప్రమాద ఘటనలో ఇప్పటికి ఫోన్‌కు అందుబాటులోకి రాని ప్రయాణీకుల ఆచూకీ తెలుసుకునేందుకు విస్తృత చర్యలు చేపట్టాలని ఏపీ సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి ఆదేశించారు. వారి ఫోన్ నెంబర్ల ఆధారంగా లొకేషన్లు గుర్తించి వారి ఇళ్ళకు అధికారులను పంపి వివరాలు తెలుసుకోవాలని అధికారులకు సూచించారు. ఘటనలో మృతి చెందినట్లు గుర్తించిన వారికి రూ.10లక్షలు ఆర్థిక సహకారాన్ని, తీవ్ర క్షతగాత్రులకు రూ.5 లక్షలు. పాక్షికంగా గాయపడిన వారికి రూ.1లక్ష ఇవ్వాలని ఆదేశించారు. కేంద్ర సాయానికి అదనంగా ఈ చేయూతను ఇవ్వాలన్నారు. ఒడిశాలోని బాలాసోర్ వద్ద జరిగిన రైలు ప్రమాద ఘటనపై సీఎం జగన్ నేడుకుడా అధికారులతో అత్యవసర సమాచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన అధికారులను తాజా వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ ఘటనలో శ్రీకాకుళానికి చెందిన గురుమూర్తి మృతి చెందినట్లు అధికారులకు ఆయన తెలిపారు. మృతుని కుటుంబానికి సీఎం జగన్ తక్షణ సాయంగా రూ.10లక్షలు ప్రకటించారు. క్షతగాత్రులకు, పాక్షిక క్షతగాత్రులను గుర్తించి వారికి నష్టపరిహారం అందించాలని ఆదేశించారు. ఒడిశాలో ప్రమాదానికి గురైన కోరమాండల్, యశ్వంత్‌పూర్ ఎక్స్‌ప్రెస్‌ల్లో మొత్తం 695మంది ఏపీ వాసులున్నట్లు అధికారులు సీఎం జగన్ దృష్టికి తీసుకుని వచ్చారు. వీరిలో 553 మంది సురక్షితంగా ఉన్నట్లు తెలిపారు. 92 మంది ప్రయాణికులు రిజర్వేషన్ చేయించుకున్నా తాము ప్రయాణం రద్దు చేసుకున్నట్లు వివరించారు. మిగిలిన వారిలో 28మంది ఇంకా ఫోన్‌కి అందుబాటులోకి రాలేదన్నారు. ఫోన్ నెంబరు ఆధారంగా లోకేషన్లు గుర్తించిన వారి ఇళ్ళకు వెళ్ళి కుటుంబసభ్యులు ద్వారా వివరాలు తెలుసుకోవాలని సీఎం జగన్ అన్నారు. ఘటన స్థలాల్లోను వారిని గుర్తించే చర్యలు ముమ్మరం చేయాలన్నారు. రిజర్వేషన్ చార్ట్ ప్రకారం కోరమాండల్‌లో 484, యశ్వంత్‌పూర్ ఎక్స్‌ప్రెస్‌లో 211 మంది ఏపీ ప్రయాణికులు ఉన్నట్లు గుర్తించామని అధికారులు సీఎం జగన్‌తో తెలిపారు. యశ్వంత్‌పూర్ ఎక్స్‌ప్రెస్‌లో తిరుపతిలో 107 మంది ఎక్కారని తెలిపారు. జనరల్ బోగీల్లో ప్రయాణికుల వివరాలు తెలియాల్సి ఉందన్నారు. ఈ సమాచారాన్ని ఒడిశాలోని ≫2

## పాడిపరిశ్రమలో
# మహిళలకు ప్రాధాన్యం

'వైఎస్సార్ సన్న జీవుల నష్టపరిహారం' పథకంతో ఇన్సూరెన్స్ సౌకర్యం
జీవన క్రాంతి పథకం కింద 45 నుంచి 60యేళ్ల వారికి లబ్ధి: సిఎం జగన్

**విజయవాడ, జూన్4 ప్రభాతవార్త ప్రతినిధి:** వ్యవసాయ అనుబంధరంగాల్లో స్త్రీల భాగస్వామ్యం వృద్ధి చేసేందుకు ఏపీ ప్రభుత్వం చర్యలు ముమ్మరం చేసింది. వ్యవసాయంతో పాటుగా పాడి పరిశ్రమ, ఇతర అనుబంధ శాఖల్లో స్త్రీల కన్పరిచే ఆసక్తిని ప్రభుత్వం గుర్తించింది. అందుకు అనుగుణంగా సీఎం జగన్ ఆదేశాలకు అనుగుణంగా జీవన క్రాంతి పథకంలో గ్రామీణ మహిళలను చేర్చనున్నది. సీఎం జగన్మోహనరెడ్డి ఈ అంశంలో అధికారులకు ఎప్పటికప్పుడు కీలకాదేశాలు జారీ చేస్తున్నారు. ఈ సందర్భంలో ఆయన వ్యవసాయంలో రైతులు కీలక పాత్రను పోషిస్తున్న వాస్తవాన్ని గుర్తించాలని స్పష్టం చేసారు. వ్యవసాయానికి అనుబంధంగా పాల ఉత్పత్తి రంగాన్ని అభివృద్ధి చేస్తున్నట్లుగానే జీవక్రాంతి పథకాన్ని అందుబాటులోకి తీసుకుని వచ్చామన్నారు. మహిళలకు మెరుగైన జీవనోపాధి, తద్వారా సుస్థిర ఆదాయం లక్ష్యమే 'జగనన్న జీవక్రాంతి' పథకం ముఖ్య ఉద్దేశంమన్నారు. రైతులకు వ్యవసాయంతో పాటుగా ప్రత్యామ్నాయ ఆదాయ వనరులను వృద్ధి చేసుకునేందుకు వీలుగా ప్రభుత్వం అనేక సంక్షేమపథకాలను అందుబాటులోకి తీసుకుని వస్తుందని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి అన్నారు. సీఎం జగన్ జీవనక్రాంతితో పాటుగా వ్యవసాయరంగంలో అందుబాటులోకి తీసుకుని వచ్చిన వివిధ పథకాల అమలుపై ఎప్పటికప్పుడు విస్తృత స్థాయిలో పర్యవేక్షణ నిర్వహిస్తున్నారు. అధికారులకు ఈ పథకాల అమలుకు సంబంధించి అధికారులకు మార్గదర్శకాలు జారీ చేస్తున్నారు. ఏపీ సమాచార పౌర సంబంధాల శాఖ అందించిన వివరాలను అనుసరించి జీవన క్రాంతి పథకం కింద 45 ఏళ్ల నుంచి 60 ఏళ్ల వారికి లబ్ధికల్పిస్తారు. మొత్తం మూడు విడతలుగా జీవన క్రాంతిపథకాన్ని అమలు చేస్తారు. ఇప్పటికే ఈ పథకం రాష్ట్రవ్యాప్తంగా అమలవుతుంది. మరింత మంది లబ్ధిదారులను ఈ పథకం తీసుకుని రావాలని సీఎం జగన్ ఉద్దేశం. గతంలో వ్యవసాయ అను బంధరంగాలపై ఇప్పటి వరకు ప్రభుత్వాలు ఉదాశీనతను ప్రదర్శించారని సీఎం జగన్ వ్యాఖ్యానించారు. గత ప్రభుత్వ హయాంలో ఇవి పూర్తి నిర్లక్ష్యానికి గురైనట్లు ఆయన అధికారులకు వివరించారు. వాటికి పునర్జీవం కల్పించాలని ప్రభుత్వం ఎన్నడు ఆలోచన చేయలేదన్నారు. తాను ప్రజా సంకల్ప పాదయాత్రం సందర్భంగా ఇచ్చిన ఈ రంగాలకు మంచి చేకూరుస్తామని వాగ్దానం చేసామన్నారు. చిత్తశుద్ధితో పథకాలు ≫2

# ట్రాక్ ఫ్రాక్చర్లతో రైలు ప్రమాదాలు

- బోగీలు పట్టాలు తప్పడం రైల్వే శాఖకు ఓ సవాల్
- సెన్సార్ ఆటోమేటిక్ మెషీన్లు వినియోగంలోకి ఎప్పటికో?

**హైదరాబాద్, జూన్ 4, ప్రభాతవార్త:** రైల్వే శాఖకు రైళ్లు పట్టాలు తప్పడం సవాల్‌గా మారుతోంది. దేశవ్యాప్తంగా ప్రతీయేటా జరుగుతున్న రైలు ప్రమాదాల్లో పట్టాలు తప్పడం వల్ల జరుగుతున్న దుర్ఘటనలే అధికంగా ఉండడం గమనార్హం. రైళ్లు పట్టాలు తప్పడానికి అనేక కారణాలున్నా ఇందులో ట్రాక్ ఫ్రాక్చర్ ప్రధాన కారణంగా చెప్పాలి. రైల్వే పరిభాషలో దీనినే రైల్ ఫ్రాక్చర్‌గా కూడా చెబుతారు. ఒడిశాలోని బాహనాగబజార్ స్టేషన్‌లో కోరమాండల్ ఎక్స్‌ప్రెస్ గూడ్స్ రైలును ఢీకొన్నట్లుగా జరిగే దుర్ఘటనలు, మానవ తప్పిదం వల్ల జరిగే ఘటనలు, ఇతర ఉదంతాల వల్ల జరిగే ప్రమాదాల కన్నా ట్రాక్ ఫ్రాక్చర్ వల్ల జరుగుతున్న ఘటనలే అధికమని జాతీయ నేర రికార్డు బ్యూరో (ఎన్‌సిఆర్‌బి) గణాంకాలు చెబుతున్నాయి. 2018-21 కాలంలో దేశవ్యాప్తంగా జరిగిన రైలు ప్రమాదాల్లో ప్రతీ పదింటిలో ఏడు పట్టాలు తప్పడం వల్ల జరిగి నవి కాగా ఇందులో మెజారిటీ దుర్ఘటనలు రైలు పట్టాల్లో లోపాలు, నిర్వహణ సవ్యంగా లేకపోవడం వల్ల జరిగినవేనని ఎన్‌సిఆర్‌బి నివేదిక చెబుతోంది. దీని పరిష్కారానికి ఆస్ట్రేలియాలో మాదిరిగా సెన్సార్ ఆధారిత ఆటోమేటిక్ మెషీన్లను వాడడం మంచిదనే అభిప్రాయం రైల్వేశాఖలో చాలాకాలంగా ఉన్నా ఒక్క కొంకణ్ రైల్వేలో 600 కిలోమీటర్ల దూరంలోని మార్గంలోనే దీనిని అమలు చేస్తుండడం విశేషం. ఇతర రద్దీ మార్గాల్లో ఈ సాంకేతికను అమలుచేస్తే ట్రాక్ ఫ్రాక్చర్ సమస్యకు చెక్ పెట్టవచ్చని నిపుణులు చెబుతున్నారు. ఎన్‌సిఆర్‌బి గణాంకాల ప్రకారం 2021లో దేశవ్యాప్తంగా 18వేల రైలు ప్రమాదాలు జరగ్గా ఇందులో 16 వేల ఘటనలు పట్టాలు తప్పడం వల్లే జరిగాయి. ఈ ప్రమాదాలకు ఇతర కారణాలకన్నా ట్రాక్‌ఫ్రాక్చర్ ఎక్కువగా కారణమవుతోందని రైల్వే శాఖ అంతర్గత పరిశీలనలోనూ తేలింది. ధృడమైన ఇనుముతో తయారుచేసే పట్టాలకు అనేకచోట్ల వెల్డింగ్ ఉండడం, బోల్టులతో కలిపి వుండడం తెలిసిందే. పట్టాలపై గతంతో పోలిస్తే ప్రస్తుతం దాదాపు అన్నిచోట్ల పరిధికి మించిన సర్వీసులు నడుస్తున్నాయి. ఇదే సమయంలో రైళ్ల వేగం కూడా పెరిగింది. ఈ దృష్ట్యా రైలు పట్టాల జీవితకాలం తగ్గిపోతుందని నిపుణులు అంటున్నారు. గతంలో సగటున 30 యేళ్ల వరకు మన్నే పట్టాలు నేడు మారిన పరిస్థితుల ప్రకారం 20 యేళ్లు మన్నడమే గగనమని వారంటున్నారు. పట్టాలపై ప్రస్తుతం ఎక్కువ రైళ్లు వేగంగా పోతుండడం వల్ల అవి ఘర్షణకు లోనై పలుచోట్ల పగుళ్లు లేదా చీలికలకు గురవుతున్నాయని నిపుణులు అంటున్నారు. దీన్నే రైల్వేభాషలో ట్రాక ఫ్రాక్చర్ లేదా రైల్ ఫ్రాక్చర్‌గా చెబుతుంటారు. అలాగే వాతావరణ పరిస్థితులను బట్టి వేసవిలో వ్యాకోచించడం, చలికాలంలో సంకోచించడం వల్ల కూడా ఫ్రాక్చర్లు ఏర్పడుతుంటాయని అంటున్నారు. అయితే వీటిని ఎప్పటికప్పుడు గమనించి వెంటనే సరిచేయడం రైల్వే శాఖ ముందున్న పెద్ద సవాల్‌గా నిపుణులు అంటున్నారు. పట్టాలపై నిరంతరం గస్తీ తిరిగే గ్యాంగ్‌మెన్లు, ఇతర సిబ్బంది ఈ ఫ్రాక్చర్లను గమనించి వెంటనే సరి చేయాల్సి వుంటుంది. కొన్ని సందర్భాల్లో రైల్వే సిబ్బంది 24 గంటలు పట్టాలను పరిశీలిస్తూ పోయినా ఎక్కడో ఒకచోట తప్పిదం జరిగే అవకాశం వుంటుందని, ఈ తప్పిదమే రైలు పట్టాలు తప్పేందుకు ఆస్కారం కలుగుతుందంటున్నారు. ప్రతీయేటా అంతర్గత నివేదికలో ట్రాక్‌ఫ్రాక్చర్ గురించే ప్రధానంగా చర్చ సాగు తుంటుందని నిపుణులు చెబుతున్నారు. నిర్ణీతకాల గడువు ముగియగానే పట్టాలను మార్చడం, రైళ్ల వేగం, సర్వీసులను పరిగణనలోకి తీసుకుని మరింత నాణ్యమైన పట్టాలను వేయడం వంటివి చేయాలని వారు చెబుతున్నారు. నిధుల లేమి వల్ల చాలాచోట్ల కాలపరిమితి ముగిసినా పట్టాలను మార్చడం లేదనే విమర్శలు న్నాయి. కానీ రైల్వే శాఖ వద్ద తగినన్ని నిధులున్నా వాటిని సరిగ్గా ఖర్చు చేయడం లేదని 2018-21 కాగ్ నివేదిక తప్పు పట్టింది. ఈ మధ్య కాలంలో రైలు పట్టాలు తప్పిన ఘటనల్లో 26 శాతం ఉదంతాలు ట్రాక్‌ఫ్రాక్చర్ వల్ల జరిగినవేనని కాగ్ వెల్లడించడాన్ని నిపుణులు ఉదహరిస్తున్నారు. రైల్వే శాఖ ప్రస్తుతం అధునాతన టెక్నాలజీని వాడుతున్నా, పట్టాల సామర్థ్యం ఆశించినంతగా పెరగడంలేదని నిపుణుల వాదన. పట్టాల ఏర్పాటు, నిర్వహణ విషయంలో రైల్వే శాఖ మరింత దృష్టి సారించాలని వారు కోరుతున్నారు. కాగా 2000-06లో రైళ్లు పట్టాలు తప్పడం వల్ల రైల్వేకు కలిగిన నష్టం అక్షరాల రూ. 86 వేల 486 కోట్లు కావడం గమనార్హం. రైలు ప్రమాదాల్లో మెజారిటీ ఘటనలు పట్టాలు తప్పడం వల్ల జరుగుతుంటే ఇందులో ఎక్కువగా ట్రాక్ ఫ్రాక్చర్ వల్ల జరుగుతున్నవేనని నిపుణులు చెబుతున్నారు. దీనికి స్వస్తి పలకాలంటే ఆస్ట్రేలియాలో వున్న సెన్సార్ ఆధారిత ఆటోమేటిక్ మెషిన్ల వాడడం మంచిదని వారంటున్నారు. ఎన్‌సిఆర్‌బి గణాంకాల ప్రకారం 2021తో పోలిస్తే 2022లో రైలు ప్రమాదాలు 38.2 శాతం పెరిగాయి.



## ఎ.కొత్తపల్లిలో ఘోర ప్రమాదం

### గ్రావెల్‌లోడు టిప్పర్ బీభత్సం
### ముగ్గురు అక్కడికక్కడే మృతి
### నేలమట్టమైన ఆలయం

**శంఖవరం, జూన్ 4ప్రభాతవార్త:** తొండంగి మండలం ఏ.కొత్తపల్లి గ్రామంలో శనివారం రాత్రి మోర ప్రమాదం చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో డ్రైవర్ క్లీనర్‌తో పాటు స్థానికుడు మృతి చెందారు. దీనికి సంబంధించి స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.. శనివారం అర్ధరాత్రి సుమారు రెండు గంటల సమయంలో అన్నవరం వైపు నుండి తొండంగి వైపు గ్రావెల్ లోడుతో వెళ్తున్న ≫2

# అశ్విన్‌తో మంత్రి అమర్నాథ్ భేటీ



ఆదివారం కటక్‌లో రైల్వేమంత్రి అశ్విన్ వైష్ణవ్‌తో భేటీ అయిన మంత్రి అమర్నాథ్

### రాష్ట్ర ప్రభుత్వ సహాయక చర్యలను అభినందించిన రైల్వే మంత్రి

**విశాఖపట్నం, జూన్ 4, ప్రభాతవార్త:** కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విన్ వైష్ణవ్‌తో పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ ఆదివారం మధ్యాహ్నం కటక్‌లోని ప్రభుత్వ అతిథి గృహంలో భేటీ అయ్యారు. వీరిద్దరూ ప్రమాద ఘటన జరిగిన తర్వాత రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న సహాయక చర్యల గురించి మంత్రి అమర్నాథ్ కేంద్రమంత్రికి వివరించారు. రాష్ట్రంలో పలు ప్రాంతాలలో కంట్రోల్ రూమ్లు ఏర్పాటు చేశామని బంధువులకు వీలైనంత త్వరగా అందజేసే ప్రక్రియను చేపట్టామని అమర్నాథ్ మంత్రి అశ్విన్ వివరించారు. రాష్ట్రంలో పలు ప్రాంతాలలో కం ట్రోల్ రూమ్లు ఏర్పాటు చేశామని బంధువుల ఆచూకీ తెలియని వారు వారి ఫోటోలు నేరుగా కంట్రోల్ రూమ్‌కు వాట్సాప్ ద్వారా పంపిస్తే సదరు వ్యక్తుల సమాచారాన్ని బంధువులకు వీలైనంత త్వరగా అందజేసి ప్రక్రియను చేపట్టామని అమర్నాథ్ మంత్రి అశ్విన్ వివరించారు. దీనిపై స్పందించిన మంత్రి వైష్ణవ్ గతంలో రైలు ప్రమాదాలు జరిగినప్పుడు కేవలం రైల్వే శాఖ మాత్రమే కంట్రోల్ రూమ్‌లు ఏర్పాటు చేసేదని రాష్ట్ర ప్రభుత్వం కూడా ఇప్పుడు కంట్రోల్ రూమ్‌లు ఏర్పాటు చేయడాన్ని తాను తొలిసారిగా వింటున్నానని చెప్పారు. ఇటువంటి సహాయక చర్యలు చేపట్టిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డిని తాను అభినందిస్తున్నానని వైష్ణవ్ చెప్పారు. ఈ నేపథ్యంలో కేంద్ర మంత్రి తన వెంట ఉన్న అధికారులను పిలిచి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తీసుకున్న ≫2

# రేపు పోలవరంలో సిఎం జగన్ పర్యటన

**విజయవాడ,జూన్4,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి పోలవరం పర్యాటన ఖరారైంది. ఈ నెల 6న పోలవరం ప్రాజెక్టును జగన్ సందర్శించనున్నారు. పోలవరం నిర్మాణంపై అధికారులకు కీలక సూచనలు చేయనున్నారు. సీఎం జగన్ ప్రత్యేక హెలికాప్టర్ విజయవాడ(తాడేపల్లి) నుంచి ఉదయం 10.15గంటలకు పోలవరం ప్రాజెక్టు వద్దకు చేరుకుంటారు. ఇప్పటికే అధికారులు పోలవరం ప్రాజెక్టు వద్ద హెలీప్యాడ్‌ను ఏర్పాటు చేస్తున్నారు. ఈ సందర్భంగా పోలవరం ప్రాజెక్టు లోయర్, అప్పర్ కాఫర్ డ్యామ్‌లను ముఖ్యమంత్రి జగన్ పరిశీలించనున్నారు. స్పిల్‌వే, ఎర్త్‌కమ్‌రాక్‌ఫిల్ డ్యామ్ ప్రాంతాలను జగన్ సందర్శించనున్నారు. పోలవరం ప్రాజెక్ట్‌ను సందర్శించిన అనంతరం ప్రాజెక్ట్ వద్ద జలవనరుల శాఖ అధికారులు, ఇంజినీర్లతో సీఎం జగన్ సమావేశం కానున్నారు. పోలవరం ప్రాజెక్ట్ పనులు పురోగతి గురించి తెలుసుకోనున్నారు. వేగంగా పనులు చేపట్టేలా అధికారులకు దిశా నిర్దేశం చేయనున్నారు. ఈ క్రమంలో పోలవరం ప్రాజెక్టు నిర్మాణ పనులపై ఏపీ జలవనరుల శాఖామంత్రి అంబటి రాంబాబు సమీక్షించారు. డయాఫ్రం వాల్ దగ్గర గోతుల్లో ఇసుక నింపే పనులను అంబటి పరిశీలించారు. ఇటీవల ఢిల్లీ వెళ్ళిన సీఎం జగన్ అక్కడ కేంద్ర జలశక్తి మంత్రి గజేంద్రసింగ్ షేకావత్‌తో భేటీ అయ్యారు. ప్రాజెక్టుకు నిధుల కేటాయింపుపై విజ్ఞప్తి చేసారు.

అనుసరణగా జరిగిన కేంద్రజలశక్తి వనరుల శాఖా, రాష్ట్ర జలవనరుల శాఖ అధికారుల నడుమ జరిగిన కీలక సమా వేశంలో ప్రాజెక్టు తొలిదశ నిర్మాణ పనుల పూర్తికి రూ.17వేల కోట్లుపై నిధులు కేటాయింపుకు కేంద్రం సుముఖత తెలిపింది. బిజెపి రాజ్యసభ సభ్యుడు జీవీఎల్ నరసింహారావు సైతం కేంద్రం పోలవరం ప్రాజెక్టు నిర్మాణానికి రూ.12,911 కోట్లును కేంద్రం ఇవ్వబోతుందని తెలిపారు. ఈ పరిణామాల నడుమ సీఎం జగన్ పోలవరం పర్యటనకు ప్రాధాన్యత సంతరించుకుంది.



శాంతి యజ్ఞంలో భాగంగా దీపారాధన చేస్తున్న సీఎం జగన్

# శాంతి యజ్ఞం నిర్వహించిన సిఎం జగన్

**విజయవాడ,జూన్4,ప్రభాతవార్తప్రతినిధి:** సీఎం జగన్ రాష్ట్ర ప్రజలు శ్రేయస్సు నిమిత్తం తన ఇంటి పక్క ఆవరణలోని గోశాలల్లో శాంతి యజ్ఞం నిర్వహించారు.తాడేపల్లి సీఎం మజిలీ కార్యాలయం వద్ద ఈ గోశాల ఉంది.విజయవాడలో ఏపీ దేవాదాయశాఖ ప్రజాభ్యున్నతి, రాష్ట్ర సంక్షేమాన్ని ఆకాక్షించి అష్టోత్తర శతకుండాత్మక(108) చండీ, రుద్ర, రాజశ్యామల. సుందర్శన సహిత శ్రీ లక్ష్మీ మహా యజ ంలో సీఎం జగన్ తొలి రోజు సంకల్పాన్ని తీసుకున్నారు.పుర్ణాహుతి రోజున జరిగిన కార్యక్రమాలోను ఆయన మహాలక్ష్మీకు పట్టుట్ట వస్త్రాలు సమర్పించారు.అభిషేక కార్యక్రమంలో పాల్గొన్నారు.ఆ మహాయజ్ఞం విజయవంతంగా పూర్తయిన సందర్భంగా వేదపండితుల సూచనల మేరకు ,రాష్ట్ర ప్రజల శ్రేయస్సు నిమిత్తం గోశాలలో శాంతి యజ్ఞం నిర్వహించారు.దీపారాధన దగ్గర నుంచి అన్ని క్రతువుల్లో ఆయన సంప్రదాయక దుస్తులు ధరించి పాల్గొన్నారు. వేదపండితులు.సీఎం జగన్ కోసం స్వస్తివాచకం. వేదాశ్శీస్సులు అందించారు. డిప్యూటీ సీఎం(దేవాదాయ.ధర్యాదాయ) కొట్టు సత్యనారాయణ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా కొట్టు సత్యనారాయణ మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రధాన దేవాలయాలు.తీర్థాల్లో రాష్ట్ర ప్రజల కోసం మహాయజ్ఞాలను నిర్వహిస్తామని తెలిపారు.

# సిబిఐ విచారణ

కోరమండల్ ఎక్స్‌ప్రెస్ రైలు బహనాగా స్టేషన్‌లో మెయిన్ లైన్‌కు బదులు లూప్ లైన్‌లో వెళ్లి అక్కడ ఐరన్ ఓర్‌తో నిలిచి వున్న గూడ్స్ రైలును ఢీకొనడం తెలిసిందే. దీంతో ఆ రైలులోని 21 బోగీలు పట్టాలు తప్పి పక్కనే వున్న మరో మెయిన్ లైన్‌పై పడ్డాయి. ఇదే సమయంలో బెంగళూరు నుంచి హౌరా వైపు వస్తున్న యశ్వంత్‌పూర్ ఎక్స్‌ప్రెస్ కోరమండల్ బోగీలలో కొన్నింటిని ఢీ కొంది. ఈ ఘటనలో యశ్వంత్‌పూర్ ఎక్స్‌ప్రెస్ రైలులోని చివరి రెండు బోగీలు పట్టాలు తప్పాయి. ఈ ఘటనలో ఇప్పటి వరకు 275 మంది మరణించినట్లు తేలగా మరో వెయ్యిమంది వరకు గాయపడ్డారు. వీరిలో వంద మంది పరిస్థితి ఆందోళన కరంగా వుంది. ఈ దుర్ఘటనకు కోరమండల్ ఎక్స్‌ప్రెస్ రైలు మెయిన్ లైన్‌కు బదులు లూప్ లైన్‌లోకి వెళ్లడం కారణమని తేలగా అలా ఎందుకు జరిగిందో దానిపై రైల్వే సేఫ్టీ అధికారులు విచారించగా సంచలన విషయాలు వెలుగు చూశాయి. బహనాగా స్టేషన్‌లో సిగ్నలింగ్ పాయింట్‌ను కొందరు ట్యాంపరింగ్‌కు పాల్పడ్డారని రైల్వే సేఫ్టీ అధికారులు తేల్చారు. సిగ్నలింగ్ పాయింట్‌లో సెట్టింగ్స్‌ను మార్చడం వల్ల మెయిన్ లైన్‌లో వెళ్లాల్సిన కోరమండల్ ఎక్స్‌ప్రెస్ రైలు లూప్ లైన్‌లో వెళ్లి అక్కడ ఆగివున్న గూడ్స్ రైలును ఢీకొందని అధికారులు తేల్చారు. రైల్వే శాఖలో సిగ్నలింగ్ పాయింట్లన్నీ ఆటోమెటిక్‌గా మార్చిన తరువాత ట్యాంపరింగ్ జరగడం ఇదే తొలిసారి కావడం గమనార్హం. రైల్వే సిగ్నలింగ్ వ్యవస్థలో సెట్టింగ్స్‌ను మార్చడం అంత సులభమైంది కాదు. స్టేషన్ మాస్టర్ గదిలో ఇతరులను అనుమతించరు. సిగ్నలింగ్ వ్యవస్థ అంతా స్టేషన్ మాస్టర్ కనుసన్నల్లోనే జరుగుతోంది. ఆయన అనుమతి లేనిదే ఇక్కడ ఎవరు వచ్చేందుకు వీల్లేదు. ఇంతటి రక్షణ వ్యవస్థ వుండే బహనాగా స్టేషన్‌లో సిగ్నలింగ్ వ్యవస్థను ఎవరో ట్యాంపరింగ్‌కు పాల్పడ్డారని తాజాగా వెలుగు చూసింది. దీంతో బహనాగా స్టేషన్ మాస్టర్ గదితో పాటు చుట్టు పక్కన గల సిసి కెమెరాలను రైల్వే సేఫ్టీ అధి కారులు పరిశీలించి అందులోని ఫుటేజీలను స్వాధీనం చేసుకున్నారు. ఇందులో స్టేషన్ మాస్టర్ గదిలో కొందరు అనుమానితుల కదలికలు వున్నట్లు రైల్వే సేఫ్టీ అధికారులు గుర్తించినట్లు తెలిసింది. స్టేషన్ మాస్టర్ గదితో పాటు బహనాగా స్టేషన్ పరిసరాలలోనూ కొందరు అనుమానిత వ్యక్తుల కదలికలు వున్నట్లు తెలిసింది. వీరు ఎవరన్నదీ ఇంకా తేలకున్నా అనుమానితులను అదుపులోకి తీసుకున్న రైల్వే సేఫ్టీ అధికారులు వారిని విచారించనున్నారు. ఈ నేపథ్యంలోనే బహనాగా దుర్ఘటనపై సిబిఐ విచారణకు ఆదేశిస్తున్నట్లు రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ వెల్లడించారు. సిబిఐ విచారణలో అన్ని విషయాలు వెలుగు చూస్తాయని, దోషులు ఎంతటి వారైనా వదిలేది లేదని ఆయన స్పష్టం చేశారు.

## ఇంటర్ లాకింగ్ వ్యవస్థ ఎలా పనిచేస్తుంది?

వుండేలా చూడడం ఈ వ్యవస్థ ఉద్దేశం. ఇదే సమయంలో ఈ వ్యవస్థ అందుబాటులోకి వచ్చిన తరువాత అన్ని రైళ్ల ట్రాకింగ్ సులభంగా మారింది. ఏ రైలు ఏ సమయంలో ఎక్కడి నుంచి బయలు దేరింది...? ఎక్కడికి వెళ్లాల్సి వు ంది..? ఏసమయంలో ఎక్కడ వుంది? ఏ మార్గంలో వెళుతోంది...? ప్రయాణం సాఫీగా సాగుతోందా...? అనేది తెలుసుకునేందుకు సులభంగా మారింది, ఇదే సమయంలో ఒక రైలు ప్రయాణించే మార్గంలో మరో రైలు రాకుండా ఈ వ్యవస్థ నిరోధించ సాగింది. ఈ వ్యవస్థ అందుబాటులోకి వచ్చిన తరువాత దేశ వ్యాప్తంగా రైళ్లు ఒకదానితో మరొకటి ఢీకొనడం ఆగిపోయాయి. ఇదే సమయంలో ప్రమాదాలు కూడా గణనీయంగా తగ్గాయి.

# అమెరికాలో నిజామాబాద్ జిల్లా వాసి సజీవ దహనం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జూన్ 4:** అమెరికాలోని న్యూజెర్సీలో జరిగిన రోడ్డు ప్రమాదంలో నిజామాబాద్ జిల్లా వాసి సజీవదహనం పట్ల బిఆర్ఎస్ ఎన్ఆర్ఐ సెల్ గ్లోబల్ కోఆర్డినేటర్ మహేశ్ బిగాల గుప్తా దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు.శనివారం న్యూజెర్సీలో రోడ్డు ప్రమాదం జరిగి భీమ్‌గల్ మండలం బడాభీమగల్ గ్రామానికి చెందిన గుర్రపు శైలేష్(21) అనే యువకుడు సజీవ దహనమయ్యాడు. ఈ ఘటన విచారకరమని మహేష్ బిగాల అన్నారు. శైలేష్ మృత దేహాన్ని ఇండియాకు అన్ని విధాలా ప్రయత్నిస్తున్నామని వెల్లడించారు. ఇండియన్ కాన్సులేట్ అధికారులు, తానా సభ్యులు లక్ష్మీదేవి, చిట్టిబాటు,తెలంగాణ ఎన్ఆర్ఐ డిపార్ట్‌మెంట్ వారితో ఎప్పటికప్పుడు సంప్రదింపులు జరుపుతున్నామని పేర్కొన్నారు. శైలేష్‌మరణం కుటుంబ సభ్యులకే కాకుండా అందరిని కలిచి వేసిందని అన్నారు. వారాంతం సెలవు దినంకావడంతో మృత దేహాన్ని పంపించే ఏర్పాట్లలో కొంతజాప్యం ఏర్పడుతుందని తెలిపారు.



ఆదివారం ఘటనా స్థలంలో రైల్వే మంత్రి అశ్విన్ వైష్ణవ్‌కు తాజా పరిస్థితిని వివరిస్తున్న ఒడిశా సిఎం నవీన్ పట్నాయక్

# ప్రమాదంలో లోకోపైలట్ తప్పేమీలేదు

## అయినా మరింత లోతుగా విచారణ

**భువనేశ్వర్, జూన్ 4:** ఒడిశాలో జరిగిన ఘోర రైలు ప్రమాదం పూర్తికారణాలపై ఇంకా స్పష్టత రావడం లేదు. డ్రైవర్ తప్పిదం లేదని రైల్వేశాఖ ఉన్నతాధికారులు చెపుతున్నారు. ఘటనా సమయంలో రెండురైళ్లుకూడా పరిమిత వేగానికి లోబడే వెళుతున్నాయన్నారు. ఎలక్ట్రానిక్ ఇంటర్‌లాకింగ్ వ్యవస్థ సక్రమంగానే ఉన్నప్పటికీ అందులో ఎవరో ట్యాంపరింగ్‌కు పాల్పడ్డారన్న అనుమానాలు వ్యక్తం అయ్యాయి. ఈనేపథ్యంలో విధ్వంసం కోణంలోనూ రైల్వే అధికారులు దర్యాప్తుచేస్తున్నారు. ప్రమాదానికి దారితీసిన ప్రధాన కారణాన్ని గుర్తించామని రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ వెల్లడించారు. ఎలక్ట్రానిక్ ఇంటర్‌లాకింగ్ పాయింట్‌మెషిన్‌లో మార్పువల్లే ప్రమాదం సంభవించిందని ప్రాథమిక అంచనాకు వచ్చినట్లు తెలిపారు. ఈ నేపథ్యంలో ఎలక్ట్రానిక్ ఇంటర్‌లాకింగ్, పాయింట్ మెషిన్ల పనితీరు, ప్రమాదం ఎలా జరిగి ఉండవచ్చన్న విషయాలను రైల్వేబోర్డు ప్రిన్సిపల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఆఫ్ సిగ్నలింగ్ సందీప్‌మాథుర్, ఆపరేషన్స్ అండ్ బిజినెస్ డెవలప్‌మెంట్ సభ్యులు జయవర్మ సిన్హా వివరించారు. రైలు ప్రయాణించే డైరెక్షన్ రూటు, సిగ్నళ్లను పాటిస్తూ కోరమాండల్ ప్రయాణించిందన్నారు. రైలు వెళ్లేమార్గంలో అడ్డంకులను తెలియజేసే ఇంటర్‌లాకింగ్ వ్యవస్థ ఎలక్ట్రానిక్, ఎలక్ట్రానిక్ రహితంగాను ఉంటాయి. ఈ రెండు కూడా తప్పులకు అవకాశం లేనివని చెపుతున్నారు. మార్చేందుకుసైతం వీలుకాదంటున్నారు. దీన్నే ఫెయిల్‌సేఫ్ సిస్టమ్ అని కూడా పిలుస్తారు. అనుకోని సందర్భాల్లో ఈవ్యవస్థ విఫలమైతే అన్ని సిగ్నళ్లు రెండ్‌గా మారి రైళ్లన్నీ ఆగిపోతాయని, సిగ్నలింగ్ వ్యవస్థలో సమస్య కారణంగా ఇది జరిగిందని కేంద్ర మంత్రి వివరించారు. దీనిలో మానవప్రమేయం ఉండవచ్చని, కేబుళ్లను చూడకుండా ఎవరో అక్కడ తవ్వి ఉండవచ్చునికూడా రైల్వేబోర్డు సభ్యురాలు జయవర్మ వివరించారు. ఇక ప్రయాణమార్గంలో గ్రీన్ సిగ్నల్ ఉందంటే ఆలైన్‌మొత్తం క్లియర్‌గా ఉందని డ్రైవర్‌కు తెలుస్తుంది. దాంతో ఆయనకు ఉన్న గరిష్టవేగంతో ముందుకు వెళతాడు. ఈ మార్గంలో గరిష్టపరిమితి వేగం గంటకు 130 కిలోమీటర్లు.ప్రమాద సమయంలో రైలు గంటకు 128 కిలోమీటర్ల వేగంతో వెళుతున్నట్లు నిర్ధారణ అయింది. బెంగళూరు హౌరా రైలు కూడా గంటకు 126 కిలోమీటర్ల వేగంతో వచ్చిందని, ఈరెండురైళ్లు కూడా అధిక వేగంతో వెళ్లాయన్న ప్రశ్నేలేదని,సిగ్నలింగ్ వ్యవస్థలో సమస్య ప్రమాదానికి కారణమని ఆమె స్పష్టంచేసింది.

# అశ్విన్‌తో మంత్రి అమర్నాథ్ భేటీ

సహాయక చర్యలపై వివరాలు నమోదు చేసుకోవాలని అశ్విన్ సూచించారు. అలాగే ఘటన జరిగిన వెంటనే ముగ్గురు ఐపీఎస్, ముగ్గురు ఐఎఎస్ అధికారులతో ఒక కమిటీని కూడా ఏర్పాటు చేసి సహాయక చర్యలలో నిమగ్నం చేయడం పట్ల కూడా కేంద్రమంత్రి అభినందించారు. ఈ దశలో మంత్రి అమర్నాథ్ మాట్లాడుతూ 342 మంది ప్రయాణికులను స్వల్ప వ్యవధిలోనే గుర్తించామని చనిపోయిన వ్యక్తిని గుర్తించి అతని మృతదేహాన్ని వారి కుటుంబ సభ్యులకు అప్పగించి ఎక్స్‌గ్రేషియా కూడా ప్రకటించామని తెలియజేశారు. రాష్ట్ర ప్రభుత్వ సత్వర చర్యలు పట్ల ఇటువంటి చర్యల వలన బాధితులను త్వరితగతిగా గుర్తించడమే కాకుండా మరణాల సంఖ్యను కూడా తగ్గించడానికి వీలవుతుందని అశ్వన్ వైష్ణవ్ అభిప్రాయపడ్డారు. అనంతరం మంత్రి అమర్నాథ్ మీడియాతో మాట్లాడుతూ రైలు ప్రమాద దుర్ఘటనలో ఆంధ్రప్రదేశ్‌కు చెందినవారు చాలా వరకు సురక్షితంగా బయటపడినట్టు కేంద్ర రైల్వే మంత్రికి చెప్పానని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా పలు ప్రాంతాలలో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్‌లలో తమ వారి వివరాలు తెలుసుకునేందుకు పెద్దగా ఎవరూ రానుందున క్యాజువాలిటీస్ పెరిగే అవకాశం లేదని అశ్విన్ వైష్ణవ్‌కు వివరించారు.

# ఎ.కొత్తపల్లిలో ఘోర ప్రమాదం

టిప్పర్ ఏ.కొత్తపల్లి గ్రామ శివారున గల వాటర్ ట్యాంకును బలంగా ఢీకొట్టి ఎదురుగా ఉన్న వినాయక ఆలయాన్ని సైతం ఢీకొట్టింది.దీంతో వినాయక ఆలయం పక్కన గల మండపం నేలమట్టం కావడంతోపాటు మండపంలో నిద్రిస్తున్న గ్రామానికి చెందిన తూము లక్ష్మణరావు (50) మృతిచెందారు. టిప్పర్ డ్రైవర్ చుక్కల చంద్రశేఖర్ (28), కోసూరి నాగేంద్ర (23) మృతిచెందారు. డ్రైవర్ క్లీనర్లు ప్రత్తిపాడు మండలం గర్జనపూడి గ్రామానికి చెందిన వారిగా పోలీసులు చెబుతున్నారు. ప్రమాద విషయం తెల్సిన వెంటనే ఒంటిమామిడి ఎస్సై రవికుమార్ సంఘటనా ప్రాంతానికి చేరుకుని జేసిబి సహాయంతో మండపం కింద ఇంకా ఎవరైనా ఇరుక్కుని ఉన్నారా అని లారీని వెనక్కి లాగి భవనం స్లాబన్‌ను ప్రక్కకు తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ప్రమాదానికి కారణం అయిన టిప్పర్ వాటర్ ట్యాంకును ఢీకొని వినాయక ఆలయాన్ని ఢీకొట్టింది. అదే రెండు అడుగుల పక్కనే గల విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లను ఢీకొని ఉంటే ప్రమాద తీవ్రత మరింత ఎక్కువగా ఉండేదని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం తుని ఏరియా ఆసుపత్రికి తరలించారు. తొండంగి మండలం ఏ.కొత్తపల్లిలో శనివారం రాత్రి జరిగిన ఘోర ప్రమాదంతో పెళ్ళంట విషాదం చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన మృతుడు తూము లక్ష్మణరావుకు ముగ్గురు కుమార్తెలు, ఒకరు కుమారుడు ఉన్నారు. పెద్ద కుమార్తెకు జూన్ 1వ తేదీన వివాహం చేశారు. పెళ్లిఅయి నాలుగు రోజులు కూడా కాకుండా ప్రమాదంలో కుటుంబపెద్ద మృతి చెందడంతో కుటుంబసభ్యుల బంధువుల రోదన గ్రామస్థులను,చూపరులను కంటతడి పెట్టించింది.ఆకుటుంబానికి న్యాయంచేయాలని గ్రామస్థులు కోరుతున్నారు.

# మహిళలకు ప్రాధాన్యం

చేపడితే ఎలా ఉంటాయన్న అనే అందుకు ఉదాహరణంగా మనం సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామన్నారు.మహిళలకు మెరుగైన జీవనోపాధి, తద్వారా సుస్థిర ఆదాయం లక్ష్యమే' జగనన్న జీవక్రాంతి'పథకం ముఖ్య ఉద్దేశం అన్న విషయాన్ని గమనించాలన్నారు,వ్యవసాయ అనుబంధ రంగాలను ప్రోత్సహించడం ద్వారా రైతుల్లో మరింత ఆర్థిక అభివృద్ధి వస్తుందన్నారు. గత ప్రభుత్వాలు ఈ అంశాన్ని ఉద్దేశంగా నిర్లక్ష్యం చేశాయని ఆయన పలు పర్యాయాలు ప్రస్తావించారు. జగనన్న జీవక్రాంతి పథకాన్ని అమూల ఒప్పందం చేసుకోవడం ద్వారా పాడి రైతులకు, మహిళలకు ఆర్థికంగా చేయూతనిస్తుందన్నారు.' జగనన్న జీవక్రాంతి' పథకం ప్రారంభించామన్నారు.మహిళలకు ఆర్థిక వనరులు పెరగాలని.చేయూత, ఆసరా పథకాల ద్వారా ప్రతి ఏటా ఇంచుమించుగా రూ.6000వేల కోట్లుకుపైగా అందిస్తున్నామన్నారు. కర్నూలు, అనంతపురం జిల్లాల్లో పశువుల పెంపకంపై శిక్షణా కేంద్రాలు.తూర్పు గోదావరి జిల్లాలో అల్లానా ఫుడ్స్ కేంద్రం ఏర్పాటు చేయనున్నామన్నారు.రాష్ట్రంలో మ్యాంగో ప్రాసెసింగ్ యూనిట్‌పై అల్లానా ఆసక్తిని కనబరుస్తోందన్నారు.' వైఎస్సార్ సన్న జీవుల నష్టపరిహారం' పథకంతో ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించడంతో పాటు పశుకిసాన్ క్రెడిట్ కార్డులు జారీ చేస్తాం. మూడు విడతల్లో గొర్రెలు, మేకలయూనిట్లు పంపిణీ చేస్తాం. పశువుల సంరక్షణ బాధ్యత రైతు భరోసా కేంద్రాల పరిధిలో ఉంటుంది.వ్యవసాయంతో పాటుగా మేకలు,పశువులు,కోళ్ళు. చేపల సాగు వంటివి చేపడితే రైతు కుటుంబాలకు అండగాఉంటుందన్నారు. రైతన్నలకు అక్కచెల్లెమ్మలకు అదనంగా ఆదాయం కల్పించే వనరులు అవి అన్నారు.గత ప్రభుత్వాలు ఏనాడు వ్యవసాయ అనుబంధ రంగాలను బాగుచేయలని భావించని తరుణంలో మనం తీసుకుంటున్న నిర్ణయాలు,కార్యచరణ ప్రయోజనకరంగా పరిణమించాయన్నారు. అమూల్ ఒప్పందం తరువాత భారీగా ఆవులు,గేదేలు పంపిణీ చేసామన్నారుప.ఒక్కో యూనిట్‌లో 15మేకలు/గొర్రెలు.వాటిలో నాలుగు ఆడవి కాగా,ఒకటి మగది ఉంటుందన్నారు.4.69లక్షల యూనిట్లు ఆవులు,గేదేలు పంపిణీకి రూ.3500కోట్లుకుపైగా వ్యయం చేస్తున్నామన్నారు.మొత్తం రెండు విభాగాలకు కలిపి రూ.5500ల కోట్లు వ్యయం చేస్తున్నామన్నారు. గొర్రెలు,మేకల యూనిట్లుల్లో నాణ్యమైన జీవాలు రావడానికి వీలుగా ఇద్దరు పశువైద్యులు,సెర్ప్ అధికారులు,బ్యాంకు అధికారులతో కమిటీని ఏర్పాటు చేసామన్నారు.అవి లబ్దిదారులకు అడుగడుగునా తోడుగా నిలుస్తాయన్నారు,వారికి ధృవీకరణ తరువాతే వాటి కొనుగోలుకు అవకాశం కల్పిస్తామన్నారు. గ్రామాల్లో రైతు భరోసా కేంద్రాల ద్వారా జగనన్న జీవక్రాంతి,చేయూత,ఆసరా పథకాల ద్వారా అవసరమైన సేవలు అందిస్తామన్నారు,కీలకంగా పశువులు,జీవాలకు టీకాలు వేయండ,ఇతర వేటర్నరీ సర్వీసులు ఆర్బీకెల పరిధిలో చేస్తామన్నారు. రైతులకు మాదిరిగా పశువులకు పశు కిసాన్ క్రెడిట్ కార్డు లు ఇస్తామన్నారు. వైఎస్సాఆర్ సన్నజీవుల నష్ట పరిహారం (ఇన్సురెన్స్)ను ఆర్డీబీకెలపరిధిలోకి తీసుకుని వస్తున్నామన్నారు. రాష్ట్రంలో మేకలు, గొర్రెలు పెంపకందారులకు అల్లానా గ్రూపు అందుబాటులో ఉంటుందన్నారు.,మాంసం కొనడానికి ఈ సంస్థ ప్రభుత్వంతో ఒప్పందం చేసుకుందన్నారు.,అయితే అల్లానా సంస్థ ఇచ్చే ధరకన్నా ఎక్కువ ధర వస్తే మాంసంఅవసరాలకు అక్కచెల్లెమ్మలు జీవాలను అమ్ముకోవచ్చునన్నారు,అల్లానా సంస్థ తూర్పు గోదావరి.కర్నూలుజిల్లాల్లో మీట్ ప్రాసెసింగ్‌యూనిట్లును ఏర్పాటు చేస్తోందన్నారు. వ్యవసాయం,పాడి పశువుల రంగంలో ఉన్న రైతులు,అక్క చెల్లెమ్మలకు ప్రభుత్వం ఎంతో అండగా ఉంటుందన్నారు.

# గుర్తించండి

వివిధ ఆస్పత్రుల నుంచి మంత్రి అమర్నాథ్, ఐఎఎస్ అధికారుల బృంద సేకరిస్తోందన్నారు.ఈ రైలు ప్రమాదాల ఘటనలో రాష్ట్రాని చెందిన ఒక్కరు మృతి చెందినట్లు గుర్తించామనాన్నరు.ఇంకా ఎవ్వరైనా ఉన్నది లేని తెలియవలసి ఉందన్నారు.ప్రమాద ఘటనల్లో మృతి చెందిన 180 మంది మృతదేహాలు వివరాలు గుర్తించాల్సివుందన్నారు. దాదాపుగా అందులో ఏపీ వారు ఉండరని భావిస్తున్నట్లు తెలిపారు. 22 మంది గాయపడినట్లు గుర్తించి వారి చికిత్స అందించినట్లు అధికారులు సీఎం జగన్ దృష్టికి తీసుకుని వెళ్ళారు.రైలు ప్రమాద ఘటనలో అందరిని సురక్షితంగా ఇళ్ళకు చేర్చాలని సీఎం జగన్ ఆదేశించారు.

## వారం - వర్జ్యం

**5-6-2023 సోమవారం**

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం
జ్యేష్ఠ మాసం, కృష్ణ పక్షం, కార్తి రోహిణి
పాడ్యమి ఉ.07-27 త.విదియ తె.05-35
మూల తె.03-23
వర్జ్యం రా.01-51 ల 03-23
రా.కా.ఉ.7-30 - 9-00 వ
యమగండం ఉ.10-30 ల 12-00 వ
దుర్ముహూర్తం మ.12-24 ల 1-12;
మ.2-48 ల 3-36 వ

## వార్తాఫలం

**మేషం:** మానసిక ప్రశాంతత లభిస్తుంది. కోర్టు సమస్యలు తీరుతాయి.

**వృషభం:** ఆర్థిక ఇబ్బందులను అధిగమిస్తారు. ఆరోగ్యం బాగుంటుంది.

**మిథునం:** సామాన్య ధన లాభం. ఉద్యోగులకు పదోన్నతి/స్థాన చలనం.

**కర్కాటకం:** కుటుంబ సమస్యలు వేధిస్తాయి. రుణాలు చేస్తారు.

**సింహం:** రుణాలు తీరుస్తారు. ఉత్సాహంగా గడుస్తుంది.

**కన్య:** వృత్తి రంగాల్లో వున్నవారికి బాగుంటుంది. ఆకస్మిక ప్రయాణం చేస్తారు.

**తుల:** ఆరోగ్య సమస్యలు తీరుతాయి. ప్రత్యర్థుల వ్యూహాలను ఎదుర్కొంటారు.

**వృశ్చికం:** ఖర్చులు అధికం. కుటుంబ సమస్యలు వేధిస్తాయి.

**ధనుస్సు:** రుణాలు తీరుస్తారు. ఉద్యోగ ప్రయత్నం ఫలిస్తుంది.

**మకరం:** విద్యార్థులకు విజయం. వృథా ఖర్చులుంటాయి.

**కుంభం:** రుణాలు తీర్చడంలో ఇబ్బందులు. వివాదాలకు దూరంగా ఉండండి.

**మీనం:** విద్యార్థులకు విజయం. ఉద్యోగులకు అధికారుల వత్తిడి అధికం.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

SINGAM KUIL BLUE SUNDAY
DrawDate on:04/06/23

| DAY - SINGAM SERIES Dr No:189 | DAY - KUIL SERIES Dr No:189 |
|---|---|
| 1st Prize Rs.100000/- 467856 | 1st Prize Rs.100000/- 246785 |
| 2nd Prize Rs.7000/- 34746 | 2nd Prize Rs.7000/- 21351 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 28755 29015 40028 42629 61752 | 14040 32406 38369 50833 60459 |
| 66088 70280 76939 88819 94787 | 65090 68702 83716 91191 97029 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 2089 3162 4013 4132 4841 5338 6042 | 1000 2509 2857 4382 5246 5894 5951 |
| 6931 7090 9691 | 7714 8819 9595 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0399 0449 2062 2257 2795 3899 4260 | 2185 2226 2569 2646 3657 3985 5821 |
| 7047 7620 8271 | 5998 6234 8923 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0049 0809 2912 4039 6021 7608 9039 | 0093 1144 3046 3724 4934 6986 9009 |
| 0054 1228 2963 4139 6043 7654 9094 | 0177 1234 3077 3813 4950 7010 9018 |
| 0257 1271 3202 4146 6136 7701 9318 | 0213 1375 3130 3870 5126 7017 9185 |
| 0260 1628 3223 4179 6189 7782 9448 | 0233 1380 3156 3904 5223 7220 9267 |
| 0357 1704 3339 4199 6365 7982 9593 | 0326 1410 3202 3974 5373 7725 9357 |
| 0462 1740 3344 4311 6518 7988 9611 | 0386 1465 3274 3978 5429 7743 9477 |
| 0477 1776 3531 4679 6682 8075 9707 | 0457 1493 3393 4050 5578 7990 9511 |
| 0496 2053 3726 4857 6778 8142 9713 | 0489 1542 3405 4070 5693 8000 9760 |
| 0513 2169 3763 4916 6842 8207 9734 | 0517 2070 3416 4129 5801 8273 9785 |
| 0514 2283 3814 4979 7004 8277 9850 | 0687 2354 3462 4135 5996 8458 9801 |
| 0578 2444 3943 5217 7067 8329 | 0766 2460 3501 4320 6253 8696 |
| 0602 2513 3954 5525 7103 8698 | 0787 2536 3541 4348 6770 8790 |
| 0606 2578 3966 5695 7137 8767 | 0913 2624 3563 4475 6775 8833 |
| 0659 2583 3985 5743 7176 8778 | 0920 2812 3573 4595 6822 8949 |
| 0787 2734 4026 5932 7346 8811 | 0944 2860 3613 4632 6972 8989 |

ROSA DEAR SILVER SUNDAY
DrawDate on:04/06/23

| DAY - ROSA SERIES Dr No:189 | DAY - DEAR SERIES Dr No:189 |
|---|---|
| 1st Prize Rs.100000/- 223398 | 1st Prize Rs.100000/- 959111 |
| 2nd Prize Rs.7000/- 96583 | 2nd Prize Rs.7000/- 12060 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 01332 13533 46687 50505 54183 | 07188 37751 53137 68038 70741 |
| 54217 77547 87243 88770 94804 | 84357 87446 98310 98798 99402 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0326 2603 3197 4374 4379 6905 7005 | 0522 2044 2957 3200 4127 5710 7704 |
| 8831 8965 9411 | 9105 9575 9822 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0128 0318 2111 2937 4339 5534 7669 | 2014 3098 3682 3886 4255 6106 8342 |
| 7806 8786 9459 | 8616 8680 9887 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0045 1439 2995 4179 5803 6888 8370 | 0256 2133 3668 5401 5925 7293 8456 |
| 0138 1513 3001 4286 5870 7052 8447 | 0334 2148 3778 5415 5931 7402 8566 |
| 0266 1650 3185 4409 5888 7217 8497 | 0346 2212 3793 5491 6033 7527 8905 |
| 0473 1836 3209 4414 5907 7234 8829 | 0363 2221 3847 5583 6038 7833 9283 |
| 0517 2062 3434 4461 6126 7523 8897 | 0427 2268 3984 5589 6094 7880 9458 |
| 0583 2080 3492 4585 6164 7682 8922 | 0711 2553 4029 5596 6250 7933 9698 |
| 0753 2108 3530 4795 6176 7693 9040 | 0825 2761 4108 5597 6296 7991 9722 |
| 0771 2218 3605 5133 6210 7717 9311 | 0928 2774 4279 5646 6371 8104 9840 |
| 0814 2368 3758 5295 6217 7800 9717 | 0972 3144 4414 5699 6468 8237 9845 |
| 0857 2525 3847 5352 6267 7855 9856 | 1063 3208 4649 5709 6561 8240 9995 |
| 0894 2580 3879 5435 6312 7948 | 1219 3215 4710 5796 6713 8244 |
| 0921 2712 3898 5679 6551 8028 | 1671 3227 4864 5819 6730 8305 |
| 0953 2814 3969 5698 6677 8046 | 1734 3235 4873 5820 6854 8320 |
| 1157 2850 3975 5771 6747 8271 | 1772 3311 5259 5845 6881 8358 |
| 1212 2978 3979 5776 6808 8359 | 1779 3401 5324 5850 6905 8416 |

THANGAM VAIRAM EFFORT SUNDAY
DrawDate on:04/06/23

| DAY - THANGAM SERIES Dr No:189 | DAY - VAIRAM SERIES Dr No:48 |
|---|---|
| 1st Prize Rs.100000/- 325649 | 1st Prize Rs.50000/- 132437 |
| 2nd Prize Rs.7000/- 22069 | 2nd Prize Rs.7000/- 03489 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 05491 08182 13903 14698 39435 | 03744 14118 22061 31706 43539 |
| 41841 48883 63714 74359 82207 | 52075 54915 78528 96199 98729 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0311 0338 1320 1856 1990 2438 3454 | 0170 0921 1056 1830 1962 2439 6310 |
| 6255 6486 7040 | 9224 9476 9583 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0765 1287 2457 2590 4448 5910 6321 | 1102 2755 2871 3219 3620 4360 5446 |
| 7172 7563 8193 | 6681 7260 9793 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0039 1239 2377 3662 5174 6803 8462 | 0304 1754 3119 4831 6334 7588 9523 |
| 0051 1355 2401 3664 5311 6845 8509 | 0327 1854 3161 4937 6343 7787 9571 |
| 0299 1416 2500 3742 5331 6924 8511 | 0547 1882 3211 4958 6351 7967 9572 |
| 0362 1515 2645 3882 5434 6949 8781 | 0630 1909 3333 5120 6449 8100 9593 |
| 0371 1519 2756 3883 5523 6966 9012 | 0743 1965 3366 5146 6500 8224 9666 |
| 0590 1560 2785 4180 5589 6967 9025 | 0760 2238 3550 5177 6606 8293 9794 |
| 0764 1575 2825 4210 5841 6978 9174 | 0794 2330 4196 5185 6661 8339 9860 |
| 0813 1640 2882 4340 6105 6994 9203 | 0847 2338 4201 5237 6742 8342 9865 |
| 0877 1648 2910 4424 6115 7010 9260 | 0933 2349 4331 5582 6754 8466 9930 |
| 0910 1677 3037 4503 6129 7173 9963 | 1135 2420 4496 5627 6770 8613 9984 |
| 1041 1690 3150 4654 6151 7274 | 1268 2440 4537 5764 7044 8704 |
| 1111 1756 3206 4669 6180 7331 | 1449 2600 4694 6214 7199 8833 |
| 1113 2090 3428 4784 6353 7528 | 1586 2815 4723 6256 7212 9374 |
| 1163 2175 3539 4934 6449 8142 | 1654 2933 4727 6266 7253 9423 |
| 1195 2282 3648 5117 6526 8208 | 1747 3038 4765 6320 7282 9504 |

NALLANERAM MANI EFFORT SUNDAY
DrawDate on:04/06/23

| DAY - NALLANERAM SERIES Dr No:189 | DAY - MANI SERIES Dr No:48 |
|---|---|
| 1st Prize Rs.50000/- 719817 | 1st Prize Rs.50000/- 536639 |
| 2nd Prize Rs.7000/- 71635 | 2nd Prize Rs.7000/- 81157 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 38401 51280 57186 59756 75295 | 05331 46350 48300 54310 60675 |
| 77782 85094 85536 94047 98374 | 71796 78467 80061 89328 97776 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0543 0665 1019 1279 3710 4429 4756 | 2109 2257 2712 3469 5660 7150 8416 |
| 5564 6369 9515 | 9120 9497 9531 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0103 0646 1223 4157 4896 5158 5513 | 0500 3321 4023 4407 4447 4887 6722 |
| 5601 7662 7992 | 8039 8565 9659 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0044 1686 2902 4259 5859 7419 8568 | 0110 1780 3386 4607 6240 7638 8908 |
| 0051 1720 2918 4342 5885 7603 8840 | 0117 1811 3392 4629 6312 7686 8913 |
| 0108 1864 3214 4391 5921 7650 8877 | 0137 1959 3400 4660 6421 7810 8978 |
| 0184 1982 3424 4447 5981 7691 9063 | 0234 1996 3402 4667 6485 7811 9005 |
| 0395 2052 3523 4588 6192 7695 9168 | 0394 2044 3595 4709 6685 7910 9012 |
| 0412 2183 3551 4797 6255 7712 9405 | 0410 2417 3618 4717 6758 8333 9073 |
| 0433 2230 3566 4970 6349 7828 9444 | 0498 2564 3720 4800 6812 8392 9087 |
| 0449 2234 3629 5212 6486 7923 9715 | 0549 2642 3795 4932 6815 8393 9098 |
| 0860 2386 3677 5249 6592 8198 9788 | 1009 2751 3982 5044 6875 8494 9213 |
| 1083 2491 3725 5257 6608 8281 9932 | 1276 2783 4017 5476 7096 8514 9866 |
| 1100 2634 3773 5280 6707 8304 | 1372 2806 4106 5483 7104 8543 |
| 1142 2689 3930 5535 7078 8383 | 1382 2881 4137 5594 7373 8728 |
| 1159 2692 3996 5697 7090 8404 | 1581 3064 4194 5626 7470 8739 |
| 1337 2767 4123 5795 7196 8449 | 1614 3075 4239 5657 7509 8800 |
| 1456 2899 4237 5819 7229 8515 | 1735 3105 4600 6013 7599 8872 |

KUMARAN VISHNU THUNDER SUNDAY
DrawDate on:04/06/23

| DAY - KUMARAN SERIES Dr No:189 | DAY - VISHNU SERIES Dr No:189 |
|---|---|
| 1st Prize Rs.50000/- 252927 | 1st Prize Rs.50000/- 963313 |
| 2nd Prize Rs.7000/- 42181 | 2nd Prize Rs.7000/- 54749 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 09473 16647 32625 50731 64060 | 02537 10900 30540 44719 45973 |
| 69820 84374 84687 87236 87244 | 64592 72565 74763 89860 98046 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 2040 2493 3118 3403 3634 3687 4322 | 0973 1770 3338 3468 3524 4369 4944 |
| 4787 5808 7328 | 7873 9156 9576 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0268 0377 0396 2523 3079 5106 6100 | 1895 2593 2868 4635 4793 4923 5528 |
| 6664 7629 9748 | 7195 8352 9478 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0265 1366 2634 4326 5926 7241 9418 | 0102 1458 2656 3792 5381 7580 9265 |
| 0308 1462 2855 4431 6017 7278 9433 | 0107 1504 2802 3902 5915 7746 9342 |
| 0330 1669 2994 4505 6123 7361 9437 | 0275 1569 2827 3948 5921 7782 9524 |
| 0428 1772 3362 4512 6287 7478 9477 | 0575 1797 2906 3977 6156 7835 9619 |
| 0469 1842 3637 4612 6305 7497 9513 | 0751 1877 3136 4075 6160 7923 9649 |
| 0497 1966 3650 4940 6389 7574 9515 | 0787 1909 3166 4352 6192 7995 9693 |
| 0641 1977 3740 4967 6397 7576 9521 | 0879 1932 3264 4363 6234 8074 9748 |
| 0642 2018 3802 5097 6409 7584 9620 | 0902 1938 3280 4422 6604 8269 9851 |
| 0683 2026 3846 5465 6410 7855 9705 | 1052 1964 3288 4444 6616 8443 9970 |
| 0832 2146 3905 5501 6640 7927 9889 | 1140 2220 3330 4453 7002 8534 9978 |
| 0838 2319 3916 5584 6678 8377 | 1179 2257 3493 4476 7160 8583 |
| 0893 2414 4103 5646 6708 8399 | 1187 2267 3529 4588 7182 8750 |
| 1100 2428 4176 5769 6719 8617 | 1263 2278 3583 4669 7263 9018 |
| 1216 2475 4282 5903 6993 8688 | 1293 2570 3592 5094 7330 9088 |
| 1233 2619 4302 5916 7211 9372 | 1393 2644 3740 5168 7472 9129 |

SWARNALAXMI LION RUBY SUNDAY
DrawDate on:04/06/23

| SWARNALAXMI SERIES Dr No:189 | DAY - LION SERIES Dr No:48 |
|---|---|
| 1st Prize Rs.50000/- 241202 | 1st Prize Rs.50000/- 816818 |
| 2nd Prize Rs.7000/- 63131 | 2nd Prize Rs.7000/- 27746 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 17634 28208 28997 39357 52531 | 16427 27305 38299 49274 51655 |
| 63438 74645 85133 85819 96411 | 62292 62911 73196 84825 95489 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0788 3362 4812 5389 7783 7855 7883 | 0115 1359 1995 2189 3260 5639 6043 |
| 8705 9487 9978 | 8341 8823 9165 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0431 0834 3021 3470 3663 6492 7415 | 0793 1028 1166 4843 5960 6957 8926 |
| 7589 8011 9645 | 9324 9606 9909 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0542 2423 3533 4554 5853 6970 8908 | 0127 1471 2932 3790 5526 7355 9194 |
| 0708 2597 3568 4664 5994 7263 9037 | 0146 1688 2993 3879 5538 7740 9231 |
| 0782 2759 3575 4719 6069 7295 9052 | 0270 1717 3054 3941 5584 8069 9250 |
| 0803 2761 3707 4777 6092 7302 9267 | 0282 1756 3056 3986 5740 8122 9273 |
| 0821 2777 3812 4840 6108 7335 9285 | 0346 1782 3080 3990 5936 8421 9302 |
| 1041 2816 3839 4876 6206 7350 9348 | 0401 1968 3215 4321 6018 8424 9414 |
| 1103 2915 3848 4900 6349 7370 9367 | 0466 2081 3300 4332 6021 8448 9544 |
| 1143 2947 3855 5127 6381 7488 9381 | 0658 2094 3337 4382 6410 8454 9554 |
| 1163 3062 4007 5257 6559 7813 9532 | 0690 2216 3420 4536 6461 8504 9638 |
| 1512 3129 4026 5579 6576 7906 9557 | 0799 2299 3544 4601 6803 8547 9642 |
| 1622 3198 4096 5610 6714 8094 | 0966 2483 3554 4850 6856 8691 |
| 1658 3245 4124 5664 6748 8180 | 1055 2734 3575 4975 6993 8755 |
| 1852 3330 4246 5733 6752 8195 | 1168 2750 3588 5138 7022 8796 |
| 2069 3348 4364 5736 6796 8428 | 1275 2801 3637 5177 7263 9048 |
| 2070 3459 4525 5760 6952 8518 | 1462 2882 3707 5451 7336 9151 |

# కల్యాణోత్సవం భక్తులకు మళ్లీ లడ్డూ, వడ ప్రసాదాలివ్వండి

## మాడవీధుల్లో అపరిశుభ్రత, మరుగుదొడ్లలో ధూమపానంపై ఫిర్యాదులు

## 'డయల్ యువర్ ఇఒ'లో భక్తులు



**తిరుమల,జూన్ 4ప్రభాతవార్తప్రతినిధి:** నిత్యకల్యాణం పచ్చతోరణంగా విరాజిల్లుతున్న తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామికి ప్రతిరోజూ జరిపించే కల్యాణోత్సవసేవకు హాజరైన గృహస్థభక్తులకు గతంలో లాగా కల్యాణం లడ్డూ,వడ ప్రసాదాలుఇవ్వాలని భక్తులు కోరారు. సేవలో పాల్గొన్న భక్తులకు ఈ ప్రసాదాలిస్తే పవిత్రంగా స్వీకరిస్తారని తెలిపారు. తిరుమల ఆలయ మాఢవీధుల్లో అపరిశుభ్రత ఎక్కువైందని, మరుగుదొడ్లలో కొందరు ధూమపానం చేస్తున్నారని, ఇతర భక్తులకు ఇబ్బంది కలుగుతోందని ఫిర్యాదులందాయి. ఆదివారం ఉదయం తిరుమల అన్నమయ్యభవనంలో "డయల్ యువర్ ఇఒ"కార్యక్రమం నిర్వహించారు. టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి, జెఇఒలు సదాభార్గవి, వీరబ్రహ్మం, సివిఎస్ఒ నరసింహకిశోర్, సిఇ నాగేశ్వరరావు, డిప్యూటీ ఇఒ వసతికల్పన భాస్కర్, పిఆర్ఒ డాక్టర్ తలారి రవి తదితరులతో కలసి ఈ కార్యక్రమం చేపట్టారు.హైదరాబాద్ నుంచి విశ్వేశ్వరయ్య, రఘురామ్ మాట్లాడుతూ వేంకటేశ్వరస్వామి కల్యాణోత్సవం సేవ చేసుకున్న భక్తులకు గతంలో లాగా కల్యాణంలడ్డు,వడ ప్రసాదాలను ఇవ్వాలని కోరారు. ఈ ప్రశ్నకు ఇఒ సమాధానమిస్తూ రెండు సంవత్సరాల క్రిందట టిటిడి ధర్మకర్తలమండలి నిర్ణయం మేరకు అన్ని రకాల దర్శనాలకు వచ్చిన ప్రతి భక్తుడికి 50 రూపాయలు ఒక లడ్డు ఉచితంగా ఇవ్వాలని నిర్ణయించారు. కల్యాణం లడ్డు, వడ కావాలంటే భక్తులు రుసుం చెల్లించి కౌంటర్లలో తీసుకోవచ్చన్నారు. హైదరాబాద్‌నుంచి శ్రీనివాస్ మాట్లాడుతూ దేవదేవునికి నైవేద్యంగా సమర్పించే చక్కెరపొంగలి,పులిహోర, మిరియాలపొంగలి అన్నప్రసాదాలను భక్తులకు విక్రయించాలని కోరారు. దీనిపై స్పందించిన ఇఒ ఆలయంలోఉన్న పరిస్థితుల దృష్ట్యా అన్నప్రసాదాలు విక్రయించడం కుదరదన్నారు. దువ్వాడనుంచి హరిబాబు మాట్లాడుతూ తిరుమల ఆలయ మాఢవీధుల్లో అపరిశుభ్రత వాతావరణం కనిపిస్తోందని, మరుగుదొడ్లలో ధూమపానం చేస్తున్నారని ఫిర్యాదు చేశారు. ఇందుకు ఇఒ ధర్మారెడ్డి సమాధానమిస్తూ తిరుమలకు లక్షమంది వరకు భక్తులు వస్తున్నారని, పవిత్రమైన పుణ్యక్షేత్రంలో భక్తులు తమ అలవాట్లను మార్చుకోవాలి. నిషేధిత వస్తువులు తిరుమలకు తీసుకురాకుండా చర్యలు తీసుకుంటామన్నారు. హైదరాబాద్‌నుంచి దినేష్ మాట్లాడుతూ సేవా టిక్కెట్లు లక్కీడిప్ బయోమెట్రిక్ స్థానంలో మిషన్ పెడితే సమయంవేచి ఉండాల్సిన అవసరం ఉండదని, మొబైల్ ఓటిపి ద్వారా టిక్కెట్లు పొందే అవకాశాన్ని పరిశీలించాలని కోరారు. అష్టవినాయక విశ్రాంతి భవనం లో అద్దె 1,500 రూపాయలు చేస్తున్నారన్నారు. సౌకర్యాలు అంతగా లేవన్నారు. దీనిపై ఇఒ స్పందిస్తూ అష్టవినాయక విశ్రాంతి భవనంలో ఆధునీకరణ పనులు జరుగుతున్నాయి, అద్దె రేట్లుతగ్గిస్తామన్నారు. వరంగల్ నుంచి సదాశివుడు మాట్లాడుతూ గదులు కేటాయించే సమయంలో అద్దె,కాషన్ డిపాజిట్ ఫోన్‌పే చేయమంటున్నారు నగదు తీసుకునేలా ఏర్పాటుచేయాలని కోరారు. దీనిపై ఇఒ ధర్మారెడ్డి సమాధానంగా కేంద్రప్రభుత్వం ఆదేశాల మేరకు నగదు లావాదేవీలు తగ్గించేందుకు, సిబ్బంది ఎలాంటి అక్రమాలు పాల్పడకుండా ఉండేందుకు ఈ విధానం అమలుచేస్తున్నా మన్నారు. నంద్యాలకు చెందిన రాజారామ్ మాట్లాడుతూ వెండివాకిలి వద్ద తోపులాట ఎక్కువగా ఉందని, మరోద్వారం ఏర్పాటుచేయాలని కోరారు. ఇందుకు ఆగమాల మేరకు సాధ్యంకాదన్నారు.

వెంకన్న ఆలయంలో ఎలాంటి మార్పులుచేయడానికి వీలు లేదన్నారు. చెన్నైనుంచి రమేష్‌రెడ్డి మాట్లాడుతూ టిటిడి కల్పిస్తున్న వసతి, దర్శనం, అన్నప్రసాదాలు బావున్నాయని, ఆర్జితసేవలు ఆన్‌లైన్‌లో దొరకడం లేదని తెలిపారు.దీనిపై ఇఒ స్పందిస్తూ అడ్వాన్స్ బుకింగ్ ద్వారా ఆన్‌లైన్‌లో సేవా టిక్కెట్లు విడుదల చేస్తున్నామని, తిరుమలలో లక్కీడిప్ ద్వారా,జెఇఒ కార్యాలయంలో విచక్షణాకోటా ద్వారా సేవా టిక్కెట్లు పొందవచ్చన్నారు.

విశాఖనుంచి మురళీమోహన్ మాట్లాడుతూ సుందరకాండ, భగవద్గీత పారాయణం, అర్థతాత్పర్యాలు యూ ట్యూబ్ నుంచి తీసేశారని, దాన్ని పొందు మార్గం తెలియజేయా లన్నారు. ఈ ప్రశ్నకు ఇఒ ధర్మారెడ్డి సమాధానంగా మీకు తగిన సమాచారం అంది స్తామని, త్వరలోనే భాగవతం కూడా చెప్పేందుకు ఏర్పాట్లు చేస్తున్నామన్నారు.

# 400 మెట్రిక్ టన్నుల ఎర్రచందనం వేలంకు నిర్ణయం

## అంతర్జాతీయ బిడ్డింగ్‌కు ఎపిఎఫ్‌డిసి ఉత్తర్వులు, 15న ప్రీ బిడ్ సమావేశం

**రాజంపేటఅర్బన్, జూన్ 4 ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం ఖజానాను నింపేందుకు మరోసారి ఎర్రచందనం దుంగల వేలానికి నిర్ణయించింది. స్మగ్లర్ల నుంచి స్వాధీనం చేసుకొన్న ఎర్రచందనం దుంగల వేలం వేసేందుకు ఇప్పటికే తిరుపతి సెంట్రల్ డిపోలో సరకు సిద్ధం చేశారు. విదేశాలలోని సంస్థలకు కూడా ఎర్రచందనం విక్రయం గురించి తెలిసేందుకు అంతర్జాతీయ బిడ్డింగ్‌ను రాష్ట్ర అటవీ అభివృద్ధిసంస్థ వైస్ ఛైర్మన్‌ను ప్రదీప్‌కుమార్ ఆహ్వానించారు. 400.876 మెట్రిక్‌టన్నుల ఎర్రచందనం దుంగలు ఈ టెండర్ కమ్ ఈ వేలం ప్రక్రియ ద్వారా విక్రయించాలని టెండర్ నోటిఫికేషన్ వెలువడింది.ఈ యేడాది ఫిబ్రవరిలో కూడా ఇదేవిధంగా ప్రభుత్వం 15వవిడత ఎర్రచందనం విక్రయించింది. 423మెట్రిక్ టన్నుల విక్రయానికి పెట్టగా వ్యాపారులు 329టన్నుల ఎర్రచందనం దుంగలు కొనుగోలుచేశారు. తద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి 175కోట్ల ఆదాయం లభించింది. దీంతో మరలా ఎర్రచందనం విక్రయానికి రంగం సిద్ధంచేసింది. ఈ గ్లోబల్ టెండర్లకు సంబంధించి ఈనెల 15న తిరుపతిలో ప్రీ బిడ్డింగ్ సమావేశం ఏర్పాటు చేసినట్లు ఎపిఎఫ్‌డిసి వర్గాలు తెలిపాయి. యేడాదిలో అందులోనూ 6 నెలల వ్యవధిలో రెండుసార్లు దుంగలు వేలం వేయడం ఎపిఎఫ్‌డిసి చరిత్రలో మొదటిసారి.



# వేసవిసెలవుల వారాంతంలో కొండ కిటకిట

## వెంకన్న సర్వదర్శనానికి 36గంటలు

**తిరుమల,జూన్ 4 ప్రభాతవార్తప్రతినిధి:** వేసవిసెలవులతో కలియుగవైకుంఠం తిరుమల కొండభక్త జనసంద్రంగా మారింది. వారాంతపుకావడం శని, ఆదివారాలు ఉద్యోగులకు సెలవులు రావడంతో ఏడుకొండల వెంకన్న దర్శనానికి భక్తులు భారీగా చేరారు. సాధారణ సర్వదర్శనం అనుమతినిస్తుండటంతో లక్షలాదిగా భక్తులు దేశం నలుమూలల నుంచి తరలివచ్చారు. ఆదివారం ఉదయానికే వైకుంఠం క్యూకాంప్లెక్స్‌లలోని అన్నికంపార్టుమెంట్లు నిండిపోయి భక్తులు వెలుపల శిలాతోరణం వరకు క్యూలైన్లలో బారులుతీరారు. ఈ నేపథ్యంలో భక్తుల వెలుపల లైన్లను ఆదివారం మధ్యాహ్నం సివిఎస్ఒ నరసింహకిశోర్, విజిఒ బాలిరెడ్డి స్వయంగా పరిశీలించి భక్తులను క్రమబద్ధీకరంగా లైన్లలోంచి క్యూకాంప్లెక్స్‌కు చేరుకునేలా చూశారు. వెంకన్న సర్వదర్శనానికి ఆదివారం మధ్యాహ్నానికి 36గంటలు సమయం పడుతుండగా ప్రత్యేక ప్రవేశ దర్శనానికి ఆరుగంటలు భక్తులు నిరీక్షిస్తున్నారు. సాయంత్రం వరకు 57వేలమంది భక్తులకు మహాలఘు దర్శనం చేయించారు.



# కన్నతల్లి కసాయి ప్రేమ..

## కుమార్తె హీరోయిన్ కావాలని ఇంజెక్షన్లతో తూట్లు

### విజయనగరంలో వెలుగు చూసిన దారుణ ఘటన

**విజయనగరం, జూన్ 4 ప్రభాతవార్త :** ఓ కన్నతల్లి తన కుమార్తెను రంగుల సినీ ప్రపంచంలో హీరోయిన్‌గా చూడడం కోసం ఇంజెక్షన్లు ఇచ్చి చిత్రహింసలకు గురి చేసిన దారుణ ఘటన విజయనగరంలో చోటు చేసుకుంది. అభం శుభం తెలియని ఆ బాలికను తన తల్లి నుంచి రక్షించేందుకు అర్ధరాత్రి దిశ పోలీసులను ఆశ్రయించింది. మరో వైపు ఈ బాలికకు చైల్డ్ వెల్ఫేర్ కమిటీ (సిడబ్ల్యూసి), రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమీషన్ రాష్ట్ర చైర్మన్ కేసలి అప్పారావు ఆ బాలికను అండగా నిలిచారు. విజయనగరం ఆర్టీసీ కాంప్లెక్స్ సమీపంలో నలభై ఏళ్ల మహిళ నివాసం ఉంటుంది. ఓ కుమార్తె పుట్టాక భర్త చనిపోయారు. రెండో పెళ్లి చేసుకున్నాక ఆమెకు ఇద్దరు పిల్లలు పుట్టాక ఆయన భార్యను వదిలి ఆ ఇద్దరు పిల్లలను తీసుకువెళ్ళిపోయాడు. ఆ తర్వాత ఆ మహిళ మరో వ్యక్తితో అక్రమ సంబంధం పెట్టుకుంది. మొదటి భర్తకు పుట్టిన బాలిక విశాఖపట్నంలో పదో తరగతి పూర్తిచేసి వేసవి సెలవులకు విజయనగరం వచ్చింది. ఈ సమయంలో తన తల్లి వద్ద ఎవరెవరో వ్యక్తులు రావడం చూసి అక్కడ ఉండడానికి ఇష్టం లేక తల్లితో గొడవ పడింది. ఇదిలా ఉండగా తాను తల్లి వద్దకు వచ్చిన ఓ వ్యక్తి బాలికను చూసి హీరోయిన్ లక్షణాలు ఉన్నాయని, శరీరంలో కొన్ని అవయవాలు బాగా పెరగాలంటే ఇంజెక్షన్లు ఇస్తే బాగుంటుందని చెప్పి ఆ ఇంజెక్షన్లు ఇవ్వడం ప్రారంభించారు. అప్పటి నుంచి ఆ బాలిక ఆరోగ్యం క్షీణించింది. ఆ బాధ నుంచి విముక్తి కల్పించాలని తల్లిని వేడుకున్నా ఫలితం లేకపోవడంతో తప్పని పరిస్థితుల్లో ఆ బాలిక 1098ఫోన్ చేసి తాను పడుతున్న ఇబ్బందులు, దీనస్థితిని వివరించింది. ఈ మేరకు బాలికను విశాఖపట్నంలోని స్వధార హోంకు తరలించారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేశారు.

# టిడిపి నేత ఆనం వెంకటరమణారెడ్డిపై దాడి!

## కర్రలు, రాడ్లతో వచ్చిన దుండగులు

**నెల్లూరు జూన్ 4, ప్రభాతవార్త-వైద్యం:** తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఆనం వెంక టరమణారెడ్డిపై ఆదివారం మధ్యాహ్నం శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా కేంద్రంలోని భక్తవత్స లనగర్‌లో ఉన్న ఆయన కార్యాలయం వద్ద గూండాలు కర్రలు, రాడ్డులతో దాడి చేసేందుకు చంపేందుకు ప్రయత్నించారు. ఆ సమయంలో ఆయన పక్కనే స్నేహితుడు సికిందర్‌రెడ్డిపై పెద్దఎత్తున కేకలు వేయడంతో చుట్టుపక్కల ఉన్న మరికొందరు సంఘటనా స్థలానికి చేరుకుని దాడి చేసేందుకు వచ్చిన వారిపై ఎదురుదాడి చేసేందుకు సిద్ధమవడంతో వచ్చిన గూండాలు మోటారు సైకిళ్ళ, కర్రలను అక్కడ వదిలేసి పరారయ్యారు. వారిని పట్టుకోవడానికి ప్రయత్నించిన సికిందర్‌రెడ్డి కిందపడడంతో ఆయనకు స్వల్ప గాయాలయ్యాయి. దాడి చేసేందుకు ప్రయత్నించిన ఎనిమిదిమంది అక్కడి నుంచి పరారయ్యారు. వెంటనే పోలీసులకు, కార్యకర్తలకు సమాచారం చేరడంతో సంఘటనా స్థలానికి భారీ ఎత్తున టీడీపీ నాయకులు, శ్రేణులు చేరుకున్నారు. దాడి చేసేందుకు వచ్చిన ఎనిమిది పరారై వదిలివెళ్ళిన మోటారు వాహనాలను పోలీసులకు అప్పచెప్పారు. హుటాహుటినా అక్కడికి చేరుకున్న మాజీమంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, వెంకటరమణారెడ్డి విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. వారు మాట్లాడుతూ ప్రభుత్వంపై విమర్శలు చేస్తే గూండాలతో దాడులు చేయిస్తారా? మీకు చేతనైతే దమ్ముంటే సమయం, స్పాట్ చెప్పి రమ్మని సోమిరెడ్డి సవాల్ విసిరారు. జిల్లా చరిత్రలో ఇలాంటి దాడులు, ఇలాంటి రాజకీయాలు ఎప్పుడూ లేవని, ఈ దుర్మార్గపు ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ప్రశాంతమైన ఈ జిల్లాలో కొత్త ఒరవడికి శ్రీకారం చుట్టారని విమర్శించారు. ఇలాంటి దాడులను సహించే ప్రసక్తేలేదన్నారు. సీనియర్ నాయకులు, రాజకీయ నేపథ్యం ఉన్న కుటుంబానికి చెందిన వెంకటరమణారెడ్డిపై హత్యాయత్నం చేసిన వైకాపా గూండాలను, వారి వెనుకుండి నడిపించిన వారిని వెంటనే పోలీసులు పట్టుకుని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఇలాంటి పిరికిపంద దాడులకు భయపడే వ్యక్తులు టీడీపీలో లేరన్నారు. తెలుగుతమ్ముళ్ళు దేనికైనా సిద్ధమని, క్రమశిక్షణ కలిగిన నాయకుడి నాయకత్వంలో ఉన్నాము కాబట్టే ఎదురుదాడులు చేయడం లేదన్నారు. కిలారి వెంకటస్వామినాయుడు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఆనం వెంకటరమణారెడ్డిపై దాడి అప్రజాస్వామికం ప్రజాసమస్యలపై ప్రభుత్వాన్ని నిలదీస్తే దాడులకు పాల్పడడం అప్రజాస్వామికమని టీడీపీ రాష్ట్ర అధ్య క్షుడు కింజెరపు అచ్చెన్నాయుడు, మాజీమంత్రి యనమల రామకృష్ణుడులు ఓ ప్రకటనలో ఖండించారు. వైసీపీ ప్రభుత్వం సైకో చర్యలకు సమాధి కట్టే రోజు దగ్గరలోనే ఉందన్నారు. జగన్ తీరు చూస్తూంటే జర్మనీలో నాజీల దురాగతాలకు కళ్ళకు కడుతోందన్నారు. రాష్ట్రంలో రూల్ ఆఫ్‌లా అమలు అవుతోం దని తెలిపారు. వెంకటరమ ణారెడ్డిపై పట్టపగలు దాడి చేయడం వైసీపీ ప్రభుత్వ విషసంస్కృతికి నిదర్శనమని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బీద.రవిచంద్ర ప్రకటనలో విమర్శించారు.

టీడీపీ నేతలపై ఎన్ని దాడులు చేసినా ప్రజల పక్షాన నిలబడతామని ఆయన పేర్కొన్నారు. ఆనంపై దాడి చేసిన వారిని తక్షణమే అరెస్టు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. వైసీపీ ప్రభుత్వం ఏర్పడిన ఈ నాలుగేళ్ళలో ప్రజలపై జరుగుతున్న అన్యాయాలను టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఆనం.వెంకటరమణారెడ్డి ప్రశ్నిస్తే వారిపై వైసీపీ నేతలు భౌతికదాడులకు పాల్పడడం దారుణమని తెలుగుదేశం పార్టీ నెల్లూరు పార్ల మెంటు అధ్యక్షుడు, నెల్లూరు రూరల్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ షేక్.అబ్దుల్‌అజీజ్, జిల్లా అధికార ప్రతినిధి పఠాన్.సాబిర్‌ఖాన్, టీడీపీ నగర నియోజకవర్గ ఇన్‌చార్జ్ కోటంరెడ్డి.శ్రీనివాసులురెడ్డి మండిపడ్డారు.



ఆదివారం మీడియాతో మాట్లాడుతున్న సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి





# స్వర్ణకవచంలో శ్రీనివాసుడు

## వైభవంగా ముగిసిన జ్యేష్టాభిషేకాలు

**తిరుమల,జూన్ 4ప్రభాతవార్తప్రతినిధి:** జ్యేష్టమాసంలో జ్యేష్టానక్షత్రానికి ముగిసేలాగా మూడు రోజులుపాటు జరిపించే జ్యేష్టాభిషేకం ఆదివారం ఉదయం శాస్త్రోక్తంగా ముగిశాయి. చివరిరోజు శ్రీదేవిభూదేవితో కలసి మయలప్పస్వామి బంగారు కవచంలో పునర్దర్శనమిచ్చారు. మళ్ళీ వచ్చే ఏడాది జ్యేష్టాభిషేకం వరకు ఏడాది పొడవునా స్వామి అమ్మవార్లు ఈ బంగారుకవచంతో ఉంటారు. ఉదయం ఉభయనాంచారులతో కలసి మలయప్ప స్వామి ఆలయంలోని సంపంగిప్రాకారంకు వేంచేపు చేశారు. ఆలయ అర్చకులు, వేదపారాయణ దారులు శాస్త్రోక్తంగా మహాశాంతి హోమం నిర్వహించారు. ఉత్సవర్లకు స్నపనతిరుమంజనం,ప్రత్యేక పూజలు చేశారు.

సాయంత్రం సహస్రదీపాలంకార సేవలో ఉత్సవమూర్తులు బంగారుకవచంలోనే వయ్యారంగా ఊగుతూ భక్తులకు దర్శనమిచ్చారు. ఆ తరువాత మంగళవాయిద్యాల నడుమ ఆలయ మాఢవీధుల్లో ఊరేగి ఆలయానికి చేరుకున్నారు. ఈ కార్యక్రమాల్లో టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి దంపతులు, టిటిడి ఛైర్మన్ సతీమణి స్వర్ణలతరెడ్డి, ఆలయ అర్చకులు, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, ఆలయ పేష్కార్ శ్రీహరి, ఆలయ అర్చకులు, గృహస్థభక్తులు పాల్గొన్నారు.

# పున్నమి వెలుగులు: భక్తుల సందడి

## రికార్డు స్థాయిలో రాహుకేతుదోష నివారణ పూజలు



ఆలయంలో క్యూలైన్ల పర్యవేక్షణ చేస్తున్న ఛైర్మన్

**శ్రీకాళహస్తి,జూన్ 4 ప్రభాతవార్త:** తిరుపతి జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీకాళహస్తీశ్వరాలయానికి రెండు రోజులుగా భకక్తులు కడలి తరంగాల్లా కదలి వస్తున్నారు.పౌర్ణమి సందర్భంగా ఆదివారం ఆలయం భక్తులతో కిక్కిరిసింది.ఎటు చూసినా భక్త జనమే. ఎటు చూసినా వాహనాల రద్దీయే కనబడింది. వరుస సెలవులతో జిల్లాలోని ఆలయాలు కిటకిట లాడుతున్నాయి. ఓ వైపు ఎండ మాడు పగల గొడుతున్నా లెక్క చేయక భక్తులు కదలి వచ్చారు. దాంతో వాయులింగేశ్వరుని దర్శనం కోసం భక్త జనులు సతమతమయ్యారు.

**బస సదుపాయం ఓ సమస్య:** శ్రీకాళహస్తీశ్వరాలయానికి భక్తి శ్రద్ధలతో వచ్చే భక్తులకు బస సదుపాయాలు ఓ సమస్యగా మారగా శని,ఆదివారాల్లో పొద్దుపోయాక వచ్చే భక్తులకు తిండికి తిప్పలు తప్పటం లేదు.గతంలో చోటు చేసుకున్న కొన్ని సంఘటనలతో ఇఒ వికెసాగర్‌బాబు వచ్చిన భక్తులకు ప్రసాదాల అందుబాటుకు సంబంధించి పరిశీలించుకున్నారు. అయితే శనివారం రాత్రి నుంచి సునామిలా భక్త జనం శ్రీకాళహస్తి చేరుకున్నారు.

శివయ్యా! ఇదెక్కడి జనం అంటూ పరిశీలకులు ఆశ్చర్యపోతున్నారు. నెల రోజులుగా శ్రీకాళహస్తీశ్వరాలయానికి భక్తుల తాకిడి పెరుగుతుంది. తిరుమలేశుని దర్శనం సులభతరం చేయటంతో ఇంకా రద్దీ పెరిగింది. ఓ వైపు బస్సు లు, మరో రైళ్ళలో ఇంకొక వైపు కార్లలో తండోపతండాలుగా భక్తులు శివయ్య కరుణ కోసం పరుగులు తీస్తున్నారు. అయితే ఇక్కడకు వచ్చిన భక్తుల తిప్పలు వర్ణనాతీతంగా మారింది. ఇక్కడి ఆలయం రూపురేఖలుమార్చటానికి భక్తుల సౌకర్యార్థం రూపొందించిన మాస్టర్ ప్లాన్ అమలు అరచేతిలో స్వర్గంగా మారింది.

**తండోపతండాలుగా భక్తులు:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వహించే రాహుకేతుదోష నివారణ పూజలకు విశేష స్పందన లభిస్తుంది. దేశ విదేశాల నుంచి వేల సంఖ్యలో భక్తులు వస్తున్నారు. అయితే ఇక్కడకు వచ్చినభక్తుల సమస్యలు వచ్చిన తరువాత కానీ అర్థంకావటం లేదు. ముఖ్యంగా శని,ఆదివారం రాత్రి వచ్చే భక్తుల సంఖ్యను బట్టి ఇక్కడి లాడ్జి యజమానులు రేట్లు ఖరారుచేస్తు న్నారు. ఇక్కడి లాడ్జిలకు ఎక్కడా పార్కింగ్ సదు పాయం లేదు. రోడ్ల మీదనే వాహనాలు పార్కింగ్ చేస్తారు.అయినా పోలీసులుపట్టించుకోరు.మామూళ్ళను అంద జేస్తారు కాబట్టి ఏవీ అడ్డం ఉండవు.

**పార్కింగ్ కోసం తిప్పలు:** శ్రీకాళహస్తీశ్వరాలయానికి వచ్చే భక్తుల వాహనాలు పార్కింగ్ చేయటానికి సరైన సదుపాయం లేదు. సన్నిధివీధిలో ఎక్కడబడితే అక్కడ పార్కింగ్ సదుపాయం కల్గించారు. కానీ ఎక్కడా నిలువ నీడ లేదు. ఎండలైతే తల మాడు పగలాల్సిందే. ఇలా భద్రత కరువై ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.దేవస్థానం ముక్కుపిండి పార్కింగ్ ఫీజులు వసూలు చేస్తున్నారు తప్ప వారికి కనీస సదుపాయాలే కల్పించాలనే ధ్యాస లేకపోవటం శోచనీయం. శనివారం ఉదయం నుంచి ఆలయానికి వచ్చిన ఇతర రాష్ట్రాల భక్తులు పడ్డ తిప్పలు వర్ణనాతీతం.ఒక దశలో ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించుటకు ట్రాపిక్ ఎఎస్ఐలు రియాజ్‌బాషా, జనార్థన్ నాయుడు స్వర్ణముఖి నదిలోకి కొన్ని వాహనాలనుపంపారు. ఆలయం నుంచిసుమారు రెండు కిలోమీటర్ల దూరంలోని శుకబ్రహ్మాశ్రమం వరకు కార్లుబారులు తీరాయి.



# వేసవిలో శ్రీవారిసేవకు యువత రండి

## ఘాట్‌రోడ్లలో ప్రమాదాల నివారణకు దీర్ఘకాల ప్రణాళికలు: టిటిడి ఇఒ ధర్మారెడ్డి

**తిరుమల,జూన్ 4ప్రభాతవార్తప్రతినిధి:** వేసవిసెలవుల్లో కలియుగప్రత్యక్షదైవమ్ ఏడుకొండల వేంకటేశ్వరస్వామి దర్శనార్థం విచ్చేస్తున్న అశేషసంఖ్య భక్తులకు పలురకాలూగా సేవలందించేందుకు యువత శ్రీవారిసేవకు స్వచ్ఛందంగా రావాలని టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి పిలుపునిచ్చారు. విశేషంగా యువత సనాతన హిందూ ధర్మం, భక్తులకు సేవలందించేందుకు సుముఖత చూపాలన్నారు. తిరుమల ఘాట్‌రోడ్లలో ప్రమాదాల నివారణకు దీర్ఘకాలిక ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామన్నారు. టిటిడి చరిత్రలో తొలిసారిగా అధికారులు, ఉద్యోగులతో కలసి "సుందర తిరుమల శుద్ధతిరుమల"కార్యక్రమం చేపట్టామని, ఈనెల 10వతేదీ మలివిడత శ్రమదానం నిర్వహిస్తున్నామన్నారు. ఆదివారం తిరుమలలో జరిగిన "డయల్ యువర్ ఇఒ"కార్యక్రమం ముందు భక్తులు, టిటిడి అధికారులనుద్దేశించి ఇఒ ధర్మారెడ్డి మాట్లాడారు. దేశవిదేశాల నుంచి తిరుమలకు వెంకన్న దర్శనార్థం వస్తున్న భక్తులకు సురక్షిత ప్రయాణం, ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. పూర్తిస్థాయిలో సాఫీగా రాకపోకలు సాగించి సురక్షితంగా తిరుమలకు చేరుకునేలా, తిరిగి తిరుపతికి దిగివెళ్ళేలా ప్రణాళికలు సిద్ధంచేస్తున్నామన్నారు. ఇక వేసవి సెలవుల నేపథ్యంలో సామాన్యభక్తులు రద్దీ విపరీతంగా ఉండటంతో జులై 15వతేదీ వరకు వారాంతం శుక్ర,శని,ఆదివారాలు మూడురోజులు విఐపి బ్రేక్ దర్శనాలను ప్రోటోకాల్ ప్రముఖులకు మాత్రమే పరిమితం చేశామని, సుప్రభాత సేవ విచక్షనకోటా రద్దుచేశామన్నారు. ఎక్కువమంది సామాన్యభక్తులు ఉదయంవేళ స్వామివారిని దర్శించుకోగలుగుతున్నారన్నారు. టిటిడి సిబ్బందితోబాటు శ్రీవారిసేవకులు, ఇతర విభాగాల సిబ్బంది సమన్వయంతో పనిచేస్తూ భక్తులకు చక్కటి సేవలందిస్తున్నారని ఇఒ తెలిపారు. టోకెన్, టిక్కెట్ లేకుండా గోవిందుని దర్శనానికి వస్తున్న భక్తులు రద్దీని బట్టి దర్శనానికి దాదాపు 2రోజులు వేచి ఉండాల్సిన పరిస్థితి వస్తోందని, భక్తులు సంయమనంతో ఉండి శ్రీవారిని దర్శించుకోవాలని విజ్ఞప్తి చేశారు. భక్తుల భద్రతపై ఇప్పటికే సమాలోచనలు చేశామని, త్వరలోనే అధునాతన పరికరాలు ఏర్పాటుచేయనున్నామన్నారు. ఇంకా పలు అభివృద్ధి కార్యక్రమాలు,భక్తులకు కల్పించే సౌకర్యాలపై వివరించారు. జూన్ 7వతేదీ ముంబైలో టిటిడి వెంకన్న ఆలయానికి భూమిపూజ చేపట్టనున్నామన్నారు. మేనెలలో 23.38లక్షల మంది భక్తులకు దేవదేవుడు వేంకటేశ్వరస్వామి దర్శనం కల్పించామని, భక్తులు సమర్పించిన కానుకల ఆదాయం 109.99కోట్లు రూపాయలు లభించింది. 1.06కోట్ల లడ్డూలు విక్రయాలు జరిగాయి. 11లక్షలమంది తలనీలాలు సమర్పించారు. ఈ మీడియా సమావేశంలో టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి, జెఇఒలు సదాభార్గవి, వీరబ్రహ్మం, సివిఎస్ఒ నరసింహకిశోర్, సిఇ నాగేశ్వరరావు, డిప్యూటీ ఇఒ వసతికల్పన భాస్కర్, పిఆర్ఒ డాక్టర్ తలారి రవి,ఎస్వీబిసి సిఇఒ షణ్ముఖకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మేనిఫెస్టో పేరుతో మళ్లీ ప్రజలను మోసం చేస్తున్న చంద్రబాబు

## జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి

**కళ్యాణదుర్గం, జూన్ 4 ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మేనిఫెస్టో పేరుతో ప్రజలను టీడీపీ అధినేత చంద్రబాబు మోసం చేసే కుట్రకు పూనుకున్నారని జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి విమర్శించారు. ఆదివారం జగనన్న 4 సంవత్సరాల సుపరిపాలన పూర్తయిన సందర్భంగా ఏర్పాటు చేసి విజయోత్సవ సభకు ఆయన ముఖ్య అతిథిగాహాజరై మాట్లాడారు. వచ్చే ఎన్నికల్లో గెలిచే సత్తా లేక అడ్డదారుల్లో వెళ్తున్నారన్నారు. గతంలో 2014లో మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలు ఎందుకు నెరవేర్చలేదన్నారు. 600 హామీలు ఎక్కడికిపోయాయో తెలియడంలేదన్నారు. కనీసం ఇప్పటికీ వెబ్‌సైట్‌లో కూడా కనపడటం లేదన్నారు. గెలిచే దమ్ములేక బిజెపి వాళ్ల కాళ్లు మొక్కుతున్నారన్నారు. సీఎం వైఎస్ జగన్ ఒంటరిగానే ఎదుర్కొంటారని, మేము మంచి చేస్తేనే ఓటు వేయండి అని స్పష్టంగా చెబుతున్నామన్నారు. కళ్యాణదుర్గంలో సీఎం వైఎస్ జగన్ ఆశీర్వదించి ఉషమ్మను పంపించారని, కావున ఉషమ్మనుభారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ మంగమ్మ, రాష్ట్ర విద్యా కమిటీ చైర్మన్ సాంబశివారెడ్డి, మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర్‌రెడ్డి, పరిశీలకులు ఎమ్మార్సి రెడ్డి పాల్గొన్నారు.

# ఇక్బాల్‌కు మద్దతుగా ముస్లింల భారీ ర్యాలీ

## సిఎం జగన్ స్పందించాలని వినతి

**హిందూపురం, జూన్ 4 ప్రభాతవార్త:** తెలుగుదేశం పార్టీ కంచుకోటను బద్దలు కొట్టే సత్తా ఎంఎల్‌సి ఇక్బాల్‌కే వుందని రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో వైసిపి టికెట్ ఇక్బాల్‌కు కేటాయించాలని కోరుతూ ఆదివారం ఉదయం హిందూపురంలో ముస్లిం మైనార్టీలు భారీ ప్రదర్శన నిర్వహించారు. స్థానిక ఆల్‌హిలాల్ ఈద్గా మైదానం నుండి ర్యాలీ చేప ట్టారు. అంబేద్కర్ సర్కిల్, గాంధీచౌక్ మీదుగా ప్రదర్శన కొనసాగింది. వివిధ మసీదుల నుండి మతపెద్దలు, అదే వర్గానికి చెందిన మహిళలు ప్లకార్డులు చేతబట్టి ర్యాలీలో పాల్గొన్నారు. నాలుగేళ్లపాటు హిందూపురంలో కష్టపడి పనిచేసిన ఇక్బాల్‌కే టికెట్ ఇవ్వాలని, ముస్లింల మనోబావాలను గౌరవించాలని తదితర నినాదాలతో ప్లకార్డులు ప్రదర్శించారు. సిఎం జగన్ పాలనను కీర్తిస్తూ డిజె పాటలతో, వైసిపి జెండాలు పట్టుకుని హోరెత్తించారు. అనంతరం ముస్లింమతపెద్దలు కలీముల్లా, హిమయూన్, తదితరులు మీడియాతో మాట్లాడారు. కొద్ది రోజులుగా హిందూపురంలో ఇక్బాల్‌కు కాకుండా వేరేవారికి టికెట్ ఇస్తారన్న ప్రచారం జరుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఎట్టి పరిస్థితుల్లో ముస్లింల పక్షపాతిగా గౌరవించే సిఎం జగన్ తగిన న్యాయం చేసి ఇక్బాల్‌కే టికెట్ ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. మండలం, నియోజకవర్గంలో వైసిపికి స్థానాలు ఎక్కువ వచ్చేలా ఆయన కృషి చేశారని ప్రజలందరితో కలిసి మెలిసి చొచ్చుకపోయారన్నారు. ఇలాంటి సమయంలో మరొకరికి టికెట్ ఇవ్వకూడదని డిమాండ్ చేశారు. అవసరమైతే ఇక్కడి నుండి విజయవాడకు ముస్లిం మైనార్టీలు పెద్దసంఖ్యలో తరలివెళ్లి సిఎం జగన్‌ను కలుస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్‌వైస్‌చైర్మన్ జబీవుల్లా, కౌన్సిలర్లు రోషన్‌అలి, అయూబ్, ఆర్‌కె ఖలీల్, మన్సూర్‌ఖాన్, లతీఫ్‌సేట్, తదితరులు పాల్గొన్నారు. ర్యాలీకి మద్దతుగా మున్సిపల్‌చైర్‌పర్సన్ ఇంద్రజ, పలువురు కౌన్సిలర్లు, చిలమత్తూరు, లేపాక్షి, హిందూపురం పట్టణానికి చెందిన ఆ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు హాజరయ్యారు.



వార్త

కాగితం మీద రాసింది చెరపగలం కాని, మాటలను వెనక్కు తీసుకోలేం.

-హార్స్

# ప్రధాని మోడీకి రెడ్‌కార్పెట్!


ప్రపంచదేశాల్లో భారత్‌పట్ల ఉన్న చులకనభావం తొలగిపోతోంది. పెట్టుబడులకు ఇన్వెస్టర్లు, పారిశ్రామికవేత్తలు సైతం ముందుకువస్తున్నారు. ఏదేశానికయినా సరే ఆర్థిక వృద్ధి, ధరల అదుపు, ద్రవ్యోల్బణం కట్టడి, పన్నుల్లో రాయితీలు, విదేశీ ఇన్వెస్టర్లకు ప్రోత్సాహకాలు వంటివి ఎక్కువ చూస్తుంటాయి. అటు ఐరోపా కూటమి దేశాలయినా ఆసియా దేశాలయినా సరే ప్రపంచ దేశాల్లో ఇపుడు అత్యధికంగా భారత్ అంటే ఎంతో ఆసక్తి చూపిస్తున్నాయి. వివిధ దేశాల కూటమి సదస్సుల్లో భారత్‌ను విశిష్ట అతిథిగా ఆహ్వానించడం కూడా ఇటీవలికాలంలో మరింతగా పెరుగుతూ వస్తోంది. అదే కోవలో ఇపుడు భారతప్రధాని నరేంద్రమోడీ ఈనెల 22న అమెరికా పార్లమెంట్ ఉభయసభలనుద్దేశించి ప్రసంగించనున్నారు. అంతేకాకుండా ఆరోజు ఆదేశ అధ్యక్షుడు జోబైడెన్ శ్వేత సౌధంలో భారత ప్రధానమంత్రి గౌరవార్థం విందును కూడా ఇస్తున్నారు. ప్రధాని ఉభయసభల్లో ప్రసంగించాలని కోరుతూ ఇచ్చిన ఆహ్వానంలో ప్రతినిధులసభ స్పీకర్ కెవిన్ మెక్‌కార్తీ, సెనేట్ మెజార్టీ నేత చక్‌షుమ్మర్, సెనేట్ రిపబ్లికన్ నేత మిట్చ్ మెక్‌కాన్నెల్, ప్రతినిధుల సభ డెమొక్రాట్ నేత హాకీమ్ జెఫ్రీస్‌లు సంతకాలు చేసారు. అంటే ఉభయసభలనుద్దేశించి ఒక దేశ ప్రధానిని ప్రసంగించాలని అన్ని పార్టీలు సంయుక్తంగా కోరుకుంటున్నాయి. భారత్ ఆర్థిక స్థితిగతులు, సంస్కృతి సాంప్రదాయాలు, విభిన్న మతాలు, జాతులు, విభిన్న భాషల మేళవింపుతో ఆవిర్భవించిన అతిపెద్దప్రజాస్వామ్య దేశం. ఈదేశ భాషలు, సంస్కృతి సాంప్రదాయాలు విదేశీయులను ఎంతో ఆకర్షిస్తున్నాయి. ఆచరణకు సైతం ఎంతో ప్రాధాన్యతను సంతరించుకుంటున్నాయి. ఈక్రమంలో భారత ప్రధానికి అగ్రరాజ్యం ఉభయసభల్లో ప్రసంగించాలని ఆహ్వానం అందడం అత్యంత అరుదైన గౌరవం అనే పరిగణించాలి. గతంలో బ్రిటన్‌ప్రధానమంత్రి విన్‌స్టన్ చర్చిల్, దక్షిణాఫ్రికా అధ్యక్షుడు నెల్సన్ మండేలా మరికొందరు ప్రపంచనాయకులు ఈ సభల్లో ప్రసంగించారు. అలాగే భారత్‌కు అమెరికాలో లభిస్తున్న ప్రాధాన్యతలను బట్టిచూస్తుంటే గతంలో ఆనాటి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ నుంచి పివి నరసింహారావు, అటల్ బిహారీ వాజ్‌పేయి, రాజీవ్‌గాంధీ, మన్మోహన్‌సింగ్‌లుసైతం పార్లమెంటు ఉభయసభల్లో ప్రసంగించారు. ప్రత్యేకించి పివి నరసింహారావు, మన్మోహన్‌సింగ్‌లు అయితే భారత్‌లో చేపట్టిన సరళీకృత ఆర్థిక సంస్కరణలపట్ల అమెరికా పార్లమెంటు ఎక్కువ ఆసక్తి చూపించింది. గతంలో భారత ప్రధానుల ప్రసంగాల్లో రాజీవ్ గాంధీ పిన్నవయస్కుడు కావడంతో ఆయనకు ప్రచారం పరంగా అత్యధిక ప్రాధాన్యం లభించింది. అదే తీరులో ఇపుడు ప్రధానిమోడీకి ఇటీవల జరిగిన జి7 దేశాల సదస్సుల్లోనూ, 14 ద్వీపకల్ప దేశాల సదస్సుల్లోనూ లభించిన ప్రాధాన్యం ప్రాచుర్యం చేస్తూ ప్రపంచ దేశాలు భారత్ సుస్థిర ఆర్థిక వృద్ధిపట్ల ఎక్కువ ఆసక్తిచూపుతున్నాయి. భారత్‌తో దోస్తీకి మరింతగా ఉవ్విళ్లూరుతున్నాయని నిస్సందేహంగా చెప్పవచ్చు. ఇప్పటికే ఉగ్రవాదంపై ఉమ్మడిపోరుపరంగా అమెరికా భారత్‌తో కలిసి పనిచేస్తోంది మిత్రదేశాలను కూడా కలుపుకుంటూపోతోంది. ఇక అణుసరఫరా దేశాల కూటమిలో భారత్‌కు సభ్యత్వం కల్పించాలన్న డిమాండ్ పై ఆనాటి అధ్యక్షుడు బరాక్ ఒబామానుంచి నేటివరకూ భారత్‌కు మద్దతు లభిస్తూనే ఉంది. అయినా కొన్ని దేశాలు అడ్డుకుంటుండటంతో పెండింగ్‌లో పడుతూవస్తోంది. ఇక ఆర్థిక విధివిధానాలు సాధించిన, సాధించాల్సిన లక్ష్యాలు వంటి వాటిని ప్రధాని ప్రస్తావించే అవకాశం ఉంది. పెట్టుబడులపరంగా జర్మనీ, జపాన్, ఫ్రాన్స్‌ల తర్వాత భారత్‌కు ఎక్కువగా అమెరికా నుంచే వస్తున్నాయి. రక్షణరంగపరంగా అమెరికా భారత్ సంబంధాలు ఎంతో పటిష్టంగా ఉన్నాయి. అంతేకాకుండా టెక్నాలజీ పరంగా అమెరికా భారత్‌కు కీలకంగా మద్దతిస్తోంది. సాంకేతిక పరిజ్ఞానం బదలీ, ఉమ్మడి కార్యాచరణ కూడా కొనసాగుతోంది. ఇప్పటివరకూ ప్రసంగించిన భారత ప్రధానులు భారత్‌లో అమలవుతున్న భిన్నత్వంలో ఏకత్వంపైనే ప్రసంగించారు. ఇపుడు మోడీ తనకు ప్రధానంగా ఎదురవుతున్న మతవిద్వేషం, బలవంతపు మతమార్పిడి అంశాలపైన ప్రస్తావించే అవకాశాలు లేకపోలేదు. అలాగే సర్వమత సమానత్వం, స్వేచ్ఛ వంటి వాటికి ప్రాధాన్యం ఇస్తూ అమెరికాతో కొనసాగుతున్న ద్వైపాక్షిక సంబంధాలు, రక్షణరంగ సహకారం, వాణిజ్యం వంటి అంశాలు ప్రస్తావనకు తెస్తారని అంచనా. ఉభయ సభల ప్రసంగంతోపాటు భారత్ అమెరికా వాణిజ్య మండలిలో రెండుదేశాల పారిశ్రామికరంగ సిఇఒలతో కూడా సమావేశం అయ్యే మోడీ పర్యటనకు ఇపుడు అగ్రరాజ్యం ఎంతో ప్రాధాన్యతనిస్తోంది. ఇటీవలే జి7 సదస్సులో జోబైడెన్ ప్రధాని మోడీనుద్దేశించి చేసిన చమత్కారాలు కూడా ఇందుకు దోహదం చేస్తున్నాయి. మీతోనే నాకు ఇపుడు చిక్కువచ్చింది. మీ పర్యటనకు సదస్సుకు హాజరయ్యేందుకు అనుమతులు కావాలంటూ లెక్కలేనంతమంది ఫోన్లు చేస్తున్నారు. విజ్ఞప్తులు చేస్తున్నారు. చూస్తుంటే నేను కూడా మీవద్ద ఆటోగ్రాఫ్ తీసుకోవల్సి వస్తోంది అంటూ చమత్కరించిన సందర్భం ఇపుడు అమెరికాలో ప్రధాని మోడీ పర్యటనకు ఇస్తున్న ప్రాధాన్యతను స్పష్టంచేస్తోంది. ప్రధాని కాకముందు మోడీకి వీసా నిరాకరించిన అగ్రరాజ్యం ఇపుడు ప్రధానిహోదాలో ఉభయసభలనుద్దేశించి ప్రసంగించాలని రెడ్‌కార్పెట్ వేస్తోంది. ఒకప్పుడు వీసా నిరాకరించి ఇపుడు ఉభయ సభల్లోప్రసంగానికి ఆహ్వానించిన భారత ప్రధాని బహుశా నరేంద్రమోడీ ఒక్కరే కావచ్చు. ప్రతికూలతలు ఎన్ని ఉన్నా భారత్‌కు ప్రపంచదేశాల్లో ఇనుమడిస్తున్న ప్రతిష్టకు ఇదొక నిదర్శనం అని చెప్పక తప్పదు.

ధర్మాత్ముడైన మనిషి మంచి గంధపు చెట్టు వంటివాడు. తనను నరికే గొడ్డలికి కూడా అది సువాసన ఇస్తుంది.



తులసీదాస్

ప్రతీకారాన్ని తీర్చుకుంటే ప్రతి వ్యక్తి తన శత్రువుతో సమానుడే. కాని దాన్ని వదులుకుంటే అతనికన్నా గొప్పవాడవుతాడు.



బేకన్

## ప్రజావాక్కు



### షిప్పింగ్ హార్బర్ నిర్మాణం

శ్రీకాకుళం జిల్లా ప్రజలు మత్స్యకారులు దాదాపు మూడున్నర దశాబ్దాలుగా ఎదురుచూస్తున్న భావనపాడు షిప్పింగ్ హార్బర్ ఎట్టకేలకు నిర్మాణానికి నోచుకోబోతోందన్న వార్త నిజంగా ఒక శుభవార్త. సంతబొమ్మాళి మండలం భావనపాడు వద్ద షిప్పింగ్ హార్బర్ నిర్మాణానికి గత 30ఏళ్లుగా స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. 1996సంవత్సరంలో ఇక్కడ పనులకు శంకుస్థాపన కూడాజరిగినా పలు కారణాలవలన నిర్మాణం ముందుకు సాగలేదు. అయితే గతఎన్నికల్లో ఇచ్చినహామీకి అనుగుణంగా దాదాపు మూడువేల కోట్ల రూపాయలతో దీనిని నిర్మించేందుకు అదానీ కంపెనీతో ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం అవగాహన కుదుర్చుకోవడం శుభపరిణామం. దీనిద్వారా జిల్లాలో పలు పరిశ్రమలకు సంబంధించిన ఎగుమతులు, దిగుమతులు సులభతరమవడమేకాకుండా మత్స్యకారులకు కూడా మత్స్యసంపదను ఇతర ప్రాంతాలకు పంపించుకునేందుకు వీలుంటుంది.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

### నాయకత్వం అంటే..

ఇతరుల బాధ్యతను తనమీద వేసుకుని నడిపించే వాడే నాయకుడు. అటువంటి నాయకుడు ఎందరికో మార్గదర్శకుడవుతాడు. నేడు నాయకత్వ లక్షణాలు ఏ మాత్రం లేని చాలా మంది నాయకులుగా చెలామణి అవుతున్నారు. సమస్యలు ఎదురవగానే ఆవేశంతో ఊగిపోయేవారు నాయకులు కాలేరు. నాయకుడికి ఆత్మనిగ్రహం అవసరం. పదవి, హోదా కావాలి. బరువు, బాధ్యతలు వద్దుఅనేవారు నాయకులుకాలేరు. ఇది దిగజారుడు నాయకత్వానికి నిదర్శనంఅనిచెప్పవచ్చు. ఇలాంటి నాయకులు కాదు మనకి కావాల్సింది. భిన్నంగా ఆలోచిస్తూ, మంచి ప్రవర్తనకలిగి హుందాగా ప్రదర్శించగలిగిన నాయకత్వం అవసరం. ఆలోచనల్లో దార్శనీకత మాటల్లో సూటిదనం, నిర్ణయాల్లో పరిపక్వత, చర్చల్లో మేధావితనం వంటి లక్షణాలు ఉన్న వ్యక్తి విలక్షణ నాయకుడవుతాడు.

-కాయల నాగేంద్ర, హైదరాబాద్

### ప్రమోషన్‌లు ఇవ్వాలి!

ప్రభుత్వ పరిధిలోని చాలా శాఖలలో ఉద్యోగులు ప్రమోషన్‌ల కొరకుఎదురుచూస్తున్నారు. చాలామందికి ప్రమోషన్‌లు అందని ద్రాక్షగా తయారు అయింది. కొన్ని శాఖలలో ప్రమోషన్‌లు విరివిగా లభిస్తుంటే చాలా శాఖలలో ప్రమోషన్‌ల కొరకు సంవత్సరాల తరబడి ఎదురుచూసే పరిస్థితి ఏర్పడింది. ప్రభుత్వ ప్రమోషన్‌ల కొరకు అర్హత కలిగిన వారి జాబితా తీసుకొని, ఉద్యోగులకు ప్రమోషన్‌లు కల్పిస్తే, ఉద్యోగులు సంతోషిస్తారు.

-షేక్ అస్లాం షరీఫ్, శాంతినగర్

### ఎన్నికల స్టంట్

తెలంగాణ ప్రత్యేక రాష్ట్రాన్ని ఇచ్చింది కాంగ్రెస్. ఇందుకోసం ఆ పార్టీ ఎంతో కష్టపడింది. ఎన్నో విమర్శలను ఎదుర్కొంది. చాలా మంది సీనియర్లను దూరం చేసుకొంది. ఎపిలో తీవ్రంగా నష్టపోయింది అయినా తెలంగాణలో ఆ పార్టీ అధికారాన్ని అందుకోలేకపోయింది. టిఆర్ఎస్ అధికారంలోకి వచ్చింది. వచ్చీ రావడంతోనే రాష్ట్రాన్ని అభివృద్ధిపరచడంపై దృష్టి పెట్టారు. కొద్దికాలంలోనే తెలంగాణ రూపురేఖల్ని మార్చివేశారు. ఆ పార్టీ నాయకులు అహర్నిశలు కష్టపడి రాష్ట్రాన్ని దేశంలోనే అగ్రస్థానంలో ఉండేలా చేశారు. అన్ని వర్గాల ప్రజలకు న్యాయం చేసే ప్రయత్నంచేస్తున్నారు. ఏదోవిధంగా సాయపడుతున్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలను గ్రాండ్‌గా జరుపుకుంటున్నారు. తెలంగాణ ఇచ్చిన పార్టీగా కాంగ్రెస్‌కు తెలంగాణను అభివృద్ధి చేసిన పార్టీగా టి.ఆర్.ఎస్‌కు దశాబ్ది ఉత్సవాలు జరుపుకునే హక్కు అర్హత ఉంటాయి.

-మిథునం, హైదరాబాద్

### కష్టాల్లో పాడి రైతులు!

రాష్ట్ర పశుసంవర్ధకశాఖలో గత అయిదు సంవత్సరాలుగా ఖాళీలు భర్తీ చేయడం లేదు. దానితో పశువైద్యం కుంటుపడింది. సమయానికి సరైన వైద్యం అందక మూగజీవాలు మృత్యువాత పడుతున్నాయి. మరోవైపు ప్రభుత్వం చెల్లించాల్సిన పశువుల బీమా బకాయిలు రూ.200 కోట్లు దాటిపోయాయి. సహకార పాల డైరీలకు పాలు విక్రయించే రైతులకు లీటరుకు నాలుగు రూపాయల సబ్సిడీ ఇస్తామన్న హామీ అటకెక్కించారు. ఇలా ప్రతి హామీ విషయంలో ప్రజలను మోసం చేసి, అన్ని హామీలు నెరవేర్చామని బడాయి కబుర్లు చెబుతున్నారు.

-ఉప్పలపాటిరాజా, ఏలూరు జిల్లా

### వృద్ధులను అనుమతించాలి

హైదరాబాద్ నగరంలో అనేక ఉద్యానవనాలలో ఉదయం పది గంటలలోపు వరకు అనుమతిస్తున్నారు. ఆ తర్వాత అధికారులు అనుమతించడంలేదు. దీనివల్ల పెద్దవారికి వయోవృద్ధులకు చాలా ఇబ్బంది కరవవుతున్నది. వీరు ఉదయాన్నే లేచి రావడానికి వయసురీత్యా సాధ్యంకాదు. కనీసం వారికి పార్కుల్లో అనుమతి ఇస్తే 10-11 గంటల వరకు సూర్యుని వెలుతురు వల్ల ఆరోగ్యానికి ఎంతోమేలు కలుగుతుంది. శాస్త్రవేత్తల పరిశోధనలు సూర్యరశ్మి వలన మధ్యాహ్నం 12వరకు మన శరీరానికి విటమిన్‌డి ద్వారాఎంతో ఉపయోగకం కలుగుతుందని తెలియచేస్తున్నాయి. కావున అధికారులు వయోవృద్ధులను పది నుంచి పన్నెండు గంటల వరకు అనుమతించాలి.

-పొన్నాల నరహరి, హైదరాబాద్

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# సరిహద్దు వివాదాలకు పరిష్కారమెప్పుడు?

*నిజానికి ఎటువంటి సమస్యనైనా సంప్రదింపుల ద్వారా పరిష్కరించుకోవచ్చు. కానీ కొన్ని రాజకీయ శక్తులకు సమస్య పరిష్కారం కావడంవల్ల కలిగే ప్రయోజనాలకంటే సమస్య కొనసాగడంవల్ల కలిగే ప్రయోజనం ఎక్కువగా ఉంటున్నాయి. ఆయా శక్తుల వెనుక ఉన్న రాజకీయ శక్తులను నివారించడం అవసరం. తమ రాజకీయ అవసరాల కోసమే విభజన అంశాలను, సరిహద్దు అంశాలను ముందుకు తీసుకురావడం అలవాటుగా మారింది. అందువల్లనే ఎన్నిచట్టాలు చేసినా, కమిషన్లు చేసినా ప్రయోజనం ఉండడం లేదు. సమస్యపరిష్కారానికి కమిషన్లు చేసే సిఫార్సులు రికార్డులకే పరిమితమవుతున్నాయి. ఈ కారణంగా సరిహద్దు వివాదాలు,దశాబ్దాలు కొనసాగుతున్నాయి. సరిహద్దుల వివాదాల పరిష్కారం కోసం ప్రజాభిప్రాయాన్ని సేకరించడం అవసరం.*



అన్నవరపు బ్రహ్మయ్య
సీనియర్ పాత్రికేయులు

సరిహద్దు వివాదాలతో దేశంలోని ఈశాన్య ప్రాంతం అతలాకుతలమవుతోంది. అస్సాం, మేఘాలయ సరిహద్దు వివాదం అనేక మంది ఉసురు తీయడమే కాకుండా వందల కుటుంబాలను వీధినపడేస్తోంది. అస్సాం, మేఘాలయ సరిహద్దు వివాదం 50 యేళ్ల నాటి సమస్య. జనవరి 29న ముసాయిదా తీర్మానంపై సంతకం చేసిన రెండునెలల తర్వాత అస్సాం, మేఘాలయ ప్రభుత్వాలు తమ 884.9 కి.మీ సరిహద్దులో 50 ఏళ్లనాటి వివాదాన్ని పాక్షికంగా పరిష్కరించుకున్నాయి. మార్చి29న న్యూఢిల్లీలో హోంమంత్రి అమిత్‌షా సమక్షంలో అస్సాంముఖ్యమంత్రి హిమంత బిస్వాశర్మ, మేఘాలయ మంత్రి కాన్రాడ్ కె. సంగ్మా మధ్య చారిత్రాత్మకమైన ఈ ఒప్పందంపై సంతకాలు జరిగాయి. అస్సాం, మేఘాలయ సరిహద్దులోని మిగిలిన సెక్టార్‌లు, అస్సాం, మరో మూడు ఈశాన్యరాష్ట్రాల మధ్య వ్యత్యాసం ఉన్న ఇతర వివాదాలను పరిష్కరించడానికి ఈఒప్పందం మార్గదర్శిఅవుతుందని భావించారు. కానీ ప్రస్తుత పరిస్థితులు చూస్తుంటే సమస్య మరల పునరావృతమైందనిపిస్తోంది. ఇదే సమయంలో సరిహద్దు తగిన విధంగా నిర్ణయించకపోతే గ్రామాల్లో ఎటువంటి హక్కులు లేకుండా, ద్వితీయ శ్రేణి పౌరుల మాదిరిగా జీవించాల్సి వస్తుందని గిరిజనేతర ప్రజలలో భయం ఉంది. ఈశాన్య రాష్ట్రాలకు అస్సాం మాతృరాష్ట్రమని చెప్పవచ్చు. అస్సాం నుంచే ఇతర ఈశాన్య రాష్ట్రాలు ఏర్పాటయ్యాయి. ఈ కారణంగానే అస్సాంకు మేఘాలయతోనే కాకుండా అరుణాచల్‌ప్రదేశ్, మిజోరాం, నాగాలాండ్‌లతో కూడా సరిహద్దు వివాదాలున్నాయి. 2019లో జరిగిన ఎన్ఎల్ఎఫ్‌టి, 2020లో జరిగిన బ్రూ-రియాంగ్ ఒప్పందం, 2020 జరిగిన బోడో ఒప్పందం, 2021లో జరిగిన కర్బీ అంగ్లాంగ్ ఒప్పందాల ద్వారా ఈశాన్య ప్రాంతంలో శాంతిని నెలకొల్పడానికి అనేక చర్యలు చేసుకొన్నారు. అస్సాం పునర్వ్యవస్థీకరణ చట్టం 1971 ప్రకారం మేఘాలయ అస్సాం నుండి విడిపోయింది. తొలుత 1970లో మేఘాలయ అస్సాం నుండి స్వయం ప్రతిపత్తి కలిగిన రాష్ట్రంగా ఏర్పడింది. ఆ తర్వాత 1972లో అస్సాం పునర్వ్యవస్థీకరణ చట్టం ఆధారంగా మేఘాలయ పూర్తిస్థాయి రాష్ట్రంగా మారింది. అస్సాం మేఘాలయాలు 885 కి.మీ పొడవు సరిహద్దును పంచుకుంటున్నాయి. ఈ చట్టం అనేక వివాదాలకు దారితీసింది. మేఘాలయ ప్రభుత్వం ఈ చట్టాన్ని ఆమోదించడానికి నిరాకరించింది. మేఘాలయ సరిహద్దును నిర్ధారించడంలో 1951లో ఏర్పడిన కమిటీ కొన్నిసిఫార్సులు చేసింది. ఈ సిఫార్సులను ప్రమాణికంగా తీసుకోవడమే సరిహద్దు ఘర్షణలకు కారణమని చెప్పవచ్చు. మేఘాలయలోని ప్రస్తుత తూర్పు జైంతియా హిల్స్, రి-భోయ్, పశ్చిమ ఖాసీ హిల్స్ జిల్లాల ప్రాంతాలు అస్సాం జిల్లాలకు బదలీ చేస్తూ కమిటీ సిఫార్సు చేసింది. 1983లో ఈ సమస్యను పరిష్కరించడానికి ఉమ్మడి అధికారిక కమిటీని ఏర్పాటు చేశారు. రెండురాష్ట్రాల సహకారంతో సర్వే ఆఫ్ ఇండియా సరిహద్దును నిర్ణయించాలని, అధికారిక కమిటీ సూచించింది. అయితే ఈ సూచనను ఎవరూ పట్టించుకోలేదు. ఆ తర్వాత 1985లో జస్టిస్ వై.వి చంద్రచూడ్ నేతృత్వంలోని స్వతంత్ర ప్యానెల్ ఏర్పాటు చేశారు. చంద్రచూడ్ సమర్పించిన నివేదిక అస్సాంకు అనుకూలంగా ఉందని ఆరోపిస్తూ మేఘాలయ తిరస్కరించింది. ఆ తర్వాత 1991లో సర్వే ఆఫ్ ఇండియా సహాయంతో సరిహద్దును ఉమ్మడిగా గుర్తించేందుకు రెండు ప్రభుత్వాలు అంగీకరించాయి. దాదాపు 100కి.మీ సరిహద్దు 1991 చివరి నాటికి గుర్తించడం జరిగింది. అయితే మళ్లీ మేఘాలయ సర్వే విధానమే రాజ్యాంగ విరుద్ధమని సర్వే ఆఫ్ ఇండియా నివేదికను కూడా నిరాకరించింది. 2011లో సరిహద్దు వివాదంలో కేంద్రం జోక్యం చేసుకొని, రాజ్యాంగపరంగా సరిహద్దు కమిషన్ ఏర్పాటు చేయాలని మేఘాలయ అసెంబ్లీ ఒక తీర్మానాన్ని ఆమోదించింది. ఈ ప్రతిపాదనను వ్యతిరేకిస్తూ అస్సాం అసెంబ్లీ తీర్మానం చేసి ప్రతీకారం తీర్చుకుంది. పరిస్థితులను అర్థం చేసుకొన్న కేంద్ర ప్రభుత్వం జోక్యం చేసుకుని సరిహద్దు వివాదంపై చర్చించేందుకు రెండు ప్రభుత్వాలకు సంబంధించిన నోడల్ అధికారు



లను నియమించాలని సూచన చేసింది. ఆ సూచనను కూడా పట్టించుకోలేదు. 2019లో వివాదాన్ని పరిష్కరించేలా కేంద్రాన్ని ఆదేశించాలని మేఘాలయ ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించింది. అయితే విచారణ జరగకుండానే పిటిషన్ కొట్టివేయడం జరిగింది. కేంద్ర కేబినెట్ మంత్రి నేతృత్వంలోని ఈ రెండు కమిటీలు సమస్యను పరిష్కరించుకోవడానికి ఐదు సూత్రాలు పాటించాలని నిర్ణయించాయి. వివాదాస్పద ప్రాంతాలకు బృందాల వరుస సమావేశాలు, వివాదస్పద ప్రాంతాల సందర్శనల తర్వాత, ఇరుపక్షాలు పరస్పరం అంగీకరించిన ఐదు సూత్రాల ఆధారంగా నివేదికలను సమర్పించాయి. చారిత్రక దృక్పథం, స్థానిక ప్రజలు, సరిహద్దుతో వారి అనుబంధం కోర్కెలు, పరిపాలనాసౌలభ్యంవంటి అంశాలను పరిగణనలోకి తీసుకొని సమితి సంయుక్తంగా తుది సిఫార్సులను అందచేసింది. మొదటి దశలో సెటిల్‌మెంట్ కోసం తీసుకున్న 36.79 చదరపు కిలోమీటర్ల వివాదాస్పద ప్రదేశంలో అస్సాం 18.46 చదరపు కిలోమీటర్లు, మేఘాలయ 18.33 చదరపు కిలోమీటర్ల మేరకు వారినియంత్రణలోకి వస్తాయి. ఈ మేరకు మార్చి 2022లో అవగాహన ఒప్పందంపై సంతకాలు చేశారు. వాస్తవ సరిహద్దు స్థానాలను శాటిలైట్ మ్యాపింగ్ చేయడం ద్వారాఅస్సాం మేఘాలయ వంటిరాష్ట్రాల మధ్య సరిహద్దు వివాదాలను పరిష్కరించవచ్చు. ఇదే సమయంలో ఇంటర్ స్టేట్ కౌన్సిల్‌ను పునరుద్ధరించడం ద్వారా అంతర్‌రాష్ట్ర వివాద పరిష్కారానికి కృషి చేయాల్సి ఉంటుంది. అదేవిధంగా దేశంలోని రాష్ట్రాలను జోన్‌లుగా విభజన చేసి, జోనల్ కౌన్సిల్ ఏర్పాటు చేశారు. ఆయా జోన్‌ల పరిధిలోని రాష్ట్రాలకు సంబంధించిన సరిహద్దు వివాదాస్పద అంశాలు, ఆందోళన కలిగించే విషయాలు, సామాజిక, ఆర్థిక ప్రణాళిక, అంతర్ రాష్ట్ర రవాణా మొదలైన వాటికి సంబంధించిన విషయా లను చర్చించడానికి జోనల్ కౌన్సిల్‌లను పునరుద్ధరించాలి. భారత దేశంలోని అస్సాం, మేఘాలయాలే కాకుండా మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాల మధ్య సరిహద్దు వివాదం ఉంది. రెండు రాష్ట్రాల సరిహద్దులో ఉన్న బెల్గాం లేదా బెలగాని ప్రస్తుతం కర్ణాటకలో భాగంగా ఉంది. కానీ మహారాష్ట్ర ఆ ప్రాంతం తమదేనని చెబుతోంది. 1957 రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణ చట్టం ప్రకారం కర్ణాటకతో తన సరిహద్దును సరిచేయాలని మహారాష్ట్ర డిమాండ్ చేస్తోంది. ఇదే విధంగా ఒడిశా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల మధ్య1960 నుండికోటియా గ్రామ పంచాయతీకి సంబంధించి కూడా సరిహద్దు వివాదంఉంది. ఈ రెండు రాష్ట్రాల మధ్య అంతర్ రాష్ట్ర నది వంశధారకు సంబంధించిన నీటి వివాదం కూడా ఉంది. నీటి వివాదంపై ఒడిశా కేంద్ర ప్రభుత్వానికి ఫిర్యాదు చేసింది. ఇటీవల అంతర్‌రాష్ట్ర మండలి (ఐఎస్‌సి)ని ప్రధానమంత్రి ఛైర్మన్‌గా, అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులతోపాటు ఆరుగురు కేంద్ర మంత్రులు సభ్యులుగా ఉండే అంతర్ రాష్ట్ర మండలిని పునరుద్ధరించారు. పది మంది కేంద్రమంత్రులు అంతర్ రాష్ట్ర మండలికి శాశ్వత ఆహ్వానితులుగా ఉంటారు. ఈ కౌన్సిల్ కేంద్ర ప్రభుత్వం హోమ్‌మంత్రి ఛైర్మన్‌గా ఇంటర్ స్టేట్ కౌన్సిల్ స్టాండింగ్ కమిటీని కూడా పునర్నిర్మించింది. అంతర్ రాష్ట్ర మండలి స్టాండింగ్ కమిటీలో ఆంధ్రప్రదేశ్, అస్సాం, బీహార్, గుజరాత్, మహారాష్ట్ర, ఒడిశా, పంజాబ్, ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రులు కూడా సభ్యులుగా ఉన్నారు. కేంద్రం రాష్ట్రాల మధ్య విడివిడిగా, ఉమ్మడిగా రాజ్యాంగంలో ఇప్పటికే నిర్దేశించిన విధులను సమీక్షించే ప్రక్రియలో భాగంగా ప్రభుత్వం 1983లో జస్టిస్ ఆర్.ఎస్ సర్కారియా అధ్యక్షతన ఒక కమిషన్‌ను ఏర్పాటు చేసింది. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 263 ప్రకారం కేంద్రరాష్ట్రాల మధ్య వివాదాలపై సంప్రదింపులు జరపడం కోసం ఒక స్వతంత్ర జాతీయవేదికగా ఇంటర్ స్టేట్ కౌన్సిల్‌ను శాశ్వతంగా ఏర్పాటు చేయడం సర్కారియా కమిషన్ చేసిన ముఖ్యమైన సిఫార్సులలో ఒకటి. ప్రస్తుతం భారత యూనియన్‌లో సంస్థాగతంగా అభిప్రాయ భేదాలున్నాయి. అంతర్ రాష్ట్ర ఘర్షణలు అదుపు తప్పకముందే పరిష్కరించుకోవాల్సి ఉంది. కౌన్సిల్స్‌కు శాశ్వత సచివాలయం ఏర్పాటు చేయాలి. ఈ చర్యల వల్ల కౌన్సిల్‌కు పటిష్టత ఏర్పడుతుంది. కౌన్సిల్ సంవత్సరానికి కనీసం మూడుసార్లు సమావేశమవుతుంది. కాని ఈ సంస్థలు తగిన విధంగా పనిచేయడం లేదు. సక్రమంగా పనిచేస్తే ఈశాన్య ప్రాంతసమస్యలు సులభంగానే పరిష్కారం అవుతాయని చెప్పవచ్చు. నిజానికి ఎటువంటి సమస్యనైనా సంప్రదింపుల ద్వారా పరిష్కరించుకోవచ్చు. కానీ కొన్ని రాజకీయ శక్తులకు సమస్య పరిష్కారం కావడంవల్ల కలిగే ప్రయోజనాలకంటే సమస్య కొనసాగడంవల్ల కలిగే ప్రయోజనం ఎక్కువగా ఉంటున్నాయి. ఆయా శక్తుల వెనుక ఉన్న రాజకీయ శక్తులను నివారించడం అవసరం. తమ రాజకీయ అవసరాల కోసమే విభజన అంశాలను, సరిహద్దు అంశాలను ముందుకు తీసుకురావడం అలవాటుగా మారింది. అందువల్లనే ఎన్నిచట్టాలు చేసినా, కమిషన్లు చేసినా ప్రయోజనం ఉండడం లేదు. సమస్యపరిష్కారానికి కమిషన్లు చేసే సిఫార్సులురికార్డులకే పరిమితమవుతున్నాయి. ఈ కారణంగా సరిహద్దు వివాదాలు, దశాబ్దాలు కొనసాగుతున్నాయి. సరిహద్దుల వివాదాల పరిష్కారం కోసం ప్రజాభిప్రాయాన్ని సేకరించడం అవసరం. ●

# ప్లాస్టిక్ కాలుష్యాన్ని అరికట్టాలి


డా.శెట్టెం ఆంజనేయులు

మానవాళి మునుపెన్నడూ ఎరుగని భయంకర తుఫానులు, కరవుకాటకాలు, కనీవిని ఎరుగని వడగాల్పులు, దుర్భల శీతల పవనాలు, సైక్లోన్, వంటి పెనువిపత్తులు ప్రకృతిపై మనం సాగించిన తీవ్ర విధ్వంసానికి ప్రతీకలు. ఇవన్నీపర్యావరణ సంక్షోభ తీవ్రతకు నిలువెత్తు ఆనవాళ్లు. సహజ వనరులను అపరిమితంగా వినియోగిస్తున్నందుకు ప్రకృతి మనపైచూపుతున్న ఆగ్రహానికి అరుదైన మేలుకొలుపులు. ఇటువంటి విపత్తులను నివారించి ప్రకృతిని పరిరక్షించడం ప్రపంచ దేశాల ఉమ్మడి కర్తవ్యంగా భావించాలనే సదుద్దేశ్యంతో ఐక్యరాజ్యసమితి పర్యావరణ కార్యక్రమం (యు.ఎన్.ఈ.పి) నేతృత్వంలో 1973నుంచి ప్రతి యేటా జూన్ 5వ తేదీన ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని నిర్వహిస్తున్నది. ప్రభుత్వ ప్రతినిధులు, ఎన్జీవోప్రముఖులు, శాస్త్రవేత్తలు, పరిశోధకులు కలిసిప్రజల భాగస్వామ్యంతో పర్యావరణ అనుకూల కార్యక్రమాలను రూపొందించి అమలు చేయడానికి ఇది ప్రపంచంలోనే అతిపెద్ద వేదికగా రూపాంతరం చెందింది. భూతాప ఉన్నతికి, భూసార క్షీణతకు, వాయు, జల కాలుష్యానికి కారణమవుతున్న ప్లాస్టిక్ వ్యర్థాలను నివారించి ప్లాస్టిక్‌రహిత ప్రపంచాన్ని రూపొందించాలనే ఉద్దేశ్యంతో బీట్‌ప్లాస్టిక్ పొల్యూషన్ నినాదంతో 2023 పర్యావరణ దినోత్సవాన్ని జరుపుకుంటున్నాం. ప్రపంచవ్యాప్తంగా ప్లాస్టిక్ వస్తువుల వినియోగం ఊహకందని రీతిలో యేటికేడు పెరిగిపోతున్నది. దీనివల్ల ప్లాస్టిక్ వ్యర్థాలు భూమిపై ప్రతియేడు కోట్ల టన్నులుపెరిగిపోతున్నాయి. ప్లాస్టిక్ వ్యర్థాలలో 50 శాతం సముద్రాలలో కలుస్తున్నాయన్నది శాస్త్ర విశ్లేషణలు నిరూపిస్తున్న నిష్ఠుర సత్యం. ఉష్ణశోషకాలుగా పిలవబడే మహాసముద్రాలు నేడు ప్లాస్టిక్ వ్యర్థాలకు కూపాలుగా మారుతున్నాయి. పర్యావరణ స్థితిగతులపై అధ్యయనం చేసిన ఐక్యరాజ్యసమితి పర్యావరణ కార్యక్రమం నివేదికప్రకారం మహాసముద్రాలలో ఇప్పటికే 6.75 కోట్ల టన్నుల ప్లాస్టిక్ వ్యర్థాలు పోగుపడ్డాయి. ప్రతి యేటా 10లక్షల టన్నుల ప్లాస్టిక్ వ్యర్థాలు సముద్రంలో కలుస్తున్నాయి. సముద్రంలోని ప్రతి చదరపు మైలు విస్తీర్ణంలో 62వేల ప్లాస్టిక్ వ్యర్థాలు తేలుతున్నట్లు అంచనా. సముద్రాలుచేరే వ్యర్థాలు రేటు ఇదే విధంగా కొనసాగితే 2050 నాటికి సముద్రాలలో చేపల కంటే ప్లాస్టిక్ వ్యర్థాలే ఎక్కువగా ఉంటాయని వరల్డ్ ఎకనామిక్ ఫోరం అధ్యయనం హెచ్చరిస్తున్నది. సముద్రాలలో చేరుతున్న ప్లాస్టిక్ వ్యర్థాలలో భారత్ నుంచి ఉత్పత్తి అవుతున్నవి అధికంగా ఉన్నాయని అంచనా. ఆసియా ఖండంలోని చైనా, ఫిలిప్పీన్స్, మలేషియా, ఇండోనేషియా, మయన్మార్, థాయిలాండ్ మొదలగుదేశాలు దక్షిణ అమెరికా ఖండంలోని బ్రెజిల్ వంటి దేశాల నుంచి అత్యధికంగా ప్లాస్టిక్ వ్యర్థాలు సముద్రంలోకి చేరుతున్నాయి. ప్రపంచ పర్యావరణ సంస్థ అంచనాల ప్రకారం అమెరికాలోని కాలిఫోర్నియా, హవాయి రాష్ట్రాల మధ్య పసిఫిక్ మహాసముద్రంలో పోగైన ప్లాస్టిక్ వ్యర్థాల పరిమాణం ఫ్రాన్స్‌దేశ విస్తీర్ణం కంటే మూడు రెట్లు అధికంగా ఉన్నది. వివిధ దేశాల నుంచి సముద్రంలోనికి భారీగాప్లాస్టిక్ వ్యర్థాలు చేరడానికి కారణం వ్యర్థాల నిర్వహణ సక్రమంగా లేకపోవడమే. దీనికితోడు ఆయా దేశాలలో పేదరికం, తీర ప్రాంతాలలో అధిక వర్షపాతం ఉండడం. ప్లాస్టిక్ వస్తువుల వినియోగం ఎక్కువగా ఉండడం కూడా మరొక కారణం. చిన్న చిన్న ప్లాస్టిక్ వ్యర్థాలను ఆహారమని భ్రమించి భక్షించిన జలచరాలు అవి జీర్ణంకాక చనిపోతున్నాయి. వీటి కళేబరాలతో తీరప్రాంతాలు సముద్రగర్భాలు మరింత కలుషితమైపోతున్నాయి. పెద్దపెద్ద సమావేశ ప్రదేశాల ప్రాంగణాల్లో ప్లాస్టిక్ వాడటం పూర్తిగా నిషేధించాలి. కాగితాలకే పరిమితం కాకుండా కార్యరూపం దాల్చేవిధంగా ఉపక్రమించాలి. అభివృద్ధి చెందిన దేశాలలో ప్లాస్టిక్ వ్యర్థాలను రహదారుల నిర్మాణంలో ఉపయోగించడం వల్ల బహుళ ప్రయోజనాలు సిద్ధి స్తున్నట్లు నిరూపణ అయింది. పట్టణ రహదారులను ప్లాస్టిక్ వ్యర్థాలతో నిర్మించినట్లయితే పర్యావరణానికి ఎనలేని మేలు చేకూరడమే కాకుండా ప్లాస్టిక్ వ్యర్థాల మహమ్మారి సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుంది. ●

# కోట్లు దాటుతున్న నీటి వ్యాపారం

బొల్లిముంత సాంబశివరావు

నీటి వ్యాపారం ప్రపంచవ్యాప్తంగా పెద్దఎత్తున కొనసాగుతున్నది. దాని విలువ రూ.27వేల కోట్ల డాలర్లు. నీటిపై వివిధ దేశాల్లో బడా బహుళజాతి సంస్థలు ప్రభుత్వాల నుంచి హక్కులు పొంది నీటి వ్యాపారం ద్వారా వేల కోట్ల రూపాయలను తరలించుకుపోతున్నాయి. సహజ నీటివనరులపై ప్రజలు హక్కులను కోల్పోతున్నారు. గత 70సంవత్సరాలపైగా ప్రపంచ జనాభా మూడు రెట్లు పెరగగా నీటి వాడకం ఆరురెట్లు పెరిగింది. పరిశ్రమల వాడకానికి నీటి వినియోగం ఇబ్బడిముబ్బడిగా పెరిగింది. పరిశ్రమలకు నీటి అవసరాలు పెరుగుతున్నకొద్దీ ప్రభుత్వ రాయితీలతో, ప్రజల సొమ్ముతో తమ నీటి అవసరాలను తీర్చుకోవడమే కాకుండా, నీటిపై తమ గుత్తాధిపత్యం కోసం పెట్టుబడిదారులు ప్రయత్నాలు ప్రారంభమైనాయి. పెట్టుబడిదారుల సహజ లక్షణమైన తక్షణ లాభమే తప్పవారికి నిలకడైన అభివృద్ధిపట్టదు. తాగునీటి అవసరాలు పెరగడంతో పెట్టుబడిదారులకు నీరుఎంతో లాభసాటి వ్యాపారంగా మారింది. 1992లో డబ్లన్ వాటర్ కాన్ఫరెన్స్ వరల్డ్ వాటర్ విజన్ నీటిని ఒక ఆర్థిక వస్తువుగా అంటే సరుకుగా అభివర్ణించింది. నీటి ప్రైవేటీకరణను సమర్థించేవారు రెండు వాదనలు ముందుకు తెస్తున్నారు. మొదటిది ప్రైవేటీకరణ వలన నీటి వసతుల నిర్వహణ మెరుగుపడుతుందని, నిర్వహణ ఖర్చులు తగ్గుతాయని, సమర్థవంతంగా నీరు అందుబాటులోకి వస్తుందని చెబుతున్నారు. రెండవది నీరు ఉచితంగా లభించడం వలన అవసరానికి మించి ప్రజలు నీటిని వాడుతున్నారని, ప్రైవేటీకరించడం వలన డబ్బు చెల్లించవలసి రావడంతో నీటిని ప్రజలు పొదుపుగా వాడతారని చెప్పడం. ఇవన్నీ ప్రైవేటీకరణను సమర్థించే వాదనలు. నీరు వృధాగాపోతున్నట్లు ఎక్కడ కన్పించినా ప్రజలు దానికి మరమ్మత్తులు చేస్తారు. రైతాంగంపైన కూడా ఇలాంటి విమర్శ చేశారు. సాగునీరు వృధా కాకుండా ఉండటానికి నీటి మీటర్లు బిగించాలనే ప్రతిపాదనతెచ్చి తీవ్రవ్యతిరేకత రావడంతో చంద్రదబాబు ప్రభుత్వం వెనక్కి తగ్గింది. నీటిప్రైవేటీకరణ జరుగుతున్నది. జలవనరుల సంరక్షణ కోసంకాదని, వ్యాపారుల దోపిడీ కోసమన్నది వీరు విస్మరించారు. ఏ ప్రైవేటీకరణ అయినా అది ప్రజల కోసం కాదని, బడా వ్యాపారుల కోసమే అన్నది వాస్తవం. నీటి ప్రైవేటీకరణ జరగడం వలన ఉచితంగా అందాల్సిన తాగునీరు డబ్బులు చెల్లించి ప్రజలు కొనుక్కోవాలి. ప్రైవేట్ కంపెనీలు అధిక మొత్తంలో లాభాలు గడించడమనే కోణం నుంచి నీటినిర్వహణకు సంబంధించిన నిర్ణయాలు ఉంటాయి తప్ప ప్రజల అవసరాలను దీర్ఘకాలిక నీటి



మనుగడ దృక్పథం ఉండదు. బహుళ జాతి సంస్థలు ప్రపంచ బ్యాంకు, ఐఎంఎఫ్‌ల మద్దతుతో పబ్లిక్ నీటి వనరులను ప్రైవేటీకరించి తమతో కాంట్రాక్టు కుదుర్చుకోవడానికై అర్థ వలస దేశాలపై విపరీతమైన ఒత్తిడి చేస్తున్నాయి. నీటిప్రైవేటీకరణ మొదట లాటిన్ అమెరికాలో ప్రారంభమైనది. నేడు ప్రపంచవ్యాప్తంగా అన్ని దేశాలకు విస్తరించింది. ఇందుకు కూడా ప్రపంచ బ్యాంకు, ఐఎంఎఫ్ పాత్ర కీలకంగా ఉంది. వెనుకబడిన దేశాలకు రుణాలు మంజూరు చేసేటప్పుడు నీటిని ప్రైవేటీకరణ చేయాలని షరతులు విధిస్తున్నాయి. ప్రభుత్వాలు నీటి వనరులను సమర్థంగా నిర్వహించడం లేదనే ప్రచారం చేసి ప్రైవేటీకరణ చేయాలని డిమాండ్ చేస్తున్నాయి. ప్రైవేట్ కంపెనీలు అత్యధిక లాభాలకు నీటిని అమ్మటం అంటే, అది మానవ జీవనానికి అత్యంత మౌలిక అవసరమైన నీటిని సాధారణ ప్రజలు నిరాకరించడమే. 75శాతం వరకు నీటివ్యాపారం కొన్ని యూరోపియన్ దేశాల, అమెరికా బహుళజాతి కంపెనీల అదుపులో ఉంది. ఈ కంపెనీలు వివిధ దేశాల ప్రభుత్వాలపై నీటిని, నీటి నిర్వహణను ప్రైవేట్‌పరం చేయాలని విపరీతమైన ఒత్తిడి పెట్టి విజయం సాధించాయి. నీటిని ప్రైవేటీకరణ చేసినప్పుడు బ్రిటన్‌లో 1988-95 మధ్య నీటి బిల్లులు 67శాతం పెరిగాయి. ఆఫ్రికా ఖండంలో నీటి ప్రైవేటీకరణ తర్వాత ప్రజలకు నీటి హక్కు నిరాకరించబడింది. భారతదేశంలోకూడా నీటిప్రైవేటీకరణ పెద్దఎత్తునకొనసాగుతున్నది. 2002భారత ప్రభుత్వ జాతీయ జలవిధానాన్ని అమల్లోకితెచ్చింది. ఈ విధానం ప్రకారం ఎక్కడ సాధ్యమైతే అక్కడ జలవనరుల పథకాలప్లానింగ్, అభివృద్ధి, నిర్వహణ కోసం ప్రైవేట్ భాగస్వామ్యాన్ని ప్రోత్సహిస్తున్నది. ఒక దశాబ్దం కాలంలోనే దేశంలో ప్రైవేట్ రంగ భాగస్వామ్యంతో నడిపే ప్రాజెక్టుల సంఖ్య300కు చేరింది. మహారాష్ట్రలో 48, కర్ణాటకలో 26, తమిళనాడులో 25, ఢిల్లీలో 20, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 15 ప్రాజెక్టులు ప్రైవేట్ భాగస్వామ్యంలో నడుస్తున్నాయి. నీటిసరఫరాలో ఇతరదేశాల్లో లాగానే భారత్‌లోనూ ప్రైవేట్‌రంగం విఫలమైంది. జలవిధానం రాకముందే భారతదేశంలో 1990లో జలవనరుల ప్రైవేటీకరణ ప్రారంభమైనది. శివనాథ్ నదిలో 23 కిలోమీటర్ల దూరం పాటు రేడియస్ వాటర్ సప్లయ్‌కి 22 సంవత్సరాలు మధ్యప్రదేశ్ ప్రభుత్వం1998లో ఒక కార్పొరేట్ సంస్థకు లీజుకు ఇచ్చింది. ఫలితంగా మొదటిసారి ఒక నది కార్పొరేట్‌సంస్థ చేతుల్లోకి పోయింది. 23 కిలోమీటర్ల నదికి ఇరువైపుల కార్పొరేట్ సంస్థ కంచెవేసింది. ఫలితంగా ఆ పరిధిలో ఉన్న గ్రామాల ప్రజలు నీటిని వాడుకోవడంపైన, చేపల వేటపైనా నిషేధానికి గురయ్యారు. ప్రైవేటీకరణ దుష్పరిణామాలను గమనించిన రాష్ట్రపబ్లిక్ అకౌంట్ కమిటీ లీజుఒప్పందాన్ని రద్దు చేయాలని సిఫార్సు చేసినా మధ్యప్రదేశ్ ప్రభుత్వం లీజుని కొనసాగించింది. భారతదేశంలో మూడువేల ఆర్గనైజ్డ్‌వాటర్ బాటిల్ కంపెనీలు మరో 12వేల అన్ -ఆర్గనైజ్డ్ కంపెనీలు ఉన్నాయనే అంచనా ఉంది. భారతదేశంలో 2050 నాటికి నీటి సంక్షోభం ఏర్పడి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడతారని కూడా నివేదికలు తెలుపుతున్నాయి. ●

# ఇంటర్‌లాకింగ్ వ్యవస్థపైనే అనుమానం :ఆడిట్ రిపోర్ట్

**బాలాసోర్, జూన్4:** ఒడిశాలోని బాలాసోర్ వద్ద జరిగిన రైలు ప్రమాద ఘటనకు ఎలక్ట్రానిక్ ఇంటర్‌లాకింగ్‌ను మార్చడమే కారణమని కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ తెలిపారు. దీనిపై గతంలో కాగ్ విడుదల చేసిన రైల్వే ఆడిట్‌రిపోర్ట్ తెరపైకి రావడంతో విమర్శలు వెల్లువెత్తాయి. రైల్వే



భద్రతపై ఆందోళన వ్యక్తం చేస్తూ రైల్వే ఆడిట్ రిపోర్టును గత యేడాది సెప్టెంబర్‌లోనే పార్లమెంట్‌లో కంట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ ఆఫ్ ఇండియా విడుదలచేసింది. రైల్వే ట్రాక్‌లలో ప్రమాదాలు జరిగే ప్రదేశాలను గుర్తించి లోటుపాట్లను సవరించే అంశంపై విస్తుపోయే అంశాలను కాగ్ నివేదికలో పేర్కొంది. 2017, 21 మధ్య మొత్తం 1,127 రైలు ప్రమాదాల్లో 289 ప్రమాదాలు ట్రాక్‌ల పునరుద్ధరణకు సంబంధించివేనని కాగ్ నివేదిక పేర్కొంది. రైల్వే ట్రాక్‌ల నిర్మాణాలు, ప్రమాద ప్రదేశాల తనిఖీలు 30,100 శాతం తగ్గాయి. 2017 నుంచి 2021 మార్చి వరకు 422 రైలు ప్రమాదాలు ఇంజనీరింగ్ సమస్యల కారణంగా జరిగాయి. అందులో 275 ప్రమాద ఘటనలు ఆపరేటింగ్ విభాగంలో లోపాల కారణంగా జరిగాయి. ట్రాక్‌లపై పాయింట్లను తప్పుగా గుర్తించారు. ప్రధానంగా 171 ప్రమాద కేసులు నిర్వహణ లోపాల కారణంగా జరిగాయి. 156 కేసుల్లో నిబంధనలకు విరుద్ధంగా ట్రాక్‌ల నిర్మాణం చేపట్టినట్లు విస్తుపోయే కాగ్ నివేదిక పేర్కొంది. అంతేకాకుండా వేగంగా రైలు నడపడం కూడా ప్రమాద ఘటనలకు ప్రధాన కారణం అని నివేదిక వెల్లడించింది. 63 శాతం ప్రమాద ఘటనల్లో నిర్ణీత గడువులోగా విచారణ చేపట్టలేదు. అంతేకాకుండ 49 శాతం కేసుల్లో ఆ నివేదికలను ఆమోదించడంలోనే ఆలస్యం జరిగిందన్నారు. 2017, 18 నుంచి అయిదేళ్లలో దాదాపు రూ. ఒక లక్ష కోట్ల కార్పస్ ఫండ్‌ను అందుకున్న రైల్వేశాఖ వ్యయం క్రమంగా తగ్గుముఖం పట్టింది.

ట్రాక్‌ల పునరుద్ధరణకు నిధులు సరైన మోతాదుల్లో కేటాయించలేదు. అంతేకాకుండా కేటాయించిన దానిలో పూర్తిగా ఖర్చు చేయలేదని నివేదిక వెల్లడించింది. రైల్వే ట్రాక్‌ల నిర్వహణను సకాలంలో చేయాలని కాగ్ తెలిపింది. మెరుగైన సాంకేతికతను ఉపయోగించాలని కోరింది. ఇలా అయితేనే రైలు ప్రమాదాలను పూర్తి స్థాయిలో నియంత్రించగలమని నివేదికలో స్పష్టం చేసింది.

# ప్రమాదస్థలం నుంచి చెన్నై వరకూ ప్రత్యేక రైలు



## ప్రధానితో ఫోన్‌లో మాట్లాడి చికిత్స వివరాలు తెలిపిన ఒడిశా సిఎం పట్నాయక్


**భువనేశ్వర్, జూన్ 4:** ఒడిశారైలు ప్రమాదఘటనపై రాష్ట్రముఖ్యమంత్రి నవీన్‌పట్నాయక్ ప్రధాని మోడీతో ఫోన్‌లో సంభాషించారు. ఆసుపత్రుల్లో అందుతున్న చికిత్సవివరాలతోపాటు కేంద్ర మంత్రుల రాక పరిశీలన మొత్తం చికిత్సలో ఉన్న బాధితుల వివరాలను కూడా మోడీకి వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా మృతుల కుటుంబాలకు పరిహారం ప్రకటించినట్లు తెలిపారు. మృతులకు రెండులక్షలు, తీవ్రంగా గాయపడినవారికి లక్షరూపాయలు వంతున సిఎం సహాయనిధినుంచి అందచేస్తున్నట్లు వివరించారు. ప్రమాదం తర్వాత రాష్ట్రంలోని వివిధ ప్రభుత్వ ప్రైవేటు ఆసుపత్రుల్లో మొత్తం 1175 మంది క్షతగాత్రులు చేరారని, వారి లో 793 మందిని ఇప్పటికే డిశ్చార్జి చేసారని సిఎం వివరించారు. ప్రస్తుతం 382 మంది మాత్రమే చికిత్సలో ఉన్నట్లు తెలిపారు. గాయపడిన వారిలో ఎక్కువ మందిపరిస్థితి స్థిరంగా ఉందని సిఎం పట్నాయక్ మోడీకి వివరించారు. ప్రతిప్రాణం విలువైనదే అన్న నినాదంతో క్షతగాత్రుల ప్రాణాలను కాపాడేం దుకు వైద్యసిబ్బంది అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. సంక్షోభ సమయంలో ఒడిశాప్రజలు ప్రభుత్వం స్పందించిన తీరును ప్రశంసిస్తూ సిఎం పట్నాయక్‌కు మోడీ కృతజ్ఞతలు తెలిపారు. ఎలక్ట్రానిక్ ఇంటర్ లాకింగ్‌లోమార్పువల్లనే ప్రమాదం సంభవించిందని ప్రాథమికంగా అంచనాకు వచ్చినట్లు రైల్వేమంత్రి కూడా ప్రకటించారు. కేంద్రం పరంగా ఎలాంటి సాయం అయినా అందిస్తుందని నవీన్‌కు ప్రధానిమోడీ భరోసా ఇచ్చారు. ప్రమాదస్థలం నుంచే ప్రత్యేకరైలు ఒడిశాలోని భద్రక్‌నుంచి చెన్నై సెంట్రల్‌వరకూ ప్రత్యేకరైలును కొనసాగించారు. ఈరైలులోనే స్వల్పగాయాలపాలయినవారు ఇతర ప్రయాణీకులను వారి వారి గమ్యస్థానాలకు చేర్చారు.

బద్రక్‌నుంచి బయలుదేరిన ఈ రైలులో పలువురుప్రయాణీకులు ఆయా స్టేషన్లలో దిగిపోగా 137 మంది చెన్నైకి చేరారు. వీరిలో 36 మందికి వైద్యపరీక్షలునిర్వహించారు. ముగ్గురు స్థానిక రాజీవ్‌గాంధీ ప్రభుత్వ ఆసుపత్రులో చేరారు. మిగిలినవారిని ఇళ్లకు పంపించివేసారు. రెవెన్యూమంత్రి రామచంద్రన్, ఆరోగ్యమంత్రి సుబ్రహ్మణియన్, రాష్ట్ర ఉన్నతాధికారులు వారిని పరామర్శించారు. ప్రయాణీకులకోసం 30 వైద్యబృందాలు, ఏడు బస్సులు, 50 ట్యాక్సీలను కూడా తమిళనాడుప్రభుత్వం ఏర్పాటుచేసింది.

## బీమా క్లెయిమ్‌కు సర్టిఫికెట్లు అవసరం లేదు
## రైలు ప్రమాద మృతుల కుటుంబాలకు ఎల్ఐసి బాసట

**న్యూఢిల్లీ, జూన్3:** ఒడిశాలోని బాలాసోర్‌లో జరిగిన ఘోర రైలు ప్రమాదం పట్ల ఎల్ఐసి ఆఫ్ ఇండియా తీవ్ర విచారం వ్యక్తం చేసిందని మహంతి పేర్కొన్నారు. మృతులు, బాధితులకు బాసటగా నిలుస్తుందని, ఆర్థిక ఉపశమనం అందించడానికి క్లెయిమ్ సెటిల్‌మెంట్‌లను వేగవంతంగా చేస్తుందని చైర్‌పర్సన్ వివరించారు. ఎల్ఐసి పాలసీల క్లెయిమ్‌దారులు, ప్రధానమంత్రి జీవన్‌జ్యోతి బీమా యోజన పాలసీదారుల కష్టాలను తగ్గించడమే దీని లక్ష్యం అన్నారు. రిజిస్టర్డ్ డెత్ సర్టిఫికెట్‌లకు బదులుగా రైల్వే అధికారులు, పోలీసులు, ఏదైనా రాష్ట్ర లేదా కేంద్ర ప్రభుత్వ అధికారులు ప్రచురించిన మరణాల జాబితాను పాలసీదారుల మరణానికి రుజువుగా అంగీకరించనున్నట్లు ఎల్ఐసి చైర్‌పర్సన్ ఓ ప్రకటనలో పేర్కొన్నారు. అలాగే క్లెయిమ్ సంబంధిత సందేహాలకు నివృత్తికి, హక్కుదారులకు సహాయం అందించడానికి డివిజనల్, బ్రాంచ్ స్థాయిలో ప్రత్యేక హెల్ప్ డెస్క్‌ను ఏర్పాటు చేసినట్లు వివరించారు.

## నాహృదయం విషాదంతో ముక్కలయింది
### ఒడిశా ప్రమాదంపై అమెరికా అధ్యక్షుడు జోబైడెన్



**వాషింగ్టన్, జూన్4:** ఒడిశాలో జరిగిన రైలు ప్రమాదంపై అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ విషాదం గురించి తెలిసి తన గుండె పగిలిందని వ్యాఖ్యానించారు. ఒడిశాలోని బాలాసోర్ జిల్లాలో జరిగిన రైలు ప్రమాదంలో 288 మంది ప్రాణాలు కోల్పోగా 1,100 మంది గాయపడ్డారు. ప్రమాదంలో తొలుత కోరమాండల్ ఎక్స్‌ప్రెస్ లూప్‌లైన్‌లో ఆగివున్న గూడ్సు రైలును ఢీకొట్టడంతో దాని బోగీలు చెల్లాచెదురుగా పడ్డాయి . అదే సమయంలో పక్క ట్రాక్ నుంచి వస్తున్న మరో రైలు పట్టాలపై పడిన బోగీలను ఢీకొట్టడంతో పెను ప్రమాదం జరిగింది. ఈ విషాదంపై జో బైడెన్ స్పందించారు. ఈ ఘోర ప్రమాదం గురించి తెలిసి తనతోపాటు ప్రథమ పౌరురాలైన జిల్ బైడెన్ హృదయాలు విషాదంలో మునిగిపోయాయని అన్నారు. ప్రమాదంలో ప్రియమైన వారిని కోల్పోయిన వారు, గాయపడిన వారి కోసం ప్రార్థిస్తున్నట్లు పేర్కొన్నారు. అమెరికా, భారత్ మధ్య సాంస్కృతిక, కుటుంబ బంధాలు బలంగా పెనవేసుకుపోయాయని అన్నారు. ఒడిశా ప్రమాదంపై అమెరికా ప్రజలందరు సంతాపం తెలుపుతున్నట్లు బైడెన్ పేర్కొన్నారు.

## రైలు ప్రమాదానికి కారణం తెలిసింది - బాధ్యులను గుర్తించాం



### రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్

**న్యూఢిల్లీ, జూన్4:** ఒడిశాలోని బాలాసోర్ వద్ద ఘోర రైలు ప్రమాద ఘటన చోటుచేసుకున్న విషయం తెలిసిందే. ఈ ప్రమాదంలో మృతుల సంఖ్య ఇప్పటికే దాదాపు 288కి చేరింది. కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ ట్రాక్ పునరుద్ధరణ పనులను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ప్రమాదానికి గల కారణాలపై కీలక వ్యాఖ్యలు చేశారు. కాగా మంత్రి అశ్వినీ వైష్ణవ్ మీడియాతో మాట్లాడుతూ ప్రమాదం కారణంగా పాడైపోయిన ట్రాక్ పనులను పునరుద్ధరిస్తున్నాము. బుధవారం ఉదయానికి మిగతా పనులను పూర్తి చేసి రైళ్ల రాకపోకలు కొనసాగిస్తాం. ప్రమాదానికి సంబంధించిన కారణాలపై ఇప్పటికే రైల్వే సేఫ్టీ కమిషనర్ దర్యాప్తు చేసి నివేదిక పూర్తి చేశారు. రిపోర్టు అందాల్సి ఉంది. అయితే నివేదిక రావడానికి ముందే బాధ్యులను గుర్తించామని తెలిపారు. ఎలక్ట్రానిక్ ఇంటర్ లాకింగ్‌ను మార్చడం ద్వా రానే ప్రమా దం జరిగిందని చెప్పారు. కవచ్‌కు, రైలు ప్రమా దానికి సంబం ధం లేదు. అయితే ప్రస్తుతం తమ ఫోకస్ మొత్తం పునరుద్ధరణ పనులపైనే ఉందని స్పష్టం చేశారు. ఇతే సమయంలో ఒడిశా రైళ్ల ప్రమాదం తర్వాత ట్రాక్ పునరుద్ధరణ పనులు యుద్ధప్రాతిపదికన నడుస్తున్నాయి. ఒకదానిపైన మరొకటి ఎక్కిన బోగీలను ఇప్పటికే తొలగించారు. వీలైనంత తొందరగా ట్రాక్‌ను పునరుద్ధరించేందుకు నిరంతరాయంగా వందలాది మంది కార్మికులు, నిపుణులు శ్రమిస్తున్నారన్నారు.

## సింగపూర్‌లో 49దేశాల నిఘా అధిపతుల సమావేశం

**సింగపూర్, జూన్ 4:** ప్రపంచదేశాల్లో ఎదురవుతున్న వివిధ సైబర్‌నేరాలు, ఉగ్రవాద చర్యలు, ప్రభుత్వాలపై తిరుగుబాట్లు వంటి పోకడలు, వాటిని అధిగమించే ప్రణాళికలపై సమీక్షచేసుకునేందుకు సుమారు 49 దేశాలకు చెందిన గూఢచార విభాగాల అధిపతులు సమావేశం అయ్యారు. సింగపూర్‌లోని షాంగ్రిల్లా హోటల్‌లో జరిగిన సమావేశానికి అమెరికా,భారత్, జపాన్, ఆస్ట్రేలియా, చైనా, దక్షిణకొరియా, బ్రిటన్, కెనడా, న్యూజిలాండ్ వంటి దేశాల ప్రతినిధులు కూడా పాల్గొన్నారు. రష్యా గూఢచార సంస్థ మాత్రం పాల్గొనలేదు. భారత్‌కు చెందిన రీసెర్చ్ అండ్ అనాలిసిస్ వింగ్ ప్రతినిధి సామంత్‌గోయల్ ఈ సమావేశంలో



పాల్గొన్నారు. ఉక్రెయిన్‌కు చెందిన డిప్యూటీ రక్షణమంత్రి వోలోదిమిర్ వి హావ్రిలోవ్ ఇదే హోటల్‌లో బసచేసినా సైె సమావేశంలో మాత్రం పాల్గొనలేదని తేలింది. సమావేశంలో ప్రత్యేకించి సైబర్‌నాలు, డ్రగ్‌మాఫియాలు, ఉగ్రవాదంపై ఉమ్మడిపోరు వంటి వాటిపై చర్చలుజరిగినట్లు సమాచారం. ఉక్రెయిన్‌పై రష్యా దండయాత్ర అంశం కూడా కీలకంగా చర్చకువచ్చిందని తెలుస్తోంది. మొత్తం 49 దేశాలకు చెందిన 600 మందిప్రతినిధులు ఈ మూడురోజుల సదస్సులో పాల్గొన్నారు. అయితే సమావేశం అజెండా వివరాలుమాత్రం బయటకు వెల్లడికాలేదు. పేర్లు వెల్లడించని ప్రతినిధులు కొందరు ఈ వివరాలు కొద్దిగా వెల్లడించారు. ఆస్ట్రేలియా ప్రధానమంత్రి ఆంథోని అల్బనీస్ కీలకప్రసంగంచేస్తే అమెరికా రక్షణ మంత్రి ల్లాయిడ్ ఆస్టిన్, చైనా రక్షణ మంత్రి లీ షాంగ్‌ఫూ బ్రిటన్ రక్షణమంత్రులతోపాటు జపాన్, కెనడా, ఇండోనేసియా, దక్షిణకొరియాలకు చెందిన మంత్రులు కూడా ప్రసంగించారు. అమెరికా చైనా దేశాలమధ్య సంబంధాలు పునరుద్ధరించుకునేందుకు రెండుదేశాలు కూడా ఇటీవలి కాలంలో తీవ్రంగా ప్రయత్నాలు చేస్తున్నాయి. ఇటీవలే సిఐఎ డైరెక్టర్ విలియమ్ బర్న్స్ చైనాను సందర్శించారు. అలాగే చైనా ప్రతినిధులు సైతం అమెరికా విభాగం ప్రతినిధులతో చర్చలు జరిపారు. ఈ సమావేశాలను అమెరికా, బ్రిటన్, కెనడా, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్ దేశాలు నిర్వహిస్తాయి. పంచనేత్రం నెట్‌వర్క్ కింద మొత్తం ప్రపంచదేశాల్లో కీలక నిఘా వేగుల చీఫ్‌లందరూ సమావేశం అయి భవిష్యత్తులో ఎదురయ్యే సవాళ్లను చర్చించి ఒక కీలకనిర్ణయాలు తీసుకుంటారు.

## ఆర్థిక సంక్షోభం నుండి పాకిస్థాన్ బయటపడుతుందా?

**ఇస్లామాబాద్, జూన్4:** కరాచీ వాణిజ్య మండలి పరిశ్రమ నిర్వహించిన ఓ సమావేశంలో పాకిస్తాన్ ఆర్థిక మంత్రి ఇషాక్ దార్ పాల్గొన్నారు. ఈ సమావేశంలో పాకిస్తాన్ ఆర్థిక వ్యవస్థ బలోపేతం చేయడానికి అనుసరిస్తున్న విధానాలను, భవిష్యత్తు కార్యాచరణను వివరించే ప్రయత్నం చేశారు ఇషాక్



దార్. ఆయన మాట్లాడుతూ 1998, 2013లో మనం ఇంతకంటే ఘోరమైన పరిస్థితులను ఎదుర్కొన్నాం. కానీ కొంత కాలానికి ఆ సంక్షోభం నుంచి బయటపడ్డాము. 2017 సమయానికి పాకిస్తాన్ ఆర్థికంగా అత్యుత్తమ స్థాయికి చేరుకుంది. కానీ ప్రస్తుతం దేశంలో ఉన్న రాజకీయ అస్థిరత కారణంగా ఇప్పుడు మళ్లీ పాకిస్తాన్ ఆర్థిక వ్యవస్థ పతనావస్థకు చేరుకుంది. ఈ సంక్షోభాలకు తక్షణ పరిష్కారం ఉండదన్నారు.

## గూడ్స్‌రైలులో ఇనుపఖనిజం.. ప్రమాద తీవ్రతకు అది కూడా కారణమే
### రైల్వేబోర్డు సభ్యురాలు జయవర్మ సిన్హా

**న్యూఢిల్లీ, జూన్ 4:** ఒడిశాలోని బాలాసోర్‌వద్ద జరిగిన ఘోరరైలు ప్రమాదం అందుకు గల కారణాలను రైల్వేబోర్డు సభ్యురాలు జయవర్మ సిన్హా వివరించారు. సిగ్నలింగ్ సమస్యవల్లే ప్రమాదం జరిగినట్లు ప్రాథమిక విచారణలో తేలిందన్నారు. బహనాగ బజార్‌స్టేషన్‌వద్దప్రమాదంజరిగిందని ఆమె తెలిపారు. రైలు ప్రమాదఘటన నేపథ్యంలోరైల్వే బోర్డుసభ్యులు జయవర్మ ఆదివారం మీడియాతో మాట్లాడుతూ ఈ ప్రమాదానికి ఓవర్‌స్పీడ్ కారణం కాదని, ఈప్రమాదసమయంలో కోరమాండల్‌ఎక్స్‌ప్రెస్ గంటకు 128 కిలోమీటర్ల వేగంతో వస్తోందని, యశ్వంత్‌పూర్‌ఎక్స్‌ప్రెస్ గంటకు 124 కిలోమీటర్ల వేగంతో నడుస్తోందని రెండురైళ్లు నిర్దేశిత



వేగంతోనే నడుస్తున్నట్లు ఆమె తెలిపారు. హటాత్తుగా కోరమాండల్ లైను లైప్‌లైన్‌లోకివెళ్లిందని, బహనాగ స్టేషన్‌వద్ద రెండు లూప్‌లైన్లు, రెండు మెయిన్‌లైన్లు ఉన్నాయని, లూప్లైన్‌లో ఉన్న గూడ్స్ రైలులో భారీగా ముడి ఇనుము ఉందని, గూడ్స్‌రైలును కోరమాండల్ ఢీకొట్టిందని, దీనితోప్రమాద తీవ్రత ఎక్కువ ఉందని, అయితే సిగ్నలింగ్ సమస్యలవల్లేప్రమాదంజరిగినట్లు విచారణలో తేలిందని, సమగ్ర దర్యాప్తుచేస్తున్నట్లు ఆమె స్పష్టంచేసారు. అయితే ఈప్రమాదానికి సంబంధించి రైల్వే సేఫ్టీ కమిషనర్‌నుంచి పూర్తిస్థాయిక నివేదిక రావాల్సి ఉందన్నారు. ఈ ఘటనలో గూడ్స్‌రైలు పట్టాలు తప్పలేదని, లూప్లైన్‌లో ఆగి ఉన్న ఆ గూడ్స్ రైలులో ఇనుపఖనిజం ఉందని, ఆన్ని కోరమాండల్ వేగంగా వచ్చి ఢీకొనడంతోబోగీలపై తీవ్ర ప్రభావం పడిందని భారీ సంఖ్యలోమరణాలు, గాయాలకు దారితీసిందని తెలిపారు. ఈ క్రమంలోనే కోరమాండల్ బోగీలు చెల్లాచెదురై డౌన్‌లైన్‌లోకి వచ్చిపడ్డాయని సిన్హా వివరించారు. అదేలైన్‌లో వస్తున్న బెంగళూరు హౌరా రైలు చివరిరెండుబోగీలను ఢీకొట్టాయని సిన్హా వివరించారు. కవచ్ వ్యవస్థ ఉన్నప్పటికీ ఇటువంటిప్రమాదాలు నివారించడంలో దోహదం చేయదని చెప్పారు. బాధిత కుటుంబీకులు హెల్ప్‌లైన్ నంబరు 139ని సంప్రదించవచ్చని సూచించారు. వారి ప్రయాణం ఇతర ఖర్చులు మొత్తంభరిస్తామన్నారు.

## కేంద్ర మంత్రి వెళుతున్న విమానం ఎమర్జెన్సీ ల్యాండింగ్

**గౌహతి, జూన్4:** కేంద్ర మంత్రి రామేశ్వర్ తెలి సహా 150 మందితో వెళుతున్న విమానం అత్యవసరంగా ల్యాండ్ అయింది. ఇంజన్‌లో సాంకేతిక సమస్యలు తలెత్తడంతో అస్సాంలోని గువాహటి విమానాశ్రయంలో విమానాన్ని సురక్షితంగా ల్యాండ్ చేశారు. ఈ ఘటనను గువహటి ఎయిర్‌పోర్టు వర్గాలు ధృవీకరించాయి. ఆదివారం ఉదయం అసోంలోని గువాహటి నుంచి డిబ్రూగఢ్‌కు విమానం బయల్దేరింది. కానీ 20 నిమిషాల్లోనే వెనక్కి వచ్చింది. ఇంజిన్‌లో సమస్య తలెత్తినట్లు గుర్తించిన పైలట్ విమానాన్ని సురక్షితంగా ల్యాండ్ చేశారు. ఈ విషయంపై కేంద్ర మంత్రి రామేశ్వర్ తెలి మాట్లాడుతూ నేను, బిజెపి ఎమ్మెల్యేలు ప్రశాంత్, తెరస్ గొవల్లాతో కలిసి విమానంలో బయల్దేరాను. దులియాజన్, టింగ్‌ఖాన్, టిన్సూకియాలో మూడు సమావేశాల్లో పాల్గొనాల్సి ఉంది. మా విమానం గాల్లోకి ఎగిరిన 20 నిమిషాల్లోనే గువహటి ఎయిర్ పోర్టులో అత్యవసరంగా ల్యాండ్ అయింది. మేము సురక్షితంగా ఉన్నాం అని తెలిపారు. తాను ఇంకా విమానాశ్రయంలోనే ఉన్నానని, ఆ విమానం నడవదని అధికారులు చెప్పారని రామేశ్వర్ తెలి పేర్కొన్నారు. మరోవైపు డిబ్రూగఢ్ వెళ్లాల్సిన ఇండిగో విమానం అత్యవసరంగా దిగిందని గువాహటి ఎయిర్‌పోర్టు వర్గాలు ఓ ప్రకటనలో తెలిపాయి. 150 మంది ప్రయాణికులు క్షేమంగా ఉన్నట్లు వెల్లడించాయి. ప్రయాణికులకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసినట్లు తెలిపాయి. తనిఖీల కోసం విమానాన్ని పంపినట్లు చెప్పాయి.



## మణిపూర్ అల్లర్లపై ముగ్గురు సభ్యుల కమిటీ విచారణ

**న్యూఢిల్లీ, జూన్ 4:** మణిపూర్ అల్లర్లపై సమగ్ర విచారణజరిపేందుకు ముగ్గురుసభ్యుల విచారణ కమిషన్‌ను కేంద్రం నియమించింది. గువాహతి హైకోర్టు మాజీ చీఫ్‌జస్టిస్,గా పనిచేసిన జస్టిస్ అజయ్‌లాంబా ఈ కమిటీకి నేతృత్వం వహిస్తారు. మణిపూర్‌లోజరిగిన అల్లర్లకు సంబంధించి సమగ్ర విచారణజరుపుతారని కేంద్ర హోంమంత్రిత్వశాఖ ప్రకటించింది. మాజీ ఐఎఎస్ అధికారి హిమాంశుశేఖర్‌దాస్, మాజీ ఐపిఎస్ అధికారి అలోకా ప్రభాకర్‌లు కూడా కమిషన్‌లో సభ్యులుగా ఉంటారు. గతనెల 3వ తేదీనుంచి మణిపూర్‌లో వివిధ జిల్లాల్లో జరిగిన అల్లర్లు, హింసాత్మక సంఘటనలపై వీరు సమగ్ర విచారణజరుపుతారు. మైటీ, కుకీ జాతులమధ్య జరిగిన హింస జాతుల వైరంగా మారి రాష్ట్రాన్ని అల్లకల్లోలానికి గురిచేసింది. హింసకు దారితీసిన సంఘటనలకు అసలుమూలాలపై విచారణచేస్తుంది.

విధినిర్వహణలో అలసత్వంపైనా కూడా విచారణ చేస్తుంది. అధికారులు, వ్యక్తులు పాలనాపరమైన కార్యాచరణ అమలుచేయడంలో ఏమైనా లోపాలు న్నాయా అన్న అంశంపైనా విచారణచేస్తుందని హోంమంత్రిత్వశాఖ స్పష్టంచేసింది.

## ఎక్కడ ఏ విధంగా ఉండాలో నాకు తెలుసు :
## రాహుల్‌కి గట్టి కౌంటర్ ఇచ్చిన విదేశాంగ మంత్రి జైశంకర్



**న్యూఢిల్లీ, జూన్4:** విదేశాంగ మంత్రి జైశంకర్ ఎక్కడ ఏ విధంగా ఎలా ఉండాలో తనకు తెలుసునంటూ కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ పేరు ప్రస్తావించకుండానే కౌంటరిచ్చారు. రాహుల్ గాంధీ యూఎస్ పర్యటనలో చేసిన వ్యాఖ్యలను ఉద్దేశిస్తూ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. జైశంకర్, బ్రిక్స్ విదేశాంగ మంత్రుల సమావేశం కోసం కేప్‌టౌన్ పర్యటనలో ఉన్న జైశంకర్ అక్కడ భారతీయ కమ్యూనిటీతో జరిగిన ప్రసంగంలో ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా రాహుల్ పేరు ప్రస్తావించకుండా యూఎస్‌లో ఎవరో చేసిన వ్యాఖ్యల గురించి మీరు ఏం చెప్పాలనుకుంటున్నారని భారతీయ కమ్యూనిటీ ప్రశ్నించగా విదేశాంగ మంత్రి ఈ విధంగా బదులిచ్చారు. తాను విదేశాల్లో ఉంటే తన గురించే మాట్లాడతానని, అక్కడ రాజకీయాలు చేసేందుకు చూడనని చెప్పుకొచ్చారు. అదే స్వదేశంలో ఉంటే మాత్రం వాదిస్తాను లేదా విభేదించడానికి సిద్ధంగా ఉంటానని చెప్పారు. ప్రజాస్వామ్య సంస్కృతి అద్దం పట్టేలా జాతీయ ప్రయోజనం కలిగించేలా సమష్టిగా పనిచేయడం అనేది ఒక నిర్దిష్ట సామూహిక బాధ్యత అని అన్నారు. కాగా రాహుల్‌గాంధీ అమెరికాలోని శాన్‌ఫ్రాన్సిస్కోలో జరిగిన మొహబ్బత్‌కి దుకాన్ కార్యక్రమంలో బిజెపి నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వాన్ని లక్ష్యంగా చేసుకుని విమర్శలు చేశారు. బిజెపి చర్యల ఫలితం భారత్‌లోని ముస్లింలు, దళితులు, గిరిజన ప్రజలపై తీవ్ర ప్రభావం పడుతోందని వారి కోసం ప్రేమ, అప్యాయతలతో పోరాడాలంటూ వ్యాఖ్యలు చేశారు. అలాగే ఆర్థిక అసమానతలు గురించికూడా వ్యాఖ్యానించారు.

# మిలటరీకోర్టులో ఇమ్రాన్‌పై విచారణ

### పాక్ రక్షణమంత్రి ఖవాజా ఆసిఫ్

**ఇస్లామాబాద్, జూన్ 4:** పాకిస్థాన్ మాజీ ప్రధానమంత్రి ఇమ్రాన్‌ఖాన్‌ను మిలిటరీ కోర్టులో విచారణ చేయకతప్పదని గతనెల 9వ తేదీ సంఘటనలకు బాద్యుడిగా ఆయనపై అభియోగాలున్నాయని, ప్రభుత్వ మిలిటరీ స్థావరాలపై ఆయన మద్దతుదారులు, పార్టీ కార్యకర్తలుచేసిన దాడులపై మిలిటరీ కోర్టు విచారణజరుపుతుందని రక్షణ మంత్రి ఖవాజా ఆసిఫ్ తెలిపారు. 70 ఏళ్ల ఇమ్రాన్‌ఖాన్ ప్రమేయం ఉన్నట్లు దర్యాప్తులో తేలిందంటే మిలిటరీకోర్టులో దోషిగా ఆరోపణలు ఎదుర్కొనాల్సిందేనని ఆయన అన్నారురు. పిటిఐ చీఫ్ పై ఇప్పటివరకూ ఎలాంటి కేసునమోదుకాలేదని, గతనెల 9వ తేదీ సంఘటనలకు సంబంధించి ఇమ్రాన్‌పేరిట ఎలాంటికేసులు ఇప్పటివరకూ తనదృష్టికిరాలేదన్నారు. అయితే ఆనాటి సంఘటనలకు సంబంధించి ఇమ్రాన్ ఖాన్‌ను మిలిటరీ కోర్టులో విచారణ చేయాల్సి ఉంటుందన్నారు. ఆర్మీ చట్టాలప్రకారం మాజీ ప్రధానిని ప్రాసిక్యూట్‌చేయాల్సి ఉంటుందన్నారు. పాక్ అంతర్గత వ్యవహారాలమంత్రి రాణా సనావుల్లా అంతకుముందురోజే పాకిస్తాన్ మిలిటరీ కోర్టులో మాజీ ప్రధానిని విచారణ చేస్తారని, మే9వ తేదీ సంఘటనలకు రూపకర్త ఆయనే అని తేలిందన్నారు. ఇమ్రాన్‌ఖాన్‌ను ఆల్‌ఖాదిర్ ట్రస్టు అవినీతికేసులు నేషనల్ అకౌంటబిలిటీ బ్యూరో ఆయన్ను అరెస్టుచేయడంతో పిటిఐ కార్యకర్తలు, మద్దతుదారులు అభిమానులు ఆగ్రహావేశాలతో సివిల్, మిలిటరీ ఆస్తులను ధ్వంసంచేసారు. రావల్పిండిలోన ఇమ ఇలిటరీ ప్రధాన కార్యాలయం, లాహోర్‌లోని జిన్నాహౌస్ వంటివిధ్వంసం అయ్యాయి. అంతకు ముందు రక్షణ మంత్రి ఆసిఫ్ మాట్లాడుతూ ఆర్మీచట్టం కింద విచారణ జరిపేందుకు ఉన్న ఆధారాలు పరి శీలిస్తున్నట్లు తెలిపారు. అయితే ఈ ఘటనలకు రూపశిల్పి



మాజీ ప్రధానమంత్రేనని ఆయన ఆరోపించారు. ఆర్మీచట్టాలు, అధికార రహస్యాల చట్టం పరిధి లోనే ఇమ్రాన్‌ను విచారణ చేస్తారని ఫెడరల్‌కేబినెట్‌కూడా ఇందుకు ఆమోదం తెలిపిందని ఈ మంత్రులు చెపుతున్నారు. ప్రత్యేక కోర్టులో విచారణ అవసరం లేదని, ఇపుడున ఆర్మీచట్టాలపై విచారణచేసే కోర్టులే సరిపోతాయని అననఆనరు. ఆర్మీచీఫ్‌జనరల్ ఆసిమ్ మునీర్ మాట్లాడుతూ కుట్ర దారులు, వ్యూహకర్తలు, అమలుచేసినవారిని ఖచ్చితంగా ఆర్మీచట్టంపరిధిలోను, అధికారిక రహస్యాల చట్టం పరిధిలోను విచారణచేస్తామని, ఎలాంటి రాజీధోరణి ఉండదన్నారు. అయితే ఇమ్రాన్‌ఖాన్ మాత్రం తన ప్రమేయం ఎంతమాత్రం లేదని, అయితే తన అరెస్టుపట్ల కార్య కర్తలు కొంత ఆగ్రహావేశాలకు లోన య్యారని, వారందరినీ సర్దుబాటుచేసినట్లు తెలిపారు. పాకిస్థాన్ రేంజర్స్ ఇస్లామాబాద్‌లో కోర్టుకేసుకు విచారణకోసం వచ్చిన ఇమ్రాన్‌ను అరెస్టుచేయడంపై ఆయన పార్టీ కార్యకర్తలు సుమారు 20కిపైగా మిలిటరీ స్థావరాలు, ప్రభుత్వ భవనాలను ధ్వంసంచేసారు. మియాన్ వాలి ఎయిర్‌బేస్, ఫైసలాబాద్‌లోని ఐఎస్ఐ భవనం, రావల్పిండిలోని ఆర్మీ కేంద్ర కార్యాలయం ధ్వంసం అయ్యాయి. ఆతర్వాత ఖాన్ బెయిల్‌పై విడుదలయ్యారు. అయితే ఈ దాడులు విధ్వంసం సంఘటనలకు సంబంధించి పిటిఐకి చెందిన పదివేలమంది కార్యకర్తలను అరెస్టుచేసారు. వీరిలో నాలుగువేలమందిని పంజాబ్‌నుంచే అరెస్టుచేసారు. ఈఘర్షణల్లో పది మంది చనిపోయినట్లు పోలీసులు చెపుతున్నారు.

## పదేళ్ల కాలపరిమితితో మెహబూబాముఫ్తీకి పాస్‌పోర్టు

**శ్రీనగర్, జూన్ 4:** జమ్ముకాశ్మీర్ పిడిపి అధ్యక్షురాలు, మాజీ ముఖ్యమంత్రి మెహబూబా ముఫ్తీకి పదేళ్ల కాలపరిమితికి చెల్లుబాటయ్యే పాస్‌పోర్టును జారీచేసారు. సుదీర్ఘ న్యాయపోరటం తర్వాత ఢిల్లీ హైకోర్టు ముఫ్తీకి అనుకూలంగా ఆదేశాలు జారీచేసింది. 2019లోనే కాలపరిమితి ముగిసినందున తనకు పాస్‌పోర్టు అవసరం ముఫ్తీ చేసుకున్న దరఖాస్తును దీర్ఘకాలంగా పెండింగ్‌లో




ఉంచారని ఆమె ఆరోపించారు. రెన్యువల్ పాస్‌పోర్టు జారీచేయకపోవడంపై ఆమె న్యాయపోరాటంచేసారు. జమ్ముకాశ్మీర్ హైకోర్టు కూడా మెహబూబా ముఫ్తీ కుమార్తె ఇల్తిజా ముఫ్తీ పాస్‌పోర్టు కార్యాలయం నిర్ణయాన్ని సవాల్‌చేస్తూ హైకోర్టులో అప్పులుచేయడంతోనే ఆమెకుసైతం ఒమె వెళ్లేస్పష్టమైన దేశం పేరుచెపుతే పాస్‌పోర్టు ఇస్తామని ఆదేశించారు. మెహబూబాకు ఇచ్చే పాస్‌పోర్టు 2023 జూన్ ఒకటవ తేదీనుంచి 2033 మే 31వ తేదీ వరకూ చెల్లుబాటవుతుంది. ఈ ఏడాదిమార్చినెలలోనే ఢిల్లీ హైకోర్టు పాస్‌పోర్టు అధికారులను ఆమెకు ఇచ్చేదీ లేనిదీ మూడునెలల్లోపై నిర్ణయం తెలపాలని ఆదేశించింది. ముందు రెండేళ్లక్రితంనుంచి పాస్‌పోర్టు అధికారి తిరస్కరిస్తూ వచ్చారని తనకు పాస్ పోర్టురెన్యువల్ కావడంలేదని జస్టిస్ ప్రతిభా ఎంసింగ్ బెంచ్‌పై వాదనలు లేవనెత్తారు.

## ప్రపంచదేశాల్లో 79కోట్లకు చేరువగా వైరస్‌కేసులు

### 69లక్షలకు చేరుతున్న మరణాలు

**జెనీవా, జూన్ 4:** ప్రపంచదేశాల్లో కరోనా వైరస్ జాడలు ఇప్పటికీ పోలేదు. రోజురోజుకూ కొత్తకేసులతో ప్రపంచదేశాల్లో మానవాళిని బెంబేలెత్తిస్తోంది. ఆదివారం నాటికి ప్రపంచ దేశాల్లో 68.99 కోట్లమందికి కరోనాసోకి వారిలో 68.86 లక్షలమందిచనిపోయారు. మరో 37,944 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 66.22 కోట్లకుపైగా నమోదుకాగా మరో 2.07 కోట్ల మందికిపైగా బాధితులు ఆసుపత్రుల్లోనే కొనసాగుతున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 24.95 కోట్లమందికి కరోనాసోకి వారిలో 20.61 లక్షలమందిచనిపోయారు. మరో 5721 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 24.54 కోట్లకుపైగా నమోదుకాగా మరో 19.22 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 12.67 కోట్లకుపైగా బాధితులుంటే వారిలో 16.34 లక్షలమందిచనిపోయారు. మరో 12.26 కోట్లమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు.ఆసియా దేశాల్లో మొత్తం 21.77 కోట్లకుపైగా బాధితులుంటే వారిలో 15.47లక్షలమందిచనిపోయారు. మరో 15,269 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 20.13 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1.48 కోట్లమంది ఇప్పటికీ వైరస్‌తో పోరాటం చేస్తున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం 6.87 కోట్లకుపైగా బాధితులుంటే వారిలో 13.56 లక్షలమంది చనిపోయారు. మరో 10,108 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 6.65 కోట్లకుపైగా నమోదుకాగా మరో 9,06,624 మందిపరిస్థితి విషమంగా ఉంది. ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.28 కోట్లకుపైగా బాధితులుంటే వారిలో 2,58,778 మందిచనిపోయారు. రికవరీలు 1.21కోట్లకుపైగా ఉన్నాయి. మరో 4.80 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతో పోరాటం చేస్తున్నారు. 19 ద్వీపకల్పదేశాల్లో మొత్తం 1.44కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 28,276 మందిచనిపోయారు. రికవరీలు 1.42కోట్లకుపైగా నమోదుకాగా మరో 1,45,576 మంది ఇప్పటికీ వైరస్‌తోపోరాటంచేస్తున్నారు.

# జగన్ రెడ్డిది తుగ్లక్ పాలన : లోకేష్

**ఖాజీపేట, జూన్ 4 ప్రభాతవార్త :** యువగళం పాదయాత్ర 116వ రోజు కడప జిల్లా భూమాయపల్లి విడిది కేంద్రం వద్ద తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌ను కలిసి వికలాంగులు ఎదుర్కొంటున్న సమస్యలపై వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా నారా లోకేష్ మాట్లాడుతూ జగన్ రెడ్డి పాలన తుగ్లక్ పాలన నడిపిస్తున్నారని విమర్శించారు. తెదేపా ప్రభుత్వంలో చంద్రబాబు నాయుడు మానవతా వాదంతో మూడువేల రూపాయలు పింఛను



పెంచారన్నారు. రాయితీ రుణాలు ఇచ్చారు. ఇళ్ల స్థలాలు ఇవ్వడం జరిగిందన్నారు. వైసీపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అనేక నిబంధనలు పెట్టి పింఛన్లు తొలగించిందని నారా లోకేష్ విమర్శించారు. వైసిపి ప్రభుత్వం వచ్చాక వికలాంగులకు అన్ని విధాలా అన్యాయం చేసిందన్నారు. తేదేపా ప్రభుత్వం వచ్చాక వికలాంగుల జీవితాల్లో వెలుగులు నింపుతామని హామీ ఇచ్చారు. మన తేదేపా ప్రభుత్వంలో చేసిన సంక్షేమం కన్నా మెరుగైన సౌకర్యాలు, సంక్షేమం, రాజకీయ అవకాశాలు కల్పిసామని హామీ ఇచ్చారు. క్యాంప్ సైట్ వద్ద బలిజ సామాజిక వర్గం ప్రతినిధులతో ముఖాముఖి కార్యక్రమంలో పాల్గొన్న నారా లోకేష్ ఈ సందర్భంగా వైసిపి పాలనలో కాపు కార్పొరేషన్ ద్వారా ఒక్క రూపాయి రుణం రావడంలేదని కమ్యూనిటీ భవనాలు నిర్మాణం చేయడానికి ప్రభుత్వం ఎటువంటి సహాయం అందించలేదని స్వయం ఉపాధికి జగన్ ప్రభుత్వంలో ఎటువంటి సహాయం అందడం లేదని బలిజలను బీసీల్లో చేర్చాలని అప్పుడే మాకు న్యాయం జరుగుతుందని మైదుకూరు నియోజకవర్గం బలిజ సామాజిక వర్గం ప్రతినిధులు లోకేష్‌కు విన్నవించుకున్నారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ రాయలసీమలో బలిజలను ఆర్థికంగా, రాజకీయంగా పైకి తీసుకురావడానికి తెలుగుదేశం ఎంతో కృషి చేసింది. బలిజలు జగన్ చేతిలో బాధితులుగా మారారు. రాయలసీమలో జలిజలను జగన్ ప్రభుత్వం అసలు పట్టించుకోవడం లేదని గతంలో కాపులకు అమలు చేసిన రిజర్వేషన్‌కి మేము కట్టుబడి ఉన్నామని పేదరికం మతం ప్రాంతం ఉండదని నారా లోకేష్ పేర్కొన్నారు. లోకేష్‌ను కలిసిన నియోజకవర్గ స్థాయి జర్నలిస్టులు వైసిపి ప్రభుత్వం వచ్చిన అనంతరం జర్నలిస్టులకు తీవ్ర అన్యాయం జరుగుతున్నదని లోకేష్ కు విన్నవించి వినతి పత్రం అందజేశారు. పాదయాత్ర సందర్భంగా పత్తూరు గ్రామస్తులు కలిసి లోకేష్‌కు వారికున్న సమస్యలను వివరించారు. పత్తూరులో సరైన రోడ్లు, మురికినీటి కాలువలు, స్మశానంగాని లేవని లోకేష్‌కు వివన్నవించారు. ఈ కార్యక్రమంలో మైదుకూరు నియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జి పుట్టా సుధాకర్ యాదవ్, మహేష్ యాదవ్, హరిప్రసాద్ తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# నేటి నుంచి గుల్బర్గాకు ప్రత్యేక రైళ్లు

## - దక్షిణ మధ్య రైల్వే



గుల్బర్గాలోని ఖాజాబందే నవాజ్ దర్గా షరీఫ్

**గుంతకల్లు రైల్వే, జూన్ 4 ప్రభాతవార్త:** కర్ణాటక-హైదరాబాద్ ప్రాంతంలోని గుల్బర్గా జిల్లా కేంద్రంలో వెలసిన హజరత్ ఖాజా గరీబన్ నవాజ్ (ర.అ) స్వాముల వారి 619వ ఉరుసు ఉత్సవాలను పురస్కరించుకుని భక్తుల, ప్రయాణికుల సౌకర్యార్థం దక్షిణ మధ్య రైల్వే ఈ నెల 05 నుంచి 08 వరకు ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను నడుపుతున్నట్లు రైల్వే వర్గాలు తెలిపారు. ఆదివారం, ఈ నెల 07 న బుధవారాల్లో హైదరాబాద్ నుంచి గుల్బర్గా వెళ్లే నెంబర్ 07178 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసు ఆయా రోజుల్లోరాత్రి 11:40 గంటలకు హైదరాబాద్ నుంచి బయల్దేరి సోమవారం ఉదయం 7:05 గంటలకు గుల్బర్గా చేరుకుంటుంది.

తిరుగు ప్రయాణంలో గుల్బర్గా నుంచి హైదరాబాద్ వెళ్లే నెంబర్ 07177 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసు గుల్బర్గా ఈ నెల 05, 08 తేదీల్లో సోమ, గురువారాల్లో గుల్బర్గా నుంచి ఆయా నిర్ణీత రోజుల్లో ఉదయం 7:40 గంటలకు బయల్దేరి, మధ్యాహ్నం 2:00 గంటలకు హైదరాబాద్ చేరుకుంటుంది.

ఈ రైళ్లు మార్గమధ్యంలో.. బేగంపేట, సనత్‌నగర్, హాఫీజ్ పేట్లింగంపల్లి, శంకరపల్లి, గొల్లగూడ, చిట్టిగుడ, వికారాబాద్, గోదాంగుర్, ధరూర్, రుక్కాపూర్, తాండూరు, మక్తట్టి, నవనడ్గీ, కూడగుంట, సేరం, మల్ఖెడ్ రోడ్, చిత్తాపూర్, వాడి, రైల్వే స్టేషన్లలో నిలుస్తాయి.

# దుర్గామల్లేశ్వరుల గిరి ప్రదక్షిణ ఆహ్వానం

**ఇంద్రకీలాద్రి, జూన్ 4, ప్రభాతవార్త :** శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం, ఇంద్రకీలాద్రిపై కొలువైన శ్రీ గంగ సమేత దుర్గా మల్లేశ్వర స్వామివారలు ప్రతి పౌర్ణమికి లోక కళ్యాణార్థం నగర విహారానికి కొండదిగి వేద పండితుల మంత్రోచ్చారణలు, ఆదివారం మంగళ వాయిధ్యముల నడుమ ప్రచార రథములో కొలువై వైదిక సిబ్బందిచే శాస్త్రోక్తముగా పూజలు నిర్వాహణ అనంతరం శ్రీ స్వామి అమ్మవార్లకు కొబ్బరికాయ కొట్టి, పూలు, పండ్లు సమర్పించి రథయాత్ర ప్రారంభమై శ్రీ కామధేను అమ్మవారి ఆలయము నుండి బయలుదేరిన గిరి ప్రదక్షిణ కుమ్మరిపాలెం సెంటర్, నాలుగు స్థంబాల సెంటర్, సితార కబేళా, పాలఫ్యాక్టరీ, చిట్టినగర్, కొత్తపేట, నెహ్రూబొమ్మ సెంటర్, బ్రాహ్మణ వీధి మీదుగా మల్లిఖార్జున మహా మండపమునకు చేరుకున్నది. గిరి ప్రదక్షిణలో భక్తులు విరివిగా పాల్గొని భక్తి ప్రపత్తులతో పూజలు నిర్వహించినట్లు ఆలయ ఈవో దర్భముళ్ల భ్రమరాంబ తెలిపారు.

**- శ్రీ స్వామి అమ్మవార్లను దర్శించుకున్న ప్రముఖులు :** ఇంద్రకీలాద్రి, శ్రీ దుర్గామల్లేశ్వర దేవస్థానంలో కొలువైయున్న శ్రీస్వామి అమ్మవార్ల దర్శనార్థ ఆదివారం దేవదాయ కమీషనర్ మరియు సెక్రటరీ రాగా వారిని ఆలయ ఈవో దర్భముళ్ల భ్రమరాంబ ఆలయ మర్యాదలతో స్వాగతించి, దర్శనానంతరం శ్రీ స్వామి అమ్మవార్ల ప్రసాదము, శేషవస్త్రం, అమ్మవారి చిత్రపటం అందచేయగా, వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. కార్యక్రమంలో వీరితో పాటు పాలక మండలి సభ్యులు ఉన్నారు.



# ఆగివున్న బస్సును ఢీకొన్న కారు

**జగ్గయ్యపేట, జూన్ 4, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట మండలంలోని గౌరవరం గ్రామం వద్ద విజయవాడ-హైదరాబాద్ జాతీయ రహదారి-65పై ఆదివారం ఉదయం జరిగిన ప్రమాదంలో ఒక మహిళ మృతి చెందగా ఇరువురికి తీవ్రగాయాలయ్యాయి. విజయవాడ కానూరుకు చెందిన అన్నే నేతాజీ (52), ఆయన భార్య రజనీ కుమారి (48), మనుమరాజుల కార్తీక (7) కారులో హైదరాబాద్ వైపు నుండి తిరిగి విజయవాడ వెళ్తుండగా ఈప్రమాదం జరిగింది. కొనప్రాణంతో వున్న రజనీకుమారిని పోలీసులు నందిగామ ప్రభుత్వవైద్యశాలకు తరలించగా చికిత్స పొందుతూ ఆమె మృతి చెందింది. కేసు నమోదుచేసి చిల్లకల్లు పోలీసులు దర్యాప్తు జరుపుతున్నారు.

# పవన్ చేపట్టిన ఏ పనైనా సూపర్‌హిట్టే!

### మీ శంకుస్థాపన ముహూర్తపు షాట్‌తో ఆగిన అట్టర్‌ప్లాప్ చిత్రం

### మంత్రి పేర్ని నానికి పిచ్చి ముదిరింది

### జనసేన జిల్లా పార్టీ అధ్యక్షుడు కందుల దుర్గేష్

**రాజమహేంద్రవరం బ్యూరో, జూన్ 4,(ప్రభాతవార్త):** జనసేన పార్టీ అధినేత కొణిదెల పవన్ కళ్యాణ్ వారాహి యాత్రను ప్రజలతో మమేకమవుతూ అత్యంత ప్రతిష్టాత్మకంగా తలపెడుతుంటే దీనిపై అవాకులు చవాకులు పేలడం మంత్రి పేర్ని నానికి తగదని ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు కందుల దుర్గేష్ విమర్శించారు. ఆదివారం రాజమహేంద్రవరంలోని జెఎన్‌రోడ్‌లో ఉన్న పార్టీ కార్యాలయలంలో కందుల దుర్గేష్ అధ్యక్షతన పాత్రికేయుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో దుర్గేష్ మాట్లాడారు. వారాహి యాత్ర పేరుతో పవన్ కళ్యాణ్ ప్రజలతో మమేకమవుతూ చేపట్టిన పని ఏదైనా అది సూపర్ హిట్టేనన్నారు. అయితే సీఎం జగన్ తలుపులు తీస్తే ఆయన పాదాల చెంత పాద పూజ చేసుకునే మంత్రి పేర్ని నానికి పవన్‌ను విమర్శించే స్థాయి లేదన్నారు. గడపగడపకు కార్యక్రమంలో కళ్లఎదుటే సమస్యలున్నా అసలు ఏం చేస్తున్నారంటూ ప్రశ్నించారు. రాబోయే రోజుల్లో జనసేన పార్టీ నూటికి నూరుశాతం ఎన్నికల్లో విజయం సాధిస్తుందన్నారు. వైసిపి పార్టీ వారాహి యాత్ర రథ చక్రాల కింద నలిగిపోవడం ఖామన్నారు. ఈ సమావేశంలో సీనియర్ నాయకులు మేడా గురుదత్, రాజమహేంద్రవరం సిటీ ఇంచార్జి ఎస్. సత్యనారాయణ, రాజమహేంద్రవరం సిటీ కార్పొరేషన్ అధ్యక్షులు వై.శ్రీనివాస్, అనపర్తి నియోజకవర్గ ఇంచార్జి మర్రెడ్డి శ్రీనివాస్, తూర్పుగోదావరి జిల్లా జనసేన పార్టీ కార్యదర్శి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# చిన్నారులకు సంప్రదాయ నృత్యశిక్షణ



**జగ్గయ్యపేట, జూన్ 4, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్‌జిల్లా జగ్గయ్యపేట పట్టణంలోగల వైవై కాలనీలో శ్రీసాయి నటరాజ డాన్స్ అకాడమి కూచిపూడి నాట్యాలయ శిక్షకురాలు వలివేటి భారతీదేవి ఆధ్వర్యంలో చిన్నారులకు ఏర్పాటుచేసిన వేసవి శిక్షణా శిబిరంలో సంప్రదాయ నృత్యశిక్షణలు ఆదివారంతో ముగిశాయి. ఈసందర్భంగా మూషిక వాహన గణపతి ప్రార్థన, బ్రహ్మాంజలి, అదిగో అల్లదిగో పుష్పాంజలి, జతిస్వర, సిరుత నవ్వులవాడు కూచిపూడి నాట్య ప్రదర్శనలు నిర్వహించారు. ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయుడు పర్చా లక్ష్మణరావు శిక్షణపొందిన విద్యార్థినులకు అవార్డులు బహూకరించారు. కార్యక్రమంలో శిక్షకురాలు వలివేటి భారతీదేవి, విద్యార్థులు, వారి తలిదండ్రులు, విఆర్‌ఓ చంద్రశేఖర్, సుప్రి, అనురాధ, గార్లపాటి వాసు తదితరులు పాల్గొన్నారు. శిక్షకురాలు వలివేటి భారతీదేవి ఆధ్వర్యంలో గతంలో నాట్య కౌముది అవార్డులు, తిరుపతి నిర్వహించిన నృత్య పోటీలో నృత్య ప్రతిభ అవార్డులను చిన్నారులు సాధించారు.

# డా.శాంతినారాయణ ముడి నవలకు ప్రతిష్టాత్మక కుప్పం రెడ్డెమ్మ' సాహిత్య పురస్కారం

**అనంతపురం, జూన్ 4 ప్రభాతవార్త బ్యూరో** ప్రతియేటా మాదిరిగానే ప్రతిష్టాత్మకంగా ఇచ్చే కుప్పం రెడ్డెమ్మ సాహిత్య పురస్కారం ఈ యేడు డా.శాంతినారాయణ ముడి (స్త్రీ ఆత్మగౌరవ నవల) నవలకు, న్యాయ నిర్ణేతల నిర్ణయం ప్రకారం ప్రకటిస్తున్నాం అని నిర్వహకులు రామలక్ష్మి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పోటీకి 25 నవలలు వచ్చాయి. పోటీలో పాల్గొన్న నవలా రచయిత లందరికీ కృతజ్ఞతలు తెలుపుతున్నాం. ఈ నెల 12వ తేదిన చిత్తూరులో జరిగే సాహిత్య సభలో డా.శాంతి నారాయణ ఈ పురస్కారం అందించి, సత్కరిస్తామని తెలియజేయడానికి ఆనందిస్తున్నాం అని తెలిపారు. మన సమాజంలో తరతరాల నుంచి మగాధిపత్య దురహంకారానికి కుహనా మ ఏధావుల గృహహింసకు బలైపోతున్న స్త్రీల దుర్భర దయనీయ స్థితిని ఎండగడుతూ, ఒక గ్రామీణ జీవిత నేపథ్యం గల గృహిణి తన ఆత్మగౌరవాన్ని ఎలా సాహసోపేతంగా కాపాడుకుందో తెలియ జేస్తుంది ఈ నవల తెలియజేస్తుంది

# అధికారుల నిర్లక్ష్యంతో అటవీ భూముల ఆక్రమణ - దాంతో అగ్నిప్రమాదం



**జగ్గయ్యపేట, జూన్ 4, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట ప్రాంతంలో ప్రభుత్వ భూములు అటవీ భూములు కబ్జాకు గురవుతున్నాయి. పాలకులు, ప్రతిపక్షాలు, వామ పక్షాలు సైతం ఓటు బ్యాంక్ రాజకీయాల కారణంగా పెదవి విప్పక పోగా ఆక్రమణ దారులకు అండదండలు అందిస్తుండటంతో చట్టాలు కేవలం పుస్తకాలకే పరిమితమైనట్లు విమర్శలు, ఆరోపణలు వస్తున్నాయి. జగ్గయ్యపేట నుండి ముక్త్యాల గ్రామానికి పోవు మార్గంలో కౌతావారి అగ్రహారం గ్రామ పరిధిలోగల ఓంకారేశ్వరస్వామి వారి గుడి గల ప్రాంతంలోని అటవీ భూమిలోగల వెదురు పొదలు, పెద్ద చెట్లకు నిప్పంటుకుని కాలిపోయాయి. ఈప్రమాదం ఉద్దేశపూరంగా చేశారా, అగ్నిప్రమాదం ఎలా జరిగిందనేది తేల్చిచెప్పే యంత్రాంగం ఈప్రభుత్వంలో లేకపోయింది. ఇప్పటికే అక్కడి కొంత భూమికి ఒక మతానికి చెందిన వారు ఆక్రమించి జెండాలు పాతారు. అధికారులు ఉదాశీనత, పాలకుల అండ కారణంగా కొన్ని సంవత్సరాలుగా ఈఆక్రమణ క్రమక్రమంగా విస్తరించి నిర్మాణాల వరకు దారి తీసింది. ఇప్పుడు దీనికి పక్కను అగ్గిరాజుకుని చెట్లు బుగ్గిపాలయ్యాయి. అటవీశాఖ, ఇక్కడ దీర్ఘకాలిక లీజు పొందిన విశాఖ స్టీల్‌ప్లాంట్, కె అగ్రహారం పంచాయితీ, మండల పరిషత్, జిల్లా పరిషత్, పోలీస్‌శాఖలు ప్రత్యక్షంగా, పరోక్షంగా కూడా ఇక్కడ జరుగుతున్న చట్టవ్యతిరేక పనులకు బాధ్యులవుతున్నారు. పట్టణంలోని బలుసుపాడు రోడ్‌లో కూడా బహిరంగంగా ఆక్రమణతో గోడలు నిర్మించినా అధికారులు, పాలకులు, రాజకీయ పార్టీల నేతలు ఈఆక్రమణల గురించి ప్రశ్నించలేకున్నారు. ఇదే వైఖరి కొనసాగితే ప్రభుత్వం పట్ల ప్రజల్లో విశ్వాసం సన్నగిల్లే అవకాశాలు పెరుగుతున్నాయి మరి !

# మోడీ ప్రధాని అయ్యాకే జి-20లో భారత్‌కు అధిక ప్రాధాన్యత

### హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ

**హైదరాబాద్ (యూసుఫ్‌గూడ), జూన్ 4, ప్రభాతవార్త:** ప్రపంచవ్యాప్తంగా ఉన్న మేధావులు పాల్గొనే జి-20 సదస్సులో మన దేశ సాంకేతిక పరిజ్ఞానాన్ని తెలియ జేయాలని దేశం కీర్తి ప్రతిష్టలు దశదిశలా వ్యాప్తిస్తుందని హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ తెలియజేశారు. యూసుఫ్‌గూడలోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఫర్ మైక్రో స్మాల్ అండ్ మీడియం ఎంటర్‌ప్రైజెస్ (నిమ్స్‌మే) కేంద్ర ప్రభుత్వ శిక్షణా సంస్థ ఆడిటోరియంలో ఆదివారం భారతీయ మజ్దూర్ సంఘ్ (బిఎంఎస్) ఆధ్వర్యంలో చర్చా వేదిక నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా హాజరైన దత్తాత్రేయ మాట్లాడుతూ గతంలో జి-20లో మనదేశానికి ఎలాంటి ప్రాధాన్యత ఉండేది కాదని, అయితే నరేంద్రమోదీ ప్రధాని అయ్యాక దానికి జి-20లో అధిక ప్రాధాన్యత పెరిగిందన్నారు. త్వరలో జరిగే సదస్సులో ఎల్20 తమ సమస్యలను తెలియజేస్తుందని దీనికి బీఎంఎస్ అధ్యక్షత వహించడం గర్వించదగ్గ విషయమని తెలిపారు. అసంఘటిత రంగాల్లో ఉన్న కార్మికుల సమస్యల పరిష్కారం కోసం తాను కేంద్ర మంత్రిగా ఉన్నపుడే అనేక మార్పులు తీసుకురావడం జరిగిందన్నారు. దేశంలో 93శాతం అసంఘటిత రంగాల్లో ఉన్నారని కేవలం 7శాతం మాత్రమే సంఘటిత రంగాలో ఉన్నారని ఈ 93 శాతం కార్మికులకు సామాజిక భద్రత లేదని, వాటిని కల్పించడానికే బీజేపి ప్రభుత్వ హాయాంలో ప్రత్యేక కార్మిక శాఖ ఏర్పాటు చేసి ఆదుకుంటున్నామన్నారు. కార్మికులకు కేంద్రం అమలు చేస్తున్న విధానా లను కొన్ని రాష్ట్రాల్లో అమలు జరగడం లేదని, తప్పనిసరిగా వాటిని రాష్ట్రా లు అమలు చేయాలని సూచించారు.

ఇదిలా ఉండగా నేడు ప్రపంచంలో సాంకేతిక రంగంలో పోటీ తత్వం పెరిగిపోయిందని, మన దేశ యువత కూడా అందులో పోటీదారఉలుగా ఉండాలని చెప్పారు.

### టిఎస్‌పిఎస్‌సి పేపర్ లీక్ స్కాం..

# సిట్ కస్టడీకి ఇడి రమేష్ సహా ఐదుగురు నిందితులు

**హైదరాబాద్, (సైదాబాద్) జూన్ 4, ప్రభాతవార్త:** రాష్ట్రంలో సంచలనం రేపిన పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టిఎస్‌పిఎస్‌సి) పేపర్ లీక్ స్కాంలో కీలక నేరగాడుగా తేలిన వి ద్యుత్ విభాగం డీఈ రమేష్ సహా ఐదుగురు నిందితులను సిట్ అధికారులు ఆదివారం నాడు కస్టడీలోకి తీసుకున్నారు.

ఈ స్కాంలో సురేష్ అనే వ్యక్తి ద్వారా ఏఈఈ, డీఏఓ ప్రశ్నా పత్రాలను ఖరీదు చేసిన డీఈ రమేష్ వాటిని తనకు తెలిసిన వ్యక్తులకు కోటి రూపాయలకు పైగా అమ్మడం తెలిసిందే.

# 215 మెగావాట్ల విద్యుత్ కొనుగోలు ఒప్పందాలు

### రెండు సంస్థలతో పవర్ ట్రేడింగ్ కార్పొరేషన్ ఎంఒయు

**హైదరాబాద్, జూన్ 4, ప్రభాతవార్త :** దీర్ఘకాలిక ప్రాతిపదికన 215 మెగావాట్ల విద్యుత్ కొనుగోలు కోసం పవర్ ట్రేడింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా రెండు వేర్వేరు సంస్థలతో ఒప్పందాలు చేసుకుంది. బ్రూక్‌ఫీల్డ్ రెన్యువబుల్స్‌తో 100 మెగావాట్ల సోలార్ విద్యుత్ కొనుగోలుకు ఒప్పందం కుదుర్చుకోగా, 115 మెగావాట్ల థర్మల్ పవర్ కొనుగోలుకు వీఎస్ లిగ్నైట్‌తో మరో ఒప్పందం కుదిరిందని పవర్ ట్రేడింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా సీఎండీ రాజీబ్ కె మిశ్రా శుక్రవారం మీడియాకు వెల్లడించారు. ఈ రెండు ఒప్పందాలకు సంబంధించి దీర్ఘకాలిక ప్రాతిపదికన విద్యుత్ సరఫరా చేయాల్సి ఉంటుందని చెప్పారు. తమ సంస్థ వివిధ గృహ వ్యవసాయ, వాణిజ్య, పారిశ్రామిక వినియోగదారులకు విద్యుత్‌ను సరఫరా చేస్తున్నట్లు తెలిపారు. కాగా పవర్ ట్రేడింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా మూడవ త్రైమాసికంలో 3,107.04 కోట్ల రూపాయల మేర ఆదాయం ఉండగా, చివరి త్రైమాసికంలో అది 3,643.02 కోట్లకు పెరిగిందని వెల్లడించారు. ఏడాది పొడవునా విద్యుత్ కొనుగోలు ఒప్పందాలు చేసుకోవడం, పెరుగుదుదల వంటి అవకాశాలను అందిపుచ్చుకోవాలనే పక్కా ప్రణాళికతో ముందుకు వెళుతున్నామని స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలోనే 2023-24 ఆర్థిక సంవత్సరంలో పవర్ ట్రేడింగ్ కార్పొరేషన్ ఆదాయంలో బలమైన వృద్ధి రేటును సాధిస్తుందని పేర్కొన్నారు. ఇందుకు అనుగుణంగా ఏప్రిల్ నెలలో వాణిజ్య పరిమాణంలో 33 శాతం పెరుగుదలను కార్పొరేషన్ నమోదు చేసిందన్నారు.

# భారీగా తగ్గిన ఎరువుల ధరలు

**హైదరాబాద్, జూన్ 4, ప్రభాతవార్త:** ప్రస్తుతం వ్యవసాయం భారం అవుతున్న తరుణంలో రైతులకు ఊరటనిచ్చేల ఎరువు ధరలను తగ్గిసూనకేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఎరువుల తయారీకి ఉపయోగించే ముడి పదార్థాల ధరలు తగ్గడంతో ప్రధానంగా కాంప్లెక్సు ఎరువుల ధరలు తగ్గాయి. ఈ మేరకు కేంద్ర ఎరువులు, రసాయన మంత్రిత్వ శాఖ ఎరువుల ఉత్పత్తి కంపెనీలతో సంప్రదింపులు జరిపింది. ముడి పదార్థాలు తగ్గిన నేపథ్యంలో ఎరువుల ధరలను తగ్గించాలని చేసిన విజ్ఞప్తి మేరకు కంపెనీలు ఈ నిర్ణయం తీసుకున్నాయి. దీంతో కాంప్లెక్స్ ఎరువుల ధరలు భారీగా తగ్గనున్నాయి. దీనికి సంబంధించి తగ్గించిన ధరలకే రైతులకు ఎరువులను విక్రయించాలని ఆయా కంపెనీలు డీలర్లకు సమాచారం ఇచ్చాయి. కాంప్లెక్స్ ఎరువులైన సీఐఎల్ 20-20-0-13 ధర ఇప్పటి వరకూ 1,350 రూపాయలు ఉండగా, ఇది 150 రూపాయలు.

# మావోయిస్టు అగ్రనేత కటకం కన్నుమూత

### దండకారణ్యంలో గుండెపోటుతో మృతి

### సంస్మరణ సభలు నిర్వహించాలని కేంద్ర కమిటీ ప్రతినిధి అభయ్ పిలుపు

**చర్ల, ప్రభాతవార్త :** కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా (మావోయిస్టు) సెంట్రల్ కమిటీ, పొలిట్ బ్యూరో సీనియర్ సభ్యుడు కామ్రేడ్ ఆనంద్ అలియాస్ కటకం సుదర్శన్ మే 31,2023న మధ్యాహ్నం 12.20 గంటలకు దండకారణ్యంలోని గెరిల్లా మండ లంలో తీవ్ర అనారోగ్యం, క్రానిక్ బ్రాంకైటిస్, డయాబెటిస్, మరిన్ని కారణలతో తుదిశ్వాస విడిచారని ఆ పార్టీ కేంద్ర కమిటీ ప్రతినిధి అభయ్ పేరిట ఆదివారం పత్రికలకు విడుదలైన లేఖలో పేర్కొన్నారు. రక్తపోటు సమస్యలతో బాధపడుతునూ చివరిగా అతను గుండె ఆగిపోవడం వల్ల బలిదానం చేశాడని, వందలాది మంది పార్టీ జనముక్తి గెరిల్లా ఆర్మీ (పీఎల్‌జీఏ) కార్యకర్తలు, నాయకులు, కమాండర్లు, ఆయన సంస్మరణ సభకు హాజరై విప్లవాత్మక లాంఛనాలతో అంత్యక్రియలు చేశారని తెలిపారు.



కటకం సుదర్శన్ (ఫైల్)

ఆయన బలిదానం పట్ల సీపీఐ(మావోయిస్టు) కేంద్ర కమిటీ తీవ్ర విచారం వ్యక్తం చేసిందని, వారికి విప్లవ జోహార్లు అర్పించారు. అతని జీవిత భాగస్వామి, అతని కుటుంబసభ్యులు, స్నేహితులకు సానుభూతి తెలియజేశారు. భారత విప్లవంలో ఆయన చేసిన కృషిని స్మరించుకోవడానికి జూన్ 5 నుండి ఆగష్టు 3 వరకు దేశవ్యాప్తంగా గ్రామాలు, నగరాలు, మెట్రోలు, పాఠశాల -కళాశాలలు, విశ్వవిద్యాలయాలు, పారిశ్రామిక మరియు సేవా రంగాలలో సంస్మరణ కార్యక్రమాలు నిర్వహించాలని కేంద్ర కమిటీ పిలుపునిచ్చింది. దేశప్రజలపై వారి బలిదానం మరింత ఉన్నతమైనదని, కామ్రేడ్ ఆనంద్ 69 సంవత్సరాల క్రితం బెల్లంపల్లి పట్టణంలోని ఒక కూలీ కుటుంబంలో జన్మించి గొప్ప నక్సల్బరీ, శ్రీకాకుళం పోరాటాలు స్ఫూర్తితో 1974లో మైనింగ్ డిప్లమా విద్యార్థిగా విప్లవ పోరాటంలో అడుగుపెట్టారని 1974లో రాడికల్ స్టూడెంట్ ఆర్గనైజేషన్ నిర్మాణంలో చురుకైన పాత్ర పోషించాడని, 1980లో అదిలాబాద్ జిల్లా కమిటీ సభ్యుడిగా దండకారణ్య ప్రాంతాలలో విప్లవ పోరాటాన్ని విస్తృతం చేసేందుకు పార్టీ చేసిన కృషిలో పాల్గొన్నారని, ఇందులో భాగంగా జిల్లా గిరిజన రైతులు విప్లవోద్యమంలో ఉద్యమించారని ఆ తరువాత జిల్లా కమిటీ కార్యదర్శిగా ఉద్యమించారని పేర్కొన్నారు.

1995లో ఉత్తర తెలంగాణ స్పెషల్ జోనల్ కమిటీ కార్యదర్శిగా బాధతలు చేపట్టారని అదే సంవత్సరంలో ఆల్ ఇండియా స్పెషల్ సెషన్ (ఏఐఎస్‌సీ) కేంద్ర కమిటీ సభ్యుడిగా ఎన్నికైంది. 2001లో జరిగిన కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా (పీపుల్స్ వారు) 9వ కాంగ్రెస్‌లో ఒకసారి కేంద్ర కమిటీ సభ్యుడిగా ఎన్నికై పొలిట్ బ్యూరో సభ్యులుగా ఉన్నారని, ఈ తరువాత సెంట్రల్ రీజినల్ బ్యూరో కార్యదర్శి బాధ్యతలు స్వీకరించారని అన్నారు. ఈ విప్లవోద్యమంలో దీర్ఘకాలంలో ఆయన ఎన్నో ముఖ్యమైన బాధ్యతలు స్వీకరించి వాటిని సమర్థతతో నిర్వహించారని అన్నారు.

# రాష్ట్రవ్యాప్తంగా పోలీసు శాఖ ఆధ్వర్యంలో సురక్ష దినోత్సవం

### ● హైదరాబాద్ సహా అన్ని పోలీసు విభాగాల్లో ప్రత్యేక కార్యక్రమాలు

**హైదరాబాద్, జూన్ 4, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రం ఏర్పడి పదో యేట ప్రవేశించిన సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా అట్టహాసంగా జరుగుతున్న దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా పోలీసు శాఖ ఆధ్వర్యంలో ఆదివారం రాష్ట్రంలోని అన్ని పోలీసు విభాగాల్లో సురక్ష దినోత్సవం పేరిట ప్రత్యేక కార్యక్రమాలు జరిగాయి. ఇందులో భాగంగా హైదరాబాద్ నగర పోలీసు విభాగం ఆధ్వర్యంలో ఉదయం నుండి రాత్రి వరకు పలు కార్యక్రమాలను నిర్వహించారు. మొదట ఉదయం ఆరు గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు సంజీవయ్య పార్క్ నుంచి చార్మినార్ వరకు పోలీసు గస్తీ వాహనాలు, బ్లూ కోల్ట్ వాహనాల ర్యాలీ నిర్వహించారు. హోంమంత్రి మహమూద్ అలీ ఈ ర్యాలీని ప్రారం భించగా ఇది సంజీవయ్య పార్క్, బుద్ధభవన్, అంబేద్కర్ విగ్రహం, లిబర్టి, బషీర్‌బాగ్, అబిడ్స్, మోజంజాహీమార్కెట్, అఫ్జల్‌గంజ్, మదీనా, గుల్జార్‌హౌజ్ మీదుగా చార్మినార్ వరకు సాగింది. ఈ ర్యాలీలో హోంమంత్రితోపాటు పశు సంవర్ధక శాఖ మంత్రి తలసాని శ్రీనివాసయాదవ్, హైదరాబాద్ మేయర్ గద్వాల్ విజయలక్ష్మి, డిజిపి అంజనీకుమార్, సిటీ కొత్వాల్‌ఆనంద్, సైబరాబాద్, రాచకొండ కొత్వాళ్లు స్టీఫెన్ రవీంద్ర, డిఎస్ చౌహాన్ తదితరులు పాల్గొన్నారు. ఈ ర్యాలీలో గస్తీ పోలీసులతో పాటు ఫైర్ సర్వీస్ వాహనాలు, బ్లూ కోల్ట్ వాహనాలు ఆహుతులను అలరించాయి. ఈ సందర్భంగా హోం మంత్రి మహమూద్ అలీ మా ట్లాడుతూ సిఎం కెసిఆర్ ముందుచూపుతోనే పోలీసు శాఖ దేశంలోనే మొదటి స్థానంలో నిలిచిందని అన్నారు. శాంతి భద్రలకు సిఎం మొదటి నుంచి పెద్ద పీట వేశార ని, దీని కారణంగా నేడు రాష్ట్రంలో ఎక్కడా ఎలాంటి ఘటనలు లేకుండా వుందని తెలిపారు. కాగా అనంతరం తొమ్మిది గంటల సమయంలో ట్యాంక్‌బండ్ వద్ద జరిగి న మరో కార్యక్రమంలో హోం మంత్రి జెండా ఎగురవేశారు. తిరుగు ప్రయాణంలో ర్యాలీ అదే మార్గంలో వెనక్కి వచ్చింది. ఈ సందర్భంగా ట్యాంక్‌బండ్, బుద్ధభవన్ మార్గాలలో ఉదయం ఆరు గంటల నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు ట్రాఫిక్‌ను నిలిపివేశారు. కాగా అనంతరం అంబేద్కర్ విగ్రహం వద్ద పోలీసు విభాగం తరపున టెక్నాలజి ఎగ్జిబిషన్‌ను హోంమంత్రి మహమూద్ అలీ ప్రారం భించారు. పోలీసు శాఖ ఉపయోగిస్తున్న టెక్నాలజీని ఇందులో ప్రదర్శించారు. దీని తరువాత ట్యాం క్‌బండ్‌పై మహిళా భద్రతా విభాగం ఆధ్వర్యంలో సాయంత్రం నాలుగు గంటల నుంచి రాత్రి తొమ్మిది గంటలకు కార్నివాల్ జరిగింది. ఈ కార్యక్రమంలో డిజిపి అంజనీ కుమార్, కొత్వాల్ ఆనంద్ సహా పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ట్యాం క్‌బండ్‌పై ట్రాఫిక్‌ను నిలిపివేయడంతో పాటు ఆ మార్గంలో వెళ్లే వాహనాలను ఇతర మార్గాల గుండా మళ్లించారు. కాగా దీని తరువాత రాత్రి పది గంటల నుంచి 11 గంటల వరకు మోజం జాహీ మార్కెట్ నుంచి చార్మినార్ వరకు అఫ్జల్‌గంజ్, మదీనా మీదుగా చార్మినార్ వరకు పోలీసుల ఆధ్వర్యంలో ఫుట్ మార్చ్ పేరిట పాద యాత్ర జరిగింది.



ఆదివారం పోలీసు విభాగాల్లో సురక్ష దినోత్సవంలో భాగంగా ట్యాంక్‌బండ్‌పై బైక్ ర్యాలీని ప్రారంభిస్తున్న హోంమంత్రి మహమూద్‌అలీ. చిత్రంలో మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్, డిజిపి అంజనీకుమార్, మేయర్ విజయలక్ష్మి, కొత్వాల్ సివి ఆనంద్ తదితరులు

# రుతుపవనాల రాక ఆలస్యం వాతావరణ శాఖ వెల్లడి

**హైదరాబాద్, జూన్ 4, ప్రభాతవార్త:** దేశంలో నైరుతి రుతుపవనాలు రాక జాప్యం కానున్నాయి. మరో నాలుగు రోజుల పాటు ఆలస్యంగా కేరళను తాకే అవకాశాలు ఉన్నాయని భారత వాతావరణ శాఖ అంచనా వేసింది. సాధారణంగా జూన్ 1వ తేదీ నాటికి రుతుపవనాలు కేరళలో ప్రవేశిస్తాయి. అయితే ఈసారి కాస్త ఆలస్యంగా జూన్ 4వ తేదీ నాటికి కేరళకు చేరుకుంటాయని తొలుత వాతావరణ శాఖ అంచనా వేసింది. అయితే అది మరో నాలుగు రోజుల పాటు ఆలస్యం కానున్నాయి. ఈ మేరకు నైరుతి రుతుపవనాల రాకపై తాజాగా ఆదివారం ఒక బులిటెన్ విడుదల చేసింది. రుతుపవనాల రాక ఆలస్యమైనా ఖరీఫ్ సీజన్‌తో పాటు, దేశ వ్యాప్తంగా వర్షపాతంపై ఎటువంటి ప్రభావం ఉండబోదని స్పష్టం చేసింది. దక్షిణ అరేబియా సముద్రం మీదుగా పశ్చిమ గాలులు పెరగనందున రుతుపవనాల కదలికకు అనుకూల పరిస్థితులు ఏర్పడుతున్నట్లు వాతావరణ శాఖ పేర్కొంది.

ఆగ్నేయ అరేబియా సముద్రంలో మేఘావర్తనం పెరెగుతున్నందున వచ్చే మూడు, నాలుగు రోజులోలన రుతుపవనాలు కేరళను చేరడానికి అనుకూల పరిస్థితులు మెరుగుపడతాయని తేల్చిచెప్పింది.

# రైతులపై విత్తన భారం.. పెరిగిన పత్తి సీడ్ ధరలు



## ప్యాకెట్‌పై రూ.43 రూపాయల పెంపు
## రూ.810 నుండి రూ.853కు చేరిన ధర
## విత్తనాలకు ప్రైవేటు కంపెనీలే దిక్కు

**హైదరాబాద్, జూన్ 4, ప్రభాతవార్త :** ప్రకృతి వైపరీత్యాలు, వాతావరణ ప్రతికూల పరిస్థితులతో తెలంగాణలో కొట్టుమిట్టాడుతున్న పత్తి రైతాంగానికి భారీగా పెరిగిన పత్తి విత్తన ధరలు భారంగా పరిణమించాయి. ఒక పక్క రాష్ట్రం విత్తనాల సబ్సిడీలను ఎత్తేస్తే, మరోపక్క కేంద్రం తాజాగా పత్తి విత్తన ప్యాకెట్ల ధరను పెంచేసింది. ప్యాకెట్‌కు 43 రూపాయల చొప్పున పెంచింది. దీంతో పత్తి విత్తనాల ప్యాకెట్ ధర 810 రూపాయలు ఉండగా, ఇప్పుడది 853 రూపాయలకు చేరింది. ఈ విత్తన ధరలకు సంబంధించి కేంద్రం ఉత్తర్వులు జారీ చేసింది. పత్తి పండించే రైతులు విత్తనాలను ప్రైవేటుగానే కొనుగోలు చేయాల్సి ఉంటుంది. పలు కంపెనీలు వివిధ రకాల విత్తనాలను మార్కెట్‌లో ప్రవేశపెట్టడంతో వాటి ధరలపై కేంద్రం నియంత్రణ విధించింది. ఏటా విత్తన తయారీ తదితర ఖర్చులను పరిగణనలోకి తీసుకుని కేంద్రం వాటి ధరలను నిర్ణయిస్తుంది. అలా ప్రకటించిన ధరలకే ప్రైవేటు కంపెనీలు విత్తనాలను రైతులకు విక్రయించాల్సి ఉంటుంది.

కాగా వచ్చే వారం నుండి ప్రారంభమయ్యే వానాకాలం సీజనులో తెలంగాణ వ్యాప్తంగా 55 లక్షల ఎకరాల్లో పత్తిని సాగు చేయాలని వ్యవసాయ శాఖ లక్ష్యంగా పెట్టుకుంది. అయితే ఇది 60 లక్షలకు పైగా ఎకరాల్లో సాగయ్యే అవకాశం ఉందని అంచనా. పత్తి సాగు చేసే రైతులు ఎకరానికి రెండు నుండి మూడు ప్యాకెట్ల విత్తనాలను వినియోగిస్తారు. ఈ లెక్కన దాదాపు 1 కోటి 70 లక్షల పత్తి విత్తన ప్యాకెట్లు అవసరం ఉంటుంది. పెంచిన పత్తి విత్తనాల ధరలతో పాటు, ప్రైవేటు వ్యాపారుల అదనంగా అమ్మే ధరల మేరకు రాష్ట్రంలోని రైతులపై దాదాపు 100 కోట్ల రూపాయల వరకూ భారం పడుతుందని అంచనా. గతంతో పోలిస్తే ఎరువులు, పురుగు మందులు, కూలీల ధరలు పెరగడంతో పత్తి రైతులకు పెట్టుబడి మరింత పెరగనుంది.

మరోపక్క మార్కెట్‌లో బీటి-1, బీటి-2 రకాలు అందుబాటులో ఉన్నా ఎక్కువ మొత్తంలో బీటి-2 విత్తనాన్నే తెలంగాణలో రైతులు సాగు చేస్తారు. అయితే ఈ విత్తనాలకు ఉన్న డిమాండ్‌ను బట్టి ప్రైవేటు వ్యాపారులు ఇష్టారాజ్యంగా నిర్ణయించిన ధరల కంటే అదనపు ధరలకు అమ్ముతున్నారు. దీనికి తగినట్లుగా పత్తి విత్తనాలకు రాష్ట్ర ప్రభుత్వం రాయితీ ఇవ్వడం లేదు.

ఈ విత్తనాలకు ప్రైవేటు వ్యాపారులే అంతేకాకుండా ఎక్కువ మొత్తంలో అవసరం ఉండటంతో ఏటా నకిలీ పత్తి విత్తనాలు మార్కెట్‌లోకి ఇబ్బడిముబ్బడిగా వస్తున్నాయి. ప్రధాన కంపెనీలకు చెందిన బ్రాండ్ల పేరుతో నకిలీ విత్తనాలను తయారు చేస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. వాటిని తమకు అనుకూలంగా ఉన్న డీలర్ల ద్వారా రైతులకు సరఫరా చేస్తున్నారు. ఆంధ్రప్రదేశ్‌లోని గుంటూరుకు చెందిన కొందరు వ్యక్తులు తక్కువ ధరకు కిలో 150 నుండి 250 రూపాయల వరకూ నాసిరకం పత్తి విత్తనాలు కొనుగోలు చేసి వాటిని తెలంగాణ రాష్ట్రానికి చేరవేస్తున్నారు. పత్తిని ఎక్కువగా సాగు చేస్తున్న గద్వాల, ధరూర్, అచ్చంపేట్, కల్వకుర్తి, షాద్‌నగర్, భూత్పూర్ తదితర ప్రాంతాల్లోని కొందరు డీలర్లకు అప్పగించినట్లు సమాచారం. బహిరంగ మార్కెట్‌లో ఎక్కువగా అమ్ముడు పోయే కావేరి, జాదు, వసంత సీడ్స్, నూజివీడు సీడ్స్ వంటి కంపెనీల పేర్లతో నకిలీ విత్తనాలను మార్కెట్‌లో సరఫరా చేస్తున్నట్లు సమాచారం.

# ఎవరితోనైనా పొత్తుకు సై

## అవసరమైతే పార్టీని విలీనం చేస్తామన్న కోదండరామ్

## విజయవంతమైన టిజెఎస్ ప్లీనరీ సమావేశం



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరా బాద్, సూర్యాపేట, జూన్ 4:** తెలంగాణ పరిరక్షణకు,ప్రజాస్వామ్య తెలంగాణకు టిజెఎస్ కృషి చేస్తోందని ప్రొఫెసర్ కోదండరామ్ చెప్పారు. తెలంగాణ ఆకాంక్ష నెరవేర్చడం టిజెఎస్‌తోనే సాధ్యమన్నారు. తెలంగాణ శక్తులు,ఉద్యమకారులు ఏకమై రాష్ట్రాన్ని కాపాడుకోవడం కోసం ముందుకు రావాలని పిలుపునిచ్చారు. రుణమాఫీ లేక రైతులు అప్పుల ఊబిలో కూరుకపోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఉద్యమ అకాంక్షలకు అనుగుణంగా కలిసి వచ్చే ఎన్నికల్లో ఏ పార్టీతో అయినా కలిసి పనిచేసేందుకు తాము సిద్ధంగా ఉన్నామని, ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ఏ పార్టీతోనైనా పొత్తుకు సిద్ధమని తెలిపారు. అవసరమైతే తమ పార్టీని విలీనం చేస్తామని సంచలన ప్రకటన చేశారు. తెలంగాణ జన సమితి అస్తిత్వాన్ని కాపాడుకుంటామని చెప్పారు. సూర్యపేట జిల్లా కేంద్రంలో తెలంగాణ జన సమితి పార్టీ రాష్ట్ర 3వ ప్లీనరీ సమావేశాలు జరుగుతున్నాయి. ఈ కార్యక్రమానికి హాజరైన కోదండరామ్ ఆ పార్టీ జెండా ఎగురవేసి ప్లీనరీని ప్రారంభించారు. తమ ఆర్థిక,రాజకీయ స్వలాభాల కోసమే తెలంగాణ రాష్ట్రంలో సిఎం కెసిఆర్ విధ్వంసం సృష్టిస్తున్నారని ఆయన వ్యాఖ్యానించారు. కెసిఆర్ ప్రభుత్వం ఉద్యమ ఆకాంక్షలను నెరవేర్చకుండానే సొంత అజెండాను అమలు పరుస్తోందని ఆరోపించారు. తెలంగాణ పదాన్ని వదిలి... రాష్ట్ర ప్రజలు ఆకాంక్షలను మరిచి.. బిఆర్‌ఎస్‌తో దేశ రాజకీయాల్లోకి వెళ్లడం సరికాదని అన్నారు. ఆకాల వర్షాలతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతుంటే... కనీసం ఆదుకునే ప్రయత్నం చేయకపోవడం సిగ్గుచేటు అని వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో పోడు రైతులకు పట్టాలు ఇవ్వడం లేదని, విద్యవైద్యం ఉచితంగా అందడం లేదని ఆరోపించారు.

### నాలుగోసారి అధ్యక్షుడిగా ఎన్నికైన కోదండరాం

సూర్యాపేట జిల్లా కేంద్రంలో ఆదివారం జరిగిన రాష్ట్ర స్థాయి తెలంగాణ జన సమితి 3వ ప్లీనరీలో నాలుగోసారి జనసమితి రాష్ట్ర అధ్యక్షుడిగా ప్రొఫెసర్ కోదండ రాంను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. రాష్ట్రం నలుమూలల నుండి హాజరైన ప్రతినిధులు ఆయన ఎన్నికను ఏకగ్రీవంగా చేశారు. 2018, ఏప్రిల్ 29న తెలంగాణ జనసమితి ఆవిర్భవించింది. వరుసగా నాలుగు పర్యాయాలు ఆయనే అధ్యక్షుడిగా కొనసాగుతూ వస్తున్నారు. రాష్ట్రంలో పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని, ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టేందుకు ఉద్యమిస్తామని కోదం డరాం అన్నారు.

# తెలంగాణ పోలీసుల పనితీరు దేశానికే ఆదర్శం

## జనం కోసం నిరంతరం పని చేసేది పోలీసులే: మంత్రి హరీశ్‌రావు

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :** తెలంగాణ పోలీసుల పనితీరు దేశానికే అదర్శంగా నిలుస్తుందని రాష్ట్ర ఆర్థిక, వైద్య ఆరోగ్యశాఖ మంత్రి హరీష్‌రావు అన్నారు. సిద్దిపేట జిల్లా కేంద్రంలోని డిగ్రీ కళాశాల మైదానంలో తెలంగాణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా సురక్షా దినోత్సవం పురస్కరించుకొని అదివారం ఏర్పాటు చేసిన సమావేశంలో అయన పాల్గొని మాట్లాడారు. శాంతిభద్రతలు ప్రశాంతంగా ఉంటనే పెట్టుబడిదారులు ముందుకువస్తారని తెలిపారు. రాత్రి, పగలు పండగ, పబ్బం లేకుండా 24 గంటలు సంవత్సర కాలం ప్రజల కోసం నిరంతరం పని చేసేది పోలీసులేనని పేర్కొన్నారు. ప్రాణాలు సైతం లెక్కచేయకుండా ప్రజల ప్రాణాలను కాపాడేవారు పోలీసులు అన్నారు.

మనోనిబ్బరం కోల్పోకుండా న్యాయం, ధర్మం వైపు నిలబడుతు రాజ్యాంగాన్ని కాపడుతున్నారని తెలిపారు. అత్యాధునిక కమాండ్ కంట్రోల్ సెంటర్ ద్వారా నేరాల నియంత్రణలో తెలంగాణ పోలీసు దేశానికే అదర్శంగా నిలచిందన్నారు. దేశంలో ఎన్ని సిసి కెమెరాలు ఉన్నాయో తెలంగాణలో అన్ని సిసి కెమెరాలు ఉన్నాయన్నారు. సిసి కెమెరాల ద్వారా ఎన్నో ఫలితాలు సాధించడం జరుగుతుందన్నారు. రాష్ట్రానికే అదర్శంగా సిద్దిపేట జిల్లాలో పోలీసు హెల్త్ ప్రొఫైల్‌ను నిర్వహించమన్నారు.

గత 8 యేండ్లుగా దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా పారదర్శకంగా వేగవంతంగా పాస్‌పోర్టులు అందిస్తూ మొదటి స్థానంలో మన రాష్ట్రం ఉందన్నారు. స్వరాష్ట్రంలో తెలంగాణ పోలీసు వ్యవస్థాను అధునికరించినట్లు తెలిపారు. తెలంగాణ అభివృద్ధి,సంక్షేమంలో ఎంతో అభివృద్ధి చెందిందన్నారు. పోలీసు శాఖలో 33 శాతం రిజర్వేషన్లు మహిళల కోసం అమలు చేసిన ఘనత సిఎం కెసిఆర్‌కే దక్కుతుందన్నారు.

సిఎం కెసిఆర్ పోలీసు శాఖను ఎంతో బలోపేతం చేస్తున్నారని తెలిపారు. డయల్ 100తో అద్భుతాలు సృష్టిస్తూ ప్రజల్లో నమ్మకం పెంచడం జరిగిందన్నారు. జిల్లాలో పోలీసుశాఖను బలోపేతం చేయడానికే పోలీసు కమిషనరేట్ ఏర్పాటు చేసి సిబ్బంది సంఖ్యను పెంచడం జరిగిందన్నారు. జిల్లా కలెక్టర్ ప్రశాంత్‌జీవన్‌పాటిల్, సీపీ ఎన్.శ్వేత తదితరులు మాట్లాడారు. అనంతరం ఉత్తమ సేవలు కనబర్చిన పోలీసు అధికారులకు, సిబ్బందికి ఉత్కృష్ట, అతిఉత్కృష్ట పథకాలను మంత్రి చేతుల మీదుగా అందించారు. అంతకు ముందు జిల్లా కేంద్రంలో పోలీసులు భారీ వాహనా శ్రేణితో ప్రదర్శన ర్యాలీ నిర్వహించారు. ర్యాలీని మంత్రి హరీష్‌రావు సీపీ శ్వేతతో కలిసి ప్రారంభించారు. రంగధాంపల్లి నుంచి ప్రారంభమైన ర్యాలీ పట్టణంలోని ప్రధాన వీధలుగుండా సాగి డిగ్రీ కళాశాల మైదానంకు చేరుకుంది. సమావేశంలో ఎమ్మెల్యే సతీష్‌కుమార్, ఎమ్మెల్సీలు యాదవరెడ్డి, దేశపతి శ్రీనివాస్, జిల్లా పరిషత్ చైర్మన్ రోజాశర్మ, మున్సిపల్ చైర్మన్ మంజుల రాజనర్సు, పోలీసు అధికారులు మహేందర్, దేవరెడ్డి, సతీష్, రమేష్, రవికుమార్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



ఆదివారం సురక్షా దినోత్సవంలో మాట్లాడుతున్న మంత్రి హరీశ్‌రావు

# రాష్ట్రంలో కొత్తగా 5,600 మెగావాట్ల విద్యుత్ ప్లాంట్లు

## మూసివేత దిశగా రామగుండం-బి యూనిట్

## జాతీయ విద్యుత్ ప్రణాళికను ప్రకటించిన కేంద్ర విద్యుత్ సంస్థ

**హైదరాబాద్, జూన్ 4, ప్రభాతవార్త:** తెలంగాణలో 5600 మెగావాట్ల సామర్థ్యం కలిగిన కొత్త ప్లాంట్లు 2032 సంవత్సరం నాటికి అందుబాటులోకి వస్తాయని కేంద్ర విద్యుత్ సంస్థ (సీఈఏ) ప్రకటించింది. ఇదే సమయంలో రామగుండం-బిలోని 62.5 మెగావాట్ల సామర్థ్యం ఉన్న యూనిట్-2 కేంద్రాన్ని మూసివేసే అవకాశాలు ఉన్నాయని వెల్లడించింది. ఈ మేరకు కేంద్ర విద్యుత్ సంస్థ జాతీయ విద్యుత్ ప్రణాళికను ప్రకటించింది. 2022-32 సంవత్సరాల మధ్య కాలంలో దేశ వ్యాప్తంగా 30 ఏళ్లు దాటిన థర్మల్ విద్యుత్ ఉత్పత్తి కేంద్రాలను మూసివేయాలన్న నిబంధనలో భాగంగా రామగుండంలోని అతి పురాతనమైన యూనిట్‌ను మూసివేయాల్సి వస్తుందని తెలిపింది. నేషనల్ థర్మల్ పవర్ కార్పొరేషన్ (ఎన్టీపీసీ) తొలి దశకు చెందిన మరో 800 మెగావాట్లు ప్రస్తుతం అందుబాటులోకి వచ్చిందని పేర్కొంది. అలాగే యాదాద్రి థర్మల్ విద్యుత్ ఉత్పత్తి కేంద్రం ప్లాంటుకు చెందిన 4 వేల మెగావాట్ల సామర్థ్యం ఉన్న 5 యూనిట్లు, సింగరేణిలో 800 మెగావాట్ల మూడో యూనిట్ అందుబాటులోకి వస్తుంది. తెలంగాణలో 4959.19 మెగావాట్ల సౌర విద్యుత్ ఉత్పత్తి జరుగుతుండగా, 20410 మెగావాట్ల సామర్థ్యం కలిగిన సోలార్ ప్లాంట్ల ఏర్పాటుకు అనుకూలత ఉంది. 2021-22 సంవత్సరంలో తెలంగాణలో అత్యధిక డిమాండ్ 14176 మెగావాట్లు ఉండగా, 2026-27 సంవత్సరానికి 19529 మెగావాట్లకు పెరగనుంది. ఇక 2026-27 సవత్సరం నాటికి తెలంగాణకు 92967 మిలియన్ యూనిట్ల విద్యుత్ అవసరం ఉంటుంది. ఇది 2031-32 సంవత్సరానికి 120549 మిలియన్ యూనిట్లకు చేరుతుందని వెల్లడించింది.



ఆదివారం ట్యాంక్‌బండ్‌పై జరిగిన తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మహిళా భద్రత సంబురాల్లో బిఆర్‌ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత, మంత్రులు మహమూద్‌అలీ, సత్యవతిరాథోడ్, డిజిపి అంజనీకుమార్, సునితాలక్ష్మారెడ్డి, గద్వాల విజయలక్ష్మి తదితరులు

# ఆడబిడ్డల భద్రతకు అత్యంత ప్రాధాన్యం

## తెలంగాణలో కర్ఫ్యూలేని పాలన.. ఆ ఘనత పోలీసులదే


## ట్యాంక్‌బండ్‌పై మహిళా సురక్ష సంబురాల్లో పాల్గొన్న కవిత

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జూన్ 4:** తెలంగాణ ప్రభుత్వం అడబిడ్డల భద్రతకు అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని, రాష్ట్రంలోని మహిళల భద్రత బాధ్యతను సిఎం కెసిఆర్ తీసుకున్నారని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అన్నారు. రాష్ట్రంలో మనకు కనిస్తున్న పోలీసులు మూడు సింహాలైతే కనబడకుండా... వాళ్ల వెనుక ఉండి నడిపించే నాలుగో సింహం కెసిఆర్ అని తెలిపారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ట్యాంక్‌బండ్‌పై ఆదివారం సాయంత్రం హోంశాఖ నిర్వహించిన మహిళా సురక్ష సంబురాల్లో కవిత పాల్గొన్నారు. తెలంగాణలో అడబిడ్డలకు ప్రాధాన్యం ఇచ్చే మంచి సంస్కృతి ఉందని పేర్కొన్నారు. రాష్ట్రంలోని ఆడపిల్లల భద్రత,సంక్షేమ బాధ్యతలను సిఎం కెసిఆర్ తీసుకున్నారని స్పష్టం చేశారు. రాష్ట్రం ఏర్పడిన కొద్దికాలంలోనే షీ టీమ్స్‌ను ఏర్పాటు చేశారని గుర్తు చేశారు. ఆడపిల్లలపై కన్నెత్తి చూస్తే ఏమవుతుందో చెప్పి దేశానికి ఆదర్శంగా తీర్చిదిద్దారని చెప్పారు. తెలంగాణను స్ఫూర్తిగా తీసుకొని 18 రాష్ట్రాలు షీ టీమ్స్‌ను ఏర్పాటు చేశాయన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడినప్పుడు అనేక అపోహాలు ఉండేవని, భద్రత ఉండని, నక్సలైట్ల రాజ్యం,రౌడీ రాజ్యంగా మారుతుందని దుష్ప్రచారం జరిగిందని, మత కల్లోలాలు జరుగుతాయని కొందరు అవహేళనగా మాట్లాడిన మాటలు పటా పంచలయ్యాయని స్పష్టం చేశారు. గత తొమ్మిదేళ్లలో ఒక్క రోజు కూడా కర్ఫ్యూ లేకుండా రికార్డు పాలన చేసిన ఘనత తెలంగాణ పోలీసులకే దక్కుతుందని,, ఒక్క మతకల్లోలం కూడా జరగలేదని వివరించారు. పోలీసులు అద్భుతమైన భద్రత అందిస్తున్న కారణంగా ఇవాళ రాష్ట్రానికి పెట్టుబడులు వరదలాగా వస్తున్నాయని స్పష్టం చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా ఎక్కడైనా అర్ధరాత్రి 12 గంటలకు ఆడపిల్లలు ధైర్యంగా రోడ్లపై నడిచి వెళ్లే పరిస్థితి ఉందని,ముఖ్యంగా హైదరాబాద్ 100 నెంబర్‌కు ఫోన్ చేస్తే 7 నిమిషాల్లో పోలీసులు వస్తారని, గ్రామీణ ప్రాంతాల్లో 14 నిమిషాల్లో పోలీసులు బాధితుల వద్దకు చేరుతున్నారని వివరించారు. ఇన్ని విజయాలు సాధిస్తున్న పోలీసులకు ప్రజానీకం తరఫున కవిత అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మంత్రులు మహమూద్ అలీ, సత్యవతి రాథోడ్, డిజిపి అంజనీకుమార్, హైదరాబాద్ సీపీ సీవీ ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

# దుర్గంచెరువుపై డ్రోన్ల విన్యాసాలు

- రంగురంగుల దీపాలంకరణతో కనువిందు
- కేబుల్ బ్రిడ్జిపై అట్టహాసంగా తెలంగాణ దశాబ్ది ఉత్సవాలు

**హైదరాబాద్ (గచ్చిబౌలి), జూన్ 4, ప్రభాతవార్త:** జై తెలంగాణ... జై భారత్ అంటూ 500 డ్రోన్లు అక్షర క్రమంలో నిలబడి తెలంగాణ దశాబ్ది ఉత్సవాలను ఉవ్వెత్తున తీసుకువెళ్లాయి. తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాతలను పురస్కరించుకొని సైబరాబాద్ పోలీసుల ఆధ్వర్యంలో ఆదివారం మాదాపూర్ దుర్గం చెరువు మీద నిర్వహించిన డ్రోన్ షో ఆద్యంత్యం కనువిందు చేసింది. చీకటిని చీల్చుకుంటూ రంగురంగుల దీపాల మద్య ఒకేసారి వందల సంఖ్యలో డ్రోన్లు దుర్గం చెరువు నీటి మీద ఎగురుతూ సందర్శకులను ఆకట్టుకున్నాయి. సైబరాబాద్ కమీషనర్ స్టీఫెన్ రవీంద్ర ఆధ్వర్యంలో ఆదివారం రాత్రి 8.45 గంటలకు ప్రారంభమైన డ్రోన్ షో కోసం నగరవాసులు భారీ ఎత్తున హాజరయ్యారు. అంతకుముందు దేశభక్తి, సీనిమా గీతాలతో సాగిన ప్రదర్శన అలరించింది. ఓవైపు కేబుల్ బ్రిడ్జి విద్యుదీపాలంకరణ, మరోవైపు డ్రోన్ల వెలుగులతో దుర్గం చెరువు ప్రకాశించింది. ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడిన తెలంగాణ దశాబ్ది కాలంలో సాధించిన ప్రగతితో దాదాపు 20 నిమిషాల పాటు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. తెలంగాణ 10 సంవత్సరాల ప్రయాణాన్ని సూచిస్తూ 2014నుంచి 2023అని 10 అక్షరంతో డ్రోన్లు చేసిన ఆక ృతులు ఆశ్చర్యపరిచాయి. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహం నమూనాతో, తెలంగాణ ముఖ్యమంత్రి కెసిఆర్ చిత్రం ప్రదర్శనలతో ప్రైవేటు డ్రోన్లు సంబ్రమాశ్చర్యాలకు గురిచేశాయి. గత పదేళ్లలో తెలంగాణలో నిర్మించిన యాదాద్రి దేవాలయం, సచివాలయం, కాళేశ్వరం ప్రాజెక్టు, మిషల్ భగీరథ వంటి చిత్రాల ప్రదర్శన ఆద్యంతం ఆకట్టుకుంది. టిహబ్, షీటీమ్స్ నమూనాలను సైతం ప్రదర్శించాయి. వీటితో పాటు లేజర్ షో సందర్శకులను ఆలరించింది. కార్యక్రమంలో మంత్రి మల్లారెడ్డి, ఎంపి రంజిత్‌రెడ్డి, ప్రభుత్వ విప్ ఆరెకపూడి గాంధీ, ఎమ్మెల్యే వివేక్, ఎమ్మెల్సీ నవీన్‌రావు, కెటిఆర్ కుమారుడు హిమాన్షురావు తదితరులు హాజరయ్యారు.




# మాజీ ఎంపి పొంగులేటికి కెఏ పాల్ ఆఫర్

## వచ్చే ఎన్నికల్లో నేను సిఎంను.. పొంగులేటి డిప్యూటీ

## సొంత పార్టీ పెడితే నష్టపోతారు: కెఏ పాల్

**ఖమ్మం, ప్రభాతవార్త:** ఖమ్మం మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డికి ప్రజాశాంతి పార్టీ రాష్ట్ర అధ్యక్షులు కేఏ పాల్ బంపర్ ఆఫర్ ఇచ్చారు. కాంగ్రెస్‌లోకి వద్దు.. తమ పార్టీలోకి రావాలని ఆహ్వానించారు. ప్రజాశాంతి పార్టీలోకి వస్తే తాను ముఖ్యమంత్రిగా.. పొంగులేటి ఉపముఖ్యమంత్రిగా ఉంటారని తెలిపారు. ఆదివారం ఖమ్మంలో ప్రజాశాంతి పార్టీ ఆఫీస్ ప్రారంభోత్సవం అనంతరం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో కేఏ పాల్ మాట్లాడారు. పొంగులేటి శ్రీనివాసరెడ్డి సొంత పార్టీ పెడితే నష్టపోతారని అన్నారు. ఇందుకు లక్ష కోట్లు ఉన్న గాలి జనార్ధన్‌రెడ్డి కర్ణాటకలో ఒక్క సీటు కూడా గెలవకపోవడమే ఉదాహరణని తెలిపారు. కావున ఒక అన్నగా ప్రజాశాంతి పార్టీలోకి పొంగులేటిని ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. దేశంలో కాంగ్రెస్‌కు నాలుగు సీట్లు కూడా వచ్చే పరిస్థితి లేదన్నారు. అన్ని రాష్ట్రాలలో ఆ పార్టీకి బలం తగ్గిందని తెలిపారు. కర్ణాటకలో కాంగ్రెస్ కేవలం క్రైస్తవుల మద్దతు తోనే గెలిచిందని పేర్కొన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ పది మంది ముఖ్య మంత్రులను ప్రకటించిందన్నారు. ఆ పార్టీకి ఇక్కడ దశా దిశ లేదన్నారు. రాష్ట్రంలో ప్రజాశాంతి పార్టీ అధికారంలోకి వస్తే రైతుబంధు రూ.10వేలు ఇస్తామని తెలిపారు. అలాగే వితంతువులకు రూ.4వేలు ఇస్తామన్నారు. నిరుద్యోగులకు రూ.ఆరువేల భృతి ఇస్తామని ప్రకటించారు. తెలంగాణకు బిల్ గేట్స్, బిల్ క్లింటన్‌ను తీసుకొస్తామని తెలిపారు. ఖమ్మం జిల్లాలో అన్ని గ్రామాలలో మీటింగ్ పెట్టి.. లక్ష మందితో భారీ బహిరంగ సభ నిర్వహిస్తామన్నారు. ఈ సమావేశంలో ఆ పార్టీ నాయకులు పగడాల కిశోర్ నాయుడు, శీలం గోపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నేడు ఐ సెట్-2023 ప్రాథమిక కీ విడుదల

## 8 వరకు అభ్యంతరాలు స్వీకరణ

**హైదరాబాద్, జూన్ 4, ప్రభాతవార్త:** తెలంగాణ తెలంగాణ రాష్ట్రంలోని ఎంబీఏ, ఎంసీఏ కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించిన ఐసెట్-2023 పరీక్షకు సంబంధించిన ప్రాథమిక కీని నేడు(సోమవారం) విడుదల చేయనున్నారు. ప్రాథమిక కీపై ఈ నెల 6 నుంచి 8 వరకు అభ్యంతరాలను స్వీకరించనున్నారు. తుది కీని ఫలితాలను ఈ నెల 20న విడుదల చేయనున్నట్లు ఐ సెట్-2023 కన్వీనర్ ప్రొఫెసర్ పి వరలక్ష్మి ఆదివారం ఒక ప్రకటనలో తెలపారు. ఐ సెట్ పరీక్షలకు రెండు తెలుగు రాష్ట్రాల నుంచి 93.38 శాతం మంది హాజరయ్యారు. పరీక్షలకు 75,925 మంది దరఖాస్తు చేసుకోగా.. వారిలో 70,900 మంది పరీక్షలకు హాజరయ్యారు. తెలంగాణలో 16 రీజినల్ కేంద్రాల్లో.. ఏపీలో 4 రీజినల్ కేంద్రాల్లో పరీక్షా కేంద్రాల్లో.. మొత్తం 72 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. పరీక్షకు దరఖాస్తు చేసుకున్న వారిలో 37,112 మంది బాలురు ఉండగా.. 38,815 మంది బాలికలు, 5 మంది ట్రాన్స్‌జెండర్లు ఉన్నారు.

# ప్రశాంతంగా ముగిసిన జెఇఇ అడ్వాన్స్‌డ్-2023

## 9 నుంచి వెబ్‌సైట్‌లో రెస్పాన్స్ షీట్స్

**హైదరాబాద్, జూన్ 4, ప్రభాతవార్త:** దేశంలోని ఐఐటీల్లో ఇంజనీరింగ్ కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించే జాయింట్ ఎంట్రన్స్ ఎగ్జామినేషన్(జేఈఈ) అడ్వాన్స్‌డ్-2023 పరీక్ష ఆదివారం దేశ వ్యాప్తంగా ప్రశాంతంగా జరిగింది. పరీక్షను ఐఐటీ గువాహాటీ నిర్వహించింది. మొదటి సెషన్‌లో ఆదివారం ఉదయం 9 గంటల నుంచి 12 గంటల వరకు పేపర్-1ను ... రెండో సెషన్‌లో మధ్యాహ్నం 2.30 గంటల నుంచి 5.30 గంటల పేపర్-2 వరకు నిర్వహిం చారు. ఈ నెల 9న అభ్యర్థులకు సంబంధించిన రెస్పాన్స్ షీట్స్‌ను వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచనున్నట్లు పరీక్షను నిర్వహించిన ఐఐటీ గువాహాటీ ప్రకటించింద. జేఈఈ అడ్వాన్స్‌డ్ ఆన్సర్ కీని ఈ నెల 11న వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేయనున్నట్లు ప్రకటించారు.


జూన్ 18న ఫలితాలను విడుదల చేయనున్నారు. జేఈఈ అడ్వాన్స్‌డ్‌కు సుమారు 1.90 లక్షల మంది విద్యార్థులు రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. వారిలో 1.46 లక్షల మంది బాలురు ఉండగా.. 44 వేల మంది బాలికలున్నారు. రెండు తెలుగు రాష్ట్రాల నుంచి సుమారు 50వేల మంది విద్యార్థులు రిజిస్ట్రేషన్ చేసుకున్నారు.

# 1.58 కోట్ల మందికి కంటి పరీక్షలు పూర్తి

- 22.21 లక్షల మందికి రీడింగ్ గ్లాసుల పంపిణీ
- లక్ష్యంలో 96.21 శాతం పూర్తి

**హైదరాబాద్, జూన్ 4, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమం విజయవంతంగా కొనసాగుతోంది. ఇప్పటి వరకు రాష్ట్రంలో 1,58,35,947 మందికి కంటి పరీక్షలను నిర్వహించారు. వారిలో 22,21,494 మందికి రీడింగ్ గ్లాసులను పంపిణీ చేశారు. కంటి పరీక్షలను చేయించుకున్న వారిలో 74,42,435 మంది పురుషులు ఉండగా.. 83,73,097 మంది మహిళలున్నారు. 10,955 మంది ట్రాన్స్‌జెండర్లు కూడా ఉన్నారు. రాష్ట్రంలో ఉన్న 1,18,26,614 మంది ఎలాంటి కంటి సమస్యలు లేవని నిర్ధారణ అయింది. తెలంగాణ రాష్ట్రంలో ఏ ఒక్క వ్యక్తి కంటి సమస్యతో బాధపడకూడదని కంటి వెలుగు పథకానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. మారిన జీవన విధానం, వివిధ రకాల పని ఒత్తిళ్ల వల్లకంటి సమస్యలపై ప్రజలు దృష్టి పెట్టాలని, అవగాహన లోపం వల్ల ఎక్కువ మంది దృష్టి లోపానికి గురవుతున్నందున ముఖ్యమంత్రి కె చంద్రశేఖరరావు మార్గదర్శనంలో రెండవ విడత కంటి వెలుగు కార్యక్రమం రాష్ట్ర వ్యాప్తంగా జనవరి 18 నుంచి జూన్ 15 వరకు 100 రోజుల కార్యక్రమంగా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టింది. ఇప్పటి వరకు 96.21 శాతం కంటి పరీక్షలు పూర్తి అయ్యాయి. ఇప్పటి వరకు 89 పనిదినాల్లో ఇప్పటి వరకు 1,58,35,947 మందికి కంటి పరీక్షలు పూర్తి చేసుకొని అనుకున్న లక్ష్యానికి మించి రెండు కోట్లకు చేరుకునే దిశగా ఈ కార్యక్రమం కొనసాగుతోంది. డీఎంహెచ్‌వోలు, డిప్యూటీ డీఎంహెచ్‌వోలు, ప్రోగ్రామ్ ఆఫీసర్లు, మెడికల్ ఆఫీసర్లు, కంటి వైద్యులు, సూపర్‌వైజర్లు, ఎన్ఏలు, ఆశాలు, డీఈవోలు సహా పంచాయతీ రాజ్ మున్సిపల్ ఇతర శాఖ అధికారులు ప్రజాప్రతినిధులు కృషి చేస్తున్నారు. సర్వజనుల ఆరోగ్యమే లక్ష్యంగా రాష్ట్ర సర్కార్ కంటి వెలుగు పథకాన్ని తెచ్చింది.

ఈ పథకాన్ని జనవరి 18 నుంచి జూన్ 15 వరకు 100 రోజుల కార్యక్రమానిన జిల్లాలో విజయవంతంగా చేసేందుకు జిల్లా కలెక్టర్లు, వైద్య, ఆరోగ్యశాఖ అధికారులు, పలు శాఖల అధికారులతో కలిసి శిబిరాల నిర్వహణకు ముందుగానే ప్రణాళికలు రూపొందించి అమలు చేస్తున్నారు. ప్రభుత్వం నిర్ధేశించిన లక్ష్యాల మేరకు రాష్ట్ర వ్యాప్తంగా ముందస్తు ప్రణాళికలతో, నిరంతర పర్యవేక్షణకు రోజువారీ సమీక్షలు, విశ్లేషణ, వీడియో కాన్ఫరెన్స్‌లతో ఎప్పటికప్పుడు లోటుపాట్లు సవరించుకుంటూ కంటి వెలుగు కార్యక్రమాన్ని పకడ్బందీగా అమలు చేస్తున్నారు. నివారించదగ్గ అంధత్వ రహిత తెలంగాణ లక్ష్యంతో ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రారంభించిన రెండో దఫా కంటి వెలుగు కార్యక్రమంలో భాగంగా 2018లో నిర్వహించిన మొదటి విడత కంటి వెలుగులో కోటి 50 లక్షల మందికి ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించి 50 లక్షల కళ్లద్దాలను పంపిణీ చేయడం జరిగింది. ఈ సారి 100 పని దినాల్లోనే రాష్ట్ర ప్రజలందరికీ కంటి



పరీక్షలు నిర్వహించాలని లక్ష్యం నిర్ధేశించుకోవడం జరిగింది. ఈ ప్రతిష్టాత్మకమైన కార్యక్రమం పురోగతిపై ముఖ్యమంత్రి రోజువారీగా సమీక్ష చేస్తున్నారు. ఎంత మందికి పరీక్షలు నిర్వహించారు, ఎంత మందికి కళ్లద్దాలు పంపిణీ చేశారు అనే అంశాలను ప్రతిరోజూ తెలుసుకుంటున్నారు. స్క్రీనింగ్ పూర్తి చేసిన తరువాత వెంటనే రీడింగ్ గ్లాసెస్, నాలుగు వారాల్లోగా ప్రిస్క్రిప్షన్ గ్లాసెస్ తప్పకుండా అందేలా చూస్తున్నారు. క్యాంపుల నిర్వహణ ప్రణాళికతో నిర్వహిస్తున్నారు. సిబ్బందికి అవసరమైన భోజన, వసతి, వాహన సదుపాయాల్లో ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూస్తున్నారు.

# పశ్చిమగోదావరి,ఏలూరు వార్త



# పోలీసులు నిర్లక్ష్యానికి నిండు ప్రాణం బలి






చాట్రాయి, జూన్4, ప్రభాతవార్త : పోలీసులు నిర్లక్ష్యానికి నిండు ప్రాణం బలైన సంఘటన చాట్రాయి మండలం సోమవారం గ్రామంలో జరిగింది. సేకరించిన వివరాలు ప్రకారం సోమవారం గ్రామానికి చెందిన కలవల శీను ఆత్మహత్య చేసుకుని మృతి చెందిన సంఘటన సోమవారం గ్రామంలో విషాదం ఛాయలు నెలకొన్నాయి. సోమవారం గ్రామానికి చెందిన కలవల శీను సోమవారం సర్పంచ్ ఉప్పాల శోభన్ బాబు మరియు అతని అనుచరులు తన ఇంటి మీదకు వచ్చి దాడి చేశారని చాట్రాయి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినప్పటికీ పట్టించుకోకపోవడంతో అవమానంతో శనివారం ఆత్మహత్యకు పాల్పడగా ఆదివారం విజయవాడ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. దీనిపై అతని భార్య కలవల పుష్పావతి తిరిగి చాట్రాయి పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయడంతో పాటు బాధితులపై కఠిన చర్యలు తీసుకోవాలంటూ వేడుకున్నారు. దీనిపై నూజివీడు సర్కిల్ ఇన్స్పెక్టర్ అంకబాబు రంగంలోకి దిగి ఆత్మహత్య చేసుకునేందుకు బాధ్యులైన వారిని ఎమ్మటే అరెస్ట్ చేసేందుకు చాట్రాయి స్టేషన్ కి వచ్చారు. ఈ సంఘటనలో మొత్తం 12 మందిని గుర్తించామని గ్రామ సర్పంచ్ శోభనబాబు తో పాటు మరో పదకొండు మందిని అరెస్ట్ చేస్తున్నట్లు ఆయన విలేకరులకు చెప్పారు. అయితే ప్రధాన ముద్దాయి అయినా సర్పంచి ఉప్పాల శోభన బాబును అరెస్ట్ చేయకుండా తాత్సారం చేస్తున్నారని వెంటనే అరెస్ట్ చేయాలంటూ సర్పంచ్ ఇంటి ముందు బాధితులు ధర్నాకు దిగారు. దీనిపై స్పందించిన సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంటనే సోమవారం గ్రామానికి చేరుకుని సర్పంచ్ ను కూడా గంటలో అరెస్ట్ చేస్తామని మృతదేహానికి అంత్యక్రియలు నిర్వహించాలని హామీ ఇవ్వడంతో ధర్నా విరమించారు. నా భర్తకు అన్యాయంగా పంచాయతీ చేసి లక్ష రూపాయలు జరిమానా వేశారని దీనికి మనస్థాపన చెందటంతో పాటు మా ఇంటి పై సర్పంచ్ అనుచరులు దాడి చేయడం వలన నా భర్త చనిపోయాడని పుష్పవతి బోరున వినిపిస్తోంది. ఏది ఏమైనా కాట్రా పోలీస్ స్టేషన్ లో మృతుడికి న్యాయం జరగకపోవడం వల్లే నా భర్త మృతి చెందడం జరిగిందని చాట్రాయి పోలీసులు బాధ్యత వహించాలని వెంటనే చాట్రాయి ఎస్సై ని సస్పెండ్ చేయాలని బాధ్యతలు డిమాండ్ చేస్తున్నారు సమగ్ర విచారణ జరిపించి బాధితులకు న్యాయం చేస్తామని సీఐ అంకబాబు హామీ ఇవ్వడంతో ధర్నా ఆపి అంత్యక్రియలుకు ఏర్పాటు చేశారు.

## మోడీ 9 ఏళ్ల పాలనలో భారత్ అబివృద్ధి : తపన చౌదరి



ప్రభాతవార్త-ఏలూరు : మోడీ 9 ఏళ్ల పాలనలో దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు సాగుతోందని దేశభక్తి గల ప్రతి ఒక్కరూ మోడీ ప్రభుత్వానికి అండగా నిలవాలని మోదీ 9 సంవత్సరాల పాలన ప్రచార కార్యక్రమాల గోదావరి జోనల్ ఇంచార్జి, ఏలూరు పార్లమెంట్ కన్వీనర్ గారపాటి సీతారామాంజనేయ చౌదరి అన్నారు. ఏలూరు కోటదిబ్బ నేరెళ్ల రాజా కళ్యాణ మండపంలో ఆదివారం సాయంత్రం నిర్వహించిన సోషల్ మీడియా ప్రభావితం చేసే వ్యక్తుల ప్రత్యేక సమావేశం బిజెపి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి గారపాటి సీతారామాంజనేయ చౌదరి ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. మోడీ 9 ఏళ్ల పాలన సేవ, సుపరిపాలన, పేదల సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగుతోందని, కరోనా సమయంలో ప్రపంచంలోనే అతిపెద్ద వ్యాక్సినేషన్ డ్రైవ్ మన దేశంలో నిర్వహించారని, దేశంలో మూడున్నర కోట్ల పక్కా ఇల్లు, ఆయుష్మాన్ భారత్ పథకంలో భాగంగా ఐదు లక్షల వరకు ఉచిత వైద్య చికిత్స, ఎన్నడూ లేని విధంగా వేగవంతంగా జాతీయ రహదారుల నిర్మాణం మోడీ పాలనలోనే సాధ్యమైందని అన్నారు. ఈ సందర్భంగా పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా దేశంలో జరిగిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి గోదావరి జోనల్ సోషల్ మీడియా కన్వీనర్ గాదిరాజు రామరాజు, బిజెపి జిల్లా అధ్యక్షులు కొరెళ్ల సుధాకర్ కృష్ణ, బిజెపి జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ తోట వరప్రసాద్, కోటప్రోలు కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# పండుగలాంటి ఏరువాక

## - ఇప్పుడు కన్నీటిసాగుగా మారింది
## - జగన్ సర్కారుపై నిమ్మల విమర్శ



పాలకొల్లు - ప్రభాతవార్త :ఒకప్పుడు వరిపంట అంటే రైతుకు ఆనందాన్ని జీవనోపాధిని కల్పించేది. ఇప్పుడు వరిపంట జగన్ పుణ్యమాని రైతు కంట కన్నీళ్లు నింపుతోంది. వరిసాగుచేయాలంటే రైతు వెన్నులోంచి వణుకు పుడుతోంది. ప్రతి రైతు కూడా ఏరువాకను పండుగలా చేసుకునేవారు. గ్రామాల్లో వరిసాగుకు శుభముహూర్తం పెట్టుకునేవారు. ఇప్పుడో వర్షంలేదు, కాలువలు వదల్లేదు అసలు కాలువలు మరమ్మత్తులేలేవు. పంటబోదులు ఎక్కడున్నాయో తెలీదు. స్లూయిస్ తలుపులు తెరుచుకోవు. లాకులకు మరమ్మత్తుల్లేవు. ఇప్పటి ఏరువాక సమస్యల వాకిలిగా మిగిలిపోయింది. అయినా సరే జగన్ సర్కారు కళ్లు తెరవడంలేదని నాలుగేళ్లల్లో రైతు రాజ్యంగా ప్రచారం చేసుకున్నారు తప్ప వరి రైతును కూకటివేళ్లతో తుంచివేసారని పాలకొల్లు ఎమ్మెల్యే టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నిమ్మల రామానాయుడు విమర్శించారు. సాగు విషయంలో సర్కారుపై ధ్వజమెత్తారు. చంద్రబాబు పాలనలో రైతుకు గౌరవముండేది. రైతు పక్షాన ప్రభుత్వం నిలిచేది. అలాంటిది రైతును ఇప్పుడు నిలువునా దోచుకుంటున్నారు. ధాన్యం కొంటామంటారు సంచులివ్వరు. వందమంది ధాన్యం తోలితే పదిమందికి బటన్ నొక్కుతారు. పత్రికల్లో ప్రకటనలిస్తారు. అకౌంట్లో చూస్తే డబ్బులు పడవు. ఆధార్ లింకు సరిగాలేదంటారు. ప్రతి గ్రామంలోనూ ఆర్బికెలు తెరిచారు. ట్రాక్టర్కు కూడా ఆన్లైన్ పెట్టారు. రైతుకు ఆన్లైన్, భూమికి ఆన్లైన్, గోనెకు ఆన్లైన్, గింజకు ఆన్లైన్. అయితే ఆన్లైన్ మాత్రం పనిచేయదు. పొద్దున్నా, మధ్యాహ్నం, సాయంత్రం, రాత్రి తిరగాలి చివరకు మళ్లీ మర్నాడు. పాతిక బస్తాలు ధాన్యం పండితే పదిరోజులు వారి చుట్టూ తిరగాలి. ధాన్యం అమ్ముకోలేక రైతులు నరకం అనుభవిస్తున్నారని ఎద్దేవాచేసారు. పండినచోట నుండి పది కిలో మీటర్ల దూరంలో మిల్లుకు ధాన్యం తోలాలి. వారు దించుకుంటారో లేదో తెలీదు. తీరా దించాక ఎదురు డబ్బులు పెట్టుబడిపెట్టాలి. బస్తాకు పది కిలోల ధాన్యాన్ని లెక్కించి ఆ డబ్బు కడితేనే గానీ కాటాకు ట్రాక్టర్ చేరదు. ఇదంతా అధికారులకు మంత్రులకు ఏమీ తెలియనట్లు సర్వం సక్రమంగా జరుగుతున్నట్లే ప్రచారం చేస్తున్నారు.అందుకే జగన్ పాలనలో అప్పులు పాలయ్యారు. గతంలో సార్వాకు నష్టపోతే దాళ్వాలో దానిని కవర్చేసేవారు. ఇప్పుడు దాళ్వా కూడా నష్టాలు అప్పులు కష్టాలు. సాగు చేయాలంటే రైతు పారిపోయే దుస్థితికి తెచ్చారు.రైతు భరోసా కేంద్రాలు రైతు భక్షక కేంద్రాలుగా రైతు దగా నిలయాలుగా మారాయని విమర్శించారు. వరి రైతు విషయంలో జగన్ సర్కారు అనుసరించిన విధానం అత దారుణంగావుంది. చరిత్రలో ఇటువంటి చీకటిరోజులు రైతుకు మళ్లీ రాకూడదు.అందుకే మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు రైతుకు మహానాడులో చక్కటి హామీలిచ్చారు. రైతు కష్టంపోవాలంటే సర్కారు మారాల్సిందేనని నిమ్మల అన్నారు. పాలకొల్లులో ఆయన కార్యాలయంలో జరిగిన విలేఖర్ల సమావేశంలో ఎమ్మెల్సీ అంగర రామ్మోహన్, కోడి భాస్కరరావు, స్థానిక నాయకులు, మండల నాయకులు, రైతు నాయకులు పాల్గొన్నారు.

## రైలు ప్రమాద మృతులకు ఘన నివాళి



నిడదవోలు జూన్ 4 ప్రభాతవార్త : ఒడిస్సా లో జరిగిన ఘోర రైలు ప్రమాదంలో మరణించిన మృతులకు పట్టణ ప్రజల సంక్షేమ సంఘం. సీఐటీయూ. %ఖువూా%. రోటరీ క్లబ్ ఆఫ్ నిడదవోలు మిడ్ టౌన్ ఆధ్వర్యంలో. నిడదవోలు రైల్వే స్టేషన్ వద్ద కొవ్వొత్తులతో ఘనంగా నివాళులు అర్పించారు . ఈ సందర్భంగా పట్టణ ప్రజల సంక్షేమ సంఘం అధ్యక్షులు జువ్వల రాంబాబు మాట్లాడుతూ దేశంలో జరిగిన ఘోర రైలు ప్రమాదం మూడవది దీనికి బాధ్యత వహిస్తూ కేంద్ర రైల్వే శాఖామంత్రి అశ్విన్ వైష్ణవ్ తన పదవికి రాజీనామా చెయ్యాలని డిమాండ్ చేశారు. మృతుల కుటుంబాలకు తక్షణమే నష్ట పరిహారం చెల్లించాలని. క్షతగాత్రులను ఆదుకోవాలని. డిమాండ్ చేశారు .ప్రపంచంలో అత్యంత వ్యవస్తగా ప్రభుత్వ రంగంలో నడుస్తున్న భారత రైల్వే వ్యవస్థ మోడీ ప్రభుత్వం లో ప్రైవేటీకరణ ప్రక్రియను ప్రారంభించి. కార్పోరేట్ సంస్థలకు ధారాదత్తం చేస్తున్న క్రమంలో పెండింగ్ లో ఉన్న లక్షల పోస్టు ఖాళీగా ఉన్నాయి కార్మికుల సంఖ్య తగ్గించి పని భారాన్ని పెంచుతోంది కేంద్రం ప్రభుత్వం అని రాంబాబు విమర్శించారు. రైల్వే ప్రైవేటీకరణ ప్రక్రియను ప్రభుత్వం ఆపాలని డిమాండ్ చేశారు రోటరీ క్లబ్ అధ్యక్షులు గుంపుల వెంకటేశ్వర రావు మాట్లాడుతూ మృతుల కుటుంబాలకు 50లక్షల రూ నష్ట పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ నిడదవోలు మిడ్ టౌన్ అధ్యక్షులు గుంపుల వెంకటేశ్వరరావు పెమ్మరాజు పార్థ సారథి. కాకులపాటి శ్రీధర్. గండి శ్రీనివాస రావు షాహి రమేష్ డానియల్ వస్కా ప్రభాకర్ రావు దాయం పండు విస్సా గణేష్ దేవి. ప్రసాద్ తది తరులు ప్రయాణికులు పాల్గొన్నారు.

# పేరుపాలెం బీచ్‌లో క్లీనింగ్ ప్రోగ్రాం

## - 800 మంది సిబ్బందితో సబ్ కలెక్టర్ సూర్య తేజ కృషి
## - బీచ్ లో ప్రమాదాలను అరికట్టాలి
## - రక్షణ కవచం నిర్మిస్తేనే అభివృద్ధి

## లింగపాలెం మండలంలో భారీ వర్షం గాలికి చెట్లు కూలిపోయినవి



. లింగపాలెం ప్రభాతవార్త జూన్ 4.: లింగపాలెం మండలంలో భారీ వర్షంని కి ధర్మాజీ గూడెం గ్రామంలో వెంకటేశ్వర మీసేవ ఎదుగుంట పెద్ద భారీ చెట్టు పడిపోవటంతో భారీ ట్రాఫిక్ జామ్ అయింది అలాగే కొన్ని గ్రామాల్లో చెట్లు కూలిపోయి కరెంటు లేకప్రజ నికానికి అంతరాయం కలిగింది ఈ వర్షానికి కరెంటు లేక ఇబ్బందులు పడుతున్నారు కరెంటు సమస్యను వెంటనే పరిష్కరించలని గ్రామ ప్రజలు కోరుతున్నారు



మొగల్తూరు నరసాపురం ప్రభాతవార్త : ఓ అందమైన తీరం పేరుపాలెం బీచ్. ఎందరికో ఆహ్లాదాన్ని ఆనందాన్ని పంచినా బీచ్ ఇది. అలాగే చాలా కుటుంబాల్లో పేరుపాలెం బీచ్ ఓ పిడకల. ఒకటి రెండు కాదు వందల కుటుంబాలకు ఆ కెరటం విషాదాన్ని మించింది. అందుకే పేరుపాలెం బీచ్ భీమిలి కృష్ణపట్నం ఆర్కే బీచ్ గోవా లాంటి బీచ్ ల అభివృద్ధి చెందడం లేదు. పదిమంది విద్యార్థులు కలిసి వెళితే అందరూ సురక్షితంగా వెనక్కి వస్తారని నమ్మకం లేదు. ఎక్కడో ఇతర రాష్ట్రాల నుండి చదువుకుంటానికి వచ్చి గోడకుపటంలా వెళ్లిపోయిన వారు ఎంతో మంది ఉన్నారు. దీనికి ప్రధాన కారణం బీచ్ లో లోతైన ప్రదేశాన్ని గమనించలేకపోవడమే. కార్తీకమాసం అంటే పర్వదినాల్లో గట్టి భద్రత ఉన్న మిగతా రోజుల్లో అది సాధ్యం కావడం లేదు. కారణాలు అనేకం నీళ్లల్లో దిగిన వారు కొంతమంది అమ్మా నాన్నలకు స్నేహితులకు కన్నీళ్లు మిగిల్చారు . బ్రతుకంతా తీరని వేదనగా మిగిలిపోయిన తల్లిదండ్రులు అందరూ ఉన్నారు. పేరుపాలెం బీచ్ ప్రమాదాలు పుట్ట అనే ప్రజారాన్ని ఎక్కువగా సొంతం చేసుకుంది.ఎంత అభివృద్ధి చెందిన రహదారులు వేసిన ఈ సమస్యను తొలగించకపోతే పే రుపాలెం బీచ్ ఎప్పటికీ ప్రమాదం. అలాంటి వాటికి చెక్ పెడుతూ సబ్ కలెక్టర్ సూర్య తేజ వంటి వారు ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు వంటి వారే కళ్లెం వేయాలి. ప్రజలు కూడా సహకరించాలి .అందులో భాగంగా బీచ్ క్లీనింగ్ చేపట్టారు . జూన్ 5న ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా పేరుపాలెం బీచ్ లో జరుగు బీచ్ క్లీనింగ్ కార్యక్రమం పై వివిధ శాఖల అధికారులతో సబ్ కలెక్టర్ రివ్యూ మీటింగ్ ఏర్పాటు చేసారు. ఈ మీటింగ్ లో జూన్ 5న జరుగు బీచ్ క్లీనింగ్ ప్రోగ్రాం ఏర్పాట్లపై అధికారులకు సూచనలు ఇవ్వడం జరిగింది. ఇందులో సుమారుగా 800 మంది పాల్గొంటారని అంచనా వేయడం అయినది. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ , జిల్లా జాయింట్ కలెక్టర్ ,జిల్లా సూపర్డెంట్ ఆఫ్ పోలీస్ నరసాపురం , పాలకొల్లు మున్సిపల్ కమిషనర్లు,గ్రామా వార్డు సచివాల సిబ్బంది, వాలంటీర్లు ఔత్సాహికులైన ప్రజలు, ఎన్సిసి మరియు ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు,కాలుష్య నియంత్రణ మండలి అధికారులు, ట్రాన్స్పోర్ట్ అధికారులు,పంచాయతీరాజ్ అధికారులు అందరూ పాల్గొననున్నారు . ఈ కార్యక్రమం జూన్ 5 సోమవారం ఉదయం 6 గంటలకు ప్రారంభమై ఎనిమిది గంటలకు ముగియనున్నది. ఈ కార్యక్రమం నకు వచ్చిన వారందరికీ అల్పాహార ఏర్పాట్లు చేయడం అయినది కావున అందరూ పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.



## అక్క మృతి, తమ్ముడికి స్వల్ప గాయాలు



జీలుగుమిల్లి, జూన్-04, ప్రభాతవార్త: మండలంలో లక్ష్మీపురం దాబా వద్ద లారీ బైక్ ఎదురెదురుగా ఢీకొన్న ప్రమాదంలో అక్క మృతి చెందగా, తమ్ముడు స్వల్ప గాయాలతో బయటపడ్డ సంఘటన ఆదివారం సాయంత్రం చోటుచేసుకుంది. వివరాలు వెలేరుపాడు మండలం కన్నాయి గుట్ట చెందిన చీమల కుమారి (25) ఆమె తమ్ముడు బి నవీన్ (21) చింతలపూడి నుండి మండలంలోని మడకం వారి గూడెం గ్రామంలో ఉన్న బంధువుల ఇంటికి వస్తున్నట్లు సమాచారం. వీరిద్దరూ లక్ష్మీపురం ధాబా వద్ద కు వచ్చేసరికి లారీ వీరి బైకు ను ఢీకొనడంతో కుమారి తలకు బలమైన గాయం వల్ల మృతిచెందగా, ఆమె తమ్ముడు నవీన్ స్వల్ప గాయాలతో బయటపడ్డాడు. ఇదిలా ఉంటే మృతురాల కుమారి కి గత ఎనిమిది నెలల క్రితం వివాహం కాగా, గర్భవతి గా ఉన్నట్లు సమాచారం.

## బస్సు క్రిందపడి వ్యక్తి మృతి



తణుకు- ప్రభాత వార్త: ఆర్టీసీ బస్సు కిందపడి తీవ్ర గాయాల పాలైన వ్యక్తి మృతి చెందినట్లు పోలీసులు వెల్లడించారు. తణుకు ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో మతిస్థిమితం లేకుండా తిరుగుతున్న బీహార్ రాష్ట్రానికి చెందిన కిస్కు రూపాల్ (24) ఆదివారం ప్రమాదవశాత్తు ఆర్టీసీ బస్సు కింద పడ్డాడు. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన రూపాల్ తణుకు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. గత కొంతకాలంగా మతిస్థిమితం లేకుండా తిరుగుతున్నట్లు తెలిసింది. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## శ్రీ బండి ముత్యాలమ్మ అమ్మవారి ఆలయం వద్ద భక్తులు తాకిడి



మొగల్తూరు జూన్ 4 ప్రభాతవార్త :మొగల్తూరు మండలం లోని ముత్యాల పల్లి గ్రామంలో వేంచేసియున్న యున్న శ్రీ బండి ముత్యాలమ్మ అమ్మవారి ఆలయం వద్ద ఆదివారం భక్తులు తాకిడి నెలకొంది అమ్మవారి దర్శించుకునేందుకు వివిధ జిల్లాల నుండి, వివిధ మండలాల నుంచి భారీగా తరలివచ్చారు వచ్చి అమ్మా వారి దర్శించుకున్నారు ముందుగా అమ్మవారికి పసుపు కుంకుమ పూలమాలతో అలంకరించి తమ వెంట తీసుకొచ్చిన నైవేద్యాన్ని అమ్మవారికి సమర్పించి తమ కోర్కెలు తీర్చమని అమ్మవారిని వేడుకున్నారు భక్తులు ఏటువంటి అసౌకర్యం కలగకుండా ఆలయ ఈవో డి కృష్ణంరాజు తాగిన ఏర్పాట్లు చేశారు ఈ కార్యక్రమంలో ఆలయ ట్రస్టు బోర్డు చైర్మన్ కోల్లాటి రామారావు, ఆలయా కమిటీ సభ్యులు అద్దాల శివన్నారాయణ, గ్రామస్తులు ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## వరి పామాయిల్ పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించాలి



లింగపాలెం (చింతలపూడి ) ప్రభాతవార్త జూన్ 4...... కౌలు రైతు సంఘం జిల్లా మహాసభ లో ఈ క్రింది తీర్మానాలను ఆమోదించినట్టు జిల్లా కార్యదర్శి దంతా కృష్ణ తెలిపారు వరి పంటకు క్వింటాకు 3500 రూపాయలు మద్దతు ధర కల్పించాలని పామాయిల్ పంటకు టన్నుకు 20వేల రూపాయలు గిట్టుబాటు ధర కల్పించాలని ఢిల్లీలో ఆందోళన చేస్తున్న మహిళజర్లకు మద్దతు తెలియజేస్తూ ఎంపీ బిజీ భూషణ్ సింగ్ పార్లమెంటు సభ్యత్వం రద్దు చేయాలని అతని అరెస్ట్ చేయాలని చింతలపూడి ఎత్తిపోతల పథకం వెంటనే పునర్ ప్రారంభం చేయాలని ఎకరాకు 40 లక్షల రూపాయలు నిర్వాసితులకు ఇవ్వాలని గ్రీన్ ఫీల్డ్ హైవే నిర్వాసితులకు ఎకరాకు 40 లక్షల రూపాయల నష్టపరిహారం ఇచ్చి సర్వీస్ రోడ్లు వేయాలని 2019 కౌలు రైతు చట్టంలో ఉన్నటువంటి భూ యజమాని అనుమతి అనే నిబంధనం తొలగించాలని గ్రామసభల ద్వారా కౌలు రైతులను గుర్తించి గుర్తింపు కార్డులు ఇవ్వాలని కౌలు రైతులకు 1000 కోట్లతో రక్షణ నిధి ఏర్పాటు చేయాలని రెండు లక్షల వరకు రైతులకు పంట రుణాలు రద్దు చేయాలని మల్లాయగూడెం శివారు ఆరు గ్రామాల వ్యవసాయ భూములకు చింతలపూడి ఎత్తిపోతల పథకం ద్వారా నీరు అందించి సస్యశ్యామలం చేయాలని కౌలు రైతులకు వ్యవసాయ పెట్టుబడి ప్రభుత్వం పెట్టి దాన్యం కొనుగోలు లో రికవరీ చేసుకోవాలని దీని వల్ల దళారీ దోపిడీ వ్యవస్థ తగ్గుతుందని వెంకటాద్రి గూడెం నుండి ఎర్ర చెరువు వరకు లింకు చెరువులు 19 ఉన్నాయని వాటికి చింతలపూడి ఎత్తిపోతల పథకం ద్వారా నీరందించాలని తీర్మానించారు అనంతరం 11 మందితో నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షులుగా గన్ను వెంకటరావు ఉపాధ్యక్షులుగా గుంటుముక్కల సతీష్ ప్రధాన కార్యదర్శిగా దొంత కృష్ణ సహాయ కార్యదర్శిగా నాగేంద్రరావు కోశాధికారిగా రావెళ్ల రాజేశ్వరరావు కమిటీ మెంబర్లుగా తక్కెలపాటి ప్రసాద్ జిల్లెల్ల కృష్ణ కేరళ వెంకటేశ్వరరావు పుచ్చకాయల రామచంద్రారెడ్డి కుప్పాల నాగేశ్వరరావు గౌరు శ్రీనివాసరావులను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది

## పేరుపాలెం బీచ్ లో పర్యాటకుల సందడి నెలకొంది



మొగల్తూరు జూన్ 4 ప్రభాతవార్త : మొగల్తూరు మండలం పేరుపాలెం బీచ్ లో ఆదివారం పర్యాటకులతో సందడి నెలకొంది పర్యాటకులు వివిధ జిల్లాల నుండి కాకుండా వివిధ మండలాల నుంచి భారీగా తరలివచ్చారు ముందుగా సముద్రం సాన్నం చేసి తమకు ఇష్టమైన ఆలయాలు అనగా శ్రీవెంకటేశ్వర స్వామి మేరి మాత, పాండురంగ ఆలయం,అభ ఆంజనేయ స్వామి ఆలయం, అష్టలక్ష్మి దేవాలయం, షిర్డీ సాయిబాబా ఆలయాలను దర్శించుకున్నారు అనంతరం తమవెంట తీసుకొచ్చిన తినుబండారాలను కుటుంబ సభ్యులతో కలిసి కొబ్బరి తోట సర్వే తోటలో భుజించారు బీచ్ లో పర్యాటకుల సందడి చేశారు ఆటపాటలతో సరదాగా గడిపారు తిరిగి సాయంత్రం ఐదు గంటలకు తమ గమ్యాన్ని కి బయలుదేరారు పర్యాటకులకు ఏటువంటి అసౌకర్యం కలగకుండా పోలీస్ వారు తగిన ఏర్పాట్లు చేశారు

## వివిధ వివాహ శుభాకార్యక్రములో పాల్గొన్న ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాద్ రాజు



మొగల్తూరు జూన్ 4 ప్రభాతవార్త : మొగల్తూరు మండలం పేరుపాలెం సౌత్ గ్రామంలో వివాహ వేడుక ,నరసాపురం పట్టణం 12 వ వార్డు, ఏపీ ఎన్జీఓ హెూం కళ్యాణ మండపంలో పలు వివాహ,గృహప్రవేశ,రజస్వల వేడుకలలో ఆదివారం పాల్గొన్న రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ నరసాపురం నియోజకవర్గ శాసనసభ్యుడు ముదునూరి ప్రసాద్ రాజు వైయస్సార్ కాంగ్రెసు పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి వివాహ కార్యక్రమం లో పాల్గొని వధువు వరుడుని ఆశ్వీరదించి పలురకాల దేవుని ఫోటోలు అందజేశారు

## మున్సిపల్ కార్మికుల సమస్యలపై ఉమ్మడి పశ్చిమలో ప్రచార యాత్ర

ప్రభాతవార్త-ఏలూరు : ఈ నెల 4, 5 తేదీల్లో ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలో మున్సిపల్ రాష్ట్ర ప్రచార యాత్ర-జాతా కొనసాగుతుందని ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మరియు జిల్లా గౌరవ అధ్యక్షులు బి.సోమయ్య తెలిపారు. మున్సిపల్ కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ (ఆప్కాస్) సిబ్బందిని అందరినీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి హామీకి అనుగుణంగా పర్మినెంట్ చేయాలని, పర్మినెంట్ ఉద్యోగులకు సిపిఎస్ రద్దు చేసి పాత పెన్షన్ విధానం పునరుద్ధరించాలని, క్లాప్ ఆటో డ్రైవర్లకు జీవో నెంబర్ 7 ప్రకారం 18,500 జీతం చెల్లించాలని, ఇంజనీరింగ్ విభాగం కార్మికులకు హెల్త్ అలవెన్స్, రిస్క్ అలవెన్సు అమలు చేయాలనే సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర జాతా నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. శ్రీకాకుళం జిల్లా ఇచ్ఛాపురంలో మే 31న ప్రారంభమైన రాష్ట్ర ప్రచార యాత్ర వివిధ జిల్లాలలో ప్రచారం నిర్వహించుకుంటూ ఈ నెల 4,5వ తేదీల్లో ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలో యాత్ర నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ప్రచార యాత్ర 4 తేదీ ఉదయం కొవ్వూరులో ప్రవేశించి జిల్లాలోని అన్ని మున్సిపాలిటీలలో ప్రచారం నిర్వహించుకుంటూ 5 తేదీ సాయంత్రం 7 గంటలకు ఏలూరులో ముగుస్తుందని ఆయన తెలిపారు. ఈ యాత్రలో మున్సిపల్ ఉద్యోగులు, కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా మున్సిపల్ ఉద్యోగుల, కార్మికుల సమస్యలను

## ఎరుపెక్కిన మున్సిపాల్టీ వాటర్



**జంగారెడ్డిగూడెం-ప్రభాతవార్త** : జంగారెడ్డిగూడెం మున్సిపాల్టీలోని 16, 17, 18వ వార్డుల్లో కుళాయిల ద్వారా ఎర్ర బురద నీరు వస్తున్నాయని, ఈ నీటిపైనే ఆధారపడిన ప్రజల పరిస్థితి ఏమిటని జనసేన పార్టీ చింతలపూడి నియోజకవర్గ ఇన్ఛార్జ్ మేకా ఈశ్వరయ్య ప్రశ్నించారు. ఆదివారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. మినరల్ వాటర్ కొనుక్కునే విధంగా మున్సిపాల్టీ అవినీతిమయంగా మారిందని ఆరోపించారు. అన్నింటా అవినీతిమయంగా మారిందని దుయ్యబట్టారు. కనీసం తాగునీరైనా బురదలు లేకుండా ఇవ్వాలని కోరారు.

## అభివృద్ధికి ఆమడదూరంలో పల్లెలు



నిడమర్రు, జూన్ 4, ప్రభాతవార్త : అభివృద్ధికి ఆమడదూరంలో గ్రామీణ ప్రాంతాలు దర్శనమిస్తున్నాయని జనసేన ఉంగుటూరు నియోజకవర్గ ఇన్ఛార్జ్ పత్సమట్ల ధర్మరాజు పేర్కొన్నారు. మండలంలోని పెదనిండ్రకొలను గ్రామంలో జనంలోకి జనసేన...జనం కోసం జనసేన కార్యక్రమం శనివారం రాత్రి నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో ఇంటింటికి వెళ్ళి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ధర్మరాజు మాట్లాడుతూ డ్రెయినేజీ వ్యవస్థ లేక ప్రజలు ఇబ్బంది పడుతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని విమర్శించారు. జనసేనాని పవన్ కళ్యాణ్ అధికారంలో లేకపోయినా జనం కోసం సేవ చేస్తున్నారన్నారు. కౌలు రైతులకు రూ.30 కోట్లు తన సొంత సొమ్ములు ఇచ్చి మృతి చెందిన కౌలురైతు కుటుంబాలను ఆదుకున్నారన్నారు. ప్రజలకు సాయం కావాలంటే పవన్ కళ్యాణ్ వైపు చూస్తున్నారన్నారు. ఇటువంటి వ్యక్తి ముఖ్యమంత్రి అయితే ప్రజల సమస్యలు తీరతాయన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు వంగా రఘు, రామచంద్రశేఖర్, చింతలపాటి బాసిరాజు, అయితం ప్రసాద్, నిమ్మల దొరబాబు, తోట శ్రీనివాస్, కడగళ్ళ రమేష్, పి.శ్రీనివాస్, తానేటి జోగేశ్వరరావు, వేల్పూరి నరేష్, గోలి సాయి, సూరత్తుల అయ్యప్ప, మైలవరపు సురేంద్ర, గౌతు వెంకన్న, చింతా వెంకటేశ్వరరావు, కాకర్ల నరేష్, అర్థవరం చంటి, నడింపల్లి కళ్యాణ్ వర్మ, కోటి శ్రీనివాస్, పంజా భీమేశ్వరరావు, బుద్దాల కృష్ణ, వంగ జయకృష్ణ, బద్దిరెడ్డి కృష్ణప్రసాద్, తాడి భార్గవ్, జనసైనికులు పాల్గొన్నారు.

## వేసవి శిక్షణ శిబిరంలో పిల్లలకు వివిధ కృత్యాలపై శిక్షణ



పెనుమంట్ర, జూన్-04, ప్రభాతవార్త: మండలంలోని మార్టేరు శాఖ గ్రంథాలలో ఆదివారం వేసవి శిక్షణా శిబిరం ఉత్సాహంగా సాగింది. ఈ సందర్భంగా పద్యం త్వమేవ మణాచ పశాత్వమేవ త్వమేవ బంధుత్వ సఖత్వమేవ త్వమేవ విద్యాద్రవిణం త్వమేవ త్వమేవ సర్వం మమ దేవ దేవ పద్యం పిల్లలు చేత చెప్పించడం జరిగింది. ఈ పోటీల్లో శ్లోకలు ,క్రాఫ్ట్, చదరంగం, కుంగ్ ఫు మార్షల్ ఆర్ట్స్, భగవతగీత శ్లోకలు ,ప్రపంచ ప్రసిద్ధ జానాపద కథలు మరియు రీడింగ్ స్టోరీ బుక్స్ ఇవన్ని గ్రంథాలయంలో పిల్లల చేత నిర్వహించడం జరిగింది. శ్లోకలు మరియు పద్యలను మాష్టారు విశ్రాంత తహసిల్దార్ చిర్ల సూర్యనారాయణరెడ్డిగారు, ఎల్ వి సూర్యనారాయణమూర్తి, మరియు కుంగ్ ఫు మార్షల్ ఆర్ట్స్ మాస్టర్ శ్రీ ఫణి కూమార్, ,చదరంగం మాష్టారు జె.రేవంత్ సాయి, గ్రంథాలయం మాష్టర్ పి.టి. యస్.కూమార్ పిల్లలకు మంచి విషయల మీద గ్రంథాలయ మాష్టారు చక్కగా వివరించారు. వేసవి శిక్షణా శిబిరం లో పాల్గొన్న పిల్లలకు బిస్కెట్లు ఇవ్వడం జరిగిందిఅని వివరించారు.

# కుసుమ ఆంజనేయులు ఆకస్మిక మృతి పలువురు సంతాపం



పెనుమంట్ర, జూన్-04, ప్రభాతవార్త:మండలంలోని పంచ గ్రామాల పరిధిలో నెగ్గిపూడి శివారు వనంపల్లి గ్రామవాసి కుసుమ ఆంజనేయులు (82) ఆకస్మికంగా శనివారం సాయంత్రం కొద్దిపాటి అస్వస్థతతో కన్నుమూయడం పట్ల పలువురు సంతాపం వ్యక్తం చేశారు.అంత పెద్ద మనిషి అయినా చిన్న పిల్లలను కూడా తనదైన శైలిలో మర్యాదపూర్వకంగా పలకరించేవారు. నిత్యం వైట్ అండ్ వైట్ ఆహార్యంతో రాజసంగా ఆత్మవిశ్వాసంగా కనిపించే వారని సత్తి సుబ్బన్న రెడ్డి . కొనియాడారు. కుమారుడు డా.కుసుమ భోగరాజు దళిత భావజాలాలతో,ఆదర్శ ఫౌండేషన్ స్థాపించి,తన తల్లి పేరుతో కుసుమ కమలరత్నం మెమోరియల్ ట్రస్ట్ ద్వారా విస్తృతంగా కూకట్పల్లి, మియాపూర్, చందానగర్ పరిసరాల్లో హెూంలెస్ చిల్డ్రన్, హెూంలెస్ సీనియర్ సిటిజన్స్ వుండే ఛారిటీ హెూమ్స్ అన్నింటిలో సేవా కార్యక్రమాలు విరివిగా చేస్తున్నారు. విషయం తెలిసిన వెంటనే రాష్ట్ర దళిత నాయకులు ఉన్నమట్ల మునిబాబు, కారెం సింహాచలం, సోడగిరి నాగేశ్వరరావు, వసంతాడ నాగేశ్వరరావు,మాల మహానాడు ప్రధాన కార్యదర్శి సంజీవరావు, నరసాపురం ఆర్టీసీ డిపో మేనేజర్ సత్తి సుబ్బన్నరెడ్డి,కర్రీ కృష్ణారెడ్డి, యస్సీసీ నాయకులు గుత్తుల సాల్మన్ దొర,ఆనందరాజు,జాన్సన్,విశ్వాసరావు,రైతు నాయకులు సత్తి వెంకటరెడ్డి,వైఎస్ఆర్సిపి మాజీ మండల కన్వీనర్ విష్ణుకుమార్ రెడ్డి, శెట్టిబలిజ సంఘ పెద్దలు,గ్రామస్తులు తదితరులు ఆదివారం ఉదయం వారి స్వగృహం నందు ఆంజనేయులు కుటుంబసభ్యులను పరామర్శించి,సంతాపం తెలిపి,పార్థివ దేహానికి నివాళులర్పించారు. అనంతరం వనంపల్లి సమాధుల తోటలో భూస్థాపన నిర్వహించారు.

## ప్రజావ్యతిరేక విధానాలతో నిరుద్యోగ సమస్య




జంగారెడ్డిగూడెం-ప్రభాతవార్త : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజావ్యతిరకే విధానాల వల్ల నిరుద్యోగం పెరిగిందని సీపీఐ జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణచైతన్య అన్నారు. ఆదివారం జంగారెడ్డిగూడెంలోని సీపీఐ పట్టణ కార్యాలయంలో మండల కార్యదర్శి జేవీ.రమణరాజు అధ్యక్షతన అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) జరిగింది. ఈ సందర్భంగా కృష్ణచైతన్య మాట్లాడుతూ మోడీ ఎన్నికల సందర్భంగా ప్రతీ ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని వాగ్ధానం చేసి ఉద్యోగాలు కల్పన లేకపోగా ఉన్న ఉద్యోగాలను తీసివేసిన ఘనుడు అని ధ్వజమెత్తారు. సీఎం జగన్మోహన్రెడ్డి గత నాలుగేళ్ళ కాలంలో ఉద్యోగాల కల్పన ఊసే లేదని విమర్శించారు. పారిశ్రామికాభివృద్ధి శూన్యమని పేర్కొన్నారు. అనంతరం భవిష్యత్ కార్యక్రమాలపై సమావేశంలో చర్చించారు. కాగా, సోమవారం ఉదయం 10 గంటలకు రోటరీ క్లబ్ భవనంలో ఏఐవైఎఫ్ జిల్లా జనరల్ బాడీ సమావేశం నిర్వహిస్తున్నామని,నిరుద్యోగ యువత ఈ సమావేశంలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సీపీఐ మండల సహాయ కార్యదర్శి కుంచె వసంతరావు,యువజన సంఘం నాయకులు తాళ్ళూరి నాగరాజు, వడ్లమానాటి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## క్రొవ్విడి వాసులకు మంచినీటి సరఫరా



**నిడమర్రు, జూన్ 4, ప్రభాతవార్త :** నిడమర్రు మండలం క్రొవ్విడి, చానమిల్లి ఎల్లమ్మ చెరువు ప్రాంత ప్రజలు మంచినీటి కోసం ఇబ్బందులు పడుతున్నారన్న విషయం తెలుసుకున్న జనసేన నియోజకవర్గ ఇన్ఛార్జ్ పత్సమట్ల ధర్మరాజు ఆదివారం వాటర్ ట్యాంకర్ ద్వారా మంచినీటిని సరఫరా చేశారు. ప్రజల సమస్యలు ఎక్కడుంటే అక్కడ జనసేన ఉండి పరిష్కరిస్తుందని ధర్మరాజు భరోసానిచ్చారు. ఈ సందర్భంగా ఆయనకు ఆయా గ్రామాల ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన క్రొవ్విడి, చానమిల్లి గ్రామ కమిటి అధ్యక్షుడు ఇంద్రకుమార్, గౌతు వెంకన్నబాబు, ఉపాధ్యక్షుడు అడపా త్రినాధ్సాయి, ఉత్తరిల్లి చందు, ఉత్తరిల్లి నాగసాయి, ఉత్తరిల్లి గోవింద్, కొత్తిరి మణికంఠ, ఏసు, మురళీ, జనసైనికులు పాల్గొన్నారు.

## నిరాటంకంగా కొనసాగుతున్న మజ్జిగ పంపిణీ



**ఉంగుటూరు (నిడమర్రు), జూన్ 4, ప్రభాతవార్త :** జనసేన ఉంగుటూరు నియోజకవర్గ ఇన్ఛార్జ్ పత్సమట్ల ధర్మరాజు ఆధ్వర్యంలో మొబైల్ వ్యాన్ ద్వారా మజ్జిగ పంపిణీ కార్యక్రమం నిరాటంకంగా కొనసాగుతుంది. దీనిలో భాగంగా ఆదివారం ఉంగుటూరు మండలం నారాయణపురం, చేబ్రోలు, కైకరం, పూళ్ళ, కురెళ్ళగూడెం, భీమడోలు, గుండుగొలను గ్రామాల్లో ఉపాధి హామీ పథకం కూలీలకు, పాదచారులు, వాహనదారులకు మజ్జిగ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ధర్మరాజుకు వారు కృతజ్ఞతలు తెలిపారు. జనసైనికులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## రాబోయే ఎన్నికల్లో జగన్ను తిరిగి ఎన్నుకోవాలి



**నిడమర్రు, జూన్ 4, ప్రభాతవార్త :** రాష్ట్రంలో సంక్షేమ పాలన అందిస్తున్న సీఎం జగన్మోహన్రెడ్డిని రాబోయే ఎన్నికల్లో తిరిగి ఎన్నుకోవాలని ఉంగుటూరు ఎమ్మెల్యే పుప్పాల శ్రీనివాసరావు (వాసుబాబు) అన్నారు. ఆదివారం మండల కేంద్రమైన నిడమర్రులో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి తిరిగి ప్రభుత్వ సంక్షేమ పథకాల ద్వారా ప్రజలకు చేకూరిన లబ్ధిని వివరించారు. అనంతరం ఎమ్మెల్యే వాసుబాబు మాట్లాడుతూ ఇంటి వద్దనే సంక్షేమ పథకాలు అందిస్తున్న ఘనత సీఎం జగన్మోహన్రెడ్డికే దక్కుతుందన్నారు. సంక్షేమ పథకాలు కొనసాగాలంటే జగన్ తిరిగి సీఎం కావాలని, ఇందుకు ప్రజలు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పొట్నూరి ఉమామహేశ్వరరావు, రైతు భరోసా అధ్యక్షుడు పోలిశెట్టి రమేష్, మండల పార్టీ అధ్యక్షుడు సంకు సత్యకుమార్, మండ పోలయ్య, వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు..

## రైతులకు మాజీ ఎమ్మెల్యే ఏరువాక శుభాకాంక్షలు

తణుకు - ప్రభాత వార్త :రైతు సోదరులందరికిహెూమాజీ శాసనసభ్యులు ఆరిమిల్లి రాధాకృష్ణ ఏరువాక పౌర్ణమి శుభాకాంక్షలు తెలిపారు. ఎన్టీఆర్ శత జయంతి ఉత్సవాల్లో మహానాడు బహిరంగ సభలో మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు హెూ అన్నదాత పథకం కింద ఏడాదికి రైతుకి 20,000 ప్రకటించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు చిత్రపటానికి రైతులతో కలిసిహెూ పాలాభిషేక కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 2014 నుంచి 19 వరకు వ్యవసాయం ఒక పండగ గా సాగిందన్నారు. ఇప్పుడు రైతన్నల పరిస్థితి ఆగమ్మ గోచరంగా మారింద ని చెప్పారు. రైతు భరోసా కేంద్రాల పేరుతో రైతులను మోసం చేస్తుందని అన్నారు. మోసపు మాటలతో రైతుల్ని చాలా ఇబ్బందులు పెడుతున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ తణుకు పట్టణ అధ్యక్షులు కలగర వెంకటకృష్ణ, అత్తిలి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఆనాల ఆదినారాయణ, తణుకు మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పితాని మోహన్, నియోజకవర్గ తెలుగు రైతు అధ్యక్షులు నల్ల భాస్కరరావు, వెంద్ర నాగు, రైతు సంఘం నాయకులు వల్లూరు గంగయ్య ,నంబూరు చంద్రరావు, అత్తిలి మండలం తెలుగుదేశం పార్టీ సెక్రటరీ ఆల్తి సత్యనారాయణ పాల్గొన్నారు.

## పెద్ద బాలశిక్ష విజ్ఞాన సర్వస్వం




అత్తిలి -ప్రభాత వార్త :విద్యార్థులు చిన్నతనం నుండి పెద్ద బాలశిక్ష చదవటం అలవర్చుకోవాలని రిసోర్సు పర్సన్ వి.రమేష్ అన్నారు .అత్తిలి శాఖా గ్రంధాలయంలో వేసవి శిక్షణ లో భాగంగా విద్యార్థులకు పెద్ద బాల శిక్ష లోని విషయ పరిజ్ఞానాన్ని వివరించారు విద్యార్థులచే పుస్తక సమీక్ష చేయించారు .పుస్తక ప్రదర్శన నిర్వహించారు .ఎం .శ్రీనివాస్ సాధారణ పరిజ్ఞానం , కరెంటు అఫైర్స్ వివరించారు .గ్రంధాలయాధికారి డి .కృష్ణారావు , వి. లక్ష్మణ్ , బి .నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు .

## వడగాల్పులనుండి రక్షిస్తున్న చలివేంద్రాలు




అత్తిలి - ప్రభాత వార్త :విశ్వ విజ్ఞాన విద్య ఆధ్యాత్మిక పీఠం, ఆధ్వర్యం లో ఏర్పాటు చేసిన ఉమర్ ఆలీషా రూరల్ డెవలప్మెంట్ ట్రస్ట్ అత్తిలి శాఖ వారు నిర్వహిస్తున్న మజ్జిగ చలివేంద్రం వేసవి వడగాల్పులలో ప్రయాణించే ప్రయాణికులకు ఎంతో ఉపాయాగపడుతోంది . పెద్ద వంతెన వద్ద గల చలివేంద్రం పలువురి దప్పికను తీరుస్తోంది . అల్లంపల్లి శేషా రత్నం , బోణం రాంబాబు కుటుంబ సభ్యులు, మహ్మద్ ఫజిల్ జంగ్ మనవరాలు పుట్టిన రోజు సందర్భంగా వారి కుటుంబ సభ్యులు రెండు రోజులు చలివేంద్రం నిర్వహణకు సహకరించారు . అత్తిలి టీడీపీ కార్యాలయం వద్ద పోలిశెట్టి అప్పారావు జ్ఞాపకార్థం చంటి మజ్జిగ చలివేంద్రం నిర్వహిస్తున్నారు .

## శ్రీ కోట సత్తెమ్మ అమ్మవారిని దర్శించుకున్న భక్తులు



నిడదవోలు జూన్ 4 ప్రభాతవార్త : తూర్పుగోదావరి జిల్లా నిడదవోలు నియోజకవర్గం నిడదవోలు మండలంలోని తిమ్మరాజుపాలెం గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ కోట సత్తెమ్మ అమ్మవారిని ప్రత్యేక అలంకరణలో భక్తులు దర్శించుకున్నారు. జిల్లా నలుమూలల నుండే కాకుండా ఇతర జిల్లాలో సుదూర ప్రాంతాల నుండి సైతం భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. దేవస్థానం వారిచే 100 లీటర్ల పెరుగుతో మజ్జిగ చలివేంద్రం నిర్వహించి భక్తులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ధర్మకర్తల మండలి సభ్యులు గాజుల రంగారావు, ఐనీడి వెంకటకృష్ణ, మారుతి శివ భాస్కర్ రావు, ప్రధానార్చకులు ఎస్ వి కే ఏ శర్మ తదితరులు పాల్గొన్నారు. ఆదివారం ఆదాయం దర్శనం 30,620 అన్నదానం 3,332 ప్రసాదాల అమ్మకం ద్వారా 30,500 ఇతర టిక్కెట్ల ద్వారా 86,088 మొత్తం 1,50 ,530 ఆదాయం లభించినట్లు కార్యనిర్వాహణాధికారి బల్ల నీలకంఠం ఒక ప్రకటనలో తెలిపారు.

## మద్దిని దర్శించిన జబర్దస్త్ అప్పారావు



జంగారెడ్డిగూడెం-ప్రభాతవార్త : జంగారెడ్డిగూడెం మండలం గుర్వాయిగూడెం శ్రీమద్ది ఆంజనేయ స్వామివారిని ఆదివారం జబర్దస్త్ కమెడియన్ అప్పారావు దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయనకు స్వామివారి దర్శన భాగ్యాన్ని కల్పించి, శాలువాతో సత్కరించారు. ఆలయ అర్చకులు వేదాశీస్సులు అందజేశారు. ఆలయ కమిటి సభ్యులు పాల్గొన్నారు.

## బార్ అండ్ రెస్టారెంట్ కి వైసీపీ కి సంబంధం లేదు : వైసీపీ నేతలు

అత్తిలి - ప్రభాత వార్త : అత్తిలి లో ఏర్పాటుచేసిన బార్ అండ్ రెస్టారెంట్ కు రాష్ట్ర పౌర సరఫరాల శాఖా మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు కు , వైసీపీ నాయకులకు ఎటువంటి సంబంధం లేదని ఎఎంసి చైర్మన్ బుద్దరాతి భరణి ప్రసాద్ , మండల వైసీపీ అధ్యక్షుడు పైబోయిన సత్యనారాయణ తెలిపారు .వారు మీడియా తో మాట్లాడుతూ మంత్రి కారుమూరి ప్రోద్బలంతో బార్ అండ్ రెస్టారెంట్ ఏర్పాటుచేశారని మాజీ ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ విమర్శించటం తగదన్నారు .రెండు రోజుల క్రితం బార్ కు సంభందించిన వారు మంత్రి నాగేశ్వరరావు ను కలవగా అత్తిలి లో బార్ పెట్టడానికి వీలులేదని చెప్పారన్నారు. ఐనప్పటికీ పంచాయితీకి తెల్వకుండా బార్ ఏర్పాటు చేశారన్నారు.బార్ ఏర్పాటు చేసింది టీడీపీ సానుభూతిపరులు అన్న విషయం మాజీ ఎమ్మెల్యే కు తెలిసి ఉ ఒడదన్నారు .టీడీపీ కి చెందిన వారు సైతం పార్టనర్ షిప్ కోసం ప్రయత్నించి విఫలమై ఆరోపణలు చేస్తున్నారన్నారు .టీడీపీ మిత్ర పక్షం వారు ఏర్పాటుచేసి తమపైన , మంత్రిపైన అభాండాలు వేయటం తగదన్నారు .టీడీపీ హయాంలో మద్యం ఏరులై పారిందనిఅన్నారు .వాడవాడలా బెల్టు షాపులు ఏర్పాటుచేసిన ఘనత టీడీపీ ప్రభుత్వానిదన్నారు .జగన్ అధికారంలోకి వచ్చాక బెల్ట్ షాపులను పూర్తిగా నియంత్రించారని షాపుల సంఖ్య 3400 కు పరిమితం చేశారన్నారు .అత్తిలి లో 6 షాపులకు 3 షాపులకే పరిమితం చేశారన్నారు .టీడీపీ మానిఫెస్టో ను వెబ్ సైట్ నుండే తొలగించారని ఆరోపించారు .టీడీపీ అధికారంలో ఉన్న సమయంలో జరిగిన అవకతవకలను బైట పెట్టమంటారా అని ప్రశ్నించారు .మంత్రి ఆదేశం తో బార్ ను మూసివేయించారన్నారు.

## మున్సిపల్ కార్మికుల ప్రచార జాతా

తణుకు - ప్రభాత వార్త: సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని రాష్ట్ర మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి కె.ఉమామహేశ్వరరావు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు . రాష్ట్ర మున్సిపల్ కార్మికుల ప్రచార జాత ఆదివారం నాటికి ఐదో రోజు తణుకు విచ్చేసిన సందర్భంగా తణుకు మున్సిపల్ కార్యాలయం ముందు కార్మికులను, ప్రజలను ఉద్దేశించి ఉమామహేశ్వరరావు మాట్లాడారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఎన్నికల ముందు పాదయాత్ర చేస్తూ రాష్ట్రంలోని కాంట్రాక్ట్ కార్మికులను, అవుట్ సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేస్తానని వారి సమస్యలను పరిష్కారం చేస్తానని వాగ్దానం చేశారని అన్నారు. వైయస్ జగన్ అధికారంలోనికి వచ్చిన తర్వాత ఏ ఒక్క వాగ్దానమును అమలు చేయలేదని తెలిపారు. నేనున్నాను నేను విన్నాను సమస్యలు పరిష్కరిస్తాను అంటూ గొప్పలు చెప్పడమే గాని ఏది పరిష్కారం చేయకపోవడం అసమర్థతకు నిదర్శమని అన్నారు. మున్సిపాలిటీలో పెరిగిన జనాభాకు అనుగుణంగా కార్మికులను సంఖ్య పెంచకుండా కార్మికులపై పని భారాన్ని పెంచుతున్నారని తెలిపారు. జీతాలు అల్లోవాన్స్, పనిముట్లు సకాలంలో ఇవ్వకుండా కార్మికులను బానిసలుగా రాష్ట్ర ప్రభుత్వం పని చేయించుకుంటుందని ఈ విధంగా జరిగితే ఎన్నికలలో వైయస్సార్ పార్టీకి కార్మికులు తగిన బుద్ధి చెప్తారని అన్నారు .ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్మికుల రాష్ట్ర నాయకులు బి సోమయ్య, దనాల వెంకట్రావు, పి.నూకరాజు, ఎమ్.వరలక్ష్మి, జి.పొలమ్మ, సి ఐ టి యు జిల్లా నాయకులు పి.వీ ప్రతాప్, మున్సిపల్ కార్మికుల నాయకులు కామన మునిస్వామి, నేలపు ఆదినారాయణ బాబు, మజ్జి కృష్ణ బాబు, పోటీ నవీన్, కోతపూడి శ్రీను గట్టి పుష్ప, కొత్తపల్లి అయ్యప్ప తదితరులు ఈ జాతా కార్యక్రమంలో పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన ముళ్ళపూడి, ముప్పిడి

ద్వారకా తిరుమల ప్రభాతవార్త : మండలంలోని రామన్నగూడెం పంచాయతీ దేవినేనివారిగూడెం గ్రామంలో మండల టీడీపీ మాజీ అధ్యక్షులు సుంకవల్లి బ్రహ్మయ్య మామయ్య టీడీపీ సీనియర్ నాయకులు కూచింపూడి వెంకట సుబ్బయ్య (బుజ్జి) ఇటీవల అనారోగ్యంతో మరణించారు.వారి కుటుంబసభ్యులను ఆదివారం ఉదయం కలిసి పరామర్శించిన జడ్పీ మాజీ చైర్మన్ ముళ్ళపూడి బాపిరాజు,నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు ముప్పిడి వెంకటేశ్వరరావు,గంటా బాబ్జి,ఏలేటి సత్యనారాయణ,మద్రాస్ రాము, కొయ్యలమూడి సుధారాణి, బాదంపూడి ఇందిరా, కొఠారు వెంకటేశ్వరరావు, మండా శ్రీనివాస్, బొల్లిన బాబీ,కొలుకులూరి



రవికుమార్,సుంకవల్లి హరిబాబు, దొప్పసాని సిద్దిరాజు,పోలుమాటి శ్రీసంధ్య, పసలపూడి దేవా, తదితరులున్నారు.

## ఆధునిక సమాజం లో గ్రంథాలయాల పాత్ర పై విద్యార్ధులకు వ్యాసరచన పోటీల నిర్వహణ

ద్వారకా తిరుమల ప్రభాతవార్త : రాష్ట్ర పౌర గ్రంథాలయాలలో, కొనసాగుచున్న వేసవి విజ్ఞాన శిబిరములలో భాగముగా, ద్వారకా తిరుమల శాఖా గ్రంధాలయము నందు ఆదివారం ఉదయం ఆధునిక సమాజములో పౌర గ్రంథాలయ పాత్ర అనే అంశము పై విద్యార్ధులచే వ్యాస రచన పోటీని,లైబ్రేరియన్ జి. బంగారు పాప నిర్వహించి ఆనాడు ప్రజలను చేతన్య పరచి స్వాతంత్ర్యం సాధించాలని కాంక్ష రగిలించడములోను,సామాజిక దురాచారాలు రూపు మాపి రాత్రి బడులు (పాఠశాలలు)ద్వార విద్య బోధనకు కేంద్రాలుగా గ్రంథాలయాలు వేదికలు అయ్యాయి అని నేడు అన్ని రకములైన పాఠకులకు కావలసిన పుస్తకాలు అందుబాటులో ఉంచి వారు వివిధ పోటీ పరీక్షలలో విజేతలు కావడానికి మరియు వివిధ మతాలైన (హిందూ,ముస్లిం, క్రైస్తవ, సిక్కు, బౌద్ధ, జైన, పార్శీ),మొదలగు మతాలకు చెందిన,గ్రంధాలు, వాస్తు ,సంగీతం సాహిత్యం కలిగి ఆధునిక దేవాలయాలుగా, విజ్ఞానం, వినోదం అందిస్తూ వర్ధిలుతున్నాయని ఆధునిక,సాంకేతికపరిజ్ఞానం ఉపయోగించుకుంటూ, అనేక కార్యక్రమాలు (వారోత్సవాలు, చదవడం మాకిష్టం,వేసవి విజ్ఞాన శిబిరాలు ) ద్వారా పాఠకులను ఆకర్షించి వారికి విజ్ఞానాన్ని అందించే కేంద్రాలుగా,ఉన్నాయని తెలియజేశారు. ఈ కార్యక్రమములో బట్టు మణి, పాఠకులు,పాల్గొన్నారు. రాష్ట్ర పౌర గ్రంథాలయాలలో, కొనసాగుచున్న వేసవి విజ్ఞాన శిబిరములలో భాగముగా, ద్వారకా తిరుమల శాఖా గ్రంధాలయము నందు ఆదివారం ఉదయం ఆధునిక సమాజములో పౌర గ్రంథాలయ పాత్ర అనే అంశము పై విద్యార్ధులచే వ్యాస రచన పోటీని,లైబ్రేరియన్ జి. బంగారు



పాప నిర్వహించి ఆనాడు ప్రజలను చేతన్య పరచి స్వాతంత్ర్యం సాధించాలని కాంక్ష రగిలించడములోను,సామాజిక దురాచారాలు రూపు మాపి రాత్రి బడులు (పాఠశాలలు)ద్వార విద్య బోధనకు కేంద్రాలుగా గ్రంథాలయాలు వేదికలు అయ్యాయి అని నేడు అన్ని రకములైన పాఠకులకు కావలసిన పుస్తకాలు అందుబాటులో ఉంచి వారు వివిధ పోటీ పరీక్షలలో విజేతలు కావడానికి మరియు వివిధ మతాలైన (హిందూ,ముస్లిం, క్రైస్తవ, సిక్కు, బౌద్ధ, జైన, పార్శీ),మొదలగు మతాలకు చెందిన,గ్రంధాలు, వాస్తు ,సంగీతం సాహిత్యం కలిగి ఆధునిక దేవాలయాలుగా, విజ్ఞానం, వినోదం అందిస్తూ వర్ధిలుతున్నాయని ఆధునిక,సాంకేతికపరిజ్ఞానం ఉపయోగించుకుంటూ, అనేక కార్యక్రమాలు (వారోత్సవాలు, చదవడం మాకిష్టం,వేసవి విజ్ఞాన శిబిరాలు ) ద్వారా పాఠకులను ఆకర్షించి వారికి విజ్ఞానాన్ని అందించే కేంద్రాలుగా,ఉన్నాయని తెలియజేశారు. ఈ కార్యక్రమములో బట్టు మణి, పాఠకులు,పాల్గొన్నారు.

## మున్సిపల్ ఉద్యోగుల సమస్యలపై జాత

నరసాపురం ప్రభాతవార్త : ఏపీ మున్సిపల్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు అనుబంధ సంఘం ఆధ్వర్యంలో మే నెల 31 తారీఖున విశాఖపట్నంలో ప్రారంభమైన రాష్ట్ర జాత సోమవారం నాడు ఆదివారం నాడు నరసాపురం పట్టణం చేరుకున్నది పట్టణంలో స్థానిక 29 వ వార్డులో మున్సిపల్ వర్కర్స్ నివాస ప్రాంతాల్లో సభ జరిగింది ఈ సభకు సిఐటియు పట్టణ అధ్యక్షులు ముచ్చర్ల త్రిమూర్తులు అధ్యక్షుగా ఈ జాతాలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు బి సోమయ్య మాట్లాడారు రాష్ట్రంలో ఉన మున్సిపల్ ఉద్యోగుల సమస్యలు పరిష్కారానికై ఈ జాత నిర్వహించడం జరుగుతుందన్నారు రాష్ట్రంలో 123 కార్పొరేషన్ మున్సిపాలిటీలు నగర పంచాయతీల్లో దాదాపు 40 వేల మందికి పైగా కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఆపాకస్ సిబ్బంది మరో 10 వేలకు పైగా సిపిఎస్ ఉద్యోగులు మరియు వెయ్యి మందికి పైగా క్లాపు ఆటో డ్రైవర్లు పనిచేస్తున్నారన్నారు వీరందరూ రాష్ట్ర జనాభాలో 40 శాతం గ ఉన్న పట్టణ ప్రజలకు పారిశుధ్యం త్రాగునీరు



వీధిలైట్లు రోడ్లు పార్కులు పౌర సేవలు అందిస్తున్నారు అన్నారు కరోనా కష్టకాలంలో కోవిడ్ వారియర్స్ గా ఫ్రంట్ లైన్ వారియర్స్ గా ప్రాణాలకు తెగించి ప్రజలకు సేవ చేశారన్నారు వీరికి 010 పద్దు ద్వారా జీతాల చెల్లింపు సమాన పనికి సమాన వేతనం ఉద్యోగాల పర్మనెంట్ సంక్షేమ పథకాలు సిపిఎస్ రద్దు తదితర డిమాండ్లకై ఈ జాత నిర్వహించడం జరుగుతుందన్నారు ప్రాణాలకు తెగించి పనిచేస్తున్న మున్సిపల్ సిబ్బందిపై ప్రభుత్వానికి కనికరం లేదన్నారు.

## కొటాలపర్రులో ముమ్మరముగా మంచినీళ్లు చెరువు పనులు..

పెనుగొండ జూన్ 4 ప్రభాతవార్త: పెనుగొండ మండలం కొఠాలపర్రు గ్రామంలో గల ఊర చెరువును మంచినీళ్ళ చెరువుగా మార్చే నిమిత్తం గత నెలలుగా మట్టి తీత పను లు ముమ్మరముగా కొనసాగుతున్నాయి. ఈ చెరువులు మంచినీళ్లు చెరువుగా మార్చాలని గ్రామస్తులు స్థానిక శాసనసభ్యులు చెరుకువాడ శ్రీ రంగనాథరాజు దృష్టికి తీసుకు వెళ్లడంతో స్పందించిన ఎమ్మెల్యే శ్రీ రంగనాథరాజు మంచినీళ్లు చెరువుగా మార్చాలని ఆదేశాలు ఇవ్వడంతో గత కొన్ని రోజులుగా పనులు జరుగుతున్నాయి .



## పారిశుధ్యాన్ని పరిశీలించిన సబ్ కలెక్టర్

.తణుకు – ప్రభాత వార్త :నరసాపురం సబ్ కలెక్టర్ సూర్య తేజ తణుకు మున్సిపాలిటీ పరిధిలోని పలు ముఖ్య కూడలి లు, మార్కెట్ స్ట్రీట్, రాష్ట్రపతి రోడ్డు,తేతలి ప్రాంతాల్లో పారిశుధ్య విభాగం పనితీరును స్వయంగా పరిశీలించారు . మున్సిపాలిటీ పరిధిలోని పలు డ్రైన్లు పూడిక తీయకపోవడం , ప్లాస్టిక్ వ్యర్థాలతోటి పూర్తిగా నిండి ఉండటం చూసి మున్సిపల్ కమిషనర్ కు ఫోన్ ద్వారా ఆదేశాలు జారీ చేసారు .మరలా ఈ ప్రాంతాలను తాను స్వయంగా వచ్చి చూస్తానని అప్పటిలోగా వ్యర్థాలు పూడికతీత పరిస్థితి పనులు పూర్తి చేయాలని ఆదేశించారు.



## రైల్వే స్టేషన్ లో కొనసాగుతున్న లావేటి చలివేంద్రం



కైకలూరు జూన్ 4 (ప్రభాతవార్త) :నియోజకవర్గ కేంద్రమైన కైకలూరు రైల్వే స్టేషన్ లో లావేటి ఫౌండేషన్ చైర్మన్ లావేటి వీర శివాజీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రం ఆదివారం నాటికి 20వ రోజుకు చేరింది. ప్రయాణికులకు తన వంతు సేవ చేసేందుకు ఆదివారం ఎండ వేడిమి ఎక్కువగా ఉన్న సమయమైన మధ్యాహ్నం ఒంటిగంట ప్రాంతంలో వెళ్లి లావేటి శివాజీ ప్రయాణికులకు, బాటసారులకు మంచి నీళ్ల అందించారు. ఎండలు ఉన్నంత వరకు తన సేవ కొనసాగిస్తూ ఉంటానని అన్నారు. వాలంటర్ లక్కోజి చిన్న తదితరులు పాల్గొన్నారు.

## ధ్యానం పై శిక్షణ

.అత్తిలి – ప్రభాత వార్త : అత్తిలి పిరమిడ్ స్పిరిట్యువల్ సొసైటీ ఆధ్వర్యంలో ఆర్య వైశ్య కల్యాణమండపంలో ధ్యానంపై శిక్షణ ఇచ్చారు భీమవరం కు చెందిన పిరమిడ్ మాస్టర్ అనసూయ శిక్షణ ఇచ్చారు .ధ్యానం ద్వారా శారీరక , మానసిక ఆరోగ్యాన్ని పొందవచ్చని అన్నారు .ధ్యానం ద్వారా సకల రోగాలను దూరం చేయవచ్చని అన్నారు. పలువురు ధ్యానులు తమ అనుభవాలను వివరించారు .దాసం ప్రసాద్ , బి .గణేష్ , మాణిక్యాలరావు , కళావతి బి .వెంకటేశ్వరరావు , ఎం .భాస్కరరావు , విజయలక్ష్మి , శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు .

## పిచ్చి మొక్కలతో చెత్తాచెదారంతో నిండిన ఎల్లప్ప కాలువ..

పెనుగొండ జూన్ 4 ప్రభాతవార్త: పెనుగొండ పట్టణంలోని 650 ఎకరాలకు సాగునీరు అందించే ఎల్లప్ప కాలువ పూర్తిగా చెత్తాచెదారం పిచ్చి మొక్కలు తో నిండి ఉంది. దీంతో పొలాలకు సాగునీరు అందడం కష్టంగా మారుతుందని రైతులు అంటున్నారు. ఇటీవల కొంత కాలం క్రితం అధికారులు ప్రక్షాళన చేసినప్పటికీ తిరిగి యధా పరిస్థితి కొనసాగుతుందని రైతులు వాపోతున్నారు. పరిసర ప్రాంతాల ప్రజలు. చిరు వ్యాపారులు తమకు చెందిన చెత్తాచెదారం ను విచ్చలవిడిగా ఎల్లప్ప కాలవలు పడేయడంతో కాలువ అంత వ్యర్థ పదార్థాలతో నిండి నీరు సక్రమంగా అందక ఇబ్బందులకు గురవుతున్నామని రైతులు వాపోతున్నారు. సంబంధిత అధికారులు కాలువలో చెత్తాచెదారం, వ్యర్థ పదార్థాలు వేయకుండా చర్య లు చేపట్టాలని కాలువకు నీరు వచ్చేలోపు ఎల్లప్ప కాలువను ప్రక్షాళన చేయాలని రైతులు గ్రామస్తులు విజ్ఞప్తి చేశారు.



## మహిళలు ఆర్థిక శక్తిగా ఎదగాలి





భీమవరం ప్రభాతవార్త : మహిళలు ఆర్థిక శక్తిగా ఎదగాలని, నేటి చిన్న మొత్తాల పొదుపు రేపటి ఆర్థిక గుర్తింపుకు దోహదపడుతుందని జిల్లా కలెక్టర్ శ్రీమతి పి.ప్రశాంతి అన్నారు. శనివారం భీమవరం హెడ్ పోస్ట్ ఆఫీస్ సమీపంలోని ఆర్యవైశ్య వర్తక భవనంలో ఏర్పాటుచేసిన మహిళా సమ్మాన్ సేవింగ్స్ సర్టిఫికెట్లు అందజేసే కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మహిళలకు ఆర్థిక స్వాతంత్ర్యం ఉంటే గౌరవం పెరుగుతుందన్నారు. బ్యాంకులతో సరిసాటిగా పోస్ట్ ఆఫీస్ లో 12,490 పైబడి ఎకౌంట్లో ప్రారంభించడం వాటి ద్వారా సుమారు10 కోట్ల 40 లక్షల రూపాయలు నగదు జమ కావడం చాలా గొప్ప విషయం అన్నారు. ఎస్. హెచ్.జిలు, జే.ఎల్.జి లు బ్యాంకులలో ఆర్థిక లావాదేవీలు నిర్వహించడానికి డిఆర్డిఎ సిబ్బంది సహకారం అందిస్తారని, అదే విధమైన సహకారం పోస్టల్ కార్యాలయాలకు కూడా ఉంటే మరింత ఎక్కువ అకౌంట్లు ప్రారంభించుకోవడానికి దోహదపడుతుందన్నారు. ఏ కార్యక్రమం చేపట్టాలన్న ముందుగా అవగాహన కల్పించడం ముఖ్యమన్నారు. ప్రతి శాఖకు ఒక సొంత బలం ఉంటుందని ఆ బలం అనేది పోస్టల్ శాఖకు పోస్టు మాస్టర్స్, పోస్ట్ మెయిన్స్ రూపంలో ఉందన్నారు. ప్రజలకు చేరువలో పోస్ట్ ఆఫీసులు ఉంటాయని, పోస్టుమాస్టర్లు, పోస్ట్ మన్స్ ప్రజలకు దగ్గరగా ఉండడం ఇటువంటి పథకాల ముందుకు తీసుకెళ్లడానికి దోహదపడతాయన్నారు. మహిళలు, ఆడపిల్లలు ఆర్థికంగా నిలతుక్కుపోవడానికి కేంద్ర ప్రభుత్వం మహిళా సమ్మాన్ సేవింగ్ సర్టిఫికెట్ పొదుపు పథకం ప్రారంభించడం జరిగింది అన్నారు. భీమవరం పోస్ట్ ఆఫీస్ సీనియర్ పోస్టల్ పర్యవేక్షకులు పి.బాల సుబ్రమణ్యం మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన, మైనర్ ఆడపిల్లల పేర్లు తో ఈ ఖాతాను ప్రారంభించవచ్చునన్నారు. కనిష్టంగా ఒక వెయ్యి, గరిష్టంగా రెండు లక్షలతో ఖాతాను ప్రాంభించవచ్చన్నారు. రెండు లక్షల లోపు ఎన్ని ఖాతాలు అయినా తెరవచ్చని, అయితే ఖాతకు ఖాతకు మధ్య మూడు నెలల వ్యవధి ఉండాలన్నారు. ఖాతా గడువు కాలం రెండు సంవత్సరాలుగా ఉంటుందని, వడ్డీ 7.5% వడ్డీ పైమాసిక పాతిపదికన కలిపి ఖాతాలో జమ చేయుడం జరుగుతుందన్నారు. ఈ పథకం ఏప్రిల్ 2023 నుంచి మార్చి 2025 వరకు అందుబాటులో ఉంటుందన్నారు. జమ అయిన మొత్తం ఒక సంవత్సరం తర్వాత నుండి 40 శాతం వరకు పాక్షికంగా తీసుకునే సౌకర్యం కలదన్నారు. ఖాతాదారులు ప్రాణాంతక వ్యాధులతో అనారోగ్యం వచ్చినప్పుడు వైద్య సహాయం కోసం, మరణం వంటి కారుణ్య కారణాలతో ఖాతాను అకాలంగా మూసివేయుటకు అనుమతించబడుతుందన్నారు. చివరిగా జిల్లా కలెక్టర్ శ్రీమతి ప్రశాంతి స్వయంగా ప్రారంభించిన అకౌంట్ కు సంబంధించిన సర్టిఫికెట్లు జిల్లా కలెక్టర్ కు పోస్టల్ సర్వీసు డైరెక్టరు సందేశ్ మహా దేవ అప్పా, అందజేయడం జరిగింది. మహిళా సమ్మాన్ సేవింగ్ సర్టిఫికెట్లను ఖాతాదారులకు జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పోస్టల్ జనరల్ డి యస్ వి ఆర్ మూర్తి, పోస్టల్ సర్వీసు డైరెక్టరు సందేశ్ మహా దేవ అప్పా, సీనియర్ పోస్టల్ పర్యవేక్షకులు పి.బాల సుబ్రమణ్యం, పోస్టల్ ఇన్స్పెక్టర్ టి. సుబ్రహ్మణ్యం, పురపాలక సంఘం కమిషనరు యస్. శివరామకృష్ణ,పోస్టల్ అధికారులు,సిబ్బంది , తదితరులు పాల్గొన్నారు.

## నాడు నేడు పనులు కలెక్టర్ పరిశీలన





పాలకోడేరు. ప్రభాతవార్త : మనబడి నాడు–నేడు నాణ్యతలో రాజీ లేనివిధంగా పనులు పూర్తి చేసి సిద్ధం చెయ్యాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టరు శ్రీమతి పి.ప్రశాంతి ఆదేశించారు శనివారం పాలకోడేరు మండలం పెన్నాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, వేంద్ర మండల పరిషత్ స్పెషల్ పాఠశాలలో నాడు–నేడు పనులను జిల్లా కలెక్టరు ఆకస్మిక తనిఖీలు చేశారు. పెన్నాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పనులు బాగున్నాయని, దాతలు సహకారంతో ఏర్పాటు చేస్తున్న సైకిల్ షెడ్, కళావేదిక పనులు పరిశీలించి, దాతల సహకారాన్ని అభినందించారు. పనులు జరుగుతున్న తీరుకు సంతృప్తిని వ్యక్తం చేశారు. వేంద్ర పాఠశాల పనులు పరిశీలించిన ఆమె అసహనం వ్యక్తం చేశారు. చుట్టూ అపరిశుభ్రత వాతావరణం ఉండటంతో వెంటనే శుభ్రం చేయించాలని ఆదేశించారు. జూన్ 12 నాటికి పనులు పూర్తి చెయ్యాలని జిల్లా కలెక్టరు ఆదేశించారు. దాతలు సహకారం ఎందుకు తీసుకోలేదని, పెన్నాడలో దాతల సహకారంతో మంచి కార్యక్రమాలు జరుగుతున్నాయని ఆమె అన్నారు. అనంతరం జిల్లా కలెక్టరు మాట్లాడుతూ పాఠశాలలో నాడు–నేడు పనులు చేపట్టే ముందుగానే స్కూల్ ప్లాన్ గీయించి నోటీసు బోర్డులో ఉంచడంలో పాటు, ఏ ప్రదేశంలో ఏ పని చేపట్టాలో ప్రణాళిక బద్దంగా ఉండాలన్నారు. పాఠశాల అభివృద్ధి పనులు అన్ని ఒకేసారి చెపట్టి నాణ్యతతో పనులు పూర్తి చెయ్యాలని, తక్కువ సమయంలో ఎక్కువ పనులు చేసినా నాణ్యత ఉండవని ఆమె అన్నారు. పాఠశాల కమిటీలు, ప్రధానోపాధ్యాయులు పనులు నాణ్యతను ఎప్పటికప్పుడు పరిశీలించుకోవాలన్నారు. స్వంత ఇల్లు నిర్మాణానికి ఎంత ప్రాధాన్యత ఇస్తావో అదేవిధంగా ప్రధానోపాధ్యాయులు పాఠశాల నిర్మాణం పనులపై అంతే శ్రద్ధ చూపించా లన్నారు. ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చెప్పటిన నాడు– నేడు పనులు ద్వారా పాఠశాలల రూపు రేఖలు మారుతున్నాయని, అధికారులు ప్రత్యేక శ్రద్ద తీసుకుంటే విద్యార్థినీ,విద్యార్థులకు మంచి విద్యాలయాలు నాణ్యతతో రూపొందుతాయని జిల్లా కలెక్టరు శ్రీమతి పి.ప్రశాంతి అన్నారు. జిల్లా కలెక్టరు వెంట జిల్లా విద్యాశాఖ అధికారి ఆర్. వెంకట రమణ, ప్రత్యేక అధికారి, గృహ నిర్మాణ శాఖ ఇ ఇ బి.వెంకట రమణ, ఐ సి డి యస్ అధికారి బి.సుజాతా రాణి, తహశీల్దారు షేక్.హుస్సేన్, యం పి డి వో యస్ యం గాంగాధర రావు,గ్రామ సర్పంచులు, విద్యా కమిటీ చైర్మన్లు, సచివాలయం సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్యానికి ప్రభుత్వం ఆసరా ప్రసాదరాజు



ప్రభాత వార్త నర్సాపురం : సీఎం సహాయనిధి పేద ప్రజలకు వరంలాంటిది...చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు అన్నారు. లిఇటీవల కాలంలో అనారోగ్యానికి గురై వైద్యం చేయించుకున్న నరసాపురం పట్టణం 3 వ వార్డు కౌన్సిలర్ బొంతు రాజశేఖర్ బంధువు వైద్య ఖర్చుల నిమిత్తం సీఎం 5 లక్షల రూపాయల విలువైన చెక్కును చీఫ్ విప్ క్యాంప్ కార్యాలయంలో అందజేసిన రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు లి

## సీఎం పర్యటనకు జేసి పరిశీలన





పోలవరం, జూన్, 4 : ప్రభాతవార్త : పోలవరంలో రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు పర్యటనకు పటిష్టమైన బందోబస్త్ ఏర్పాటుచేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ బి. లావణ్య వేణి పోలీసు అధికారులను ఆదేశించారు. ఈనెల 6వ తేదీన పోలవరం ప్రాజెక్ట్ పనుల పరిశీలనకు రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి విచ్చేస్తున్న దృష్ట్యా ముఖ్యమంత్రి పర్యటించే ప్రాంతాలలో ఏర్పాట్లను అధికారులతో కలిసి ఆదివారం జేసీ పరిశీలించారు. ఈ సందర్భంగా జేసీ లావణ్య వేణి మాట్లాడుతూ ముఖ్యమంత్రి పర్యటన కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు అధికారులందరూ సమన్వయంతో పనిచేయాలన్నారు. 6వ తేదీ ఉదయం 10. 20 ని.లకు ముఖ్యమంత్రి హెలికాప్టర్ లో పోలవరం ప్రాజెక్ట్ సైట్ కు చేరుకుంటారని, ప్రజాప్రతినిధులను కలుసుకున్న అనంతరం, ఎగువ కాఫర్ డ్యామ్, దిగువ కాఫర్ డ్యామ్, డయాఫ్రమ్ వాల్, ఎర్త్ కం రాక్ ఫిల్ డ్యామ్ లో పనులను పరిశీలిస్తారన్నారు. అనంతరం ప్రాజెక్ట్ సైట్ లోని సమావేశపు హాలుకు చేరుకొని, అధికారులు, ఇంజినీర్లతో ముఖ్యమంత్రి సమీక్షిస్తారన్నారు. ముఖ్యమంత్రి ప్రాజెక్ట్ పనులు పరిశీలించే ప్రాంతాలలో ప్రాజెక్ట్ నిర్మాణ పనుల ప్రగతికి సంబంధించి ఫోటో ఎగ్జిబిషన్ లు ఏర్పాటు చేయాలనీ జలవనరుల శాఖ అధికారులను జేసీ ఆదేశించారు. ముఖ్యమంత్రివర్యులు కార్యక్రమాలు పాల్గొనే ప్రదేశాలలో బారికేడ్లు ఏర్పాటు చేయాలనీ, వేసవి దృష్ట్యా ఆయా ప్రదేశాలలో టెంట్లు, తాగునీరు సౌకర్యాలు ఏర్పాటుచేయాలన్నారు. హెలిప్యాడ్ వద్ద వైద్య శిబిరం ఏర్పాటు చేయాలనీ, ప్రముఖులు కూర్చునేందుకు వీలుగా టెంట్లు ఏర్పాటుచేయాలన్నారు. ముఖ్యమంత్రి పర్యటించే ప్రదేశాలలో విస్తృతమైన బందోబస్త్ ఏర్పాటు చేయాలనీ పోలీసు అధికారులను కలెక్టర్ ఆదేశించారు. కార్యక్రమంలో జిల్లా ఎస్పీ మేరీ ప్రశాంతి, అసిస్టెంట్ కలెక్టర్ లు అపూర్వ భరత్ , శ్రీపూజ, ప్రాజెక్ట్ ప్రాజెక్ట్ చీఫ్ ఇంజనీర్ సుధాకరబాబు, ఆర్డీఓ లు కె. పెంచెల్ కిశోర్, ఝాన్సీరాణి, ఉద్యానవనాలు శాఖ డిప్యూటీ డైరెక్టర్ రవికుమార్, తహసీల్దార్ సుమతి.ం

## పోలవరం పనుల పురోగతిపై 6న సీఎం చెక్ - ఈనెల 6వ తేదీన సి ఎం పోలవరం పర్యటన





పోలవరం ప్రభాతవార్త : సి ఎం పర్యటన ఏర్పాట్లను అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్: ఈ నెల 6వ తేదీన జిల్లాలో ముఖ్యమంత్రి పర్యటనకు పకడ్బంది ఏర్పాట్లు చేయాలనీ జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ అధికారులను ఆదేశించారు. ఈ నెల 6వ తేదీన జిల్లాలో ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లపై శనివారం సాయంత్రం స్థానిక కలెక్టరేట్ లోని గౌతమీ సమావేశపు హాలులో అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి ఈ నెల 6వ తేదీ ఉదయం 10. 15 ని. లకు పోలవరం ప్రాజెక్ట్ సైట్ కు హెలికాప్టర్ లో విచ్చేస్తారని, అనంతరం ప్రాజెక్ట్ లోని లోయర్ కాఫర్ డాం, అప్పర్ కాఫర్ డాం, స్పిల్ వే, ఎర్త్ కం రాక్ ఫిల్ డాం, తదితర నిర్మాణ ప్రాంతాలను సందర్శించి పనుల పురోగతిని పరిశీలిస్తారన్నారు. అనంతరం ప్రాజెక్ట్ సైట్ లోని సమావేశపు హాలులో ఇరిగేషన్ శాఖ ఇంజనీర్లు, అధికారులు, వివిధ శాఖల అధికారులతో ప్రాజెక్ట్ నిర్మాణ పనుల పురోగతి, ప్రాజెక్ట్ నిర్వాసితులకు సహాయ పునరావాస కార్యక్రమాల అమలుపై సమీక్షిస్తారన్నారు. అనంతరం హెలికాప్టర్ లో తాడేపల్లి బయలుదేరివెళ్తారన్నారు. ముఖ్యమంత్రి పర్యటనకు పటిష్టమైన బందోబస్త్ ఏర్పాట్లు చేయాలనీ, ట్రాఫిక్ కు ఎటువంటి అంతరాయం లేకుండా చర్యలు తీసుకోవాలని పోలీసు శాఖాధికారులను కలెక్టర్ ఆదేశించారు. ప్రాజెక్ట్ నిర్మాణ పనుల పురోగతి , ఆర్ అండ్ ఆర్ ప్యాకెజీ అమలు, తదితర అంశాలపై సవివరమైన నివేదికలను రూపొందించి ముఖ్యమంత్రివర్యులకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించాలని పోలవరం ప్రాజెక్ట్ అడ్మినిస్టేటర్, ప్రాజెక్ట్ చీఫ్ ఇంజనీర్ లను కలెక్టర్ ఆదేశించారు. ముఖ్యమంత్రి పర్యటన సమయంలో విద్యుత్ సరఫరాలో ఎటువంటి అంతరాయం లేకుండా చూడాలని ట్రాన్స్కో అధికారులను కలెక్టర్ ఆదేశించారు. హెలిపాడ్ ఏర్పాటు చేయాలనీ రహదారులు, భవనాల శాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ముఖ్యమంత్రి పర్యటనకు సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. సమావేశంలో జిల్లా జాయింట్ కలెక్టర్ బి. లావణ్య వేణి, పోలవరం ప్రాజెక్ట్ అడ్మినిస్ట్రేటర్ ప్రవీణ్ ఆదిత్య, అసిస్టెంట్ కలెక్టర్ లు అపూర్వ భరత్, శ్రీపూజ, డి ఆర్ ఓ ఏ .వి.. ఎన్ . ఎస్. మూర్తి, ప్రాజెక్ట్ ప్రాజెక్ట్ చీఫ్ ఇంజనీర్ సుధాకర్ బాబు, నూజివీడు సబ్ కలెక్టర్ ఆదర్ష రాజేంద్రన్, జిల్లా పరిషత్ సీఈఓ కె. రవికుమార్, ఆర్డీఓ లు కె. పెంచెల్ కిశోరె, ఝాన్సీరాణి, జిల్లా పౌరసరఫరాల శాఖధికారి రాజు, పౌరసరఫరాల శాఖ జిల్లా మేనేజర్ మంజూభార్గవి, వివిధ శాఖల అధికారులు

# తాజాదనాన్నిచ్చే మాస్క్‌లివీ !



వేసవిలో జిడ్డు, చెమట వంటి ఇబ్బందుల్ని అదిగమించి.. ముఖాన్ని మెరిపించాలంటే.. ఈ చిట్కాలు ప్రయత్నించండి. ఇందుకోసం ఇంట్లో ఉండే సహజ పదార్థాలే సరిపోతాయి. అవేంటంటే..

**ఆలివ్ నూనె వర్దన :** కొద్దిగా ఆలివ్ ఆయిల్‌ని ముఖానికి రాసుకుని మర్దనా చేయాలి. ఆలివ్ ఆయిల్‌లో ఉండే యాంటీఆక్సిడెంట్లు చర్మాన్ని మృదువుగా చేస్తాయి.

**చక్కెరతో స్క్రబ్ :** ఈ స్క్రబ్ చర్మంపై ఉండే మృతకణాలను తలగిస్తుంది. దీని తయారీకి పంచదార, ఆలివ్ నూనెల్ని సమాన పరిమాణంలో తీసుకోవాలి. దీన్ని మోముకి రాసి.. మృదువుగా రుద్దాలి. ఇలా కనీసం 15 నిమిషాలు చేస్తే సరి.

**తేనె-నిమ్మ ఫేస్‌ప్యాక్:** తేనె, నిమ్మ రసాలను సమపాళ్లలో తీసుకుని బాగా కలపాలి. ఈ మిశ్రమాన్ని ముఖానికి రాసి ఆరనివ్వాలి. పదిహేను నిమిషాల తర్వాత చల్లటి నీటితో కడిగేయాలి. తేనె చర్మాన్ని తేమగా ఉంచి మృదువుగా మారుస్తుంది. నిమ్మరసంలో ఉండే సి విటమిన్ చర్మాన్ని ప్రకాశవంతంగా కనిపించేలా చేస్తుంది.

**గులాబీనీరు:** రోజ్‌వాటర్ సహజటోనర్‌గా ఉపయోగపడుతుంది. ఇది చర్మ పిహెచ్ స్థాయుల్ని సమతుల్యం చేస్తుంది. ఫేస్ ప్యాక్‌లు పూర్తయ్యాక దీన్ని రాస్తే చర్మం కాంతిమంతంగా కనిపిస్తుంది. ❑

# బహుళజాతి సంస్థలతో పోటీపడుతూ..



నిన్నమొన్నటివరకూ ఊరే ప్రపంచం.. వంటగదే జీవితంగా బతికారు వాళ్లు. అయితే పదాన్యుల చేయూత, ఐకమత్యమూ వారిని పారిశ్రామికవేత్తలుగా మార్చాయి. వారిప్పుడు బహుళజాతి సంస్థలతో పోటీ పడుతున్నారు. సాధికారత దిశగా అడుగులు వేస్తున్నారు. ఓ చిన్న ఔట్‌లెట్ నుంచి జపాన్‌కు ఎగుమతి వరకూ వీరి స్ఫూర్తి ప్రయాణంతెలుసుకుందాం...

అవకాశాలను సృష్టించుకోవడమే కాదు.. వచ్చినవి వినియోగించుకోవడమూ తెలియాలి. అప్పుడే అభివృద్ధినీ, వాటి ఫలాల్నీ చూడగలం' అనే పుల్కల్ మండలం గొంగ్లూరు మహిళల విజయానికి వారి ఐకమత్యమూ ఓ కారణం. ఈ పల్లె సంగారెడ్డి నుంచి సింగూరు జలాశయానికి వెళ్లే దారిలో ఉంది. ఈ ఊళ్లో ఎక్కువ శాతం వ్యవసాయ కుటుంబాలే. సాగు ఖర్చు ఎక్కువ కావడం, ఊళ్లో ఉపాధి దొరక్క పోవడంతో కొందరు వలసెల్లి పోయారు. మరికొందరు అలానే బతుకీడ్చేవారు. ఆ సమయంలోనే ఐఆర్‌ఎస్ అధికారుల బృందం ఈ గ్రామాన్ని దత్తత తీసుకోవడానికి ముందుకు వచ్చింది. అప్పుడు కొందరు మహిళలు ఉపాధి అవకాశాలు కల్పించమని వారిని కోరారు. ఎన్నో చర్చల తర్వాత 'సర్వోదయ మహిళా పారిశ్రామికవేత్తల ఆలోచనకు బీజం పడింది. వీరితో సబ్బులు పప్పులు, గానుగ నూనెల తయారీ చేయించాలని అనుకున్నారు. మరి, పెట్టుబడి ఎలా? ఎక్కడో రుణాలు తీసుకోవడం కంటే తలా కొంత జమ చేసుకుని ముందు కెళ్లడమే మంచిదన్న నిర్ణయానికి వచ్చారందరూ. ఇందులో 135 మంది వాటాదారులున్నారు. వీరిలో 72 మంది స్థానిక మహిళలు, మిగిలిన వారిలో 63 మంది డాక్టర్లు, సాఫ్ట్‌వేర్ ఇంజినీర్లూ, వివిధ రంగాల్లో ఉన్నత స్థాయిలో పని చేస్తోన్న అధికారిణులు. వీరంతా సర్వోదయ మహిళలకు అండగా నిలబడటానికి ముందుకు వచ్చారు. రూ.50 వేల నుంచి రూ.3 లక్షల వరకూ తలా కొంత పెట్టుబడి పెట్టారు. మొత్తం కలిపి రూ.2 కోట్లతో భవనం, యంత్రాలు, సామగ్రిని సమకూర్చుకున్నారు. జనవరి 2022 నుంచి సంస్థ కార్యకలాపాల్ని ప్రారంభించారు.

**50 రకాల ఉత్పత్తులు...** 'మంజీర బ్రాండ్‌తో మల్టీనేషనల్ కంపెనీలతో పోటీపడాలనేది వీరి తపన. అందుకే ఉత్పత్తుల తయారీ నుంచి మార్కెటింగ్ వరకూ ఎక్కడా రాజీపడటం లేదు. వీరందరికీ నిపుణులతో శిక్షణ ఇప్పించారు. టోమిటో. బొప్పాయి, గులాబీ వంటి 15 రకాల నేచురల్ హ్యాండ్‌మేడ్ సబ్బులను విపణిలోకి తెచ్చారు. పల్లీలు, పొద్దుతిరుగుడు, నువ్వులు, కొబ్బరినూనెలను కోల్డ్ ప్రెస్డ్ విధానంలో తీసి అమ్ముతున్నారు. అన్ని రకాల పప్పుదినుసులనూ ప్రాసెస్ చేసి, మార్కెటింగ్ చేస్తున్నారు. ఇలా మొత్తం 50కి పైగా ఉత్పత్తులను తయారు చేస్తున్నారు. వీటికి ఎఫ్ఎస్ఎస్ఏఐ (ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్డ్స్ అథారిటీ ఆఫ్ ఇండియా), జీఎంపి (గుడ్ మాన్యుఫ్యాక్చరింగ్ ప్రొడక్ట్) వంటి జాతీయ సంస్థల లైసెన్సలూ, కాస్మెటిక్ ఉత్పత్తులకు ఆయుష్ విభాగం అనుమతులూ సాధించారు. ప్రస్తుతం కోల్డ్‌ప్రెస్ నూనెల్ని జపాన్‌కి ఎగుమతి చేసే సన్నాహాల్లో ఉన్నారు. సంగారెడ్డిలో ఔట్‌లెట్ తెరిచారు. ఐఐటి హైదరాబాద్ సాంకేతిక సహకారంతో ఆన్‌లైన్ అమ్మకాల కోసం వెబ్‌సైట్‌నీ తెచ్చారు. ఈ కృషితో సంస్థ మొదటి ఏడాదలోనే రూ.70లక్షల టర్నోవర్ సాధజంచగలిగింది. 8 మంది కీలక సభ్యుల ఆధ్వర్యంలో నిర్వహణంతా సాగుతోంది.



**మార్పు ఎంతో...** వాటాదారుల్లోని 22 మంది మహిళలు. ఇందులోనే పనిచేస్తూ నెలవారీ వేతనాలు పొందుతున్నారు. 'ప్రైవేటు టీచర్‌గా చేసేదాన్ని. కరోనా తర్వాత ఉద్యోగం పోయింది. అదే సమయంలో సర్వోదయమహిళా పారిశ్రామికవేత్తల అంశం తెరమీదకు వచ్చింది. నేనూ రూ.50వేలు పెట్టుబడి పెట్టా, ఇక్కడే పనిచేస్తున్నా. ఉన్న ఊళ్లోనే.. సొంత సంస్థలో పనిచేస్తుండటం ఎంతో తృప్తి నిస్తోంది. అంటున్నారు' ఎస్.సునీత. పిల్లల బాధ్యత చూసుకుంటూ ఇంట్లోనే ఉండే దాన్ని. ఇప్పుడు నాకూ ఒక సంస్థలో వాటా ఉంది. ఏడాది పొడవున్నా అక్కడ ఉపాధి దొరుకుతోంది. కుటుంబ అవసరాల కోసం సంపాదించగలగడం గర్వంగా ఉందని చెబుతున్నారు పి. సంతోష్. ❑

## చెలి చిట్కా

చపాతీలు మిగిలిపోతే మర్నాడు వాటిని నూనెతో కాకుండా వెన్నతో కొద్దిగా కాల్చితే రుచిగా ఉంటాయి.

# దంత ఆరోగ్యానికి లవంగం !



లవంగంలేని మాంసాహార వంటకాలని ఊహించలేం కదా! మసాలాల్లో రారాజులాంటి లవంగానికి కేవలం ఘాటు రుచి మాత్రమే కాదు.. బోలెడు ఆరోగ్య ప్రయోజనాలూ ఉన్నాయి.

- పంటి నొప్పి వచ్చినప్పుడు లవంగం నూనె వాడితే ఉపశమనంగా ఉంటుంది. లవంగంలోని నూనెలు పంటిపై బ్యాక్టీరియా విస్తరించకుండా చేసి, దంతాల ఆరోగ్యాన్ని కాపాడతాయి అందుకే లవంగ సుగుణాలున్న పేస్ట్‌ని వాడితే ప్రయోజనం
- చురుగ్గా నిర్ణయాలు తీసుకోవడానికి అవసరమైన మాంగనీస్, పీచు ఈ లవంగాల్లో అధికంగా ఉంటాయి. ఎముకలు బలంగా ఉండాలంటే లవంగాలని మోతాదు మేరకు ఆహారంలో తీసుకుంటే మంచిది.
- లైంగిక జీవితంలో ఎదురయ్యే సమస్యలకు లవంగాలు చక్కని పరిష్కారం. ముఖంపై నల్లని మచ్చలు. యాక్నెవంటివి తొలగిపోవడానికి చక్కని ఆహారం.
- కాసిని నీళ్లలో లవంగాలని వేసి మరిగించి దానికి కొద్దిగా తేనె, పెప్పెర్‌మింట్ ఆయిల్ కలిపితే చక్కని మౌత్ ఫ్రెషనర్‌గా మారిపోతుంది. ❑

# వేసవి చిక్కులకు నిమ్మగడ్డి చెక్



చూడ్డానికి మామూలు గడ్డిలా అనిపించినా నిమ్మగడ్డి లేదా లెమన్ గ్రాస్‌కి ప్రత్యేకమైన పరిమళం ఉంటుంది. దీంతో చేసిన టీ ఎన్నో సమస్యల నుంచి ఉపశమనం కలిగిస్తుంది.

- ఈ కాలంలో ఆహారాన్ని సరిగా నిల్వచేయకపోతే ఈ-కొలి బ్యాక్టీరియా వచ్చి చేరుతుంది. అలాంటి పదార్థాలు తినడం వల్ల మూత్రా భయం ఇన్‌ఫెక్షన్లు వచ్చే ప్రమాదం ఉంది. నిమ్మగడ్డితో చేసిన టీ మన శరీరంలో చేరిన బ్యాక్టీరియాని పేగుల్లోనే చంపేసి, ఇన్‌ఫెక్షన్లు రాకుండా అడ్డుకుంటుంది.
- ఎప్పుడైనా ఆందోళనగా, విచారంగా అనిపించినప్పుడు వేడివేడిగా, నిమ్మగడ్డితో చేసిన టీని తాగి చూడండి. ఎంత ఉపశమనంగా ఉంటుందో! దీనిని చేయడం చాలా తేలిక. బజారులో ఎండబెట్టిన లెమన్ గ్రాస్ దొరుకుతుంది. దీనిని చెంచా తీసుకుని గ్లాసు నీళ్లలో మరిగించి, వడకట్టుకోవాలి. తర్వాత తగినంత పంచదార కలిపితే సరి. టీ సిద్ధం. ఇది కొలెస్ట్రాల్‌నీ అదుపులో ఉంచుతుంది.
- చాలాదేశాల్లో ఈ ఆకులని భోజనం తర్వాత నములు తుంటారు. ఇలా నమలడం వల్ల నోట్లోని దుర్వాసన పోవడమే కాక, పళ్లలో రంధ్రాలు రావటానికి కారణమైన బ్యాక్టీరియా నశించిపోతుంది.
- నెలసరికి ముందు కొందరిలో పొట్ట ఉబ్బినట్టుగా ఉంటుంది. అలాంటి వారికి నిమ్మగడ్డితో చేసిన టీ మంచి ఉపశమనం ఇస్తుంది. ❑

# వన్నెచిన్నెల చల్లని పానీయాల గ్లాసులు









వేసవి అంటే చల్లచల్లని పానీయాలు తాగే సమయం. మరి వాటిని సాదాసీదా గ్లాసుల్లో తాగేస్తామా ఏంటి? చూడ్డానికి ఇలా వన్నెచిన్నెలున్న గ్లాసులని ప్రయత్నించండి. ముచ్చటగా ఉంటాయి. పార్టీలకు డైనింగ్ టేబుళ్లకి కొత్త దనం మోసుకొస్తాయి.










# శివనిలయం స్మశానం సందేశం



పరమ శివుడు జగతిలో సర్వంతార్యామి. శివుని ఆజ్ఞ లేనిదే చీమ అయినా కుట్టదు. అనే సామెత మీరు వినే వుంటారు. పరమ శివుడి నివాసం స్మశానం, ఎందుకంటే నిశాచరుడు కనుక ఆయన నివాసం స్మశాసనం ఎంచుకున్నాడు. దానిలోనే ఎంతో పరమార్థందాగి వుంది. అజ్ఞానములో వున్న మానవుడి మేలు కొలిపే సందేశం ఈ పరమార్థంలో దారి వుంది. ఈ లోకంలో మానవుడికి ఏది శాశ్వతం కాదు శాశ్వతం కాని ఈ దేహంపై మోహం ఎందులకు అన్న పరమ నగ్న సత్యం ఈ స్మశానం మనకు ప్రబోధిస్తుంది. మోక్షం, సాధన కర్తవ్యం ఇవన్నీ పరమ ధర్మములు కలిగినవి శివ పంచాక్షరీ స్తోత్రంలో ఈ విషయం మనకు అర్థం కాగలదు. అందుకే ఈ దేహంపై వ్యామోహం ఎందులకు అన్న సందేహానికి సమాధానం ఈశ్వరుడు తన నివాసం స్మశానంగా మార్చుకున్నాడని శైవ భక్తులు అంటారు. ఇది ఒక ప్రభోద సందేశం పరమాత్మసందేశం చివరకు మిగలేది ఏమిటంటే.. ఆ విషయం అందరికీ విదితమే మానవుడు చివరిగా చేరుకేనేది ఇక్కడికే అన్న సందేశం అందరికీ అర్థం కాగలదు. ఆడది స్మశాసనంలో పరమ శివుడు కొలువై ఉంటాడన్నది నగ్నం సత్యం. ఈ విషయం జ్ఞానోదయం ద్వారా సనాతన ధర్మంతో ఒక సందేశం లా మిగిలింది ఇహం. పరం, అనే సగుణాలు కలబోసిన సందేశాలు అందరికీ మార్గదర్శకాలు కాగలవు. ఇకనైనా మానవుడు అహంకారం వీడి, స్వార్థం పరిత్యజించి, పపరోపకారం ఇదర శరీరం అన్న విషయం గ్రహించాలి. శశ్వతం కాని ఈ దేహం పాప కార్యముల కోసం గాక కాసింతపుణ్యకార్యక్రమాలు అమలు చేయాలి అన్న సిద్ధాంతం గుర్తించాలి.

**- ఎల్. ప్రఫుల్ల చంద్ర.**

ఆధ్యాత్మికం

# చలువ చేసే సింగాడాలు



సింగాడా..


ఈ పేరు ఎప్పుడైనా విన్నట్టుగా ఉందా? పోనీ మీరు బజారుకి వెళ్లినప్పుడు నల్లటి దుంపల్ని తోపుడు బండిమీద పెట్టి అమ్మడం గమనించారా? చాలామంది చూసే ఉంటారు. కానీ అవేంటో అర్థం కాక తికమకపడు తుంటారు. అవే సింగాడాలు. ఇవో రకం నీటి దుంపలు. ఇంగ్లీష్‌లో వీటిని వాటర్ చెస్ట్‌నట్ అంటారు. సింగాడాలు నీటిలో దొరికే దుంపలు. తాజాగా ఉన్నప్పుడు ఇవి పచ్చగా, ఎర్రగా ఉంటాయి. వీటిని పచ్చిగా కూడా తింటారు. ఉడికించినవి రుచిగా ఉంటాయి. అవే మనం మార్కెట్లో చేసే నల్లని సింగాడాలు. పైకి దుంప నల్లగా ఉన్నా.. కోసి చూస్తే లోపల తెల్లగా ఉంటుంది. వీటి ఆకృతి కారణంగా వీటిని బ్యాట్ నట్. బుల్‌నట్ అని కూడా ఉంటారు. ఉత్తరాదిన ఈ దుంపల్ని మర పట్టించి ఆ పిండితో వంకాలు కూడా చేసుకుంటారు.

- వీటికి సంతాన సామర్థ్యాన్ని పెంచే శక్తి ఉందట. ముఖ్యంగా హార్మోన్ల అసమతుల్యత నుంచి ఉపశమనం కలిగిస్తారు.
- అధిక రక్తపోటు తో బాదపడే వాళ్లు ఈ దుంపల్ని ఆహారంలో చెర్చుకుంటే మేలు జరుగుతుంది.
- కెలొరీలు తక్కువగా, పీచు ఎక్కువగా ఉండటంతో బరువు తగ్గాలను కొనే వారికి మంచి ఆహారం. యాంటీ ఆక్సిడెంట్లు, విటమిన్లు, ఖనిజాలు అధికంగా ఉండే ఆహారం కాబట్టి వీటితో చేసి రొట్టెని ఉపవాసాల ప్పుడు తింటే శక్తి పుంజుకుంటారు. ❑



కొంతమంది అనాస పండుని తొక్క తీసేసి నేరుగా తినడానికి ఇష్టపడితే మరికొందరు జ్యూస్ తాగడానికి ఆసక్తి చూపిస్తారు. అయితే ప్రత్యేకించి వేసవిలో దీనివల్ల అటు ఆరోగ్యపరంగానే కాకుండా ఇటు సౌందర్యపరంగా కూడా అనేక ప్రయోజనాలున్నాయంటున్నారు నిపుణులు.

# అనాసతో అందం, ఆరోగ్యం



**చర్మమెరిసేలా....** మిన్‌సి మరియు అమైనో యాసిడ్ చర్మంలో కొలాజెన్ ఎక్కువగా ఉత్పత్తయ్యేలా చేసి తద్వారా చర్మం బిగుతుగా, పట్టుత్వం కోల్పోకుండా చేసాయి. అలాగే చర్మంపై పేరుకొనే మృతకణాలను తొలగించి కాంతివంతంగా మారుస్తాయి. ఇందులో ఉండే విటమిన్‌సి వల్ల మొటిమలు తగ్గు ముఖం పట్టడమే కాకుండా వాటి వల్ల ఏర్పడిన మచ్చలు కూడా క్రమంగా చర్మఛాయలో కలిసిపోతాయి. ఫలితంగా ప్రకాశవంతమైన చర్మాన్ని సొంతం చేసుకోవచ్చు.

దీని కోసం తొక్క చెక్కిన పైనాపిల్ ముక్క ఒకటి తీసుకుని నేరుగా చర్మంపై రుద్దుకోవాలి. కాసేపు ఆరనిచ్చి తర్వాత చల్లని నీటితో శుభ్రం చేసుకుంటే సరిపోతుంది.

**జుట్టు రాలకుండా....** ప్రస్తుతం వయసుతో సంబంధం లేకుండా ప్రతి ఒక్కరినీ బాధపెడుతున్న సమస్య. జుట్టు రాలడం అనాసలో పుష్కలంగా ఉండే విటమిన్ సి జుట్టు రాలడం నివారించడంలో సమర్థంగా పని చేస్తుంది. అయితే ఈ ప్రయోజనాన్ని పొందాలంటే ప్యాక్స్, జ్యూస్‌ల రూపంలో కాకుండా పైనాపిల్‌ని రోజు తీసుకునే ఆహారంలో భాగం చేసుకోవడం మంచిది. అప్పుడే సత్ఫలితాలను ఆశించే అవకాశం ఉంటుంది.

**యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా...**

అనాసలో విటమిన్ సితో పాటు పొటాషియం కూడా పుష్కలంగా లభిస్తుంది. వీటిలో యాంటీ ఆక్సిడెంట్లు కూడా అధిక మొత్తంలో ఉంటాయి. ఇవి శరీరంలో వ్యాధినిరోదక శక్తి పెంచడమే కాదు చర్మం నవయవ్వనంతో నిగనిగలాడేలా కూడా చేస్తాయి.

**అదనపు ప్రయోజనాలు....**

- అనాస గుజ్జులో కొద్దిగా ఆలివ్ ఆయిల్ కలిపి పెదాలకు రాసుకుంటే అధరాల్లో తేమ ఎక్కువ సమయం నిలిచి ఉంటుంది. ఫలితంగా పెదవుల పొడిబారకుండా ఉంటాయి. పాదాలపై ఉండే పగుళ్ల తగ్గడానికి కూడా పైనాపిల్ బాగా సహాయపడుతుంది.
- అనాసలో ఉండే మాంగనీస్ శరీరంలో ఎముకల ఎదుగుదలకు బాగా ఉపయోగపడుతుంది. ఫలితంగా ఎముకలు బలంగా తయారవడంతో పాటు ఆరోగ్యంగా కూడా ఉంటాయి. ముఖ్యంగా చిన్న పిల్లల్లో ఇది చక్కని ఫలితాలనిస్తుంది. ఎముకల సంబంధిత సమస్యలేవీ దరి చేరకుండా సంరక్షిస్తుంది.
- పైనాపిల్ జ్యూస్ తాగడం వల్ల నెలసరికి సంబంధించిన సమస్యలు కూడా తగ్గుతాయి. ముఖ్యంగా పిరియడ్స్ సమయంలో బాగా నొప్పితో సతమతమయ్యేవారు పైనాపిల్ జ్యూస్ తీసుకుంటే ఉపశమనం లభిస్తుంది. ❑

# తొలివన్డే ఓటమికి శ్రీలంక ప్రతీకారం

## అఫ్ఘాన్‌పై 132 పరుగుల తేడాతో విజయం




**కొలంబో:** తొలివన్డేలో ఆఫ్ఘనిస్తాన్‌చేతిలో ఓటమి ఎదుర్కొన్న శ్రీలంక రెండో వన్డేలో పుంజుకుంది. హంబన్‌తొట్టె వేదికగా ఆదివారం జరిగిన రెండో వన్డేలో ఆఫ్ఘనిస్తాన్‌పై విజయం సాధించింది. తొలుత బ్యాటింగ్ తర్వాత బౌలింగ్‌లోనూ శ్రీలంక జట్టు రెచ్చిపోయింది. పర్యాటక జట్టుపై పూర్తి పట్టుసాధించి గెలిచింది. తద్వారా మూడు మ్యాచ్‌ల సీరీస్‌ను 1:1తో సమంచేసుకున్నారు. ఇరుజట్లమధ్య నిర్ణయాత్మక మూడో వన్డే జూన్ ఏడున ఇదే వేదికపై జరుగుతుంది. టాస్ గెలిచి తొలుత బ్యాటింగ్‌చేసిన శ్రీలంక పథుమ్ నిస్సంక 43, కరుణరత్నే 52, కుశాల్‌మెండిస్ 78, సమర విక్రమ 44, ధనంజయ డిసిల్వ 29నాటౌట్, షనక 23, హసరంగ 29 నాటౌట్‌గా రాణించడంతో నిర్ణీత ఓవర్లలో ఆరువికెట్ల నష్టానికి 323 పరుగులుచేసింది. తొలివన్డేలో సత్తాచాటిన అసలంక ఆరుపరుగులు మినహా లంక ఇన్నింగ్స్‌లో ప్రతి ఒక్కరూ బ్యాట్‌ను ఝుళిపించారు. ఆఫ్ఘనిస్తాన్ బౌలర్లలో నబీ, ఫరీద్ అహ్మద్ తలొక రెండు వికెట్లుతీస్తే ముజీబ్ ఉర్ రెహ్మాన్ ఒక వికెట్‌తీసాడు. భారీ లక్ష్యఛేదనలో బరిలోకి దిగిన ఆఫ్ఘన్‌జట్టు ఒకదశలో 146/2 విజయం దిశగా సాగుతున్నా స్పిన్నర్ ధనంజయ డిసిల్వా ఆజట్టును భారీగా దెబ్బకొట్టాడు. సెట్ బ్యాటర్లు ఇబ్రహీం జద్రాన్ 54, హస్మతుల్లా షాహిది 57లను ఔట్‌చేసి ఆఫ్ఘన్ల ఓటమికి బీజం వేసాడు.

అనంతరం హసరంగ వారి పతనాన్ని శాసించాడు. వీరితోపాటే చమీరా 2/18, తీక్షణ 1/35, షనక 1/29 తలో వికెట్‌తీసారు. ఆఫ్ఘన్లు 42.1 ఓవర్లలో 191 పరుగులు మాత్రమే చేసి ఆలౌట్ అయ్యారు. ఫలితంగా 132 పరుగులు భారీ తేడాతో ఓటమి పాలయ్యారు. ఆఫ్ఘనిస్తాన్ ఇన్నింగ్స్‌లో జద్రాన్, షాహిది హాఫ్‌సెంచరీలతో రాణించగా రహ్మత్‌షా 36, అజ్మతుల్లా ఒమర్‌జాయ్ 28పరుగులతో ఒక మోస్తరుగా రాణించారు. మిగిలిన వారంతా సింగిల్ డిజిట్ స్కోరుకే పరిమితం అయ్యారు.




# ఆసీస్‌కు హేజిల్‌వుడ్ షాక్

**సిడ్నీ:** ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్ మరో మూడురోజుల్లో ప్రారంభం కానుండగా ఆసీస్ జట్టుకు షాక్ తగిలింది. జట్టు కీలక పేసర్ జోష్ హేజిల్‌వుడ్ గాయం కారణంగా ఫైనల్‌మ్యాచ్‌కు దూరం అయ్యాడు. అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ ఈసమాచారం ప్రకటించింది. కొంతకాలం మోకాలు, మడమ గాయంతో జోష్ హేజిల్‌వుడ్ ఇబ్బందిపడుతున్నాడు. ఇటీవల జరిగిన ఇండియన్ ప్రీమియర్‌లీగ్ 2023లోనూ గాయంతో కొన్ని మ్యాచ్‌లకు దూరం అయ్యాడు. అయితే వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ ఫైనల్‌నాటికి హేజిల్‌వుడ్ గాయం నుంచి పూర్తిగా కోలుకుంటాడని క్రికెట్ ఆస్ట్రేలియా భావించింది. ఫైనల్‌లో ఆడతాడని ఇటీవల ప్రకటించింది. కానీ తాజాగా నిర్వహించిన పరీక్షల్లోకూడా హేజిల్‌వుడ్ పూర్తిగా గాయంనుంచి కోలుకోలేదని నిర్ధారణ అయింది. జూన్ 7నుంచి 11 వరకూ ఇంగ్లండ్‌లోని ఓవల్ వేదికగా ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ ఫైనల్ జరగనుంది.

భారత్ ఆస్ట్రేలియా జట్లు టైటిల్‌కోసం తలపడను న్నాయి. అది ముగిసిన వెంటనే ఇంగ్లండ్‌తో జూన్ 16 నుండి యాషెస్ సిరీస్ ప్రారంభం కానుంది. హేజిల్‌వుడ్ గాయంనుంచి కోలుకుంటే యాషెస్‌లో కొన్ని మ్యాచ్‌లకు అందుబాటులో ఉండే అవకాశం ఉంటుంది. హేజిల్ వుడ్‌స్థానంలో పేసర్ మైకేల్ నేసర్‌ను ఆసీస్ ఎంపికచేసింది. 33 ఏళ్ల నేసర్ ఆస్ట్రేలియా తరపున రెండు వన్డేలు, రెండు టెస్టుమ్యాచ్‌ల్లో ఆడాడు. హేజిల్‌వుడ్‌స్థానంలో జట్టులోకి వచ్చినా నేసర్‌కు తుదిజట్టులో చోటుదక్కడం కష్టమే. హేజిల్‌వుడ్‌కు బదులుగా స్కాట్ బోలాండ్‌కు తుదిజట్టులో స్థానం దక్కేఅవకాశం ఉంది. కాగా జట్టులో డేవిడ్ వార్నర్, స్టీవ్ స్మిత్, అలెక్స్ క్యారీ, కామెరూన్‌గ్రీన్, మార్నస్ లబుషేన్, ట్రావిస్ హెడ్, ఉస్మాన్ ఖవాజా, స్టీవ్‌స్మిత్, స్కాట్ బోలాండ్, మార్కస్‌హ్యారీస్, జోష్ ఇంగ్లీష్, నాథన్‌లియాన్, టాడ్‌మర్ఫీ మైకేల్‌నేసర్, మిచెల్‌స్టార్క్ వంటివారున్నారు.

# ఓవల్‌లో ఫీల్డింగ్‌పైనా టీమిండియా ఫోకస్




**పోర్ట్స్‌మత్(ఇంగ్లండ్):** ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్ ఫైనల్‌లో ఆస్ట్రేలియాపై విజయం సాధించేందుకు టీమ్ ఇండియా అన్ని రకాలుగా సన్నద్ధం అవుతోంది. ఓవల్‌లో మరో రెండు రోజుల్లోప్రారంభం అవుతున్న ఈపోరుకోసం ఇంగ్లండ్‌లోఉన్న భారత్‌జట్టు అక్కడిపరిస్థితులపై అవగాహనకు ప్రయత్నిస్తోంది. ఫీల్డింగ్‌పై ఎక్కువగా రోహిత్‌సేన ఫోకస్ పెంచింది. రంగురంగుల రబ్బరు బంతులతో క్యాచ్‌ప్రాక్టీస్‌చేస్తోంది. మ్యాచ్ చివరినిమిషాల్లో బంతి గమనంలో మార్పునకు తగినట్లుగా సర్దుబాటుచేసుకోడంకోసం టీమిండియా ఈ కసరత్తులుచేస్తోంది. శుభ్‌మన్‌గిల్ ఆకుపచ్చ బంతితో క్యాచ్‌ప్రాక్టీస్‌చేసాడు. పసుపుపచ్చ బంతులు కూడా ఉన్నాయి. ఫీల్డింగ్ కసరత్తులకోసమే ఈ రంగు రంగుల రబ్బరు బంతులను ప్రత్యేకంగా తయారుచేసారు. ఇవి గల్లీక్రికెట్‌లో కనిపించే బంతులు కావని, వీటిని రియాక్షన్ బాల్స్ అంటారని నిర్వాహకులు తెలిపారు. ఎక్కువ గాలి, చల్లని వాతావరణం ఎక్కువ ఉండే ఇంగ్లండ్ లేదా న్యూజిలాండ్‌లలో ఎక్కువగా ఫీల్డింగ్‌ప్రాక్టీస్‌కోసం వాడతారు. స్లిప్ ఫీల్డర్లు, వికెట్ కీపర్ల క్యాచ్‌ప్రాక్టీస్‌లోనే వీటిని వినియోగిస్తారు. తేమ మైదానంలో వలయం బయట ఎక్కువ పచ్చిక ఉండటంతో ఇంగ్లండ్‌లో బంతికి అస్థిర చలనం అధికంగా ఉంటుంది బ్యాటర్లకు ఔట్‌సైడ్ ఎడ్జ్ అయ్యే బంతులు ఎక్కువగా కదులుతూ ఉంటాయి. ఈ రబ్బరు బంతులు తేలిగ్గా ఉండటంతో అస్థిర చలనంతోపాటు స్వింగ్‌కూడా లభిస్తుంది. వీటిద్వారా క్యాచ్‌అందుకునే చివరినిమిషంలో గమనంమారే బంతిని పట్టుకునేందుకు ప్రాక్టీస్ దొరుకుతుందని ఎన్‌సిఎలోని ఫీల్డింగ్‌కోచ్ తెలిపాడు.

# శామ్‌కర్రన్‌కు పంజాబ్‌కింగ్స్ గుడ్‌బై!

**చండీఘడ్:** ఐపిఎల్‌ముగిసినా కూడా ఫ్రాంచైజీలు ఇప్పటికీ మల్లగుల్లాలుపడుతున్నాయి. ఒక్కో టీమ్ ఇపుడు వదిలేసే ప్లేయర్ల జాబితాలు తయారుచేస్తుంటే ఫ్యాన్స్‌లో ఎవరెవరు ఎవరిని వదిలేస్తారన్న అంచనాలువేస్తూ పోస్టులు వెల్లువెత్తిస్తున్నారు. ఈక్రమంలో కనీసం ప్లే ఆఫ్స్‌కూడా చేరలేకపోయిన పంజాబ్‌కింగ్స్ కఠిన నిర్ణయం తీసుకోవచ్చని కామెంటేటర్ ఆకాశ్‌చోప్రా అన్నాడు. మిని వేలంలో ఏకంగా 18.5 కోట్లుపెట్టి కొనుగోలుచేసిన శామ్ కర్రన్ వచ్చే సీజన్‌లో ఈజట్టుతో ఉండటం కష్టమని అంటూన్నడు. ఈ ఏడాది పంజాబ్‌తరపున 13 మ్యాచ్‌లు ఆడిన ఆతడు 135.96 స్ట్రైకరేట్‌తో 276 పరుగులేచేసాడు. అంతకుముందు చెన్నై తరపున అద్భుతంగా ఆడిన కర్రన్ పంజాబ్ తరపున అంత గొప్పగా రాణించలేదు. మినీవేలంలో భారీధర పలకడం కూడా ఆతనిపై ఒత్తిడిపెంచింది. సెహ్వాగ్, గవాస్కర్ వంటి వారు బహిరంగంగానే అంతభారీ ధరకు కొన్న కర్రన్ పంజాబ్ టీమ్‌కు ఏంచేసాడని ప్రశ్నించారు. ఈక్రమంలోనే ఆతడిని వచ్చేసీజన్‌కు వదిలేయాలని పంజాబ్ భావిస్తోంది. మినీ వేలంలో భారీ ధరకు కొనుగోలుచేసిన ఆటగాళ్లలో కర్రన్‌పై పెట్టిన పెట్టుబడికి ఏమాత్రం న్యాయం జరగలేదని చోప్రా అన్నాడు. శామ్‌కర్రన్‌ను భారీ మొత్తానికి కొన్నారు. ఐపిఎల్ చరిత్రలోనే అత్యధికధరపలికిన ప్లేయర్ ఇతని ప్రదర్శన 50:50 కంటే ఎక్కువని చెప్పలేమని మాజీలు పేర్కొంటున్నారు. పెట్టుబడికి తగిన ఫలితంలేదని చెపుతున్నారు. అదేసమయంలో ఏడమచేతివాటం పేసర్ కర్రన్‌ను పవర్‌ప్లేలో ఉపయోగించుకున్న పంజాబ్ దీనివల్లకూడా నష్టపోయిందని చోప్రాచెప్పాడు. ఒక పక్క కర్రన్ బౌలింగ్‌చేస్తే మరో ఎండ్‌నుంచి అర్షదీప్ బౌలింగ్‌చేసినా పెద్దగా ఫలితం లేకపోయిందన్నాడు. ఇద్దరూ లెఫ్ట్‌ఆర్మ్‌పేసర్లే కావడంతో బ్యాటర్లు త్వరగా అలవాటుపడిపోయారని దీనితో అర్షదీప్‌కూడా ప్రభావంచూపించలేకపోయాడని ఆకాష్‌చోప్రా విశ్లేషించాడు.

# ఐసిసి గుత్తాధిపత్యానికి ఐపిఎల్ బ్రేక్

## ఆసీస్ కెప్టెన్ పాట్ కమిన్స్



**సిడ్నీ:** ఐపిఎల్‌పై ఆసీస్ కెప్టెన్ పాట్‌కమిన్స్ కీలక వ్యాఖ్యలుచేసాడు. ఆటలో ఏవిధంగా మార్పులు తెచ్చిందో కూడా వివరించాడు. డబ్ల్యుటిసి ఫైనల్‌కోసం క్రికెట్ ఫ్యాన్స్ ఎదురుచూస్తున్న తరుణంలో ఆసీస్, భారత్ జట్లు ఇప్పటికే సిద్ధం అయ్యాయి. ఐపిఎల్‌పై పాట్‌కమిన్స్ వ్యాఖ్యలు సంచలనం కలిగించాయి. ఆటగాళ్ల సమయంపై ఐసిసి గుత్తాధిపత్యానికి ఐపిఎల్‌ముగింపు చెప్పిందని అన్నాడు. ఫ్రాంచైజీ క్రికెట్‌కంటే జాతీయ జట్టుకోసం ప్రాధాన్యత ఇచ్చేలా ఆటగాళ్లను ఒప్పించడం సవాల్‌గా మారనుందని అన్నాడు. లాభదాయక టి20 లీగ్‌లకారణంగానే న్యూజిలాండ్ సెంట్రల్ కాంట్రాక్ట్‌ను కూడా ట్రెంట్‌బౌల్ట్ వద్దన్నాడన్న విషయాన్ని కమిన్స్ అంగీకరించాడు. గతంలో ఉన్న మాదిరిగా ఇపుడు ఆటగాళ్ల సమయంపై అంతర్జాతీయ క్రికెట్‌కు గుత్తాధిపత్యం లేదు. దశాబ్దం క్రితమే దీనిని ఐపిఎల్‌మార్చివేసిందని, మరింత అప్రమత్తంగా ఉండాలన్నాడు. ఇక నాజట్టు సభ్యులు ఇతర విషయాలకంటే జాతీయ జట్టుకే ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వాలని కోరుకుంటున్నట్లు చెప్పాడు. ఎక్కువ లాభదాయకత ఉండే ఫ్రాంచైజీలీగ్‌ల కారణంగా ఇది సవాలుతో కూడుకున్న అంశం అని కమిన్స్ అన్నాడు. ఆస్ట్రేలియా తరపున ఆడటంన ప్రత్యేకం. ఎంత ఎక్కువ వీలైతే అంత ఎక్కువగా జాతీయ జట్టుకు ఆడాలి. ఉత్తమ ప్రదర్శన ఇవ్వాలని, కొన్నేళ్లు గడిస్తే 12నెలల అంతర్జాతీయ క్యాలెండర్ కొంత భిన్నంగా కనిపిస్తుందని కమిన్స్ అన్నాడు.


# పోస్టాఫీస్ పథకాలకు ఇ-కెవైసి తప్పనిసరి

**న్యూఢిల్లీ, జూన్ 4:** తక్కువ రిస్క్, కచ్చితమైన రాబడి నేపథ్యంలో చాలా మంది చిన్న మొత్తాల పొదుపు పథకాల్లో ఇన్వెస్ట్ చేస్తుంటారు. అందులోనూ పెట్టుబడికి భద్రతా ఉంటుందని భావించి పోస్టాఫీసు స్కీమ్‌లను ఎంచుకుంటుంటారు. ఇటీవల భారత పోస్టల్ విభాగం కీలక ఉత్తర్వులు జారీచేసింది. చిన్న మొత్తాల పొదుపు పథకాల్లో రూ.10 లక్షలు ఆపై పొదుపు చేసే వారి నుంచి కెవైసి పత్రాలతో పాటు ఆదాయ ధ్రువీకరణ డాక్యుమెంట్లు తప్పనిసరిగా తీసుకోవాలని ఆదేశించింది. మనీలాండరింగ్, ఉగ్రవాద చర్యలకు నిధుల మళ్లింపు వంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలను నిరోధించడమే లక్ష్యంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపింది. ఖాతా తెరవడానికి, క్రెడిట్ సర్టిఫికెట్ల కొనుగోలుకు లేదా పొదుపు సాధనాల గడువు ముగిసిన తర్వాత అందే మొత్తం లేదా అన్ని సేవింగ్స్ పథకాల్లో ఉన్న డిపాజిట్ల మొత్తం రూ.50వేలు దాటిన కస్టమర్లను తక్కువ రిస్క్ ఉన్నవారిని వర్గీకరించారు. పైన పేర్కొన్న మొత్తం రూ.50వేలు మించి రూ.10 లక్షలలోపు ఉంటే అలాంటి కస్టమర్లను మీడియం రిస్క్ కింద వర్గీకరించారు. ఒకవేళ పైన తెలిపిన మొత్తం రూ.10 లక్షలు దాటితే వారిని హై రిస్క్ కేటగిరీలో చేర్చారు. అలాగే రాజకీయాలతో సంబంధం ఉండి భారత్ వెలుపల నివసిస్తున్న కస్టమర్ల ఖాతాలను కూడా ఈ కేటగిరీ కిందే వర్గీకరించారు. పైన తెలిపిన మూడే కేటగిరీల వారు రెండు పాస్‌పోర్ట్ సైజ్ ఫొటోగ్రాఫ్‌లు ఇవ్వాల్సి ఉంటుంది. జాయింట్ ఖాతా అయితే అందరూ ఇవ్వాలి. గుర్తింపు ధ్రువీకరణ పత్రం కింద ఆధార్, పాన్ సమర్పించాలి. చిరునామా ధ్రువీకరణ కోసం ఆధార్ లేదా పాన్ లేదా చిరునామా ఉన్న పాస్‌పోర్ట్, డ్రైవింగ్ లైసెన్స్, ఓటర్ గుర్తింపు కార్డు, యుటిలిటీ బిల్స్ వంటి వాటిని ఇవ్వొచ్చు. ఒకవేళ జాయింట్ అకౌంట్ అయితే, ఖాతాలో ఉన్నవారంతా పై పత్రాలను సమర్పించాలి. అన్ని డాక్యుమెంట్లను ఇన్వెస్టర్లు సెల్ఫ్ అటెస్ట్ చేయాల్సి ఉంటుంది. వీటితో పాటు హైరిస్క్ కేటగిరీలో ఉన్న కస్టమర్లు పెట్టుబడి పెడుతున్న ఆదాయం ఎక్కడి నుంచి వచ్చింది రుజువు చేసే పత్రాన్ని కూడా సమర్పించాల్సి ఉంటుంది. దీని కోసం బ్యాంకు లేదా పోస్టాఫీస్ ఖాతా స్టేట్‌మెంట్, ఐటి రిటర్నులు, సేల్ డీడ్, గిఫ్ట్ డీడ్, వీలు నామా, సక్సెషన్ సర్టిఫికెట్ వీటిలో ఏవైనా ఇవ్వొచ్చు.




# రిస్క్ స్టాక్స్‌పై ఇన్వెస్టర్లు జాగ్రత్త!

**ముంబై, జూన్ 4:** స్టాక్ మార్కెట్‌లో పెట్టుబడులు పెట్టే వారు ఆచితూచి అడుగులు వేయాలి. ఎందుకంటే మార్కెట్ ఎప్పుడూ ఒకేలా ఉండదు. కొన్నిసార్లు వృద్ధి దశలో కొనసాగుతోంది. మరోసారి పతనపు అంచున పయనిస్తుంది. కానీ దీర్ఘకాలిక దృష్టితో ఎలాంటి పరిస్థితుల్లోనైనా మార్కెట్లో కొనసాగుతున్న వారికే లాభాలు కనిపిస్తాయని ఇప్పుడు రుజువైంది. అంతర్జాతీయ పరిణామాలతో తగ్గిన మార్కెట్లు మళ్లీ పెరిగాయి. దీన్ని బట్టి మార్కెట్ పడినప్పుడు కొనుగోళ్లకు మంచి సమయమని గుర్తించొచ్చు. పెట్టుబడిలో ఎంత మొత్తాన్ని ఈక్విటీలకు కేటాయించాలనే దానికీ ఒక నిబంధన ఉంటుంది. ఉన్నదంతా ఈక్విటీలు, ఈక్విటీ ఆధారిత పథకాలకే కేటాయించినప్పుడు నష్టభయం అధికంగా ఉంటుంది. కాబట్టి మీ ఆర్థిక లక్ష్యాలు, వయసు, నష్టభయం ఆధారంగా పెట్టుబడులు కేటాయించాలి. స్టాక్ మార్కెట్లో పెట్టుబడులు దీర్ఘకాలంలోనే మంచి ఫలితాలు ఇస్తాయన్న విషయం విదితమే. కాబట్టి కనీసం 5యేళ్లకుపైన వ్యవధి ఉన్నప్పుడే ఈక్విటీ పెట్టుబడుల జోలికి వెళ్లాలి. దీర్ఘకాలిక లక్ష్యాలను సాధించేందుకు ఇవి సరిపోతాయి. అప్పుడు కొంత అధిక మొత్తం వీటికి కేటాయించినా ఇబ్బంది ఉండదని చెప్పొచ్చు. ఆర్థిక లక్ష్యాలకు అనుగుణంగా పెట్టుబడులు కొనసాగించాలి. పదవీ విరమణ ప్రణాళిక, పిల్లల ఉన్నత చదువులు వంటి వాటికి దీర్ఘకాలిక వ్యవధి ఉంటుంది. ఇలాంటప్పుడు ఈక్విటీలు పనికొస్తాయి. 1-5 యేళ్లలోపు వ్యవధి ఉన్న లక్ష్యాలకు డెట్ ఆధారిత పథకాలు అనువుగా ఉంటాయి. పెట్టుబడులు ఎప్పుడూ వైవిధ్యంగా ఉండేలా చూసుకోవాలి. ఒకే రంగానికి చెందిన కంపెనీలు లేదా ఒకే తరగతికి చెందిన ఫండ్ పథకాలను ఎంచుకోవడం మంచిది కాదు. షేర్ల పనితీరును నిరంతరం గమనించే సమయం, అవగాహన లేని వారికి ఈక్విటీ ఫండ్లు మంచి ప్రత్యామ్నాయం. ఇందులో క్రమానుగత పెట్టుబడి విధానాన్ని అనుసరిస్తూ ఇన్వెస్ట్ చేయొచ్చు.




# ఇన్వెస్టర్లకు సిరులు కురిపిస్తున్న మల్టీబ్యాగర్స్

**ముంబై, జూన్ 4:** దేశంలోని మౌలిక సదుపాయాల రంగం చాలా వేగంగా పుంజుకుంటున్న తరుణంలో అనుబంధ రంగాల కంపెనీలు వృద్ధి చెందుతున్నాయి. ఈ క్రమంలో కొన్ని కంపెనీలు తమ ఇన్వెస్టర్లకు స్వల్ప కాలంలోనే మల్టీబ్యాగర్ రాబడులను అందిస్తున్నాయి. ఆంధ్రా సిమెంట్స్ లిమిటెడ్ ప్రస్తుత ధర రాకెట్‌లా దూసుకెళుతోంది. గత కొంతకాలంగా స్టాక్ వరుసగా అప్పర్‌సర్క్యూట్లను తాకుతోంది. ఈసిమెంట్ స్టాక్‌యేడాది కాలంలోనే ఇన్వెస్టర్లకు దాదాపు 150 శాతం రాబడిని అందించింది. సాగర్ సిమెంట్స్ యాజ మాన్యంలో పనిచేస్తున్న కంపెనీ షేర ధర రూ.143.90గా ఉంది. జూన్ 6, 2022న స్టాక్ ధర రూ.9.25 వద్ద ఉంది. అప్పట్లో ఎవరైనా ఇన్వెస్టర్ ఈ కంపెనీ షేర్లలో లక్ష రూపాయలు ఇన్వెస్ట్ చేసి ఉంటే ఇప్పుడు మార్కెట్ ధర ప్రకారం రూ.15.55 లక్షలుగా ఉండేది. ఇలా యేడాది కాలంలోనే సిమెంట్ కంపెనీ తన ఇన్వెస్టర్లకు బలమైన రాబడులను అందించింది. ఇదే క్రమంలో స్టాక్ యేడాది కనిష్ట ధర రూ.4.90 వద్ద ఉండగా, యేడాది గరిష్ట ధర రూ.143.90గా ఉంది. కేంద్ర ప్రభుత్వం దేశ నిర్మాణాన్ని గతంలో ఎన్నడూ లేని వేగంతో ముందుకు తీసు కెళ్తున్న క్రమంలో సిమెంట్ రంగం కూడా భారీగా లాభపడు తోంది. అందుకే ఇన్వెస్టర్లు కూడా ఇటీవల ఈ రంగంలో పెట్టుబడి అవకాశాలపై దృష్టిసారించారు. ఈ కంపెనీ స్వాతంత్ర్యానికి ముందర డిసెంబరు 1936లో ఆంధ్రప్రదేశ్‌లో ఏర్పాటు చేశారు.




# ఫ్లెక్సిబుల్ ఆఫీస్ స్పేస్ 12% వృద్ధి

**న్యూఢిల్లీ, జూన్ 4:** గత కొంత కాలంగా కంపెనీలు తమ ఉద్యోగులను హైబ్రిడ్ వర్క్ మోడల్‌లో పని చేయించుకుంటున్న నేపథ్యంలో దేశీయ ఫ్లెక్సిబుల్ ఆఫీస్ స్పేస్ విభాగం గణనీయంగా వృద్ధి చెందుతోందని ఒక నివేదిక వెల్లడించింది. కంపెనీలు ఫ్లెక్సిబుల్ ఆఫీస్ స్పేస్‌కు ఎక్కువ ప్రాధాన్యత ఇస్తున్న కారణంగా 2019లో కరోనాకు ముందు 5-8 శాతం ఉన్న ఈ విభాగం వాటా ఈ యేడాది చివరి నాటికి 10-12 శాతానికి చేరుకుంటుందని కూడా వెల్లడించింది. ముఖ్యంగా ఆసియా పసిఫిక్ ప్రాంతంలో కంపెనీల ఆఫీస్ స్పేస్ వినియోగంలో అనేక మార్పులు చోటు చేసుకుంటున్నాయని కూడా వెల్లడించింది. ఆఫీస్ స్పేస్ రంగంలో సవాళ్లు ఉన్నప్పటికీ, ఫ్లెక్సిబుల్ స్పేస్ విభాగం మద్దతు కొంత సానుకూలంగా ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. ఫ్లెక్సిబుల్ స్పేస్ వినియోగంలో గణనీయమైన వాటాను ఐటి కంపెనీలు సొంతం చేసుకోగా, ఆ తర్వాత బిజినెస్ సర్వీసులు, లైఫ్ సైన్సెస్, రిటైల్ రంగాలున్నాయి. ఫ్లెక్సిబుల్ స్పేస్ నిర్వహణదారులు స్వల్పకాలానికి జరిగే ఒప్పందాలు, సౌకర్యవంతంగా ఉండే నిబంధనలతో సేవలు అందిస్తున్నాయి. ఈ కారణంగానే క్లయింట్లకు ఖర్చులు తగ్గుతున్నాయని కూడా ఆ నివేదిక వెల్లడించింది.

## వాణిజ్యం

# భారత్ బ్యాంకులపై సైబర్ నేరగాళ్ల నజర్

**న్యూఢిల్లీ, జూన్ 4:** భారతీయ బ్యాంకులు 2023 సంవత్సరం మొత్తం 13,530 మోసాలను నివేదించినట్లు రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా వెల్లడించింది. 2022లో నమోదైన 9,097 కంటే ఇవి చాలా ఎక్కువ అని స్పష్టం చేసింది. అయితే విలువపరంగా చూస్తే మాత్రం గత యేడాదిలో పాల్పడిన మోసాల మొత్తం 59,819 కోట్ల నుంచి 30,252 కోట్లకు తగ్గినట్లు పేర్కొంది. 'గత మూడేళ్లలో బ్యాంకుల్లో జరిగిన మోసం కేసుల అంచనా ప్రకారం, ప్రైవేట్ రంగ బ్యాంకులు గరిష్ట సంఖ్యలో మోసాలను నివేదించాయి' అని తెలిపింది. ప్రభుత్వ రంగ బ్యాంకులు 2023లో మొత్తం 3,405 మోసాలను నమోదు చేశాయి. వీటి విలువ మొత్తం 21,125 కోట్లుగా అంచనా వేశారు. అయితే ఇది 2022 లో నమోదైన 40,0015 కోట్ల కంటే తక్కువ. ప్రైవేట్ బ్యాంకులు 2023లో 8,727 కోట్ల విలువైన 8,932 మోసాలను నివేదించాయి. 2022లో జరిగిన 17,387 కోట్ల విలువైన మోసాలు దాదాపుగా సగానికి తగ్గాయన్నమాట. కార్డ్స్ లేదా ఇంటర్నెట్ ఆధారిత చెల్లింపులతో కూడిన డిజిటల్ పేమెంట్స్ విభాగంలో ప్రధానంగా మోసాలు జరిగినట్లు రిజర్వ్‌బ్యాంకు తెలిపింది. ఈమోసాలకు సంబంధించిన విలువ ప్రధానంగా అడ్వాన్స్‌ల కేటగిరీలో నివేదించబడ్డాయి. 2021తో పోలిస్తే 2022లో నమోదైన మోసాల విలువలో 55శాతం క్షీణత ఉంది. అదే విధంగా 2022కంటే 2023లో మోసాల విలువ 49శాతం తగ్గింది. ప్రైవేట్ రంగ బ్యాంకులు నివేదించిన మోసాలు ఎక్కువగా చిన్న వాల్యూ కార్డ్స్, ఇంటర్నెట్ సంబంధించినవి. అయితే ప్రభుత్వ రంగ బ్యాంకుల్లో మాత్రం ప్రధానంగా రుణ పోర్ట్‌ఫోలియోలో విభాగంలో ఉన్నాయని ఆర్‌బిఐ వెల్లడించింది.




# పాన్ కార్డుదారులకు ఐటి హెచ్చరిక

**న్యూఢిల్లీ, జూన్ 4:** దేశ ప్రజలకు కొన్ని ఐడెంటిటీ కార్డులు కీలకం అయ్యాయి. ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలతో లబ్ధి పొందాలన్నా, ఇతర ట్రాన్సాక్షన్స్ చేయాలన్నా కొన్ని డాక్యుమెంట్లు కచ్చితంగా కావాల్సి ఉంటుంది. ముఖ్యంగా ఆర్థిక పరమైన లావాదేవీలకు పాప్‌కార్డు తప్పనిసరిగా మారిపోయింది. పాన్ కార్డు ఉంటేనే చట్టపరంగా లావాదేవీలు చేసేందుకు వీలు కలుగుతుంది. పాన్‌కార్డుపై చేసే ప్రతి ట్రాన్సాక్షన్ రికార్డుల్లో నమోదవుతుంది. దీంతో ఆదాయ పన్ను అధికారులకు పన్ను వసూలు చేయడం సులువుగా ఉంటుంది. అయితే పాన్ కార్డు విషయంలో చాలా జాగ్రత్తగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు. లేదంటే భారీ మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని హెచ్చరిస్తున్నారు. పాన్ కార్డు సమాచారం ఆధారంగానే ప్రభుత్వం పన్ను వసూలు చేస్తుంటుంది. అయితే కొంత మంది ఒకటి కంటే ఎక్కువ పాన్ కార్డులు వాడుతుంటారు. పన్ను నుంచి తప్పించుకోవడానికి, ప్రభుత్వాన్ని మోసం చేయడానికి ఇలా చేస్తుంటారు. ఇలా ఒకటి కంటే ఎక్కువ పాన్ కార్డులను ఉంచుకోవడం చట్ట రీత్యా నేరం. దేశంలో ఒక వ్యక్తి పేరిట ఒకే పాన్ కార్డు ఉండాలి. ఈ నిబంధన అతిక్రమిస్తే వారిపై అధికారులు తగిన చర్యలు ఎదుర్కోవాల్సి ఉంటుంది. ఇలా ఉన్నవారికి ప్రభుత్వం రూ.10వేలు జరిమానా విధిస్తుంది. ఆదాయ పన్ను చట్టంలోని సెక్షన్ 271బి కింద పెనాల్టీ చెల్లించాల్సి ఉంటుంది. సాధారణంగా ఆదాయ పన్ను శాఖ అధికారులు పాన్‌కార్డు జారీచేస్తారు. అయితే కొన్ని సార్లు అభ్యర్థులు రెండు, మూడు సార్లు పాన్ కార్డు కోసం దరఖాస్తులు చేస్తారు. ఫలితంగా కొందరికి రెండు పాన్ కార్డులు జారీ అవుతుంటాయి. ఒక్కోసారి అధీకృత ఔట్‌సోర్సింగ్ ఏజెన్సీల నుంచి పాన్ పొందే వీలుంటుంది. కానీ ఇలా రెండు కార్డులను ఉంచుకోవడం చట్టరీత్యా నేరం. కాబట్టి ఒక పాన్ కార్డుని వ్యక్తులు రద్దు చేసుకోవాల్సి ఉంటుంది.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.